


# ఉన్నదంతా బ్రహ్మమే



వేదాల సారమే ఉపనిషత్తులు. ఉపనిషత్తుల సారమే బ్రహ్మసూత్రాలు. ఉపనిషత్తులలో ఉన్న భావాలను బ్రహ్మ సూత్రాలు క్లుప్తంగా, స్పష్టంగా, సూటిగా, ప్రణాళికాబద్ధంగా వివరిస్తాయి. జీవుడంటే జడాత్మకమైన శరీరం మాత్రమే కాదని, సచ్చిదానంద స్వరూపమని.. అంటే ఉన్నదంతా ఆత్మే నన్న 'ఎరుక'లో ఉండేదని స్పష్టం చేస్తున్నాయి. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అంటే ఉన్నదంతా బ్రహ్మమేనని నిశ్చలభావంతో నిలకడగా ఉండటాన్ని బోధిస్తున్నాయి. అవి మొత్తం 555. అల్పాక్షరాలలో అనల్ప భావసింధువును యిముడ్చుకున్నదే సూత్రం! మానసిక నిష్ఠ, శ్రద్ధ, ధ్యాన, ధారణాసిద్ధి ఉంటేనే సూత్రాలు, వాటిపై ఏర్పడిన భాష్యాలు అర్థమవుతాయి.

నమ్మకమంటే పరబ్రహ్మంనందున్న విశ్వాసం. ఆసక్తి అంటే ఆ బ్రహ్మము యొక్క మూలం తెలుసుకోవడం. అనుభవం అంటే ఈ ప్రయత్నం మిగిల్చే అంతరంగ భావన. 'ఆనందం' అంటే బ్రహ్మమును తెలుసుకోవాలని ప్రయత్నించి, ఆ ప్రయత్నం ఫలించిన క్షణంలో కలిగే, ఒక నికామ స్థితి. బ్రహ్మసూత్ర భాష్యం శంకరుల అంతరంగాన్ని దర్శనం చేయించే అందమైన అద్దం. ఒక్కొక్క సూత్రం గంభీరం, అనంతం, విషయ రసమాలయం. వేటికవే తాత్త్విక చింతనను విస్తృతపరచేవే! వాటిలో కీలకమైన, మార్మికమైన కొన్నింటిని విచారణ చేయాలి. 'అథాతో బ్రహ్మ జిజ్ఞాసా'! అంటే బ్రహ్మమును తెలుసుకోవాలనే జిజ్ఞాస కలిగిన తరువాత ఏమిటి? అని వేదాంతాన్ని అధ్యయనం చేయడం వల్లనే, బ్రహ్మ జిజ్ఞాస కలుగుతుంది. ఈ జిజ్ఞాసకు ముందు వివేకం ప్రధానం. ఏది సత్యమో ఏది అసత్యమో, ఏది శాశ్వతమో, ఏది అశాశ్వతమో స్పష్టం చేసేదే వివేకం. రెండోది.. 'జగత్తు యొక్క పరిమితిని, అనిత్యతను అర్థం చేసుకుని, అభిమాన, అహంకార, మమకారాలను వదులుకోవడం. 'పూజలు, కర్మలు చిత్తశుద్ధిని కలిగిస్తయ్, కానీ ముక్తినీయవు' అని స్థిరభావన కలిగితే బ్రహ్మ జిజ్ఞాస కలిగినట్లే!

శీలం, పవిత్రత, గుణం.. ఈ మూడూ జిజ్ఞాసికి ప్రధానం. జాతి, మత, కుల, వర్గ, వర్ణాలకతీతంగా 'శీలం' ఉండాలి. అంతరంగ శుద్ధికి గుణం ప్రధానం. గుణముంటే మోక్షం సులభం. జీవుడెన్ని ప్రారబ్ధ కర్మలనుభవిస్తున్నా సౌశీల్యత, గుణం ఉంటే కర్మఫలాలు అంటవు. అతడన్ని వేళలా ఆనందాన్ని అనుభవిస్తుంటాడు. మోహం వదులుకుంటే సమత్వం ఏర్పడుతుంది. సమత్వం వలన బుద్ధి ఆత్మను అనుసరిస్తుంది. ఆత్మను అనుసరించే బుద్ధే గుణం! ఆ గుణమే ఆత్మానుభవాన్ని అనుగ్రహిస్తుంది. ఒకసారి ఈ స్థితినందుకున్నవాడు, మళ్లీ మోహంలో పడడు. ప్రాపంచిక కార్యకలాపాలలో ఉన్నా దేనినీ అంటించుకోని, ఏదీ అంటని స్థితప్రజ్ఞునివలె ఉంటాడు.

విషయ వైరాగ్యం, ఆత్మజ్ఞానం జిజ్ఞాసికి ప్రధానం. కూడి ఉండేవన్నీ ఊడిపోయేవే అని తెలుసుకుని, అహంకార మమకారాలు వదల్చుకుని జీవించగలగాలి. కూడి ఉండటం భయాన్ని, స్వార్థాన్ని అనుభవిస్తుంది. ఎరగనివాడు లోకానికి లోబడి ఉంటాడు. ఎరిగినవాడు లోకాన్ని లోబరుచుకుని ఉంటాడు.

**- వి.యస్.ఆర్. మూర్తి, ఆధ్యాత్మిక శాస్త్రవేత్త**

పరంజ్యోతి Paramjyothi

**కళ్లల్లో కారం కొట్టి**

# తండ్రిపై దాడి



## ఆస్తికోసం కొడుకు, కోడలు అమానుషం



తండ్రిని కొడుతున్న కొడుకు, కారం చల్లుతున్న కోడలు

తిరుపతి (నేరవిభాగం), జూన్ 4: ఆస్తి కోసం భార్యతో కలిసి కన్నతండ్రిపైనే దాడికి తెగబడ్డాడో ప్రబుద్ధుడు. భయాందోళనతో పరిగెడుతున్న తండ్రి కళ్లలో తన భార్య కారం చల్లుతుంటే.. అతడేమో వెంటపడి చావబాదాడు. ఈ అమానుష ఘటన తిరుపతిలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. మునికృష్ణయ్య (80), కృష్ణవేణమ్మ దంపతులు నగరంలోని అనంతవీధిలో నివాసం ఉంటున్నారు. వీరికి విజయభాస్కర్, తులసీరామ్ కుమారులు. మునికృష్ణయ్య గతంలో అప్పులుచేసి అనంతవీధిలో ఇల్లు కట్టుకున్నారు. కొన్నాళ్లకు కుటుంబ తగాదాల కారణంగా చిన్నకుమారుడు తులసీరామ్ వేరుకాపురం పెట్టాడు. కొన్నాళ్ల తల్లిదండ్రులతోనే కలిసి ఉన్న పెద్ద కుమారుడు విజయ్‌భాస్కర్ ఇంటికోసం చేసిన అప్పులు తీరకపోవడంతో భార్య నీరజతో కలిసి వేరుకాపురం పెట్టాడు. అప్పటి నుంచి తల్లిదండ్రులను పట్టించుకోలేదు. దీంతో తల్లిదండ్రుల పోషణ బాధ్యతను తులసీరామ్ తీసుకున్నాడు. ఇంటికోసం చేసిన అప్పు కూడా తీరుస్తూ వచ్చాడు. అయితే అప్పులు తీరిపోతున్నాయని తెలుసుకున్న విజయ్‌భాస్కర్, నీరజ తిరిగి తల్లిదండ్రుల పంచన చేరారు. ఆ తర్వాత ఆ ఇంటిని తమకు ఇవ్వాలని కోరుతూ వచ్చారు. తల్లిందండ్రులు సమ్మతించకపోవడంతో నిత్యం గొడవ పడేవారు. నీరజ సోదరుడు వంశీకృష్ణకూడా అక్క, బావకు మద్దతుగా నిలిచేవాడు. ఈ క్రమంలో తండ్రితో పెద్దకుమారుడు, అతని భార్య మంగళవారం వాగ్వాదానికి దిగారు. ఆవేశంతో ఊగిపోయిన విజయ్‌భాస్కర్ తండ్రిపై దాడికి పాల్పడ్డాడు. మునికృష్ణయ్య భయంతో వీధిలోకి పరుగెత్తినా వెంటపడి చావబాదాడు. కోడలు నీరజ కూడా కారం డబ్బా చేతబట్టుకుని మామకళ్లలో కొడుతుంటే విజయ్‌భాస్కర్ తండ్రిపై దాడి చేశాడు. పోలీసులు బాధితుడిని రుయా ఆస్పత్రికి తరలించారు. మునికృష్ణయ్య ఫిర్యాదు మేరకు విజయ్‌భాస్కర్, నీరజ, ఆమె తమ్ముడు వంశీకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# సీఎం ముఖ్య సలహాదారుగా అజేయ కల్లం

**▸▸ కేబినెట్ హోదాలో నియామకం**

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఐఏఎస్ అధికారి అజేయ కల్లంను సీఎం ముఖ్య సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం కార్యాలయానికి ఈయన అధిపతిగా వ్యవహరిస్తారు. ఆయా కార్యదర్శులకు శాఖల కేటాయింపులను అజేయ కల్లం చేస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారులందరూ ఈయనకు జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. కేబినెట్ మంత్రి హోదా కలిగిన ఈ పదవి మూడు సంవత్సరాలుగా పేర్కొన్నారు. టీఏ, డీఏ, ఇతర సౌకర్యాలతోపాటు నెలకు రూ.2.50 లక్షలు జీతంగా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అజేయ కల్లం పేషీలో పనిచేయడానికి ఓఎస్డీ, పీఎస్, పీఏతో పాటు ఇద్దరు డ్రైవర్లను, నలుగురు కార్యాలయ సహాయకులను నియమిస్తూ ప్రభుత్వం జీవో సంఖ్య 1219ని మంగళవారం జారీ చేసింది.

# స్థానికం టీఆర్ఎస్‌దే

**▸▸ పరిషత్ ఎన్నికల్లో క్లీన్ స్వీప్**

హైదరాబాద్, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రిపీట్! వార్ వన్ సైడే! జిల్లాలకు జిల్లాల్లో గులాబీ విరగబూసింది! పరిషత్ ఎన్నికల్లో టీఆర్ఎస్ ఇరగదీసింది! పల్లె పల్లెనా కారు దూసుకుపోయింది! తెలంగాణలో తనకు ఎదురు లేదని నిరూపిస్తూ మరోసారి తిరుగు లేని విజయం సాధించింది! జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 32 జడ్పీ పీఠాల్లో గులాబీ జెండా పాతింది! ఇటు ఎంపీటీసీ, అటు జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంది. ఆరు జిల్లాల్లో జడ్పీటీసీ స్థానాలను క్లీన్ స్వీప్ చేసింది! మరో ఎనిమిది జిల్లాల్లో కేవలం ఒక్కొక్క సీటు చొప్పున మాత్రమే కోల్పోయింది! అంటే, సగానికి సగం జిల్లాల్లో కారు శరవేగంగా దూసుకుపోయింది. మిగిలిన జిల్లాల్లోనూ గులాబీదే ఆధిపత్యం! కనీసం ఒక్కటంటే ఒక్క జిల్లాలో కూడా సగం స్థానాలు.. కనీసం ఆ దరిదాపుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుచుకోలేకపోయింది. మొత్తం జడ్పీటీసీల్లో ఏడో వంతుకే ఆ పార్టీ పరిమితమైంది. ఇక, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ టీఆర్ఎస్ దాదాపు మూడింట రెండు వంతుల సీట్లను కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో మాత్రం కాంగ్రెస్ దాదాపు నాలుగో వంతు సీట్లను సాధించడం విశేషం. అయితే, లోక్‌సభ ఎన్నికల్లో నాలుగు సీట్లను సాధించిన బీజేపీ.. జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఎనిమిది స్థానాలు గెలుచుకుంది. ఏకంగా 210 ఎంపీటీసీల్లో విజయం సాధించి ఉనికి చాటింది. రాష్ట్రంలోని మొత్తం 539 జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల్లో 538 జడ్పీటీసీలకు ఎన్నికలు జరిగాయి. వాటిలో నాలుగు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వాటితో కలిపి టీఆర్ఎస్ ఏకంగా 448 జడ్పీటీసీలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్‌కు 76, బీజేపీకి 8, ఇతరులకు 6 స్థానాలు దక్కాయి. ఒక్క జిల్లాలో కూడా జడ్పీ పీఠాన్ని దక్కించుకునే స్థాయిలో.. కనీసం పోటీపడే స్థాయిలో కాంగ్రెస్‌కు సీట్లు రాలేదు. 32 జిల్లాల్లోనూ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు టీఆర్ఎస్‌కే దక్కేలా ఏకపక్షంగా ఫలితాలు వెలువడ్డాయి. మహబూబ్‌నగర్, గద్వాల, కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం జిల్లాల్లో టీఆర్ఎస్ క్లీన్‌స్వీప్ చేసింది. ఆసిఫాబాద్, జగిత్యాల, మహబూబాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మల్కాజిగిరి, వనపర్తి, ములుగు జిల్లాల్లో మాత్రం కేవలం ఒక్కొక్క జడ్పీటీసీనే కాంగ్రెస్‌కు కోల్పోయింది. ఒక్క కామారెడ్డి జిల్లా (22)లోనే కాంగ్రెస్‌కు అత్యధికంగా 8 జడ్పీటీసీలు దక్కాయి. సంగారెడ్డి, నిర్మల్, భువనగిరి జిల్లాల్లో ఐదేసి, భూపాలపల్లి, సూర్యాపేట, రంగారెడ్డి జిల్లాల్లో నాలుగేసి, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, మంచిర్యాల, ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో మూడేసి జడ్పీటీసీలు హస్తగతమయ్యాయి. బీజేపీకి దక్కిన 8 జడ్పీటీసీల్లోనూ ఇటీవల లోక్‌సభ స్థానాన్ని గెలుచుకున్న ఆదిలాబాద్ జిల్లాలోనే ఏకంగా ఐదు స్థానాలు దక్కడం విశేషం. మిగతా మూడింటిలో నిజామాబాద్‌లో రెండు, నారాయణపేటలో ఒక్క జడ్పీటీసీ దక్కాయి.

### ఎంపీటీసీల్లోనూ గులాబీ దండే

మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఫలితాల్లోనూ టీఆర్ఎస్ సత్తా చాటింది. మొత్తం 5,817 ఎంపీటీసీలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయగా.. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఒక్క స్థానంలో ఎన్నిక జరగలేదు. మంగళవారం మొత్తం 5,816 స్థానాల కౌంటింగ్ చేట్టారు. ఫలితాల్లో టీఆర్ఎస్‌కు ఏకంగా 3,559 స్థానాలు దక్కాయి. కాంగ్రెస్‌కు 1,393 స్థానాలు, బీజేపీకి 210 స్థానాలు, ఇతరులకు 654 స్థానాలు వచ్చాయి. నల్లగొండలోని 349 స్థానాలకు 192; నిజామాబాద్‌లో 299కు 188, సిద్దిపేటలో 229కు 152, సంగారెడ్డిలో 295కు 178 స్థానాలు, కామారెడ్డిలో 236కు 149, ఖమ్మంలో 289లో 168 స్థానాలు టీఆర్ఎస్ వశమయ్యాయి. ఇక, కాంగ్రెస్‌కు రెండు జిల్లాల్లో వంద కంటే ఎక్కువ ఎంపీటీసీలు దక్కాయి. నల్లగొండలో 132, సంగారెడ్డిలో 101 స్థానాలు లభించాయి. కాగా, మండల పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు ఈనెల 7న ఎన్నిక జరగనుంది. అన్ని మండల కేంద్రాల్లోని గెజిటెడ్ అధికారులు 6న ప్రత్యేక సమావేశాలకోసం నోటిఫికేషన్లను జారీ చేస్తారు. దీంతో ప్రక్రియ మొదలవుతుంది.

**ICMR - NATIONAL INSTITUTE OF EPIDEMIOLOGY**
Chennai - 600077
Phone: 044-26136311 / 211.

Candidates are invited to attend **Walk-Interview / Written Test on 25th June 2019 at Andhra Pradesh AIDS Control Society (APSACS)**, 1st Floor, B-Block, Himagna Towers, D.No. 189, Old NRI College Building, LIC Colony, Saipuram Colony Road, One Center, **Gollapudi, Vijayawada Rural, Krishna District - 521225** for the post of **"RESEARCH ASSISTANT" - 04 posts** on contract basis.

For application Proforma and other details regarding qualification and experience, etc., please refer to **www.nie.gov.in**

**Director**



అజేయ కల్లాం



శ్రీధర్



శ్రీకాంత్



పూనం మాలకొండయ్య

# నయా టీమ్!

(మొదటి పేజీ తరువాయి)

బాగా సన్నిహితంగా ఉంటారన్న పేరున్న అధికారులకు మంచి పోస్టులు దక్కుతాయి, గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించినవారికి అంత ప్రాధాన్యం లభించకపోవచ్చునన్న వాదనలు తాజా బదిలీల తీరుతో తేలిపోయాయి. ఆరోపణలను ఎదుర్కొంటున్న కొద్దిమంది అధికారులకు మాత్రమే పోస్టింగ్ ఇవ్వలేదు. గత ప్రభుత్వంలో తమ పని తాము చేసుకుపోయిన ఎక్కువమంది అధికారులకు మంచి పోస్టింగులే లభించాయి. పెద్దఎత్తున కసరత్తు చేసిన తరువాతే కొత్త ప్రభుత్వం బదిలీలకు సిద్ధమయినట్టు నూతన అధికార యంత్రాంగం కూర్పును బట్టి అర్థమవుతోంది. రాష్ట్రంలోని 13 జిల్లాలకుగాను, నాలుగు జిల్లాలను వదిలేసి, మిగతా తొమ్మిది జిల్లాలకూ ప్రభుత్వం నూతన కలెక్టర్లను నియమించింది. వేరే ప్రభుత్వ విభాగాల్లో పనిచేస్తున్న వారిని జిల్లాలకు పంపి, కలెక్టర్లుగా చేస్తున్న వారిని ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేశారు. కొందరిని మాత్రం ఒక జిల్లానుంచి మరో జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, చిత్తూరు జిల్లాలకు ఇప్పటివరకు కలెక్టర్లుగా ఉన్నవారిని ఇతర పోస్టులకు బదిలీ చేశారు. కర్నూలు కలెక్టర్ సత్యనారాయణను అనంతపురం కలెక్టర్‌గా, ప్రకాశం కలెక్టర్ వినయ్‌చంద్‌ను విశాఖపట్నం కలెక్టర్‌గా, నెల్లూరు కలెక్టర్ ముత్యాలరాజును పశ్చిమతగోదావరి జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. గతం నుంచీ కలెక్టర్ కావాలని ఆకాంక్షిస్తున్న శాప్ ఎండీ ఎం.వి.శేషగిరిబాబును నెల్లూరు కలెక్టర్‌గా నియమించారు. ప్రాథమిక విద్య, వైద్యం, బీసీ సంక్షేమ శాఖకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్న ముఖ్యమంత్రి.. తాను కోరుకొన్న అధికారులను ఆ పోస్టులకు నియమించినట్టు సమాచారం. ముందుగా అనుకున్నట్లుగానే జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఆదిత్యనాథ్‌దాస్‌ను నియమించారు. ఆయన గతంలో వరుసగా తొమ్మిదిన్నరేళ్ల పాటు జలవనరుల శాఖను పర్యవేక్షించారు. సీఆర్డీఏ కమిషనర్‌గా లక్ష్మీనరసింహంను నియమించారు. ఇప్పటివరకు ఆ పదవిలో ఉన్న శ్రీధర్‌ను జీఏడీలో రిపోర్టు చేయమన్నారు. జవహర్‌రెడ్డిని వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శిగా, ఇప్పటివరకు ఆ పదవిలో ఉన్న పూనం మాలకొండయ్యను వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బదిలీ చేశారు. హోంశాఖ కార్యదర్శిగా కిషోర్‌కుమార్‌ను నియమించారు. కాగా, త్వరలోనే మరింతమంది అధికారులకు బదిలీలు ఉండనున్నాయి. రెండురోజుల్లో ఇవి ఉండే అవకాశమున్నదని సమాచారం. ఇప్పుడు బదిలీ చేసిన కొందరు అధికారులకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. పోస్టింగ్ కోసం జీఏడీకి రిపోర్టు చేయాలని ఆదేశించారు. అజయ్‌జైన్, విజయానంద్ తదితరులు ఇందులో ఉన్నారు. వీరందరికీ కూడా త్వరలో చేసే బదిలీల్లో పోస్టింగులు ఇవ్వనున్నారు.

| అధికారి పేరు | ప్రస్తుత స్థానం | బదిలీ స్థానం |
|---|---|---|
| జె.ఎస్.వి.ప్రసాద్ | నైపుణ్యాభివృద్ధి, ఇన్నోవేషన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి | ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి |
| నీరబ్‌కుమార్ ప్రసాద్ | రవాణా, రోడ్లు, భవనాల శాఖ | అటవీశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి |
| ఆదిత్యనాథ్ దాస్ | పాఠశాల విద్య ప్రత్యేక ప్రధాన కార్యదర్శి | జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి |
| పూనం మాలకొండయ్య | వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి | వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి |
| కరికాలవలవన్ | పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి | బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి |
| రజత్ భార్గవ | పోస్టింగ్ కోసం వేచి ఉన్నారు | పరిశ్రమలు, మౌలిక సదుపాయాల ముఖ్య కార్యదర్శి |
| కె.ఎస్.జవహర్‌రెడ్డి | పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి | వైద్య, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి |
| జి.అనంతరాము | అటవీశాఖ ముఖ్య కార్యదర్శి | గృహనిర్మాణ శాఖ ముఖ్య కార్యదర్శి |
| కె.ప్రవీణ్‌కుమార్ | జీఏడీ ముఖ్య కార్యదర్శి | యువజన, పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి |
| అజయ్‌జైన్ | విద్యుత్, మౌలిక సదుపాయాల ముఖ్య కార్యదర్శి | పోస్టింగ్ ఇవ్వలేదు |
| రామ్‌ప్రకాశ్ సిసోడియా | గిరిజన సంక్షేమం ముఖ్య కార్యదర్శి | జీఏడీ(పొలిటికల్) ముఖ్య కార్యదర్శి |
| కె.విజయానంద్ | ఏపీ జెన్‌కో ఎండీ | పోస్టింగ్ ఇవ్వలేదు |
| బుడితి రాజశేఖర్ | వ్యవసాయ శాఖ కమిషనర్ | పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి |
| ఎం.టి.కృష్ణబాబు | పోస్టింగ్ కోసం వెయిటింగ్ | రోడ్లు, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి |
| కె.దమయంతి | ఏపీ భవన్ స్పెషల్ కమిషనర్ | స్త్రీ, శిశు, దివ్యాంగుల సంక్షేమం ముఖ్య కార్యదర్శి |
| జె.శ్యామలరావు | వాణిజ్యపన్నుల కమిషనర్ | పురపాలక, పట్టణాభివృద్ధి కార్యదర్శి |
| నాగులాపల్లి శ్రీకాంత్ | జీఏడీ(పొలిటికల్) కార్యదర్శి | ఏపీ ట్రాన్స్‌కో సీఎండీ |
| ముఖేశ్‌కుమార్ మీనా | ఎక్సైజ్ కమిషనర్ | సాంఘిక సంక్షేమ కార్యదర్శి |
| బి.శ్రీధర్ | ఏహెచ్‌డీడీ అండ్ ఎఫ్ కార్యదర్శి | ఏపీజెన్‌కో ఎండీ |
| కోన శశిధర్ | గుంటూరు కలెక్టర్ | పౌరసరఫరాల శాఖ కమిషనర్ |
| కె.ఆర్.ఎం.కిషోర్‌కుమార్ | రైల్వేస్ డీజీపీ | హోంశాఖ ముఖ్య కార్యదర్శి |
| వై.మధుసూదన్‌రెడ్డి | ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీ | మార్కెటింగ్, సహకార శాఖ ప్రత్యేక కార్యదర్శి |
| పీయూష్‌కుమార్ | ఆర్థికశాఖ కార్యదర్శి | వాణిజ్యపన్నుల శాఖ కార్యదర్శి |
| కాంతిలాల్ దండే | ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ | ఇంటర్మీడియెట్ విద్య కమిషనర్ |
| జి. విజయ్‌కుమార్ | ఎస్సీ సహకార ఆర్థిక సంస | పురపాలక శాఖ కమిషనర్ |
| గిరిజా శంకర్ | సీఎంవో కార్యదర్శిగా పనిచేశారు | పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ |
| పి.లక్ష్మీనరసింహం | జీఏడీ కార్యదర్శి | సీఆర్డీఏ కమిషనర్ |
| కాటంనేని భాస్కర్ | విశాఖపట్నం కలెక్టర్ | శాప్ ఎండీ |
| పి.ఎస్.ప్రద్యుమ్న | చిత్తూరు కలెక్టర్ | మార్కెటింగ్ ప్రత్యేక కమిషనర్ |
| ఎం.ఎం.నాయక్ | ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ | ఎక్సైజ్ కమిషనర్ |
| కె.హర్షవర్ధన్ | ఉన్నత విద్యా శాఖ ఉప కార్యదర్శి | సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ |
| ప్రవీణ్‌కుమార్ | పశ్చిమగోదావరి కలెక్టర్ | వ్యవసాయ ప్రత్యేక కమిషనర్ |
| జె.మురళి | సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ | ఓఎస్డీ టు సీఎం |
| కె.విజయ | ఏపీటీఏ సీఈవో | సీఆర్డీఏ అదనపు కమిషనర్ |
| పి.సీతారామాంజనేయులు(ఐపీఎస్) | పోస్టింగ్ కోసం వెయిటింగ్ | రవాణా కమిషనర్ |
| చిరంజీవి చౌదరి | హార్టికల్చర్, సెరికల్చర్ కమిషనర్, కార్యదర్శి | హార్టికల్చర్, సెరికల్చర్ కమిషనర్ |
| శామ్యూల్ ఆనంద్‌కుమార్ | మార్కెటింగ్ ప్రత్యేక కమిషనర్ | గుంటూరు కలెక్టర్ |
| పి.భాస్కర్ | సాంఘిక సంక్షేమం ప్రత్యేక కమిషనర్ | ప్రకాశం కలెక్టర్ |
| డి.మురళీధర్‌రెడి | వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ | తూర్పుగోదావరి కలెక్టర్ |
| ఎం.వి.శేషగిరిబాబు | శాప్ ఎండీ | నెల్లూరు కలెక్టర్ |
| ఎస్.సత్యనారాయణ | కర్నూలు కలెక్టర్ | అనంతపురం కలెక్టర్ |
| రేవు ముత్యాలరాజు | నెల్లూరు కలెక్టర్ | పశ్చిమగోదావరి కలెక్టర్ |
| వాడరేవు వినయ్‌చంద్ | ప్రకాశం కలెక్టర్ | విశాఖపట్నం కలెక్టర్ |
| జి.వీరపాండ్యన్ | అనంతపురం కలెక్టర్ | కర్నూలు కలెక్టర్ |
| నారాయణ భరత్ గుప్తా | పంచాయతీరాజ్, ఆర్డీ సంయుక్త కార్యదర్శి | చిత్తూరు కలెక్టర్ |

## లోకం తీరు




## ఎండా కాలం

| కేంద్రం | గరిష్ఠం | కనిష్ఠం |
|---|---|---|
| ఏలూరు | 40.0 | 28.0 |
| కర్నూలు | 38.9 | 27.5 |
| విజయవాడ | 38.8 | 28.0 |
| ఒంగోలు | 38.3 | 30.0 |
| గుంటూరు | 37.9 | 29.8 |
| హైదరాబాద్ | 36.8 | 24.1 |
| విశాఖపట్నం | 36.2 | 23.6 |

## వర్షసూచన

విశాఖపట్నం, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. కేరళ, కర్ణాటకలకు ఆనుకుని అరేబియా సముద్రంలో ఉపరితల ద్రోణి ఆవరించింది. వీటి ప్రభావంతో దక్షిణాదిలో వర్షాలకు అనువైన వాతావరణం నెలకొంది. దీంతో కోస్తా, రాయలసీమల్లో మంగళవారం అక్కడక్కడా వర్షాలు కురిశాయి. రానున్న ఇరవై నాలుగు గంటల్లో రాయలసీమలో గంటకు 40 నుంచి 50, కోస్తాలో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు, పిడుగులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. తరువాత మూడురోజులు కూడా ఇదే మాదిరిగా ఈదురుగాలులు, పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా, భూమధ్య రేఖ మీదుగా అరేబియా సముద్రం పశ్చిమ ప్రాంతానికి రుతుపవన గాలుల వేగం పెరిగింది. బుధవారం ఈ గాలులు మరింత బలపడనున్నాయి. దక్షిణ భారత దేశం శివారు ప్రాంతాల్లో ద్రోణి ఏర్పడనున్నది. దీంతో బుధవారం కల్లా మాల్దీవులు, కొమరున్ తీరం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంలో పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరించనున్నాయి. ఇంకా నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, కేరళ, కర్ణాటక తీరానికి ఆనుకుని అరేబియా సముద్రంలో ఉపరితలద్రోణి ఆవరించాయి.



### సాయానికి బదులుగా లైంగిక వాంఛ తీర్చుకోవడం లాంటిదే మతమార్పిడి

బలవంతంగా, మోసపూరితంగా, ప్రలోభపెడుతూ చేసే మత మార్పిళ్లు ఎటువంటివంటే ఒక బాలికకు సహాయం చేసినందుకు బదులుగా ఆమెను లైంగికంగా అనుభవించడం లాంటిదే. ఇటువంటి మత మార్పిళ్లు దేశవ్యాప్తంగా జరిగాయి. ఇది చట్టవిరుద్ధం, చట్ట ప్రకారం శిక్షించదగిన నేరం. స్వామి వివేకానందుడి నుంచి గాంధీ వరకు మహాత్ములందరూ మత మార్పిళ్లను వ్యతిరేకించిన వారే.

**- కేంద్ర సహాయ మంత్రి పీసీ సారంగి**



### పుస్తకం రాస్తున్నా ప్రపంచానికి అన్నీ చెప్తా

"నిరాధార అభియోగాలు చేసిన వారిపై పదేళ్లుగా పోరాడుతున్నాను. సత్యం కోసమే నేను నిలబడ్డాను. నా కథను పుస్తకంగా తెస్తున్నాను. ప్రపంచమంతా దాన్ని చదివి నావేపు ఏం జరుగుతున్నదో తెలుసుకుంటుంది. ఇప్పటికే 80 గంటలపాటు విచారణను ఎదుర్కొన్న నేను ఇంకా సమాధానాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాను"

**- రాబర్ట్ వాద్రా**

## సీఎంతో డీజీపీ భేటీ

**▸▸ ఐపీఎస్ అధికారుల బదిలీలపై చర్చ!**

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): "సీఎం జగన్‌తో డీజీపీ గౌతమ్ సవాంగ్ భేటీ అయ్యారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి మంగళవారం సాయంత్రం వెళ్లిన పోలీస్ బాస్ ఐపీఎస్ అధికారుల బదిలీలపై చర్చించినట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో భారీగా బదిలీలు జరగబోతున్నాయి. డీజీపీగా సవాంగ్‌కు పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం ఏసీబీ డీజీగా కుమార్ విశ్వజీత్‌ను కూడా అదే తరహాలో నియమించింది. ఇతర పోస్టుల్లో ఎవరెవరిని నియమించాలనే దానిపై కసరత్తు చేసి తనతో చర్చించాలని సీఎం జగన్ ఇటీవలే డీజీపీకి సూచించారు. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా శాంతిభద్రతల డీజీ, ఐజీలు, డీఐజీలు, జిల్లాల ఎస్పీల పోస్టుల్లో ఎవరెవరిని నియమించాలనే దానిపై పోలీస్ బాస్ కసరత్తు చేశారు.

## విజిలెన్స్ డీజీగా కసిరెడ్డి

**▸▸ గౌతమ్ సవాంగ్‌కు రోడ్ సేఫ్టీ చైర్మన్ పోస్టు**

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్న కసిరెడ్డి రాజేంద్రనాథ్‌రెడ్డిని ప్రభుత్వం బదిలీ చేసింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా ప్రభుత్వం నియమించింది. మరోవైపు ఇన్‌చార్జి డీజీపీ గౌతమ్ సవాంగ్‌కు ఏపీ రోడ్ సేఫ్టీ ఆథారిటీ చైర్మన్ బాధ్యతలను కూడా ప్రభుత్వం అప్పగించింది.

## ఇష్టానుసారం నగదు డ్రా కుదరదు!

**▸▸ అవసరం ఏదైనా అనుమతి తప్పనిసరి**

**▸▸ ప్రభుత్వం ఆదేశాలు..కొన్ని గుళ్లకి మినహాయింపు**

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లోని అధికారులు 'అవసరాల' పేరుతో ఎప్పుడుబడితే అప్పుడు బ్యాంకుల నుంచి నగదు డ్రా చేసుకునే విధానానికి ప్రభుత్వం చెక్ పెట్టింది. ఉన్నతాధికారుల అనుమతి లేకుండా నగదు డ్రా చేసుకుంటే ఊరుకునేది లేదని స్పష్టం చేసింది. అవసరం ఏదైనా పైఅధికారులకు చెప్పి, వారి నుంచి అనుమతి తీసుకున్న తర్వాతే సంబంధిత బ్యాంకు నుంచి నగదును డ్రా చేసుకోవాలని, ముందుగానే లెక్కలు చూపించాలని ఆదేశించింది. ఈ మేరకు దేవాదాయశాఖ కమిషనర్ ఎం. పద్మ తాజాగా ఆదేశాలు జారీ చేశారు. అయితే, ఆర్‌జేసీ, డీసీ, ఏసీ కేడర్ ఆలయాలను దీని నుంచి మినహాయించారు.

## టీటీడీ సభ్యుల రాజీనామాలు ఆమోదం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): టీటీడీ బోర్డు సభ్యులు పొట్లూరి రమేశ్ బాబు, చల్లా రామచంద్రారెడ్డిలు చేసిన రాజీనామాలనులలను ప్రభుత్వం ఆమోదించింది. టీటీడీ ట్రస్టు బోర్డుకు ప్రత్యేక ఆహ్వానితునిగా ఉన్న కె.రాఘవేంద్రరావు రాజీనామా కూడా ఆమోదించింది.

## తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ పదవికి 'కొల్ల' రాజీనామా

సంతకవిటి, జూన్ 4: రాష్ట్ర తూర్పుకాపు, గాజుల కాపు కార్పొరేషన్ చైర్మన్ పదవికి శ్రీకాకుళం జిల్లాకు చెందిన కొల్ల అప్పలనాయుడు రాజీనామా చేశారు. మంగళవారం విజయవాడలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం చైర్మన్ పదవికి రాజీనామా చేశారు. టీడీపీ బలోపేతానికి కృషిచేస్తానన్నారు

# పాలకమండళ్ల రద్దుకు ఆర్డినెన్స్!

**▸▸ 8న తొలి కేబినెట్‌లో ప్రతిపాదన**

**▸▸ తక్షణమే గవర్నర్‌కు పంపే యోచన**

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా టీటీడీ సహా మిగిలిన దేవాలయాల్లో పాలకమండళ్ల రద్దుకు ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. చట్టప్రకారం పాలకమండలి చైర్మన్‌ను లేదా సభ్యులను తొలగించాలంటే ముందుగా వారికి తప్పనిసరిగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత తొలగిస్తూ ఆదేశాలు జారీ చేయాలి. కానీ, ఈ లోపే ఆ నోటీసులపై వారు కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ఉంది. ఇలా ప్రతి దేవాలయంలోని పాలకమండలికి, వాటి సభ్యులకు నోటీసులు ఇవ్వడం సంక్లిష్టమైన ప్రక్రియ కాగా, నోటీసులు అందుకున్న వారు కోర్టుకు వెళ్తే ప్రభుత్వం అనుకున్నది నెరవేరకపోగా, మొత్తం ప్రక్రియ కోర్టు పరిధిలోకి వెళ్లిపోతుంది. అప్పుడు ప్రభుత్వం ఎలాంటి నిర్ణయమూ తీసుకునే అవకాశం ఉండదు. కాబట్టి, ఒకే ఒక ఆర్డినెన్స్ ద్వారా రాష్ట్రంలో పాలకమండళ్లను రద్దు చేయడానికే ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. ఏపీ చారిటబుల్, హిందూ రిలీజియస్ ఇనిస్టిట్యూషన్స్, ఎండోమెంట్స్ చట్టం - 1987ను సవరించడం ద్వారా ఆర్డినెన్స్‌ను చలామణిలోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. 1987 చట్టానికి కొన్ని సవరణలు ప్రతిపాదించి, ఆ సవరణలకు తగిన విధంగా పాలకమండలిని ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను ప్రభుత్వం కోరనుంది.

### మంత్రుల ప్రమాణం రోజే...

ఏదైనా ఆర్డినెన్సు ప్రతిపాదనను గవర్నర్‌కు పంపాలంటే దానికి కేబినెట్ ఆమోదం తప్పనిసరి. ఇప్పటి వరకు సీఎంగా జగన్ ప్రమాణస్వీకారం చేశారు. మంత్రులెవరూ ఖరారు కాలేదు. సీఎం ఒక్కరే ఉంటే దాన్ని కేబినెట్‌గా పరిగణించే అవకాశం ఉండదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణలో సీఎం కేసీఆర్‌తో పాటు ఒకరు మాత్రమే మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ ఒక్క మంత్రిని కేబినెట్‌గా భావిస్తూ తెలంగాణ సీఎం అనేక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ అంశం అప్పట్లో వివాదాస్పదమైంది. ఈ సందర్భాన్ని ప్రస్తుతం ఏపీ తో పోల్చితే.. కేవలం జగన్ ఒక్కరే ప్రమాణస్వీకారం చేశారు. కాబట్టి, సీఎం ఒక్కరూ ఒకేచేసి ఆ ఆర్డినెన్సును గవర్నర్‌కు పంపితే చట్టపరంగా అది చెల్లుబాటుకాకపోవచ్చు. ఈ నెల 8వ తేదీన కేబినెట్ ప్రకటన, మంత్రుల ప్రమాణం, ఆ వెంటనే తొలి మంత్రివర్గ సమావేశం ఉంటాయని సమాచారం. ఆ రోజు సమావేశంలో ఆర్డినెన్సును ఆమోదించి, వెంటనే గవర్నర్ ఆమోదం కోసం పంపుతారని సమాచారం.

**అసెంబ్లీకి ముందే..:** ఈ నెల 12వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ఉంటాయని వార్తలు వస్తున్నాయి. దీనికి రెండు రోజుల ముందే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభిస్తూ గవర్నర్ నోటిఫికేషన్ జారీ చేయాల్సి ఉంటుంది. ఒక్కసారి నోటిఫికేసన్ జారీ అయితే ఆర్డినెన్సు ప్రతిపాదనలను సాధారణంగా గవర్నర్లు స్వీకరించరు. కాబట్టి, ఈ నెల 10వ తేదీలోగా ఈ ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం పొందాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఒకవేళ కుదరని పక్షంలో అసెంబ్లీ సమావేశాల్లో సభలో సవరణ బిల్లు ప్రవేశపెట్టి ఆ మేరకు చట్టసవరణ ద్వారా పాలకమండళ్లను రద్దు చేసే అవకాశం ఉంది.

## దుర్గగుడిలో స్వీపర్ చేతివాటం

**▸▸ పట్టుకున్న సిబ్బంది.. భార్యాభర్తల అరెస్టు**

విజయవాడ(వన్‌టౌన్), జూన్ 4: బెజవాడ దుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన ఆభరణాలను ఒక చోట నుంచి మరో చోటకి తరలించే క్రమంలో వాటిలో కొన్నింటిని దొంగిలించిన స్వీపర్ దంపతులను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఆలయంలో విధులు నిర్వహిస్తున్న స్వీపర్ సీహెచ్ సింహాచలం, అతని భార్య దుర్గ చేతివాటం ప్రదర్శించారు. పాతబస్తీ మల్లికార్జునపేటకు చెందిన సింహాచలం ఆలయంలో పర్మినెంట్ స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. అతని భార్య దుర్గ కూడా ఆలయంలోని శానిటేషన్ కాంట్రాక్టర్ వద్ద అవుట్ సోర్సింగ్‌పై పని చేస్తున్నారు. ఆలయ అధికారులు మంగళవారం మహా మండపంలో హుండీ కానుకలను లెక్కించేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో హుండీ కానుకలను మహా మండపంలోకి తరలిస్తుండగా సింహాచలం ఓ హుండీలోని 12 గ్రాముల బంగారు ఆభరణాల మూటను దొంగిలించాడు. అక్కడే ఉన్న దుర్గ చేతికి దానినిఇచ్చి పంపుతుండగా, సిబ్బంది గుర్తించి పట్టుకున్నారు. పోలీసులు భార్యాభర్తలను అదుపులోకి తీసుకుని దొంగిలించిన ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఆలయ అధికారుల ఫిర్యాదుపై వారిని అరెస్టు చేశారు. కాగా, సింహాచలం గతంలో కూడా హుండీ లెక్కింపు సమయంలో కానుకలు దొంగిలించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.







# కులోన్మాద హత్య

మామిడిపండ్లు కోసుకున్నందుకు ఓ మనిషిని చంపేస్తారా? ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరిజిల్లా రంగంపేట మండలం సింగంపల్లిలో ఇటీవల జరిగిన దళితయువకుడి హత్య అత్యంత అమానుషమైనది. నాలుగు పండ్లు కోసినందుకు ఆగ్రహించిన తోట కౌలుదారులు ముప్పయ్యేళ్ళ బిక్క శ్రీనును పట్టుకొని తీవ్రంగా కొట్టి, ఆపై గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉరివేశారు. గ్రామస్థులు పరోక్షంగానూ, పంచాయితీ అధికారులు ప్రత్యక్షంగానూ ఈ దుర్మార్గంలో భాగస్వాములైనారు. శ్రీను పడిన హింస, హత్య జరిగిన తీరు చూసినప్పుడు ఈ ఘటన వెనుక అతడి కులం బలంగా పనిచేసిందన్న వాదన కొట్టిపారేయలేనిది. నాలుగు పండ్ల కోసం ఓ నిండు జీవితాన్ని బలితీసుకొని, ఒక నిరుపేద కుటుంబాన్ని ఈ కులోన్మాదులు వీధిపాల్చేశారు.

దొంగతనం చేసే ఉద్దేశంతో అతడు రాలేదనీ, అటుగా పోతూ, వర్షం కారణంగా ఆగి ఈ పనిచేశాడని ఈ కౌలురైతులు ఇద్దరికీ తెలియకపోదు. పెదపూడి గ్రామానికి చెందిన శ్రీను వ్యవసాయకూలీ. భార్య కుమారితో పాటు ఆరేళ్ళు, ఐదేళ్ళ వయసున్న ఇద్దరు పిల్లలున్నారు. వేసవి సెలవుల్లో అత్తగారింట్లో పిల్లలను దింపి వస్తూ మార్గమధ్యంలో పళ్ళు ఏరుకోవడం అతడు చేసిన మహానేరం. రోడ్డున ఆనుకొని వరుసగా ఉన్న మామిడితోటల్లో ఒకదానిలో నేలరాలిన పళ్ళను ఏరడంతోపాటు, కొన్నింటిని కోసేందుకు కూడా ప్రయత్నించాడనీ, అదే సమయానికి అక్కడకు వచ్చిన రైతులిద్దరూ అతడితో వాగ్వాదానికి దిగారని ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు. వీరిద్దరూ ఫోన్ చేసి తోడుగా మరికొందరిని అక్కడకు రప్పించి అంతా కలిసి శ్రీనుపై దాడిచేశారు. అతనెప్పుడూ ఈ దారిన ప్రయాణించినవాడు కాకపోవడంతో, అక్కడ రాలిన పండ్లకు కూడా మనిషి ప్రాణాలు తీసే శక్తి ఉంటుందని అతడికి తెలియదు. మార్గమధ్యంలో గాలివానతో అతడు తోటలోకి రావల్సివచ్చి, కొన్నింటిని ఏరుకోవడంతో పాటు, మరికొన్నింటిని తెంపి కూడా ఉండవచ్చు. కానీ, తోటను రక్షిస్తున్నవారు ఇందుకు శిక్షగా అతడిని చిత్రవధలు పెట్టి చంపేయడమన్నది ఊహకు కూడా అందని ఘోరం. తీవ్రంగా గాయపడిన శ్రీనును వీరంతా ఆ తరువాత పంచాయితీ కార్యాలయంలో నిర్బంధించారు. కొనప్రాణంతో ఉన్న మనిషిని బంధించడానికి పంచాయతీ సిబ్బంది తాళాలు ఇచ్చి మరీ సహకరించడం అమితాశ్చర్యం కలిగించే విషయం. శ్రీనును పంచాయతీ ఆఫీసుకు తెచ్చిన తరువాత కూడా అందరూ కలసి కర్రలతో కుళ్ళబొడిచి, మర్మాంగాలపై కొట్టి చంపేశారని అంటున్నారు. చనిపోయిన తరువాత అతడి మెడకు దుప్పటి కట్టి సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడదీసి ఆత్మహత్యగా నమ్మించే ప్రయత్నం జరిగింది. తమ తోటలో కాయల్ని దొంగలించిన వ్యక్తిని పంచాయితీ కార్యాలయానికి తెచ్చి, తీర్పు కోసం గ్రామ పెద్దల్ని పిలుచుకువచ్చేసరికి అతడు ఆత్మహత్య చేసుకున్నాడని కౌలుదారులు ఇద్దరూ పోలీసులకు కట్టుకథ చెప్పారు. కానీ, మోకాళ్ళు నేలను తాకుతూ, ఒళ్ళంతా రక్తం ఓడుతున్న శ్రీను మృతదేహం ఇది బలవన్మరణం కాదనీ, కులోన్మాద హత్య అని విస్పష్టంగా చెబుతున్నది. ఇంతటి దుర్మార్గాన్ని చూస్తూ సింగంపల్లి గ్రామస్థులంతా మౌనంగా ఉండిపోవడం మరీ విచిత్రం. సమీపంలో వైద్యుడు, మందుల దుకాణం ఉన్నా ఎవరూ శ్రీనుకు వైద్యం అందించే ప్రయత్నం చేయలేదు. చావుబతుకుల మధ్య ఉన్నవాడిని ఇలా తెచ్చినందుకు అభ్యంతరపెట్టాల్సిన పంచాయితీ సిబ్బంది తాళాలు ఇచ్చి మరీ అమానుషత్వంలో పాలుపంచుకున్నందుకు నిజానికి వారిపై మరిన్ని కేసులు నమోదు చేయాలి. పిల్లలను దిగబెట్టి తిరిగివస్తాడని ఎదురుచూస్తున్న భార్యకు పొరుగురులో భర్త హత్యకు గురయ్యాడని ఎవరో ఆటోడ్రైవర్ చెబితే కాని తెలియలేదు.

పోలీసులు రాజీకుదర్చేందుకు ప్రయత్నించడం, బాధితులు ఆందోళనకు దిగడం, ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, రాజకీయనాయకుల ప్రవేశంతో చివరకు విధిలేక కేసు నమోదు చేయడం ఇటువంటి ఘటనల్లో షరామామూలే. శ్రీను హత్యఘటనలో ఆదిలో నిర్లక్ష్యంగా, కుట్రపూరితంగా వ్యవహరించిన పోలీసులు ఇప్పటికైనా బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేకూర్చే విధంగా వ్యవహరించాలి. కాస్తంత నష్టపరిహారం అందించినంత మాత్రాన ఆమెకు న్యాయం జరిగిపోయినట్టు కాదు. పబ్లిక్‌ప్రాసెక్యూటర్ ఎంపిక నుంచి విచారణను త్వరితగతిన పూర్తిచేసి, నిందితులకు శిక్షపడే వరకూ అన్ని దశల్లోనూ ప్రభుత్వం ఆమె పక్షాన నిలవాలి. నాలుగు మామిడికాయలకోసం ఓ దళిత యువకుడిని ప్రభుత్వ కార్యాలయంలో ప్రాణాలు తీసి, ఆత్మహత్యగా చిత్రీకరించడానికి అందరూ కలసి ప్రయత్నించిన ఈ ఘటన దేశంలో ఇప్పటికీ మనువాదమే బలంగా ఉన్నది తప్ప రాజ్యాంగం కాదని స్పష్టం చేస్తున్నది. గ్రామాల్లో పాతుకొనిపోయిన కులాహంకారానికీ, భూస్వామ్యపోకడలకీ ఈ ఘటన నిదర్శనం. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రజాస్వామ్య సంస్థలు, వ్యక్తులు కులోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలను, కార్యక్రమాలను ఉధృతం చేయాలి.

# కాంగ్రెస్ భవిష్యత్తు ఏమిటి?

ఇండియాగేట్



■ ఎ. కృష్ణారావు

'మా నాయకుడిది చాలా సున్నితమైన మనస్తత్వం. సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఘోరపరాజయం నుంచి ఆయన తేరుకోలేకపోతున్నారు' అని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సన్నిహితుడు ఒకరు చెప్పారు. ఈ ఓటమి రాహుల్‌నే కాదు, వందేళ్లకు పైగా చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూడా పూర్తిగా దిగ్భ్రమలో ముంచేసింది. అటు అక్బర్ రోడ్‌లోని ఏఐసిసి కార్యాలయం, ఇటు తుగ్లక్ లేన్‌లోని రాహుల్ గాంధీ నివాసంలో విషాదపు నీలి మేఘాలు అలముకున్నాయి. నిన్నమొన్నటి వరకూ పార్టీ నేతలు, మిత్రపక్షాల నేతల రాకపోకలతో కళకళలాడిన రాహుల్ గాంధీ నివాసంలో ఒక దుస్సహ ప్రశాంతత నెలకొంది. 'రాహుల్ గాంధీ ఇంట్లోనే ఉన్నారు. కాని ఆయన ఎవర్నీ కలుసుకోవడం లేదు. తప్పనిసరి అయితే తప్ప బయటకు రావడం లేదు' అని ఆయన సన్నిహితులు చెప్పారు. ఎందుకు రాహుల్ గాంధీ ఈ ఓటమిని వ్యక్తిగతంగా తీసుకున్నారు? ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి గట్టి పోటీనివ్వగలమని ఆయన బలంగా విశ్వసించారు. కాంగ్రెస్‌కు కనీసం 140 సీట్లు వస్తాయని ఆయన లెక్కలు వేసుకున్నారు. మోదీకి బలమైన ప్రత్యామ్నాయం నిర్మించగలనని ఆయన భావించారు. కాని కాంగ్రెస్ 52 సీట్లకే పరిమితం కావడంతో ఆయన దిగ్భ్రాంతి చెందారు. అంతేకాదు, తాను స్వయంగా అమేథీలో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ చేతుల్లో చిత్తుగా ఓడిపోయారు. లోక్‌సభలో మరోసారి ప్రతిపక్ష హోదా కూడా పొందలేని దుస్థితిలో కాంగ్రెస్ పడిపోయింది. దీనితో పార్టీ నాయకత్వం తనకు వద్దని, ఎవరైనా ఎన్నుకొమ్మని ఆయన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో చెప్పి ఇంటికి వెళ్లిపోయారు. జూన్ 1న జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా బాధ్యతలు చేపట్టాలని ఆయనపై సోనియా, పార్టీ పెద్దలు ఒత్తిడి తెచ్చారు. కాని ఆయన అందుకు కూడా నిరాకరించారు. చివరకు అనారోగ్య పరిస్థితిలో ఉన్న 72 ఏళ్ల కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీయే పార్టీ పార్లమెంటరీ పదవిని స్వీకరించాల్సి వచ్చింది. ఈ అయిదేళ్లూ సోనియా గాంధీ కానీ, ఆమె పార్టీ నేతలు కానీ ఒక మత్తగజంలా వీరవిహారం చేస్తున్న నరేంద్రమోదీని ఎలా ఎదుర్కోగలరో ఎవరూ ఊహించలేని పరిస్థితి నెలకొంది. ఒక రకంగా చూస్తే మోదీ, అమిత్ షా ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీని చావుదెబ్బ తీశారు. మోదీ గతంలో గుజరాత్‌లో తనను మృత్యుబేహారి అని అభివర్ణించిన సోనియాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీని ఎలా తుత్తునియలు చేశారో అలానే తనను చోర్ అన్న రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీని కూడా చిదిమివేశారు.

నిజానికి కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించేందుకు రాహుల్ నిరాసక్తంగానే ఒప్పుకున్నారు. 2004లో ఆయన తొలి సారి ఎంపీగా ఎన్నికైనప్పటికీ లోక్‌సభలో క్రియాశీలకంగా ఎప్పుడూ కనపడలేదు. మధ్యమధ్యలో ఆయన రోజుల తరబడి, ఒకోసారి నెలల తరబడి అదృశ్యమయ్యేవారు. లోక్‌సభకు ఆయన హాజరైన సందర్భాలు, చర్చల్లో పాల్గొన్న సందర్భాలు చాలా తక్కువ. మన్మోహన్‌సింగ్ సర్కార్‌లో ఆయన మంత్రిపదవి కూడా చేపట్టలేదు. 2009లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఏ మరోసారి అధికారంలోకి వచ్చినప్పుడు కూడా ఆయన వైఖరి మారలేదు. 2007లో ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి చేపట్టిన తర్వాత యువజన కాంగ్రెస్, జాతీయ విద్యార్థి సంఘం (ఎన్ఎస్‌యుఐ) బాధ్యతలను ఆయనకు అప్పగించారు. 2013లో ఆయన పార్టీ ఉపాధ్యక్ష పదవిని చేపట్టారు. చివరకు 2017లో ఆయన పార్టీ అధ్యక్ష బాధ్యతను తలకెత్తుకున్నారు.

నిజానికి రాహుల్ గాంధీ ఒక ఎంపీ స్థాయి నుంచి ఒక జాతీయ పార్టీ అధ్యక్ష పదవికి ఎంపికయ్యేందుకు చేసిన బృహత్కార్యాలేమిటి? ఎంపీగా ఒక మంచి పార్లమెంటేరియన్‌గా, దేశ సమస్యలపై అనర్గళంగా మాట్లాడేందుకు వీలుగా తనను తాను మార్చుకున్నారా? తన తల్లి హయాంలోని యుపిఏ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఆ సువర్ణావకాశాన్ని వినియోగించుకుని ఒక నాయకుడిగా ఎదిగేందుకు ప్రయత్నించారా? తనకు అప్పగించిన యువజన కాంగ్రెస్, విద్యార్థి సంఘాలలో వినూత్నమైన, నిర్మాణాత్మకమైన మార్పులు తీసుకువచ్చి దేశమంతటా యువతను, విద్యార్థులను ఆకర్షించగలిగారా? ఆయన హయాంలో యువజన కాంగ్రెస్ పదవులకు నాయకుల పుత్రులు ఎంపిక కాకుండా, డబ్బుల ప్రమేయం లేకుండా చేయలేకపోయారు. కాంగ్రెస్ పార్టీలో ప్రత్యామ్నాయం లేనందువల్లనే, సోనియా ఆరోగ్యం దెబ్బతిన్నందువల్లనే ఆయన కాంగ్రెస్ నాయకత్వ పదవిని చేపట్టగలిగారు. పుత్రవాత్సల్యం వల్ల సోనియా తన కూతుర్ని కాక కుమారుడిని ప్రోత్సహించినప్పటికీ ఆయన ఆమె ఊహించినంత బలమైన ప్రజానాయకుడుగా ఎదగలేకపోయారు.



srini

**ఇప్పటికైనా ఐదేళ్ళపాటు పార్టీని క్రింది స్థాయి నుంచి బలోపేతం చేసి, కొత్తతరాన్ని తీసుకువచ్చి బిజెపికి బలమైన ప్రత్యామ్నాయంగా మార్చగల శక్తి తనకు ఉన్నదా లేదా అని రాహుల్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. అలా లేనప్పుడు ఆ విషయం అంగీకరించి మరో నేత ఎంపికకు దోహదం చేయాలి. ఈ వయస్సులో సోనియాపై పార్టీ భారం మోపడం అంత సముచితం కాదు. దేశంలో కాంగ్రెస్ బలోపేతం కాకుండా బిజెపిని సమీప భవిష్యత్తులో ఎవరూ అధికారం నుంచి దూరం చేయలేరు. ఆ విషయం తెలుసు కనుకే మోదీ కాంగ్రెస్ విముక్త భారత్‌పై ఎక్కువ దృష్టి సారించారు.**

యుపిఏ చివరి రోజుల్లో రాహుల్ గాంధీ కొంత క్రియాశీలకంగా మారారు. ఒక మంచి వక్తగా మారేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. కాని అప్పటికే నరేంద్ర మోదీ అనే వ్యక్తి ఉధృతంగా రాజకీయ యవనికపై ఒక మహానటుడిగా, ఒక మహావక్తగా ముందుకు రావడంతో రాహుల్ శక్తి సామర్థ్యాలు ఆయనతో సరితూగలేకపోయాయి. పై పెచ్చు యుపిఏ పదేళ్ల హయాంలో తలెత్తిన కుంభకోణాలు, అవినీతి ఆరోపణలతో మోదీకి తిరుగులేకుండా పోయింది. కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే అతి ఘోరమైన ఓటమి ఎదుర్కొని కేవలం 44 సీట్లు సాధించింది. నిజానికి ఇది రాహుల్ గాంధీ ఓటమి కాదు. ఒక రకంగా సోనియాగాంధీ నేతృత్వంలోని యుపిఏ ఓటమి. పదేళ్ల మన్మోహన్ సింగ్ ప్రభుత్వం పట్ల ఏర్పడిన ప్రజా వ్యతిరేకత వల్ల, ఆ ప్రభుత్వం చేసిన అనేక తప్పిదాల వల్ల, కేసీఆర్, జగన్ లాంటి అనేకమందిని దూరం చేసుకున్నందువల్ల కలిగిన ఓటమి. గుజరాత్‌లో తిరుగులేని విజయాలు సాధించి దేశంలో మధ్యతరగతి ఆశలకు ప్రతిబింబంలా, హిందుత్వ శక్తులకు ప్రతినిధిలా అవతరించిన మోదీని సైద్ధాంతికంగా ఎదుర్కోలేనందువల్ల సైద్ధాంతిక దారిద్ర్యంలో తలమునకలై ఉన్న కాంగ్రెస్‌కు ఎదురైన ఓటమి అది. 2014 ఓటమిని రాహుల్ గాంధీకి అంటగట్టడం భావ్యం కాదు.

కాని 2019లో కాంగ్రెస్ పార్టీ ఎదుర్కొన్న ఓటమి ఖచ్చితంగా రాహుల్ గాంధీ ఓటమే. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ నాయకుడైతే అయ్యారు కాని తనను తాను నరేంద్ర మోదీకి పోటీగా బలమైన నాయకుడుగా మార్చుకోలేకపోయారు. మోదీ, అమిత్ షాల నేతృత్వంలో బిజెపి వ్యూహాత్మకంగా అనేక రాష్ట్రాల్లో ఎదుగుతుంటే కాంగ్రెస్ పార్టీ తాను బలంగా ఉన్న రాష్ట్రాల్లో కూడా బలహీనంగా మారిపోయింది. ఒడిషా, తెలంగాణ, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో బలపడేందుకు రాహుల్ ఎలాంటి వ్యూహరచన చేయలేకపోయారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోను, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రాల్లోను ఆ పార్టీ స్థానాన్ని క్రమంగా ఆక్రమించుకుంటూ వచ్చిన బిజెపి పశ్చిమ బెంగాల్, త్రిపురలో వామపక్షాల స్థానాన్ని కూడా కమ్ముకుంటూ వచ్చింది. రాహుల్ గాంధీ తాను 15 ఏళ్లుగా రాజకీయాల్లో ఉండి తడుముకోకుండా మాట్లాడగలిగిన స్థితికి చేరుకున్నారు. అందరూ తనను "పప్పూ" అనే పిలిచే పరిస్థితి నుంచి ఆయన బాగానే మాట్లాడుతున్నాడని, ఆయనకు కూడా దేశ సమస్యలు తెలుసునని అనిపించుకునేంతవరకూ రాగలిగారు. దేశంలో మోదీ గురించి ఎంతమందికి తెలుసో, రాహుల్ గాంధీ కూడా అంత మందికి తెలుసుననే వరకూ గుర్తింపు పొందగలిగారు. పెద్ద నోట్లరద్దు, జీఎస్టీ, రాఫెల్, బ్యాంకింగ్ కుంభకోణాలు రాహుల్‌కు మాట్లాడేందుకు అస్త్రాలను అందించాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో రాహుల్ మోదీకి గట్టి పోటీనివ్వగలుగుతున్నారనే అనుకునే పరిస్థితి ఏర్పడింది. దేశంలో పలు చోట్ల తలెత్తిన దళితులు, రైతుల ఆందోళన, గుజరాత్‌లో పటేల్స్ ఆందోళన కొంత రాహుల్‌కు నైతిక స్థైర్యాన్నిచ్చాయి. వాటిని ఆయన ఓట్లుగా మలచుకోగలిగే వ్యూహరచన చేయలేకపోయారు. బిజెపికి దేశంలో దాదాపు 38 శాతం ఓట్లు వస్తే కాంగ్రెస్‌కు అందులో సగం 19 శాతం ఓట్లు వచ్చాయి. కాని సీట్ల విషయంలో మాత్రం బిజెపికి కాంగ్రెస్‌కు హస్తిమశకాంతరం ఉన్నది. జాతీయ స్థాయిలో మోదీకి సమానమైన పోటీ నివ్వగలిగే స్థితిని రాహుల్ సంపాదించుకోలేకపోవడమే ఇందుకు కారణం. మోదీ, షాల రాజకీయ వ్యూహాలకు, ఎత్తుగడలకు అనుగుణంగా రాహుల్ పావులు కదపలేకపోయారు. దేశంలో ఇతర ప్రతిపక్షాలను కూడగట్టగలగడంలో సోనియాకు వున్న చతురతను కూడా రాహుల్ ప్రదర్శించలేకపోయారు. కర్ణాటకలో బిజెపిని ప్రభుత్వం ఏర్పాటు చేయకుండా అడ్డుకుని కుమారస్వామిని ముఖ్యమంత్రి చేసినప్పుడు ఆ వేదికపై మాయావతితో సహా దేశంలో ప్రతిపక్ష నేతలంతా ఏకమైనప్పటికీ ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మోదీకి వ్యతిరేకంగా దేశంలో బలమైన విపక్ష సంఘటనను ఏర్పాటు చేయడంలో విజయవంతం కాలేకపోయారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బుందేల్‌ఖండ్ ప్రాంతంలో మాయావతికి కొన్ని సీట్లు కేటాయించి ఉంటే, జాతీయ స్థాయిలో తర్వాతి కాలంలో ఒక బలమైన కూటమి ఏర్పడి ఉండేది. మాయావతి, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి నేతలతో సయోధ్య ఏర్పర్చుకోనందువల్లనే దేశంలో ప్రతిపక్షాలు కకావికలయ్యాయి. చివరకు రాహుల్ గాంధీ నాయకత్వాన్నే దేశంలో విపక్షాలు శంకించే పరిస్థితి ఏర్పడింది. పోనీ బిజెపితో ముఖాముఖి తలపడ్డ రాష్ట్రాల్లోనైనా కాంగ్రెస్ గట్టి పోటీ ఇవ్వగలిగిందా అంటే అదీ జరగలేదు. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మోదీకి ముచ్చెమటలు పట్టించిన కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల వరకు వచ్చేసరికి చతికిలపడింది. అదే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో కూడా జరిగింది. ఒక జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్సే బిజెపిని ఎదుర్కోలేనప్పుడు ప్రాంతీయ పార్టీలు మాత్రం ఏమి చేయగలవు?

కమల్ నాథ్, అశోక్ గెహ్లాట్ వంటి నేతలు తమ వారసుల ఎంపిక పట్ల చూపిన తహతహ కాంగ్రెస్‌ను గెలిపించడం పట్ల చూపలేదని రాహుల్ గాంధీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. మరి తమను తాము గెలిపించుకోవడానికి సోనియా, రాహుల్‌లు అమేథీ, రాయబరేలీల్లో ఎస్‌పి, బిఎస్‌పిలతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవడం మాటేమిటి? ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు దాటి ఉంటే పార్లమెంటరీ పార్టీ నేతగా రాహుల్ గాంధీ ఎన్నికయ్యేవారనడంలో సందేహం లేదు. అలా జరగనందుకు ఆయన ఆ బాధ్యతలను తల్లిపై నెట్టివేశారు. నిజానికి నరేంద్రమోదీ రెండవసారి అధికారంలోకి రావడం పెద్ద విషయమేమీ కాదు. మన్మోహన్ సింగ్ కూడా రెండవసారి అధికారంలోకి వచ్చారు. ఆడ్వాణీకి ప్రధానమంత్రి అయ్యేందుకు బిజెపి కనీసం రెండుసార్లు అవకాశం ఇచ్చింది. రెండు సార్లూ ఆయన విఫలమయ్యేసరికి నరేంద్రమోదీ రంగ ప్రవేశం చేయాల్సి వచ్చింది. ఆడ్వాణీ మనసుకు జరిగిన గాయంతో పోలిస్తే రాహుల్ మనసుకు తగిలిన గాయం చాలా తక్కువ. ఆడ్వాణీ కష్టపడి పార్టీని బలోపేతం చేసినప్పటికీ ఆయనకు ఫలితం దక్కలేదు. రాహుల్ పార్టీని బలోపేతం చేయకపోయినప్పటికీ మోదీని ఢీకొనే అవకాశం లభించింది. కనుక ఆయన అంత బాధపడనక్కర్లేదు. ఇప్పటికైనా ఐదేళ్ళపాటు పార్టీని క్రింది స్థాయి నుంచి బలోపేతం చేసి, కొత్తతరాన్ని తీసుకువచ్చి బిజెపికి బలమైన ప్రత్యామ్నాయంగా మార్చగల శక్తి తనకు ఉన్నదా లేదా అని రాహుల్ ఆత్మవిమర్శ చేసుకోవాలి. అలా లేనప్పుడు ఆ విషయం అంగీకరించి మరో నేత ఎంపికకు దోహదం చేయాలి. ఈ వయస్సులో సోనియాపై పార్టీ భారం మోపడం అంత సముచితం కాదు. దేశంలో కాంగ్రెస్ బలోపేతం కాకుండా బిజెపిని సమీప భవిష్యత్తులో ఎవరూ అధికారం నుంచి దూరం చేయలేరు. ఆ విషయం తెలుసు కనుకే మోదీ కాంగ్రెస్ విముక్త భారత్‌పై ఎక్కువ దృష్టి సారించారు. రాజకీయాల్లో సున్నిత మనస్కులకు స్థానం ఉండదు. మోదీ లాంటి రాటుదేలినవారే ఏదైనా సాధించగలరు.

**(ఆంధ్రజ్యోతి ఢిల్లీ ప్రతినిధి)**

# అరుదైన ప్రచురణకర్త

మే 26వ తేదీన కన్నుమూసిన ప్రముఖ ప్రచురణ కర్త పేరేప పూరణ్ చంద్ జోషీ (1939–2019)ది అరుదైన వ్యక్తిత్వం. జోషీ చదివింది విజ్ఞాన శాస్త్రం. ఆయన చేసింది లెక్చరర్ ఉద్యోగం. కానీ, స్థిరపడింది పుస్తక ప్రచురణ రంగంలో. జోషీ సాంగత్యం నిఘంటువులూ, పదకోశాలూ, పారిభాషిక వృత్తిపద కోశాలతోనే ఎక్కువ! ఆయన మిత్రుల్లో ఎక్కువమంది వామపక్ష మేధావులూ, అభ్యుదయ రచయితలూను. సామాన్య పాఠకుల కోసం కాల్పనిక రచనలు చేసే వాళ్ళతో జోషీకి సన్నిహిత పరిచయాలు ఉన్నా, ఆయన పరిశోధకులకు మాత్రమే పనికొచ్చే పుస్తకాలు వేసేవారు. "నాలుగు రూపాయలొచ్చే ఫిక్షన్ ఎవరైనా వేస్తార్రా వీటి జోలికి ఎవడూ పోడు! అంచేత, మనకి తప్పడం లేదు!!" అని చెప్పడమే కాకుండా, చివరిదాకా దాన్నే ఆచరించారు. అరుదైన ఎకడెమిక్ స్వభావం ఉన్న డెక్కన్ స్టడీస్ లాంటి పత్రికల కోసమే ఆయన తన శక్తియుక్తులన్నీ ధారపోశారు.

జోషీ చిట్టచివరి ప్రయోగం 'ప్రాచీ' ప్రచురణ సంస్థ స్థాపన. ఆ సంస్థను నిర్వహించలేనని అనుకున్న తరుణంలో దాన్ని 'ప్రజాశక్తి' వారికి అప్పజెప్పి హుందాగా పక్కకు తప్పుకున్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ, సభలూ సమావేశాల్లో లలితతో కలిసి తప్పనిసరిగా హాజరయ్యేవారు. ముఖ్యంగా 2013 లో మృత్యుంజయుడు శతజయంతి ప్రారంభ సభ నాటికి జోషీ ఆరోగ్యంగా ఉన్నారు. క్రమంగా వృద్ధ్యాప్యం పులిపంజా విసిరింది జాషువా 'పిరదౌసి'లో అన్నట్లుగా! గాంధీ నగర్‌లో ఉండే రోజుల్లో కొంతమంది ఎప్పుడైనా వెళ్లి చూసి వచ్చేవాళ్ళు. పుప్పాలగూడా నివాసం వృద్ధ దంపతులకు ఒకింత ప్రశాంతత ఇచ్చివుండవచ్చు కానీ, మనుషులంటే వెంపర్లాడే జోషీకి వాళ్ళు దూరమైపోయారు.

నివాళి



**పేరేప పూరణ్ చంద్ జోషీ (1939–2019)**

**కాల్పనిక రచనలు చేసే వాళ్ళతో జోషీకి సన్నిహిత పరిచయాలు ఉన్నా, ఆయన పరిశోధకులకు మాత్రమే పనికొచ్చే పుస్తకాలు వేసేవారు. "నాలుగు రూపాయలొచ్చే ఫిక్షన్ ఎవరైనా వేస్తార్రా వీటి జోలికి ఎవడూ పోడు! అంచేత, మనకి తప్పడం లేదు!" అని చెప్పడమే కాకుండా, చివరిదాకా దాన్నే ఆచరించారు. అరుదైన వ్యక్తిత్వాలు ఉన్నవాళ్ళు చాలామందే కనిపిస్తారు. కానీ, దాన్ని తాను చేసే పనిలో ప్రతిఫలింపచేయగల వాళ్ళు ఎక్కువమంది ఉండరు. అలా, తక్కువమందిలో అరుదైన వ్యక్తిత్వం పీపీసీ జోషీది.**

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ రూపురేఖలను మార్చిన వాడు జోషీ. ఆనాటి ఆంధ్రప్రదేశ్‌లో 'విశాలాంధ్ర' సంస్థను ప్రథమ స్థానంలో నిలబెట్టింది ఆయనే. పీపుల్స్ పబ్లిషింగ్ హౌస్ ప్రచురణల రాశినీ వాసినీ ఇబ్బడిముబ్బడిగా పెంచిందీ ఆయనే. దశాబ్దాల తరబడి అనారోగ్యం ఒకవంక పీడిస్తున్నా చిరునవ్వుతో భారీ బాధ్యతలు నెత్తిన వేసుకున్న వ్యక్తిత్వం జోషీది. పార్టీ యంత్రాంగంలో భాగంగా ఉన్నప్పుడూ, స్వతంత్ర ప్రచురణ సంస్థ నిర్వహించినప్పుడూ ఆయన మాటల్లో గానీ చేతల్లో గానీ పెద్ద తేడా కనిపించకపోవడం ఓ విశేషం. డెక్కన్ స్టడీస్ లాంటి పత్రిక నిర్వహణలో ఆయన పాత్ర మరవరానిది. డాక్టర్ రాజ్ బహదూర్ గౌర్, కెఎల్ మహేంద్ర లాంటి 'అరుదైన పక్షుల' అసాధారణ ఆలోచనలను పుస్తకాలలో సంకలించి, ముందు తరాలకు అందించిన దీర్ఘదర్శి. స్నేహశీలిగానూ, కలుపుగోలు మనిషిగానూ జోషీని తెలిసినవాళ్ళు తెలుగునాట వేల సంఖ్యలో ఉంటారు. అయితే విద్యార్థి దశలో జోషీ చురుకైన ఉద్యమకార్యకర్త అనీ, సైన్స్ విద్య పఠన పాఠనాలకు సంబంధించి ఆయనకు ప్రగతిశీల భావాలు ఉండేవనీ, జోషీ కొంతకాలం నారాయణగూడ న్యూ సైన్స్ కాలేజ్‌లో అధ్యాపకుడిగా పని చేశారని, ప్రాచీన తెలుగు సాహిత్యంతో ఆయనకు మంచి పరిచయం ఉందనీ చాలామందికి తెలియదు. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 'వైద్యక పరిభాష' లాంటి పుస్తకం రాసిన సంగతీ, పండిత గోపాలాచార్యులు తెలుగులో 'మాధవ నిదానం' అనే గ్రంథం సంకలించారనీ జోషీకి తెలుసనీ, వాటి ప్రచురణకు ఆయన కలలు కన్నారనీ తెలిసిన వాళ్ళు తక్కువ. సీపీఐ జాతీయ సమితి కోశాధికారిగా ఉన్న జోషీ, ఉద్యమ అవసరాల నిమిత్తమే ప్రచురణకర్తగా పరిణమించారనే విషయం తెలిసిన వాళ్ళు పుంజీడు మందే మిగిలారిప్పుడు.

కొడవటిగంటి కుటుంబరావు మనకు సినిమా ప్రొడ్యూసర్స్ లేరనీ, సినిమాలకు డబ్బు పెట్టుబడి పెట్టేవారినే ఆ పేరుతో పిలవడం తప్పని అనేవారు. వాళ్ళని ఫిలిం ఫైనాన్సియర్స్ అనాలని కొ.కు. అభిప్రాయం. వాళ్ళ కార్యాచరణ ఆర్థిక వ్యవహారాలకు పరిమితం. ప్రొడ్యూసర్ అనేవాడు సినిమాకు పనికొచ్చే కథను ఎంపిక చెయ్యడం మొదలుకుని కాస్టింగ్ వరకూ అన్నీ చూస్తాడు. కానీ, వేల కోట్ల డాలర్ల పెట్టుబడులతో సినిమాలు తీసే హాలీవుడ్‌లో కూడా ఇలాంటి పరిస్థితి ఉందో లేదో? అదలా ఉంచండి పుస్తక ప్రచురణ రంగంలో కూడా ఇలాంటి ఒక తప్పు చిరకాలంగా జరుగుతోంది. పుస్తకాల క్రయవిక్రయాలు చేసేవాళ్ళనీ, ముద్రించేవారినీ మనం ప్రచురణకర్తలనే ముద్దుపేరుతో పిల్చుకుంటాం. వాస్తవానికి పుస్తక ప్రచురణ ఓ సుదీర్ఘ, సంక్లిష్ట క్రమం. పుస్తకాల క్రయవిక్రయాలు ఆ క్రమంలో చిట్టచివరి ఘట్టాలు మాత్రమే. ఫలానా పుస్తకం ప్రచురణార్హమా కాదా? ఎన్ని కాపీలు వెయ్యొచ్చు? ఏయే సెంటర్లలో వాటిని వినియోగదార్లకు అందుబాటులో ఉంచాలి? పుస్తకాల కొనుగోలుదార్లకీ, వినియోగదార్లకీ తేడా ఏమిటి? రచయితలకు ఎలాంటి ప్రోత్సాహం కల్పిస్తే మంచి సాహిత్యం మంచి పాఠకులకు చేరుతుంది? అలా చేర్పించే యంత్రాంగం ఎలా రూపుదిద్దుకుంటుంది? పుస్తకాల వెలలో ఈ యంత్రాంగానికి ఎంత భాగం ముట్టచెప్పవచ్చు? ఇలాంటి విషయాలపై ప్రచురణకర్తలకు కచ్చితమైన అభిప్రాయాలు ఉండాలి.

జోషీకి ఈ అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలు ఉండేవి. 'విశాలాంధ్ర', పీపీఎచ్ లాంటి సంస్థల్లో ఆ అభిప్రాయాలను ఆయన ఎంతవరకూ అమలు చెయ్యగలిగారో ఆయన మిత్రులకు తెలుసు. 'ప్రాచీ' విషయంలో ఆయనకు మరింత స్వాతంత్ర్యం ఉండేది. అందుకే ఆ సంస్థ అలాంటి పుస్తకాలు ప్రచురించగలిగింది. ఉదాహరణకు పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి 1943లో రాసిన 'ప్రాకృత గ్రంథకర్తలూ ప్రజాసేవానూ' పుస్తకం మరొకరు పునర్ముద్రించ గలిగేవారా? ఇంత చేశారు కనకనే జోషీ పోయారంటే అంత బాధపడుతున్నారు. అరుదైన వ్యక్తిత్వాలు ఉన్నవాళ్లు చాలామందే కనిపిస్తారు. కానీ, దాన్ని తాను చేసే పనిలో ప్రతిఫలింపచేయగల వాళ్ళు ఎక్కువమంది ఉండరు. అలా, తక్కువమందిలో అరుదైన వ్యక్తిత్వం జోషీది.

■ మందలపర్తి కిషోర్

*(నేడు జోషి సంస్మరణ సభ)*

# అవును నేను మానవుణ్ణి

పుట్టుకతో ప్రకృతి వరపుత్రుణ్ణి
నేడు వికృతికి ఆకృతిని ఇచ్చిన
ఆధిపత్యాన్ని
అవును నేను మానవుణ్ణి

పర్యావరణ నాశనానికి పూనుకున్న
ప్రమాదాన్ని
అణువులు సృష్టించి విస్ఫోటనం
చేసే అహంభావ వినాశనాన్ని
పవిత్ర గంగా జలాలను
అపవిత్రం చేస్తున్న పరమ పాపిని
నా ఆయువు నిలిపే వాయువుల్ని
హరిస్తున్న కాలయముణ్ణి
అవును నేను మానవుణ్ణి

పంచభూతాలకు ప్రమాదం
తెస్తున్న మహా వంచకుడిని
ప్లాస్టిక్ భూతాన్ని
ఆవాహన చేసుకున్న మాంత్రికుణ్ణి
యంత్ర రాక్షసికి దాస్యం చేస్తున్న
తాంత్రికుణ్ణి
అవును నేను మానవుణ్ణి

సూర్య కిరణాలతో రణాలు
చేస్తున్న యుద్ధ పిపాసిని
ఓజోన్ గర్భాన్ని చీలుస్తూ
నింగి తల్లికి గర్భ శోకం
కలిగిస్తున్న దారుణాన్ని

పీల్చే గాలి, కాల్చే నిప్పు
సాగే ఏరు, తాగే నీరు
పండే పంట, ఉండే నేల
ఇలా అభివృద్ధి పేరుతో
ప్రకృతి తనువులో
అణువణువూ కాలుస్తున్న
దాహాన్ని దహనాన్ని
కాలుష్యం కలంతో
పుడమి తల్లి నుదుటిపై
కర్కశ రాతను
ఎడా పెడా రాస్తున్న
వికృత విధాతని

సకల చరాచర సృష్టికి విఘాతాన్ని
కలిగిస్తున్న వినాశనాన్ని
అవును, నేను నిస్సందేహంగా
మానవ రూపంలో ఉన్న
దానవుడిని
మరి మనిషిగా మారేదెలా?
ప్రేమగా ప్రకృతిని పూజిస్తే తప్ప
ఆర్తితో పర్యావరణాన్ని ప్రేమిస్తే
తప్ప

**– ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి**
అధ్యక్షులు, తెలుగు భాషా పరిరక్షణ సంఘం

*(నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం)*

**వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన చిరునామా**
ఎడిట్‌పేజీ, ఆంధ్రజ్యోతి, ప్లాట్–76, అశ్వినీ లే ఔట్, హుడా హైట్స్, రోడ్ నంబరు 70, జూబిలీ హిల్స్, హైదరాబాద్–500033.
మెయిల్: editpage@andhrajyothy.com

# జగన్ ముందు ఉన్నవి సవాళ్లు కాదు, బాధ్యతలు!

అవినీతి రహిత పాలన అందిస్తామని, రాష్ట్రంలో వినూత్న, విప్లవాత్మకమైన పాలన అందిస్తామని మే 30న నవ్యాంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. నవరత్నాల పథకాల అమలులో భాగంగా అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్‌ను విడతలవారీగా మూడువేలకు పెంచే దస్త్రంపై తొలి సంతకం చేశారు. నవరత్నాల్లో చెప్పిన ప్రతీ అంశమూ ప్రతీ పేదకు అందించే విధంగా ప్రతీ గ్రామంలో 50 ఇళ్లకు ఒక వాలంటీరును నియమిస్తామని, తద్వారా రాష్ట్రంలో నాలుగు లక్షల ఉద్యోగాలు ఆగస్టు 15 నాటికి ఇవ్వబోతున్నామని ప్రకటించారు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే దిశగా అక్టోబర్ 2, గాంధీ జయంతి నాటికి గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేస్తామని, ప్రతీ గ్రామంలో పది మందికి గ్రామ సెక్రెటేరియట్‌లో నేరుగా గవర్నమెంట్ ఉద్యోగాలు వచ్చేటట్టు చేస్తామని, దీని ద్వారా మరో 1.60 లక్షల ఉద్యోగాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రస్తుతం జగన్ ముందున్న ముఖ్యమైన బాధ్యతలు– రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించడం; విభజన తర్వాత కేంద్రం నుండి రావాల్సిన దాదాపు 80వేల కోట్ల రూపాయల నిధులు రాబట్టడం; ఏపీ, తెలంగాణల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం; రాజధాని, పోలవరం లాంటి నిర్మాణాల పట్ల ప్రజలలో నెలకొన్న అపోహలను తొలగించడం. ఈ బాధ్యతలన్నీ నెరవేర్చిననాడు 'నేనున్నాను' అంటూ ఆయన ప్రజలకు ఇచ్చిన భరోసా సాకారమవుతుంది. ఆ దిశగా జగన్ ప్రయత్నిస్తారని ఆశిద్దాం.**

ఎన్నికల సందర్భంగా పెన్షన్ ఒకేసారి మూడువేలకు పెంచుతామని చెప్పి, ఇప్పుడు విడతలవారీగా పెంచడం మోసం చేయడమే అని కొంతమంది విమర్శలు చేస్తున్నా, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులను గమనిస్తే ఆయన నిర్ణయాన్ని వ్యతిరేకించలేం. కానీ, ఇదే సందర్భంలో ప్రభుత్వ పథకాలను నేరుగా డోర్ డెలివరీ చేయడానికి, లంచాలులేని పరిపాలన అందించడానికి అంటూ ప్రకటించిన గ్రామకమిటీలు, గ్రామ సచివాలయ ఉద్యోగాల వెనుక రాజకీయ ప్రయోజనాలు దాగి ఉన్నాయనే ఆరోపణలను మాత్రం కొట్టేయలేం. గత ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో గ్రామాల్లో ఆ పార్టీ కార్యకర్తలకు అనధికారికంగా అధికారాలు కట్టపెట్టిందనీ, ఇప్పుడు ఏర్పడిన వైకాపా ప్రభుత్వం అధికారికంగానే ఆ పనికి శ్రీకారం చుట్టిందనే ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ ఆరోపణల్లో నిజంలేకపోలేదు. గ్రామ కమిటీలు ఏర్పాటు చేయడం అనేది మంచి ఆలోచనే అయినా, ఫార్ములా మాత్రం ఇది కాదని కచ్చితంగా చెప్పవచ్చు. ఉదాహరణకి రెండు వేల జనాభా కలిగిన ఒక గ్రామంలో ఇంటికి నలుగురి చొప్పున లెక్క వేసుకున్నా ఈ కొత్త విధానం వలన 10 మంది గ్రామ వాలంటీర్లు, మరో 10 మంది గ్రామ సచివాలయ ఉద్యోగులు మొత్తం 20 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నారు. అంటే దాని వలన ప్రయోజనం కంటే అనర్థాలే ఎక్కువ వస్తాయనడంలో సందేహం లేదు. దాని కన్నా క్లస్టర్ విధానం పాటించి చిన్న, చిన్న గ్రామాలను కలిపి ఒక యూనిట్‌గా చేసి కమిటీలు ఏర్పాటు చేస్తే ఉపయోగం ఉండేది. దానితోపాటు పౌరసేవల చట్టాన్ని అమలుచేయడం, ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారీతనం పెంచడం వంటి చర్యల వలన అవినీతికి అడ్డుకట్ట వేసే ఆస్కారం ఉందే తప్ప, ఈ గ్రామ కమిటీలతో అవినీతిని ఏ విధంగా అరికట్టవచ్చో అనేది అర్థం కాని విషయం.





ఇక హైదరాబాద్‌లో ఏపీకి కేటాయించిన భవనాలలో రెండు ఏపీకి ఉంచి మిగతా భవనాలన్నీ తెలంగాణకు చెందేలా గవర్నర్ ఉత్తర్వులు ఇవ్వడం తెలిసిందే. ఏపీ ప్రభుత్వ అనుమతి లేకుండా ఏకపక్షంగా గవర్నర్ ఏ విధంగా ఈ నిర్ణయం తీసుకున్నారో ముఖ్యమంత్రి జగన్ ప్రజలకు వివరణ ఇవ్వాలి. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన నిర్ణయం జరిగిపోయాక భవనాల విలువను చెల్లించాలని అడుగుతామని చెప్పడం నిర్లక్ష్యమే అవుతుంది.

ప్రస్తుతం జగన్ ముందున్న ముఖ్యమైన బాధ్యతలు– రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించడం; విభజన తర్వాత కేంద్రం నుండి రావాల్సిన దాదాపు 80వేల కోట్ల రూపాయల నిధులు రాబట్టడం; ఏపీ, తెలంగాణల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించడం; రాజధాని, పోలవరం లాంటి నిర్మాణాల పట్ల ప్రజలలో నెలకొన్న అపోహలను తొలగించడం. వీటిలో అతిముఖ్యమైన ప్రత్యేక హోదా విషయంలో జగన్ కాస్త వెనుకడుగు వేయడం ఆందోళన కలిగించే విషయం. బిజెపి ప్రభుత్వానికి పూర్తి స్థాయి మెజార్టీ రావడం మన దురదృష్టమని, ఇప్పుడు కేంద్రాన్ని హోదా విషయంలో డిమాండ్ చేయలేమని, అయినా రానున్న రోజుల్లో ప్రధానిని కలిసినప్పుడల్లా హోదా గురించి గుర్తుకు చేస్తూనే ఉంటానని ఢిల్లీలో మోదీని కలిసిన తర్వాత ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసాయి. ప్రత్యేక హోదా అనేది విభజన సమయంలో పార్లమెంట్ సాక్షిగా అప్పటి ప్రధాని ఏపీకి ఇచ్చిన హామీ. అది రాష్ట్ర ప్రజల హక్కే తప్ప కేంద్రం వేసే భిక్ష కాదు. రాజకీయ కారణాలో, సాంకేతిక కారణాలో చూపి ఎన్డీయే ప్రభుత్వం హోదా విషయంలో మాట మారుస్తుంది కాబట్టి, ఆ పేరు లేకపోయినా హోదాతో ఒనగూరే ప్రయోజనాలను రాజ్యాంగబద్ధంగా ఇతర రాష్ట్రాలను ఒప్పించి ఒడుపుగా ఏవిధంగా సాధించాలో అన్నదానికై జగన్ ఇప్పుడు సరైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రయోజనాలకు, ప్రజాస్వామ్యానికి నష్టదాయకం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడ జగన్ పైనే ఉంది. అదేవిధంగా ప్రాంతీయ అసమానతలు తలెత్తకుండా ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ఆర్థిక మండళ్లు ఏర్పాటు చేయాలి. వీటితో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో హక్కుగా పౌరసేవల చట్టం తీసుకురావడం, వివక్ష లేకుండా ప్రజలందరి జీవితాల్ని మార్చడానికి అవసరమైన నాణ్యమైన విద్య, ఆరోగ్యం అందించడం, మహిళల భద్రతకి స్థానిక కోర్టులు ఏర్పాటు చేయాలి. ఉచితాలు, రుణమాఫీలు కాకుండా రైతులకు ఆదాయం పెంచే విధానాలు రూపొందించాలి. రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 25 శాతం తగ్గకుండా నిధుల్ని తలసరి లెక్కన స్థానిక ప్రభుత్వాలకి కేటాయించడం, అన్నిటికన్నా ముఖ్యంగా అధికార వికేంద్రీకరణ దిశగా చర్యలు చేపట్టడం లాంటి వాటిపై జగన్ దృష్టి సారించాలి. ఇవి చేస్తూనే రాష్ట్ర ఆర్థిక వనరులను పెంచేందుకు కృషి చేయడం, ఉపాధి అవకాశాలు మెరుగు పరచడం కోసం వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను ప్రోత్సహించడం చేయాలి. ఈ బాధ్యతలన్నీ నెరవేర్చిన నాడు 'నేనున్నాను' అంటూ ఆయన ప్రజలకు ఇచ్చిన భరోసా సాకారమవుతుంది. ఆ దిశగా జగన్ ప్రయత్నిస్తారని ఆశిద్దాం.

■ కూసంపూడి శ్రీనివాస్



# ఏడాదికి ఒక్కసారే రండి!

- తిరుమలకు ప్రముఖుల రాకపై ఉప రాష్ట్రపతి వెంకయ్య సూచన
- కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారి దర్శనం

తిరుమల, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): తిరుమలేశుని దర్శనం కోసం ఏడాదికి ఒక్కసారి మాత్రమే వచ్చేలా ప్రముఖులు స్వీయ నిర్ణయం తీసుకోవాలని భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు సూచించారు. తాను కూడా ఈ నియమాన్ని పాటిస్తున్నట్లు వెంకయ్య స్పష్టంచేశారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలిసి ఆయన తిరుమలేశుడిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు. 'అమూల్యమైన భగవత్ దర్శనం అందరికి అందుబాటులో ఉండాలి. ప్రపంచ మానవాళి సుఖశాంతులు, సంతోషం, అన్నదాతల సౌభాగ్యం కోసం స్వామిని ప్రార్థించాను. నా సతీమణి ఉష దేశంలో స్థిరమైన ప్రభుత్వం ఉండాలని కోరుకున్నారు. అది నెరవేరినందున కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్నాను' అని వెంకయ్య నాయుడు తెలిపారు. ఉదయం ప్రారంభ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆయన మొదటి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నుంచి క్యూలైన్‌లో ద్వారా మహద్వారం వద్దకు రాగా, టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అర్చకస్వాములు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. అనంతరం ఆయన శ్రీవారిని దర్శించారు. వేదాశీర్వాదం అనంతరం టీటీడీ ఈవో, జేఈవోతో కలిసి లడ్డూ ప్రసాదం అందించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.మధ్యాహ్నం వేదపాఠశాలను సందర్శించిన ఉపరాష్ట్రపతి అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. 'వేదవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు భవిష్యత్‌లో నవభారత రుషులుగా ఎదగాలి. పూజా కార్యక్రమాల్లో, శుభ సందర్భాలలో వేదపండితులు ఉచ్చారించే మంత్రాలకు అర్థం వివరిస్తే సామాన్య ప్రజానీకానికి దాని విశేషం తెలుస్తుంది. అందరికి చేరువచేసేందుకు వీలుగా వేదాలను భారతీయ భాషల్లోకి అనువదించాలి' అని సూచించారు. కాగా, సాయంత్రం మేడసాని మోహన్ అవధాన ప్రక్రియ, గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ అన్నమాచార్య సంకీర్తనాలాపనలను వెంకయ్య కుటుంబసభ్యులు ఆలకించారు. ఆపై నాదనీరాజనం వేదికపై జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికి హాజరయ్యారు.

### శ్రీవారి సేవకులుగా..!

తన సతీమణి ఉష, కుమార్తె దీపా వెంకట్, కుటుంబ సభ్యులు 16మందితో కలిపి ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ నిత్యాన్న ప్రసాద భవనంలో భక్తులకు సేవలందించారు. సహపంక్తి భోజనం స్వీకరించారు. తొలుతగా వారు శ్రీవారి సేవకులుగా పేర్లు నమోదు చేసుకున్నారు. మూడురోజుల స్లాట్‌ను పొంది శ్రీవారి సేవాసదన్‌లో సత్సంగంలో పాల్గొన్నారు.

అన్నదాతకు

# సర్కారు 'సాయం'

## పెరిగిన రుణ లక్ష్యాలు.. సాగు, ఉత్పత్తుల టార్గెట్ కూడా పెంపు

- పంట రుణాల లక్ష్యం 88.362 కోట్లు
- దీర్ఘకాలిక రుణాలు 25,614 కోట్లు
- ఖరీఫ్, రబీ సాగు లక్ష్యం 67.88 లక్షల హెక్టార్లు
- ఉత్పత్తి లక్ష్యం 185.31 లక్షల టన్నులు
- గతేడాది కన్నా 22% పెంపు
- వ్యవసాయశాఖ ప్రణాళిక సిద్ధం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వం తీపికబురు అందించనుంది. ఈ ఏడాది పంట రుణాలు సహా అన్ని రకాల రుణ పరిమితులను పెంచింది. అదేవిధంగా సాగు, ఉత్పత్తి లక్ష్యాలను కూడా పెంచారు. మొత్తంగా ఈ ఏడాది రూ.88,362.71 కోట్ల పంట రుణాలు, వ్యవసాయ అనుబంధ రంగాలు సహా దీర్ఘకాలిక రుణాలు రూ.25,614.50 కోట్ల మేరకు ఇవ్వాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. దీంతో మొత్తం రూ.1,13,977.21 కోట్లు రైతులకు రుణాలు ఇవ్వనున్నారు. ఈ మేరకు వ్యవసాయశాఖ 2019-20 కార్యాచరణ ప్రణాళికలో ప్రతిపాదించింది. కౌలు రైతులకు సాగు ధ్రువీకరణ పత్రం ఆధారంగా రూ.లక్ష వరకు రుణం ఇవ్వాలని, రెవిన్యూశాఖ జారీచేసే రుణ అర్హత పత్రంపై కౌలుదారులకు పంట రుణాలివ్వాలని సూచించింది. పావలా వడ్డీ పథకం కింద ఈ ఏడాది రూ.900 కోట్లు, వడ్డీలేని రుణాల కింద రూ.480 కోట్లు ప్రభుత్వం విడుదల చేస్తుందని పేర్కొంది. ఈ ఏడాది మొత్తం వ్యవసాయశాఖకు రాష్ట్రాభివృద్ధి పథకం(ఎస్‌డీపీ) కింద రూ.755.82 కోట్లు, కేంద్ర ప్రభుత్వ సహాయ పథకాల కింద రూ.2598.27 కోట్లు కలిపి వార్షిక ప్రణాళికను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేశారు. 2019-20లో ఖరీఫ్‌లో 42.04 లక్షల హెక్టార్లు, రబీలో 25.84 లక్షల హెక్టార్లలో పంటలు సాగు అవుతాయని అంచనా వేశారు. దీంతో 185.31 లక్షల టన్నులు ఆహార ధాన్యాల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇది గతేడాది కంటే 22% అదనమని అంచనా వేశారు.

### ఈ ఏడాది అంచనా ఇదీ

ఈ ఏడాది వరి 13%, మొక్కజొన్న 51%, అపరాలు 66%, నూనెగింజలు 88% అదనంగా ఉత్పత్తి అవుతాయని అంచనా వేశారు. వచ్చే ఏడాది 100% విత్తన భర్తీ సాధించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇందులో భాగంగా 2019-20లో రూ.10.21 కోట్లతో 42 వేల హెక్టార్లకు 8.56 లక్షల క్వింటాళ్ల ఫౌండేషన్/సర్టిఫైడ్‌సీడ్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖరీఫ్ కింద 13,800 హెక్టారలో 9,270 క్వింటాళ్ల విత్తనాన్ని 34,500 మంది రైతులకు, రబీలో 28,220 హెక్టార్లలో 28,516 క్వింటాళ్ల విత్తనాన్ని ఇవ్వనున్నారు. అలాగే ఈ ఏడాది 293.82 హెక్టార్లలో 263.59 క్వింటాళ్ల బ్రీడర్ సీడ్‌తో 12,493 క్వింటాళ్ల ఫౌండేషన్ సీడ్ అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది 22.03 లక్షల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ లక్ష్యంగా పెట్టుకోగా, ఇందులో రూ.326.34 కోట్ల విలువైన 11.83 లక్షల క్వింటాళ్ల రాయితీ విత్తనాలు పంపిణీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. 4.72 లక్షల క్వింటాళ్ల వేరుశనగ సబ్సిడీపై పంపిణీ చేయనున్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, భూమికి సేంద్రియ ఎరువు అందించేందుకు 75% రాయితీపై లక్షా9 వేల క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

### మండలానికి ఓ గ్రామంలో పరీక్షలు

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారం ఈ ఏడాది మట్టి నమూనాల సేకరణ, విశ్లేషణకు పైలట్ ప్రాజెక్టు అమలులో ఉంది. మండలానికి ఒక గ్రామాన్ని ఎంచుకుని, సాయిల్ హెల్త్ కార్డులో సిఫారసు ప్రకారం ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది 10 లక్షల హెక్టార్లకు 92,650 సూక్ష్మపోషకాలు అందించనున్నారు. 1.60 లక్షల హెక్టార్లకు 80 వేల మెట్రిక్ టన్నుల జిప్సం, 6.40 లక్షల హెక్టార్లకు 12,300 టన్నుల జింక్ సల్ఫేట్, 2 లక్షల హెక్టార్లకు 350 టన్నుల బోరాన్ సరఫరా చేయాలని నిర్ణయించారు. ఖరీఫ్‌లో వరి 1,80,599, మొక్కజొన్న 6,596, వేరుశనగ 4,42,339, కంది 4,245, మినుములు 2,608 ఇతర రకాలు 7,111 క్వింటాళ్లు రాయితీపై రైతులకు ఇవ్వాలని ప్రతిపాదించారు. గ్రామ విత్తన పథకం కింద 50%రాయితీతో తృణధాన్యాలు, అపరాలు, నూనెగింజలను 60% రాయితీపై ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద ఖరీఫ్‌లో 51.13 లక్షల హెక్టార్లు, రబీలో 23.05 లక్షల హెక్టార్లకు పంట బీమా వర్తింపజేయాలని ప్రతిపాదించారు. ఎరువులు ఈఏడాది ఖరీఫ్‌లో 17.39 లక్షల మెట్రిక్ టన్నులు రబీలో 19.90 లక్షల మెట్రిక్ టన్నులు అవసరమని అంచనా వేశారు. మార్క్‌ఫెడ్ ఇప్పటికే లక్షన్నర మెట్రిక్ టన్నుల యూరియా, 25 వేల టన్నుల డీఏపీ, 25 వేల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు నిల్వ చేసింది. స్టేట్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద ఈ ఏడాది రూ.422.60 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన కింద రూ.120.53 కోట్లు, సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ కింద రూ.880.55 కోట్ల విలువైన వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు పంపిణీ చేయాలని ప్రతిపాదించారు.

**2019-20 వ్యవసాయ ప్రతిపాదనలు**

| రాష్ట్రాభివృద్ధి నిధి కింద(రూ.లక్షల్లో) | |
|---|---|
| వ్యవసాయ యాంత్రీకరణ | 33561.96 |
| రైతు క్షేత్రాలు | 1500 |
| మట్టి, నీటి నిర్వహణ | 1300 |
| ఐటీ కార్యక్రమాలు | 610 |
| ఎరువుల నిల్వకు | 16628 |
| విస్తరణ కార్యక్రమాలు | 10581.88 |
| సమగ్ర పోషణ నిర్వహణ | 10334 |
| పావలా వడ్డీ కింద | 900 |
| పొలంబడి | 166.57 |
| **కేంద్ర సహాయ పథకాలు** | |
| ఆర్‌కేవీవై | 45000 |
| ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం | 19915.76 |
| ఎన్‌ఎంవోవోపీ | 2918.33 |
| ఎస్‌ఎంఏఈ | 4417.66 |
| ఎన్‌ఈజీపీ-ఏ | 300 |
| ఎస్‌ఎంఏఎం | 40,000 |
| ఎస్‌ఎంఎస్‌పీ | 6251.84 |
| ఆర్‌ఏడీ | 6506.35 |
| ఎస్‌హెచ్‌ఎం | 800 |
| ఎస్‌హెచ్‌సీ | 2243.38 |
| పీకేవీవై | 15976.53 |
| పీఎంఎఫ్‌బీవై | 84150 |
| ఇతర పథకాలు | 589046.80 |
| క్యాపిటల్ స్కీమ్స్ | 51316 |

### రైతులకు శిక్షణ

ఈ ఏడాది రైతులకు ఆధునిక వ్యవసాయంపై శిక్షణ నిర్వహించాలని ప్రతిపాదించారు. 97,500 మంది రైతులకు 1,950 శిక్షణ కార్యక్రమాలు రూ.1.17 కోట్ల వ్యయంతో నిర్వహించనున్నారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద రాష్ట్రంలో 2019-20లో కేంద్రం రూ.92.79 కోట్లు కేటాయించింది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద 84 ప్రాజెక్టులకు రూ.731.54 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. వ్యవసాయానికి రూ.397.08 ఉద్యానశాఖకు రూ.122.05, పశు సంవర్థకశాఖకు రూ.75.74, మత్స్యశాఖకు రూ.26.27 కోట్లు మంజూరైనట్లు వ్యవసాయశాఖ యాక్షన్‌ప్లాన్‌లో పేర్కొంది.

## మల్లన్న సేవలో జస్టిస్ ఎన్వీ రమణ

శ్రీశైలం, జూన్ 4: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి శ్రీశైలం చేరుకున్న ఆయనకు భ్రమరాంబ అతిథిగృహం వద్ద జిల్లా జడ్జి వెంకటరమణ, ఏఆర్ అడిషనల్ ఎస్పీ రాధాకృష్ణ, ఆత్మకూరు డీఎస్పీ వెంకటరావు, దేవస్థాన ఈవో ఎ.శ్రీరామచంద్రమూర్తి స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ ఎన్వీ రమణ భ్రమరాంబ మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. బుధవారం తెల్లవారుజామున మంగళహారతి, మల్లికార్జున స్వామికి అభిషేకం, భ్రమరాంబదేవికి కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. కాగా, భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను గుజరాత్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వీపీ పాటిల్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. వారికి రాజగోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం న్యాయమూర్తి దంపతులు మల్లికార్జున స్వామివారికి అభిషేకం, భ్రమరాంబదేవి అమ్మవారికి కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

## 'కృష్ణ'పై తెలంగాణ అక్రమ ప్రాజెక్టులు

- జగన్... మీ వైఖరి ఏమిటి?
- అడ్డుకోకుంటే రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం: తులసిరెడ్డి

వేంపల్లె, జూన్ 4: "కృష్ణానదిపై ఎగువ ప్రాంతమైన తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తోంది. వాటిపై మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన వైఖరిని వెల్లడించాలి" అని పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "ఎలాంటి నీటి కేటాయింపులు లేకుండానే సాగునీటి ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఆ ప్రాజెక్టులు పూర్తయితే భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌కు చుక్కనీరు కూడా అందదు. ఎడారిలా మారుతుంది. తెలంగాణలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను నిలుపుదల చేయించేందుకు జగన్ చర్యలు తీసుకోవాలి. కేంద్ర జలవనరుల కమిషన్, కృష్ణానది యాజమాన్య బోర్డు సిఫారసు లేకుండా, అపెక్స్ కమిటీ ఆమోదం లేకుండా, బచావత్ ట్రైబ్యునల్ అవార్డును ఉల్లంఘిస్తూ తెలంగాణలో టీఆర్ఎస్ ప్రభుత్వం కృష్ణానదిపై 90టీఎంసీల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టులను నిర్మిస్తోంది. తాలమూరు, రంగారెడ్డి, దిండి ఎత్తిపోతల పథకాలు అక్రమంగా నిర్మిస్తున్నారు. నీటి కేటాయింపులు లేకుండా కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఏపీకి తీరని అన్యాయం జరుగుతుంది. కృష్ణా డెల్టా, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు చుక్కనీరు అందకుండా పోతుంది. తెలుగుగంగ, గాలేరు-నగరి, హంద్రీనీవా, ఎస్‌ఆర్‌బీసీ, వెలుగొండ ప్రాజెక్టులు నిరుపయోగంగా మారిపోతాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం త్వరగా మేల్కొని అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. విద్యుత్ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. వైఎస్ జగన్ ప్రభుత్వం అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోకపోతే రాష్ట్ర ప్రజలకు నష్టం చేసిన వారవుతారు" అని తులసిరెడ్డి పేర్కొన్నారు.

## ఎంసెట్ ర్యాంకర్లకు గీతం ఫీజు రాయితీ

సాగర్‌నగర్ (విశాఖపట్నం), జూన్ 4: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ అడ్మిషన్లలో ఎంసెట్ ర్యాంకర్లకు ఫీజు రాయితీ ఇస్తున్నట్టు అడ్మిషన్ల డైరెక్టర్ కె.నరేంద్ర తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో గీతం ప్రాంగణంలో జరిగే ప్రత్యేక కౌన్సెలింగ్‌కు ఆసక్తిగల ఎంసెట్ ర్యాంకర్లు తమ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. ఎంసెట్‌లో మొదటి 50 మంది ర్యాంకర్లకు ఉచిత విద్య అందిస్తామని, 51 నుంచి 500 వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 75% రాయితీ ఉంటుందని, 501 నుంచి 2000 వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు 50 శాతం రాయితీ, 2001 నుంచి 25000 వరకు ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఫీజులో 25 శాతం రాయితీ ఉంటుందని ఆయన వెల్లడించారు.

# పెరగనున్న పత్తి సాగు

- ధర ఆశాజనకంగా ఉండడంతో రైతుల మొగ్గు
- 7-7.5 లక్షల హెక్టార్లలో సాగు చేసే అవకాశం

గుంటూరు, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ధరలు ఆశాజనకంగా ఉండటంతో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం రాష్ట్రంలో గణనీయంగా పెరగనుంది. వ్యాపార వర్గాలు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఈ అంచనాతోనే ఉన్నాయి. ఈ ఏడాది 7-7.5 లక్షల హెక్టార్లలో పత్తివేసే అవకాశం ఉందని సీసీఐ, ఏపీ కాటన్ అసోసియేషన్ చెబుతున్నాయి. గత ఏడాది మెరుగైన ధర ఉండడం వల్ల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉన్నా.. వాతావరణం, వర్షపాతం అనుకూలిస్తేనే ఇది సాధ్యమని వ్యవసాయశాఖ చెబుతోంది. గత ఐదేళ్ల సగటు వర్షపాతం, సాగు విస్తీర్ణాన్ని పరిశీలిస్తే సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం తెలిపింది. 2019 ఖరీఫ్ వార్షిక ప్రణాళికను రూపొందించిన వ్యవసాయశాఖ అధికారులు.. ఈ ఏడాది 5.63 లక్షల హెక్టార్లలో పత్తి సాగవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. అయినప్పటికీ సాగు విస్తీర్ణం పెరుగుతుందన్న అంచనాతోనే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తదితర అన్నింటినీ సిద్ధంగా ఉంచామని వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ మురళీధర్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి విత్తనాలు క్వింటా రూ.3 వేలు ఉంది. కొన్ని ప్రాంతాల్లో సమ్మర్ కాటన్ వేశారు. వర్షాలు వచ్చిన వెంటనే పత్తి మొక్కలు నాటటానికి భూములను సిద్ధం చేశారు. రాష్ట్రంలో ఏడున్నర లక్షల హెక్టార్లలో పత్తిని సాగు చేస్తారనే ఉద్దేశంతోనే అధికారులు మార్కెట్‌లో విత్తనాలను అందుబాటులో ఉంచారు. దీనిపై అన్ని జిల్లాల అధికారులతో వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ మురళీధర్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ సమీక్షించారు.

**పెరిగే జిల్లాలు:** విజయనగరం, విశాఖ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కడప.. **తగ్గే జిల్లాలు:** శ్రీకాకుళం, ప్రకాశం, అనంతపురం, కర్నూలు



**డిమాండ్‌కు తగ్గట్టే విస్తీర్ణం పెరుగుతుంది**

దేశవ్యాప్తంగా గత ఏడాది 50 లక్షల బేళ్ల పత్తి ఉత్పత్తి తగ్గింది. అందువల్ల ఈ ఏడాది మార్కెట్‌లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. దీంతో దేశవ్యాప్తంగా పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతుంది. సీసీఐ వర్గాలు కూడా సాగు పెరుగుతుందని చెబుతున్నాయి.

\- కందిమళ్ల నాగేశ్వరరావు, ఏపీ కాటన్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు

**విస్తీర్ణం పెరుగుతుంది**

రాష్ట్రంలో ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం పెరుగుతుంది. దూది, విత్తనాల ధర ఎక్కువగా ఉంది. గత ఏడాది మంచిధర వచ్చింది. సాగు విస్తీర్ణం పెరుగుతుందనే అంచనాతో మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాం.

\- కమతం మహేశ్వరరెడ్డి, ఏపీ సీసీఐ జీఎం

**పెరుగుతుందనే అంచనాతోనే ఉన్నాం**

ఈ ఏడాది సాగు పెరుగుతుందనే అంచనాతోనే ఉన్నాం. గత నాలుగైదేళ్లలో నమోదైన వర్షపాతం, సాగు విస్తీర్ణాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది 5.63 లక్షల హెక్టార్లలో సాగవుతుందని ప్రాథమిక అంచనాకు వచ్చాం. అయితే 7-7.5 లక్షల హెక్టార్ల వరకూ సాగయ్యే అవకాశం ఉంది. దీనికి అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, బ్యాంకు రుణాలను అందుబాటులో ఉంచుతున్నాం.

\- ఎం.మురళీధర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్

# ఆశలు గల్లంతు



- అమెరికా సరస్సులో గల్లంతైన విశాఖ యువకుడి మృతి
- 3 రోజుల తర్వాత మృతదేహం లభ్యం
- ఉక్కు నగరంలో విషాద ఛాయలు

గాజువాక/ఉక్కు టౌన్‌షిప్ (విశాఖపట్నం), జూన్ 4 (ఆంధ్రజ్యోతి): మూడు రోజుల నిరీక్షణ ఫలించలేదు. సరస్సులో గల్లంతైనా ప్రాణాలతో తిరిగొస్తాడని ఎదురుచూసిన తల్లిదండ్రుల ఆశలు ఆవిరయ్యాయి. జీవితంపై ఎన్నో ఆశలతో అమెరికా వెళ్లిన ఆ యువకుడు చివరకు అక్కడే తుదిశ్వాస విడిచాడు. అమెరికాలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకుంటూ విశాఖ ఉక్కు నగరానికి చెందిన యువకుడు అవినాష్ (32) మృత్యువాత పడ్డాడు. అక్కడి హాఫ్‌కాంగ్ సరస్సులో గల్లంతైన అవినాష్ కోసం నాలుగు రోజులు విస్తృతంగా గాలించారు. చివరకు అమెరికా స్థానిక కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం అతని మృతదేహం లభ్యమైంది. దీంతో ప్రాణాలతో తిరిగొస్తాడని ఆశించిన ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌ప్లాంట్ టౌన్‌షిప్ సెక్టార్-3లో నివాసముంటున్న కూన వెంకటరావు ఈఎస్ అండ్ ఎఫ్ విభాగంలో జనరల్ ఫోర్‌మన్‌గా పనిచేస్తున్నారు. ఆయన కుమారుడు అవినాష్ (32) ఉన్నత విద్య కోసం 2014లో అమెరికా వెళ్లాడు. అక్కడ మెక్సికో స్టేట్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తిచేసి.. ఆ తర్వాత న్యూజెర్సీలోని యూనియన్ పోస్టల్ సర్వీస్‌లో సీనియర్ సిస్టమ్స్ ప్రోగ్రామర్‌గా ఉద్యోగంలో చేరాడు. గతనెల 28న అవినాష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా తన ఏడుగురు స్నేహితులతో కలిసి వీకెండ్ పార్టీకి ప్లాన్ చేసుకున్నాడు. శనివారం వారంతా హాఫ్‌కాంగ్ సరస్సులో బోటు షికారుకు వెళ్లారు. అక్కడ అవినాష్ సరస్సులోకి దిగాడు. దిగిన ప్రదేశంలో ఊబిలా ఉండడంతో పైకి రాలేకపోయాడు. స్నేహితులు కాపాడేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. వెంటనే ఈ విషయాన్ని అధికారులు, కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. స్థానిక అధికారులు గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టినా భారీ వర్షం కారణంగా ఫలితం లేకపోయింది. మెరైన్, హెలికాప్టర్ల సహకారంతో గాలిస్తుండగా.. సోమవారం సాయంత్రం అవినాష్ మృతదేహం దొరికింది. దీంతో ఉక్కు నగరంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

# '4డీ'కి చెక్!

- గ్రామాల్లో లోపాలతోపుట్టే పిల్లల బాధ్యత పీహెచ్‌సీ వైద్యులదే
- ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రణాళిక.. ఇకపై ఆర్బీఎస్కే పటిష్ఠం

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): పౌష్టికాహారం, విటమిన్ల లోపాలతో గ్రామాల్లో పుట్టే పిల్లల బాధ్యతను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) వైద్యులకు అప్పగించనున్నారు. ఈ మేరకు ఆరోగ్యశాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. 4డీ (పుట్టుక లోపం, విటమిన్ లోపం, ఇతర రోగాలు, ఎదుగుదల లోపం)తో బాధపడే చిన్నారుల్లోని అనారోగ్య సమస్యలను నయం చేసేందుకు 'రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే)' అనే పథకాన్ని అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సూచనలతో మూడేళ్ల క్రితం దీనిని ప్రవేశపెట్టారు. గత ఏడాది నుంచే దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టారు. జిల్లాల్లోని బోధనాస్పత్రుల్లో డీఈఐ (డిస్ట్రిక్ ఎర్లీ ఇంటర్వెన్షన్) సెంటర్లు ఏర్పాటు చేశారు. ఆర్బీఎస్కే ద్వారా రాష్ట్రంలోని 73లక్షల మంది చిన్నారులను పరీక్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొబైల్ మెడికల్ యూనిట్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. గతేడాది మే 31నాటికి 63.52 లక్షల మంది చిన్నారులను పరీక్షించారు. అయితే పథకం నిర్వహణలో లోపాలున్నట్లు ఆరోగ్యశాఖ గుర్తించింది. భవిష్యత్‌లో సమస్యలు ఎదురుకాకుండా చిన్నారుల వైద్యం వివరాలు పీహెచ్‌సీ వైద్యులకు తెలిసే విధంగా ఆరోగ్యశాఖ ఏర్పాట్లు చేస్తోంది. కాగా, చిన్నారుల ఆరోగ్య డేటా మొత్తం పీహెచ్‌సీల్లో భద్రపరిచే విధంగా వైద్యులకు ట్యాబ్‌లు అందివ్వనున్నారు ఇకపై పీహెచ్‌సీల నుంచి వచ్చిన సమాచారం ఆధారంగా డీఈఐసీల్లో చిన్నారులకు వైద్యసేవలు అందిస్తారు. చికిత్స పూర్తయ్యి చిన్నారులు ఇంటికెళ్లినా వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునే బాధ్యత పీహెచ్‌సీ వైద్యులపైనే ఉంటుంది.

## ప్రాణం తీసిన ఈత సరదా

సోంపేట/రూరల్, జూన్ 4: ఈత సరదా యువకుని బాలిగొంది. శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం తలతంపర గ్రామానికి చెందిన కొర్ర గంగాధరం, జమునారాణి కుటుంబసభ్యులు సోంపేట మండలం బారువ తీరంలో ఆనందంగా గడపడానికి మంగళవారం సాయంత్రం వచ్చారు. వారితో పాటు గంగాధరం అన్న కుమారుడు కొర్ర వినోద్ (17) కూడా వచ్చాడు. కొద్దిసేపటికి అందరూ సముద్ర స్నానానికి దిగారు. ఎంత వారించినప్పటికీ వినకుండా సముద్రం లోపలికి వెళ్లిన వినోద్ అలల ధాటికి కొట్టుకుపోయాడు. సమీపంలో ఉన్నవారు వెతికి బయటకు తీసి, కొన ఊపిరితో ఉన్న వినోద్‌ను బారువ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో సోంపేట ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు.

## బీసీ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా దయానందరాజు

గుంటూరు, జూన్ 4: ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల వసతి గృహాల సంక్షేమ అధికారుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా గుంటూరుకు చెందిన దాసరి దయానందరాజు ఎన్నికయ్యారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inపై చూడవచ్చును

ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

PCE/S.C రైల్వే సికింద్రాబాద్ వారు దిగువ పనికి భారత రాష్ట్రపతి తరపున ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం.1. NIT No. GM/W/SC/USFD/2019/20/01 పనిపేరు: నీడ్ బేస్డ్ కాన్సెప్ట్ టెస్టింగ్ (NBC) క్రింద దక్షిణ మధ్య రైల్వేలోని CC+8+2t మరియు CC+6+2t రూట్లలో కాలాను గతంగా జారీ చేయబడిన ఇటీవలి సవరణలతో మరియు RDSOచే జారీ చేయబడిన అల్ట్రా సోనిక్ టెస్టింగ్ ఆఫ్ రైల్స్/వెల్డ్స్ (ప్రొవిజనల్) - రివైజ్డ్ 2012 కొరకు భారతీయ రైల్వే నిర్దిష్ట స్పెసిఫికేషన్‌లో ఇచ్చిన స్కెచ్ ప్రకారం రైల్ సెక్షన్ యొక్క కవరింగ్ ఏరియాను కాంట్రాక్టర్ హ్యాండ్ ఆపరేటెడ్ అల్ట్రసోనిక్ రైల్ టెస్టర్ ఉపయోగిస్తూ ట్రాక్స్‌పై రైల్స్ మరియు వెల్డ్స్ (ఫ్లాంజ్ టెస్టింగ్ కాకుండా) అల్ట్రసోనిక్ టెస్టింగ్. ప్రకటిత టెండరు విలువ: రూ. 8,69,67,698.58/-, బయానా: రూ.5,84,900/-, టెండరు డాక్యుమెంట్ ధర: రూ. 10,000/-, టెండరు ముగింపు తేదీ, సమయం: 28.06.2019న 15.00 గం.కు.

టెండరు డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలను వెబ్‌సైట్ http://ireps.gov.in నుండి పొందవచ్చును.
సవరణలన్నీ http://ireps.gov.inలో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీ చేయబడును.
చీఫ్ ట్రాక్ ఇంజినీర్/ సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.18-2019 తేది: 03.06.2019

సీనియర్ డివిజనల్ ఇంజినీర్/ కోఆర్డినేషన్/ గుంతకల్ వారు భారత రాష్ట్రపతి తరపున దిగువ పనులకు ఇ-టెండర్లు కోరుచున్నారు. ముగింపు తేది & సమయం: 01.07.2019న 15.00 గం.కు.

క్ర.సం.1. టెండరు నం: Engg-GTL-వంతెనలు-0678 పని వివరణ: GTL డివిజన్: గుంతకల్ - బళ్ళారి సెక్షన్: ప్రికాస్ట్ PSC స్లాబ్‌లతో వంతెన నం. 313 DN (7x9.14m) యొక్క ప్రస్తుత గిడ్డర్ల రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ. 1,09,70,512.74, బయానా: రూ.2,04,900.00, టెండరుఫారం ధర: రూ.5,000/-

క్ర.సం.2. టెండరు నం: Engg-GTL-వంతెనలు-0679 పని వివరణ: GTL డివిజన్: రేణిగుంట - గుంతకల్ సెక్షన్: ప్రికాస్ట్ PSC స్లాబ్స్‌తో వంతెన నం. 640UP (4x9.14) GB, 858 UP (2x9.14) GB & డౌన్, 836UP & dn (1x9.15) GB, 725 (1x9.14) GB (UP) & గుంతకల్ - బళ్లారి సెక్షన్ Br.నం. 318A (1x9.14) GB (DN) ప్రస్తుత గిడ్డర్ల రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ. 2,11,26,112.55, బయానా: రూ.2,55,600, టెండరుఫారం ధర: రూ.10,000/-

క్ర.సం.3. టెండరు నం: Engg-GTL-వంతెనలు-0680 పని వివరణ: GTL డివిజన్: SW(1) పని పేరు: GTL డివిజన్: రేణిగుంట - గుత్తి సెక్షన్: బాలపల్లె - శెట్టిగుంట స్టేషన్ల మధ్య PSC స్లాబ్స్ గిర్డరు (పోస్ట్ టెన్షన్డ్) రిప్లేస్‌మెంట్, వంతెన నం. 222UP (1x9.10m), 232 DN (2x14.965m), 249 UP (2x9.14m) & 305 UP (2x9.05m) (SW.II) వంతెన నం.232UP@కి.మీ 154/1-3 (1x6.50+2x6.90+1x6.50 sk) కొరకు PSC స్లాబ్స్‌తో గిర్డరు వంతెన రిప్లేస్‌మెంట్ ప్రతిపాదన. ప్రకటిత విలువ: రూ. 1,78,51,889.12, బయానా: రూ.2,39,300.00, టెండరుఫారం ధర: రూ.5,000/-

క్ర.సం.4. టెండరు నం: Engg-GTL-నార్త్-0681 పని వివరణ: గుంతకల్ డివిజన్-GY-WD, BAY-GTL సెక్షన్ - రెండు సంవత్సరాల కాలానికి ప్రైవేట్ ఏజెన్సీ (క్యాన్లు/ట్యాంకర్లు/ట్రాక్టర్లు) ద్వారా DEN/నార్త్/GTL అధికార పరిధిలో గ్యాంగ్ స్టాఫ్ మరియు కాలనీలకు నీటి సరఫరా (అనుబంధం ప్రకారం నీటి సరఫరా) ప్రకటిత విలువ: రూ. 4744797.8, బయానా: రూ.94900, టెండరుఫారం ధర: రూ.3,000/-

క్ర.సం.5. టెండరు నం: Engg-GTL-నార్త్-0682 పని వివరణ: గుంతకల్ డివిజన్- DEN/నార్త్ సెక్షన్ : ADEN/నార్త్ సబ్ డివిజన్ : 2 సంవత్సరాల కాలానికి ఇన్‌చార్జ్ స్టేషన్ నుండి దూరంగా ఉన్నట్టి ఇన్‌చార్జ్ SSE & SSE/JE/PWay/BAY మరియు జివై అనగా GTL మరియు BG-GTL వద్ద SSE/PWay/BAY కొరకు 1 టన్ను సామర్థ్యం కలిగిన రోడ్ వాహనాలు/ట్రక్కులు అద్దెకు తీసుకొను ప్రతిపాదన. (మొత్తం 4 నం.లు) ప్రకటిత విలువ: రూ. 28,91,469.12, బయానా: రూ.57,800.00, టెండరుఫారం ధర: రూ.3,000/-

క్ర.సం.6. టెండరు నం: Engg-GTL-నార్త్-0683 పని వివరణ: గుంతకల్ డివిజన్ 2 సంవత్సరాల కాలానికి SSE/P Way/BG-GTL, SSE/P Way/AD మరియు SSE/P Way/YGలో ట్రాక్ నిర్వహణతో సంబంధం కలిగిన 4.5 టన్నులు సామర్థ్యం కలిగిన రోడ్ వాహనాలు/ట్రక్కులు అద్దెకు తీసుకొను ప్రతిపాదన. (మొత్తం 3 నం.లు) ప్రకటిత విలువ: రూ. 49,25,955.6, బయానా: రూ.98.500.00, టెండరుఫారం ధర: రూ.3,000/-

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలకు http://ireps.gov.inకు లాగిన్ అవ్వగలరు. ఏదేని సవరణ ఆన్‌లైన్‌లోనే జారీ చేయబడుతుంది.
డివిజనల్ రైల్వే మేనేజర్/ వర్క్స్ /గుంతకల్

e-T.N.No.B/E.29/TrD/Tender/13 (2019-20) తేది: 03.06.2019

IREPS వెబ్‌సైట్ www.ireps.gov.inలో 03.06.2019 న ప్రచురించబడిన దిగువ పని కొరకు ఇ-టెండరు కోరబడుతున్నది.

క్ర.సం.1 టెండరు నం: B/E.29/TrD/Tender/13(19-20) పని వివరణ: విజయవాడ డివిజన్ - విజయవాడ డివిజన్‌లో వివిధ సెక్షన్‌లో భీమడోలు(BMD), ముస్తాబాద్(MBD), నూజివీడు(NZD), అమ్మనబ్రోలు(ANB), చిన్నగంజాం(CJM), వేటపాలెం(VTM) మరియు టిసుందూర్ (TSR) స్టేషన్లు (7 నంబర్లు) వద్ద అంబ్రెల్లా పని క్రింద పిఎఫ్ హైట్స్ పెంచుట మరియు ప్లాట్‌ఫారం పొడవులు పొడిగింపుతో సంబంధం కలిగిన OHEకు మార్పులు మరియు చేర్పులు. సుమారు విలువ: రూ. 54,84,335/-, బయానా: రూ.1,09,700/-, టెండరు ఫారం ధర : రూ.5,000/-, పూర్తి చేయాల్సిన కాలం: 270 రోజులు, టెండరు ముగింపు తేది మరియు సమయం: 26.06.2019 న 15.00 గం.కు

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (TrD), విజయవాడ.

భారతీయ రైల్వేలు
రైల్వే విద్యుదీకరణ
www.ireps.gov.in

T.N.No.RESC/S&T/Tender/Tele/BAW-GBB/05/19 తేది: 31.05.2019

దిగువ పనుల కొరకు చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, రైల్వే విద్యుదీకరణ, సికింద్రాబాద్ వారిచే విడి ఇ-టెండర్లు (ఆన్‌లైన్) కోరబడుతున్నవి. అవి 01.07.2019 న 15.00 గం.వరకు స్వీకరించబడతాయి. మరియు అవి అదే రోజు 15.30 గం.కు డిప్యూటీ చీఫ్ సిగ్నల్& టెలికమ్యూనికేషన్ ఇంజినీర్, రైల్వే విద్యుదీకరణ, సికింద్రాబాద్ కార్యాలయంలో తెరవబడతాయి.

క్ర.సం. 1 టెండరు నం. RESC/S&T/Tender/Tele/BAW-GBB/05/19 Dt. 31.05.2019 పని వివరణ: ఎస్‌డబ్ల్యూ రైల్వే సెక్షన్ల నుండి సూట్ 25 ఎసి ఆర్‌ఇ కలుపుకుని మరియు చిక్కబానావర(BAW)- గుబ్బి (GBB)లో SP/SSP/TSSకు కమ్యూనికేషన్ ఏర్పాటు చేయుట కొరకు ట్రెంచింగ్, లేయింగ్, జాయింటింగ్ 6 క్వాడ్, PIJF కేబుల్ కలుపుకుని SP/SSP/TSSలో విద్యుత్ సరఫరాల ఎమర్జెన్సీ సాకెట్స్‌తో వే స్టేషన్ ఎక్విప్‌మెంట్, హెడ్ క్వార్టర్ కంట్రోల్ ఎక్విప్‌మెంట్ సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు పనిచేయించుట. పని సుమారు విలువ (రూ): 285.22 లక్షలు, బయానా (రూ): 2,92,600/-, టెండరు ఫారం ధర : రూ. 10,000/-, పూర్తి చేయాల్సిన కాలం: ఎనిమిది నెలలు.

ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు ముగింపు: 01.07.2019 న 15.00 గం.కు
ఇ-టెండరు ద్వారా టెండరు తెరుచుట (ఆన్‌లైన్) : 01.07.2019 న 15.30 గం.కు

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు (టెండరు డాక్యుమెంట్లలో లభిస్తాయి) మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు మా వెబ్‌సైట్ www.ireps.gov.inను దర్శించగలరు.
టెండరు డాక్యుమెంట్లకు ఏదేని సవరణ/మార్పు/చేర్పులు అవసరమైతే టెండరు తెరచు తేదీనకు కనీసం పది రోజుల ముందు వెబ్‌సైట్‌లో ఉంచబడతాయి, వెబ్‌సైట్‌లో వాటిని చూడవచ్చును.
చీఫ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, RE, సికింద్రాబాద్
A0853

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

## ఎంసెట్‌లో నారాయణ జైత్రయాత్ర

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎంసెట్-2019 ఫలితాల్లో తమ సంస్థ రికార్డుల జైత్రయాత్ర కొనసాగించిందని నారాయణ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.సింధూర నారాయణ, డైరెక్టర్ పి.శరణి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు స్టేట్ 1, 2, 4, 5, 5, 6, 6, 7, 8, 9 ర్యాంకులతోపాటు వందలోపు 71 ర్యాంకులు, వెయ్యిలోపు 522 ర్యాంకులు సాధించారని వివరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు.

## శ్రీచైతన్య ఆధిపత్యం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఏపీ ఎంసెట్-2019 ఫలితాల్లో తమ సంస్థ తిరుగులేని ఆధిపత్యం సాధించిందని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బీఎస్ రావు, అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు స్టేట్ 1, 2, 3, 4, 4, 5, 7, 8, 9, 10, 10 ర్యాంకులతోపాటు ఇంజనీరింగ్‌లో వందలోపు 75, వెయ్యిలోపు 471 ర్యాంకులు, మెడికల్‌లో వందలోపు 57, వెయ్యిలోపు 468 ర్యాంకులు సాధించారని తెలిపారు. విజేతలను, వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను అభినందించారు.

## 'కేకేఆర్' పూర్వ విద్యార్థుల సంచలనం

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి):ఏపీ ఎంసెట్-2019 ఫలితాల్లో తమ సంస్థ పూర్వ విద్యార్థులు సంచలనం సృష్టించారని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ హైస్కూల్స్ చైర్మన్ డాక్టర్ కోటేశ్వరరావు, డైరెక్టర్ శ్రీజ ఓ ప్రకటనలో తెలిపారు. తమ సంస్థలో ఐఐటీ ఫౌండేషన్ శిక్షణ పొందిన పూర్వ విద్యార్థులు ఎంసెట్‌లో వందలోపు 19 ర్యాంకులు సాధించారని వివరించారు. విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, సిబ్బందిని అభినందించారు.

## శశి విద్యార్థుల ప్రతిభ

ఉండ్రాజవరం, జూన్ 4: ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు మరోసారి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్, వైస్ చైర్మన్ బూరుగుపల్లి లక్ష్మీసుప్రియ ఓ ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంలో స్టేట్ 146, 151 ర్యాంకులతోపాటు 500లోపు 19, వెయ్యిలోపు 49 ర్యాంకులు, అగ్రికల్చర్/ఫార్మసీ విభాగంలో స్టేట్ 61, 64, 73 ర్యాంకులతోపాటు, వెయ్యిలోపు 57 ర్యాంకులు సాధించారని వివరించారు.

## భాష్యం విద్యార్థుల హవా

గుంటూరు(విద్య), జూన్ 4: ఎంసెట్ ఫలితాల్లో భాష్యం విద్యార్థులు సత్తాచాటారని ఆ సంస్థ చైర్మన్ భాష్యం రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బైపీసీలో భాష్యం మెడిక్స్ విద్యార్థులు 9, 26, 32, 43, 53, 70, 71, 89, 95 ర్యాంకులు, ఇంజనీరింగ్‌లో 66, 67, 79 ర్యాంకులు సాధించారని తెలిపారు. 100లోపు 13 రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులను భాష్యం సీఈవో భాష్యం హనుమంతరావు తదితరులు అభినందించారని వివరించారు.

## 'విజ్ఞాన్'కు అత్యుత్తమ ర్యాంకులు

గుంటూరు(విద్య), జూన్ 4: ఏపీ ఎంసెట్ ఫలితాల్లో విజ్ఞాన్ జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ఆ సంస్థల సమన్వయకర్త జి.శ్రీకూర్మనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు 10 శాతం మంది వెయ్యిలోపు ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. విద్యార్థులను సంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధ్యక్షుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ప్రిన్సిపల్స్ జె.మోహనరావు, ఎల్.జయసుధ తదితరులు అభినందించారని వివరించారు.



ఎంసెట్ ఫలితాల సీడీని విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ఎస్.విజయరాజు, ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కె.దమయంతి తదితరులు

# అదరగొట్టిన అబ్బాయిలు

## ఎంసెట్ ఇంజనీరింగ్‌లో టాప్ టెన్ ర్యాంకర్లు వారే

- అగ్రి-మెడికల్‌లో మెరిసిన బాలికలు
- ఇంజనీరింగ్‌లో మొత్తం 74.39%,
- అగ్రి-మెడికల్‌లో 83.64% అర్హత
- ఎంసెట్-2019 ఫలితాలు విడుదల
- 10 నుంచి ర్యాంక్ కార్డుల డౌన్‌లోడ్

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎంసెట్-2019 ఫలితాలు విడుదలయ్యాయి. ఇంజనీరింగ్ విభాగంలో బాలురు, అగ్రికల్చర్-మెడికల్ విభాగం(ఎంబీబీఎస్ మినహా మెడికల్ కోర్సులు)లో బాలికలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్ టెన్ ర్యాంకర్లందరూ బాలురే కావడం విశేషం. ఎంసెట్-2019 ఫలితాలను రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఎస్.విజయరాజు విజయవాడలో మంగళవారం విడుదల చేశారు. ఇంజనీరింగ్ విభాగంలో 74.39% మంది, అగ్రికల్చర్-మెడికల్ విభాగంలో 83.64% మంది అర్హత సాధించారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలు, తెలంగాణతో కలిపి మొత్తం 1,38,160 మంది ఇంజనీరింగ్‌లో అర్హత సాధించగా, వారిలో 1,22,188 మందికే ర్యాంకులు ఇచ్చారు. ఎంసెట్‌లో అర్హత పొందినప్పటికీ 12,874 మంది ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులు కాలేదు. అలాగే మరో 3,067మంది ఇంటర్ మార్కులు అందుబాటులో లేవు. ఫలితంగా 15,972 మందికి ర్యాంకులు కేటాయించలేదు. ఇంజనీరింగ్ విభాగంలో మొత్తం 1,95,719 మంది దరఖాస్తు చేసుకోగా 1,85,711 మంది పరీక్ష రాశారు. అర్హత సాధించిన వారిలో బాలురు 82,088 మంది, బాలికలు 56,072 మంది ఉన్నారని ప్రొఫెసర్ విజయరాజు తెలిపారు. ఇక అగ్రికల్చర్-మెడికల్ విభాగంలో మొత్తం 68,512 (83.64%) మంది అర్హత సాధించగా, వారిలో 63,206 మందికే ర్యాంకులు ఇచ్చారు. ఎంసెట్‌లో అర్హత పొందినప్పటికీ 3,152 మంది ఇంటర్మీడియెట్‌లో ఉత్తీర్ణులు కాలేదు. మొత్తం 86,986 మంది దరఖాస్తు చేసుకోగా 81,916 మంది పరీక్ష రాశారు. అర్హత సాధించినవారిలో 22,946 మంది బాలురు, 45,566 మంది బాలికలు ఉన్నారని విజయరాజు చెప్పారు. ఈ విభాగంలో బాలికలే పైచేయి సాధించారు. టాప్ టెన్ ర్యాంకర్లలో బాలురు, బాలికలు చెరో ఐదు ర్యాంకులు పొందారు. ఈ విభాగంలో ఇంటర్ కాకుండా వేరే బోర్డుల నుంచి ఎంసెట్‌కు హాజరైన 2153 మంది విద్యార్థుల ఇంటర్ మార్కులు అందనందున వారికి ర్యాంకులు కేటాయించలేదని, మార్కులు రాగానే వారికి కూడా ర్యాంకులు కేటాయిస్తామని ఆయన చెప్పారు. ర్యాంకు కార్డులను ఈ నెల 10 నుంచి www.sche.ap.gov.in/eamcet వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని విజయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి కె.దమయంతి, సాంకేతిక విద్య స్పెషల్ కమిషనర్ జి.ఎస్.పాండాదాస్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్ టి.కోటేశ్వరరావు, కార్యదర్శి ఎస్.వరద రాజన్, జేఎన్‌టీయూకె వీసీ, ఎంసెట్ చైర్మన్ ఎం.రామలింగరాజు, ఎంసెట్ కన్వీనర్ సి.హెచ్.సాయిబాబు, ఉన్నత విద్యా మండలి స్పెషల్ ఆఫీసర్ (సెట్స్) కె.రఘునాథ్ పాల్గొన్నారు.

### అబ్బాయిలు అదుర్స్

ఇంజనీరింగ్ విభాగంలో పదికి పది ర్యాంకులూ అబ్బాయిల్నే వరించాయి. వీరిలో ముగ్గురు పశ్చిమగోదావరి జిల్లా వాసులు కాగా ఆరుగురు తెలంగాణకు చెందినవారు. ఒక్కరు బిహార్ అభ్యర్థి. అగ్రి-మెడికల్ విభాగంలో టాప్10 ర్యాంకులు సాధించినవారిలో ముగ్గురు తెలంగాణ విద్యార్థులు ఉన్నారు.

### ఇంజనీరింగ్ టాపర్లు



గొర్తి భానుదత్త



డి.చంద్రశేఖర హేథహవ్య



బట్టెపాటి కార్తికేయ



రిషి షరఫ్



జీవీకే సూర్య లిఖిత్



అప్పకొండ అభిజిత్ రెడ్డి



ఆర్యన్ లడ్హా



ఏ హేమ వెంకట అభినవ్

### స్ట్రీమ్, బాలురు, బాలికల వారీగా ఫలితాలు

| స్ట్రీమ్ | హాజరైన బాలురు | హాజరైన బాలికలు | హాజరైన మొత్తం | క్వాలిఫైడ్ బాలురు | క్వాలిఫైడ్ బాలికలు | క్వాలిఫైడ్ మొత్తం |
|---|---|---|---|---|---|---|
| ఇంజనీరింగ్ | 112155 | 73556 | 185711 | 82088 | 56072 | 138160 |
| అగ్రికల్చర్ అండ్ మెడికల్ | 27675 | 54241 | 81916 | 22946 | 45566 | 68512 |
| మొత్తం | 139830 | 127797 | 267627 | 105034 | 101638 | 206672 |

### అగ్రికల్చర్ అండ్ మెడికల్ టాపర్లు

| హాల్‌టికెట్ | అభ్యర్థి పేరు | కంబైన్డ్ స్కోర్ | ర్యాంక్ | ప్రాంతం |
|---|---|---|---|---|
| 9258220866 | సుంకర సాయిస్వాతి | 97.23 | 1 | చిత్తూరు |
| 9283210102 | దాసరి కిరణ్ కుమార్ రెడ్డి | 94.41 | 2 | తూర్పు గోదావరి |
| 9283210028 | ఏ. సాయి ప్రవీణ్ గుప్తా | 94.34 | 3 | తూర్పు గోదావరి |
| 9394210912 | తిప్పరాజు హాషిత | 94.29 | 4 | హైదరాబాద్, తెలంగాణ |
| 9194220517 | జి.మాధురిరెడ్డి | 93.34 | 5 | రంగారెడ్డి, తెలంగాణ |
| 9166210140 | గొంగటి కృష్ణవంశీ | 93.16 | 6 | నెల్లూరు |
| 9359230075 | కంచి జయశ్రీ వైష్ణవీ వర్మ | 93.15 | 7 | కర్నూలు |
| 9182220039 | డి.సుభిక్ష | 92.62 | 8 | తూర్పు గోదావరి |
| 9270310049 | కొర్నెపాటి హరిప్రసాద్ | 92.58 | 9 | గుంటూరు |
| 9294220235 | ఎంపటి కుశ్వంత్ | 92.51 | 10 | భూపాల్‌పల్లి, తెలంగాణ |

### ఇంజనీరింగ్ టాపర్లు

| హాల్‌టికెట్ | అభ్యర్థి పేరు | కంబైన్డ్ స్కోర్ | ర్యాంక్ | ప్రాంతం |
|---|---|---|---|---|
| 5676220481 | కురిశేటి రవిశ్రీతేజ | 97.51 | 1 | పశ్చిమ గోదావరి |
| 5595210652 | పి.వేదప్రణవ్ | 95.56 | 2 | రంగారెడ్డి, తెలంగాణ |
| 5676220296 | గొర్తి భానుదత్త | 94.18 | 3 | పశ్చిమ గోదావరి |
| 5295210209 | డి.చంద్రశేఖర హేథహవ్య | 93.37 | 4 | రంగారెడ్డి, తెలంగాణ |
| 5695210114 | బట్టెపాటి కార్తికేయ | 93.09 | 5 | రంగారెడ్డి, తెలంగాణ |
| 5793210751 | రిషి షరఫ్ | 92.19 | 6 | మధేపుర, బిహార్ |
| 5476220299 | జీవీకే సూర్య లిఖిత్ | 91.98 | 7 | పశ్చిమ గోదావరి |
| 5495210059 | అప్పకొండ అభిజిత్ రెడ్డి | 91.86 | 8 | రంగారెడ్డి, తెలంగాణ |
| 5595210065 | ఆర్యన్ లడ్హా | 90.87 | 9 | రంగారెడ్డి, తెలంగాణ |
| 5376220019 | ఏ హేమ వెంకటఅభినవ్ | 90.76 | 10 | కొత్తగూడెం, తెలంగాణ |

### అగ్రికల్చర్ అండ్ మెడికల్ టాపర్లు



ఏ.సాయి ప్రవీణ్ గుప్తా



తిప్పరాజు హాషిత



జి.మాధురిరెడ్డి



గొంగటి కృష్ణవంశీ



కంచి జయశ్రీ వైష్ణవి వర్మ



డి.సుభిక్ష



కొర్నెపాటి హరిప్రసాద్



ఎంపటి కుశ్వంత్

### మెడికల్ ర్యాంకర్ల మనోగతాలు

**ఈ ర్యాంక్ ముందే ఊహించా: సాయిస్వాతి**

ఫస్ట్ ర్యాంక్ వస్తుందని ముందే ఊహించా. ఇంటర్లో 10 పాయింట్లు వచ్చాయి. న్యూరో సర్జన్ కావాలన్నది నా ఆశయం. ఎయిమ్స్ ఫలితాలు వచ్చాక ఏ కాలేజీలో చేరాలో నిర్ణయించుకుంటా.

**'ఎయిమ్స్' లక్ష్యం: దాసరి కిరణ్‌కుమార్**

రాజమండ్రి ప్రతిభ జూనియర్ కాలేజీలో 9.9 పాయింట్లతో పాసయ్యాను. ఎంసెట్‌లో రెండో ర్యాంక్ వచ్చినందుకు సంతోషంగా ఉంది. మా అమ్మానాన్న ప్రోత్సాహంతోనే ఈ విజయం సాధించాను. కార్డియాలజిస్ట్ కావడం నా లక్ష్యం.

**తల్లిదండ్రుల ప్రోత్సాహమే: సాయి ప్రవీణ్ గుప్తా**

ఎయిమ్స్‌లో ఎంబీబీఎస్ చేసి డాక్టర్ అవ్వాలన్నది నా కోరిక. రాజమండ్రి తిరుమల కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాను. ఇంటర్‌లో 10 పాయింట్స్ వచ్చాయి. ఎంసెట్‌లో టాప్-5లో ఉంటానని ముందే ఊహించా. అమ్మానాన్న ఇద్దరూ టీచర్లు కావడంతో ఎంతో ప్రోత్సహించారు.

**నీట్‌లోనూ ర్యాంక్ సాధిస్తా: తిప్పరాజు హాషిత**

ఎంసెట్‌లో నాలుగో ర్యాంకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. నారాయణగూడ శ్రీచైతన్యలో ఇంటర్ చదివాను. న్యూరోసర్జన్ అవ్వాలని ఉంది. నీట్‌లోనూ మంచి ర్యాంక్ వస్తుందనుకుంటున్నా.

**కుటుంబ సభ్యుల ప్రోత్సాహం: మాధురీరెడ్డి**

వైద్యరంగంలోకి వెళ్లడం నాకు ఇష్టం. 5వ ర్యాంకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. మాదాపూర్ నారాయణ కాలేజీలో ఇంటర్ చదివాను. నాన్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే విజయం సాధించాను.

**నేనూ డాక్టర్ అవుతా: గొంగటి కృష్ణవంశీ**

మా నాన్న డాక్టర్. అందుకే నాకూ చిన్నప్పటి నుంచి డాక్టర్ అవ్వాలనే కోరిక. ఎంసెట్‌లో ఆరో ర్యాంక్ వచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరులో నారాయణ కాలేజీలో ఇంటర్ పూర్తయింది. నీట్ ఫలితాల కోసం ఎదురుచూస్తున్నా.

**నీట్ ఫలితాలొచ్చాకే నిర్ణయం: జయశ్రీ వైష్ణవి**

నీట్‌లో సీటు సాధించడమే నా లక్ష్యం. ఇంటర్ నారాయణ జూనియర్ కాలేజీలో చదివాను. టెన్త్, ఇంటర్‌లో పదికి పది పాయింట్లు వచ్చాయి. నీట్ ఫలితాలు వచ్చాక ఎక్కడ చదవాలో నిర్ణయించుకుంటా.

**డాక్టర్ అనిపించుకుంటా: డి.సుభిక్ష**

మా ఇంటిపేరు డి. అదే కొనసాగాలి అనుకుంటున్నా. కాకపోతే దానికి ముందు డాక్టర్ సుభిక్ష అని ఉండాలి. నాకు డాక్టర్ అవ్వాలని కోరిక. ఎంసెట్‌లో పదిలోపు ర్యాంకు వస్తుందనుకోలేదు. నా ప్రయత్నం చేశాను. మంచి ర్యాంకు వచ్చింది. అయితే మెడిసిన్ ఎక్కడ చదవాలో నీట్ ఫలితాలు వచ్చాక నిర్ణయించుకుంటా.

**జీఎంసీలో చదవాలనుకుంటున్నా: హరిప్రసాద్**

గుంటూరు మెడికల్ కాలేజీ(జీఎంసీ)లో డాక్టర్ చదవాలనుకుంటున్నా. తల్లిదండ్రులు నిత్యం నాకు అండగా ఉన్నారు. నీట్‌లో మంచి ర్యాంక్ వస్తుందని ఆశిస్తున్నా.

**నా ఆశకు అండగా అమ్మ: ఎంపటి కుశ్వంత్**

నా చిన్నప్పుడే నాన్న చనిపోయారు. అప్పటి నుంచి అమ్మే నాకు అన్నీ. ఆమె టైలరింగ్ చేస్తూ నన్ను చదివించింది. చదువుపై నా ఆశను గమనించి తోడుగా నిలిచింది. టెన్త్‌లో పది పాయింట్లు వచ్చాయి. నీట్‌లోనూ మంచి ర్యాంకు వస్తుందని ఆశిస్తున్నా.

### ఇంజనీరింగ్ అభ్యర్థుల మనోగతం

**నా లక్ష్యం ఐఏఎస్: రవి శ్రీతేజ**

రోజూ 14 గంటలపాటు ఎంసెట్‌కు ప్రిపేర్ అయ్యా. అధ్యాపకులు, తల్లిదండ్రుల ప్రోత్సాహం మరువలేనిది. బాంబే ఐఐటీలో ఇంజనీరింగ్ చేసి, తర్వాత ఐఏఎస్ కావడమే లక్ష్యం.

**సాఫ్ట్‌వేర్ కనిపెడతా: పి.వేద ప్రణవ్**

మంచి ర్యాంక్ వస్తుందని నమ్మకముంది. సెకండ్ ర్యాంక్ అనగానే ఎగిరి గంతేశాను. టీచర్లైన అమ్మానాన్న ఎంతగానో ప్రోత్సహించారు. ఇంజనీరింగ్ చేసి కొత్త సాఫ్ట్‌వేర్ కనిపెడతా.

**అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే: భానుదత్తా**

మూడో ర్యాంకు సాధించడం చాలా ఆనందంగా ఉంది. మొదటి నుంచి పరిశోధన రంగమంటే చాలా ఇష్టం. దీనిలో రాణించాలన్నదే నా ధ్యేయం. టీచర్లైన అమ్మానాన్నల ప్రోత్సాహంతోనే ఈ ర్యాంకు సాధించా.

**నా లక్ష్యం కంప్యూటర్ ఇంజనీర్: చంద్రశేఖర హేథహవ్య**

ఎంసెట్‌లో మంచి ర్యాంకు రావడం సంతోషంగా ఉంది. కంప్యూటర్ ఇంజనీర్ కావాలన్నది నా కోరిక. ఐఐటీలో చేరి కంప్యూటర్ సైన్స్ చేద్దామనుకుంటున్నా.

**బాంబే ఐఐటీలో చేరతా: కార్తికేయ**

సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడాలన్నది నా కోరిక. బాంబే ఐఐటీలో కంప్యూటర్ సైన్స్‌లో చేరదామనుకుంటున్నా.

**సామర్థ్యం తెలుసుకోడానికే రాశా: రిషి షరఫ్**

పోటీ పరీక్షల్లో నా సామర్థ్యం తెలుసుకోవడం కోసం ఏపీ ఎంసెట్ రాశాను. మంచి ర్యాంక్ రావడం చాలా సంతోషంగా ఉంది. బాంబే ఐఐటీలో చదవాలని ఉంది.

**కంప్యూటర్ సైన్స్ ఇష్టం: కృష్ణసూర్య లిఖిత్**

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణిస్తున్నా. కంప్యూటర్ సైన్స్ చేయాలన్నది నా లక్ష్యం. ముంబైలో హోమీబాబా ఫిజిక్స్ ఒలింపియాడ్ పర్యటనలో ఉన్నాను. దీనికి దేశంలో 36 మంది ఎంపిక కాగా... ఏపీ నుంచి ఎంపికైన ఇద్దరిలో నేను ఒకడిని.

**ఐఐటీలో ఇంజనీరింగ్ నా కల: అభిజిత్‌రెడ్డి**

మా నాన్నగారు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. తల్లి అసిస్టెంట్ ప్రొఫెసర్. వారి ప్రోత్సాహంతోనే నేను ఈ ర్యాంకు సాధించాను. ప్రస్తుతం ముంబైలోని హోమీబాబా పరిశోధన కేంద్రంలో శిక్షణలో ఉన్నా. దేశంలోని మంచి ఐఐటీ నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేయడం నా కల.

**నా గోల్ ఐఏఎస్: వెంకట అభినవ్**

ఐఏఎస్ అవ్వాలన్నది నా లక్ష్యం. ప్రస్తుతం ఐఐటీ ఢిల్లీలో జాయిన్ అవ్వాలి. మా నాన్న సింగరేణి ఉద్యోగి. 10వ ర్యాంకు రావడం చాలా సంతోషంగా ఉంది.

**నాన్నలా సివిల్స్‌లో రాణించాలి: ఆర్యాన్ లడ్హా**

మా నాన్న విశాఖపట్నం పోలీస్ కమిషనర్. ఆయనలాగా సివిల్స్‌లో రాణించాలన్నదే నా లక్ష్యం. ఐఏఎస్, ఐపీఎస్ రెండూ నాకిష్టం. ముందు బీటెక్ పూర్తి చేసి తర్వాత సివిల్స్ వైపు వెళ్తా.

## ఇంటర్‌లో ఫెయిల్.. ఎంసెట్‌లో క్వాలిఫై!

- 16,026 మంది ఆశలు సప్లిమెంటరీపైనే

అమరావతి , జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎంసెట్ ఫలితాలు సంతోషాన్నిచ్చినా.. ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందలేకపోవడం కొంతమంది విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ఏకంగా 16,026 మంది విద్యార్థులది ఇదే పరిస్థితి. ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాలు వీరంతా ఫెయిలయ్యారు. కానీ మంగళవారం విడుదలైన ఎంసెట్ ఫలితాల్లో అర్హత సాధించారు. ఇంటర్‌లో ఉత్తీర్ణత కానందున ఎంసెట్ ర్యాంకులు దూరమయ్యాయి. ఇలాంటివారు ఇంజనీరింగ్ విభాగంలో 12,874 మంది, అగ్రికల్చర్- మెడికల్ విభాగంలో 3,152 మంది ఉన్నారు. వీరందరూ త్వరలో విడుదల కానున్న ఇంటర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలపై ఆశలు పెట్టుకున్నారు. సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే ఎంసెట్ ర్యాంకుల కేటాయిస్తారు.

### 13 ప్రశ్నలకు ఆప్షన్ల మార్పు

ఎంసెట్ ప్రాథమిక 'కీ' పై విద్యార్థుల నుంచి మొత్తం 180 ప్రశ్నలకు సంబంధించి అభ్యంతరాలు వచ్చాయి. ఇంజనీరింగ్ విభాగంలో 160 ప్రశ్నలకుగాను 139 ప్రశ్నలపై.. అగ్రికల్చర్-మెడికల్ విభాగంలో 160 ప్రశ్నలకుగాను 41ప్రశ్నలపై అభ్యంతరాలు వచ్చాయి. వీటిని నిపుణుల కమిటీ పరిశీలించిన తర్వాత 13 ప్రశ్నలకు ప్రాథమిక 'కీ'లో ఇచ్చిన ఆప్షన్లను మార్చారు. అలాగే 11 ప్రశ్నలకు సంబంధించిన మల్టిపుల్ ఆప్షన్లు ఖరారు చేశారు. ప్రశ్నల్లోగానీ, జవాబుల్లో గానీ తప్పులు లేనట్లు నిర్ధారించిన ఎంసెట్ కమిటీ ఈమేరకు ఫైనల్ 'కీ' కి ఆమోదం తెలిపింది.

### నార్మలైజేషన్ పద్ధతిలో మూల్యాంకనం

ఎంసెట్ ప్రశ్నపత్రాలను మూల్యాంకనం చేసేటప్పుడు నార్మలైజేషన్ పద్ధతిని పాటించినట్లు ఎంసెట్ కన్వీనర్ సాయిబాబు తెలిపారు. ప్రశ్నలు కొన్ని కష్టంగాను, మరికొన్ని సులభంగాను ఉన్నాయని, జాతీయస్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షలను అనుసరించి సాధారణీకరణ (నార్మలైజేషన్) పద్ధతిలోనే మూల్యాంకనం చేశామన్నారు. ఈ విధానాన్ని వెబ్‌సైట్లో కూడా పొందుపరిచినట్లు తెలిపారు.

## అతడొక్కడే!

- వరుసగా ఐదుసార్లు ఎంసెట్ కన్వీనర్‌గా సాయిబాబు రికార్డ్
- మరిన్ని సెట్లకూ ఆయనే సమన్వయం



జేఎన్‌టీయూ కాకినాడలో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్. అప్పగించిన బాధ్యతల్ని సమర్థంగా నిర్వహిస్తారనే పేరుంది. ఆ గుర్తింపే 2015 నుంచి 2019 వరకు వరుసగా ఐదుసార్లు ఎంసెట్ కన్వీనర్‌గా ఉండేలా చేసింది. ఆయనే సీహెచ్ సాయిబాబు. 2012 నుంచి 2014 వరకు మూడేళ్లపాటు ఈసెట్ కన్వీనర్‌గానూ బాధ్యతలను నిర్వర్తించారు. నవ్యాంధ్రలో 2015, 2016 సంవత్సరాల్లో చేపట్టిన పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలకు సైతం కన్వీనర్‌గా వ్యవహరించారు. జేఎన్‌టీయూకేలో ప్రొఫెసర్‌గా పనిచేస్తూనే ఎంసెట్, ఈసెట్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు పరీక్షలకు కన్వీనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించారు. చక్కని కార్యదక్షతతో ఆయా పరీక్షలన్నీ విజయవంతంగా పూర్తిచేశారు. ఎలాంటి వివాదాలు, లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పరీక్షలకు కన్వీనర్‌గానే కాకుండా విశ్వవిద్యాలయంలోనూ ఎన్నో పదవులు నిర్వహించారు. డైరెక్టర్ అడ్మిషన్స్, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్, రిజిస్ట్రార్, డైరెక్టర్ ఆర్ అండ్ డి, స్పోర్ట్స్ డైరెక్టర్ తదితర పదవులు నిర్వహించిన ఘనత ఆయనదే. వర్సిటీలో దాదాపు 200 మంది పీహెచ్‌డీ స్కాలర్స్‌కు ఆయన గైడ్‌గా వ్యవహరించారు.

## 140 కేజీబీవీల్లో ఇంటర్మీడియెట్

- ఈ విద్యా సంవత్సరం నుంచే..!

రాష్ట్రంలోని 140 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) ఇంటర్మీడియెట్ ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. వీటిని 'కేజీబీవీ జూనియర్ కాలేజీ'లుగా వ్యవహిస్తారు. ఈ విద్యా సంవత్సరం నుంచే వీటిల్లో ఇంటర్ కోర్సులు ప్రారంభిస్తారు. పశ్చిమ గోదావరి జిల్లా మినహా అన్ని జిల్లాల్లోనూ కేజీబీవీలు ఉన్నాయి. శ్రీకాకుళం(19), విజయనగరం(18), విశాఖపట్నం (11), తూర్పు గోదావరి(7), కృష్ణా(1),గుంటూరు(7),ప్రకాశం(10),నెల్లూరు(4), చిత్తూరు(14),కడప(8), అనంతపురం(20), కర్నూలు(21) కేజీబీవీలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈమేరకు పాఠశాల విద్యా స్పెషల్ సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు.

## 420 కాలేజీలు.. 1,55,312 సీట్లు

- 2019-20 సంవత్సరానికి ఏఐసీటీఈ ఆమోదం
- 296 ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,44,433 సీట్లు
- 124 ఫార్మసీ కాలేజీల్లో 10,879 సీట్లు
- ఉత్తర్వుల కోసం ప్రభుత్వానికి చేరిన ఫైల్
- రెండో వారంలో అడ్మిషన్ల కౌన్సెలింగ్

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఎంసెట్-2019 ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లో ర్యాంకులు సాధించిన అభ్యర్థుల కోసం ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 420 కాలేజీల్లో 1,55,312 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 296 ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,44,433 సీట్లు, 124 ఫార్మసీ కాలేజీల్లో 10,879 సీట్లు ఉన్నాయి. ఈ మేరకు తాజాగా అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) అప్రూవల్‌తో సాంకేతిక విద్యాశాఖకు సమాచారం అందింది. దీంతో ఉత్తర్వుల కోసం ఆయా కాలేజీలు, సీట్ల వివరాలను ప్రభుత్వానికి పంపారు. కాగా, ఇంజనీరింగ్ అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఈ నెల రెండో వారంలో ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

### ఇంజనీరింగ్ అభ్యర్థులకు అందుబాటులోని కాలేజీలు, సీట్లు

| జిల్లా | వర్సిటీ ఇంజనీరింగ్ | | వర్సిటీ ఫార్మసీ | | ప్రైవేట్ ఇంజనీరింగ్ | | ప్రైవేట్ ఫార్మసీ | |
|---|---|---|---|---|---|---|---|---|
| | కాలేజీలు | సీట్లు | కాలేజీలు | సీట్లు | కాలేజీలు | సీట్లు | కాలేజీలు | సీట్లు |
| అనంతపురం | 2 | 540 | 2 | 120 | 14 | 5868 | 2 | 200 |
| చిత్తూరు | 3 | 1020 | 1 | 40 | 29 | 15177 | 9 | 820 |
| తూర్పుగోదావరి | 1 | 370 | 1 | 60 | 29 | 15015 | 14 | 1300 |
| గుంటూరు | 1 | 300 | 1 | 100 | 42 | 21393 | 23 | 2019 |
| కృష్ణా | - | - | - | - | 34 | 18090 | 11 | 1100 |
| కర్నూలు | 1 | 240 | - | - | 13 | 6180 | 7 | 620 |
| నెల్లూరు | - | - | - | - | 23 | 10440 | 11 | 980 |
| ప్రకాశం | - | - | - | - | 17 | 9030 | 10 | 760 |
| శ్రీకాకుళం | - | - | - | - | 5 | 2970 | 2 | 200 |
| విశాఖపట్నం | 1 | 400 | 1 | 40 | 27 | 13407 | 6 | 620 |
| విజయనగరం | 1 | 270 | - | - | 12 | 4614 | 7 | 580 |
| పశ్చిమ గోదావరి | - | - | - | - | 21 | 11838 | 10 | 800 |
| కడప | 2 | 530 | | | 18 | 6741 | 6 | 520 |
| | 12 | 3670 | 6 | 360 | 284 | 140763 | 118 | 10519 |






# సంతోషాల పండుగ

రమజాన్ మాసంలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో పాటించిన ఉపవాస దీక్షలు పూర్తయ్యాయి. ఆనందోత్సాహాల పండుగ 'ఈద్-ఉల్-ఫితర్' వచ్చేసింది. ముస్లింలకు అతి ముఖ్యమైన పండుగల్లో 'ఈద్' ఒకటి. దీన్నే వ్యవహారంలో రమజాన్ పండుగ అంటాం. కానీ దీన్ని రమజాన్ మాస ఉపవాసాలు ముగిశాక, తదుపరి మాసమైన షవ్వాల్‌లో నెలవంక కనిపించిన మరుసటి రోజున జరుపుకొంటారు. ముస్లిం క్యాలెండర్ చంద్రుడి గమనం ఆధారంగా సాగుతుంది. కాబట్టి ప్రతి సంవత్సరం ఈద్ పండుగ వేర్వేరు నెలల్లో వస్తూ ఉంటుంది.

**ఈ పండుగకు ఏం చేయాలి?**

'ఈద్-ఉల్-ఫితర్' అంటే 'ఉపవాస విరమణ పండుగ' అని అర్థం. షవ్వాల్ నెలవంక దర్శనం అనంతరం రమజాన్ ఉపవాసాలు ముగుస్తాయి. ఈద్ సంతోషాల పండుగ. ఆ రోజు ఎవరూ నిరాహారంగా ఉండకూడదని నియమం. కాబట్టి ఈద్ నాడు ఉపవాసాలు ఉండరు. బంధుమిత్రులతో కలిసి విందులూ, వినోదాలతో రోజంతా గడుపుతారు. అయితే కొందరు ముస్లింలు 'ఈద్' తరువాత ఆరు రోజుల పాటు ఉపవాసాలు చేస్తారు. అలా చేయడం ఏడాది మొత్తం ఉపవాసాలు చేయడంతో సమానంగా పరిగణిస్తారు.

"ఈద్ రోజున ప్రార్థనలు చేసి, సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు ధన్యవాదాలు తెలిపాలి. ఒకరిని ఒకరు క్షమించుకోవాలి" అని మహా ప్రవక్త మహమ్మద్ ఆదేశించారు.

ఇస్లామ్ గ్రంథాల ప్రకారం, రమజాన్ మాసం ముగిసిన రాత్రిని 'కానుకల రాత్రి' అని పిలుస్తారు. ఈద్ రోజున అల్లాహ్ తన దూతలను భూమిపైకి పంపుతాడనీ, రమజాన్ ఉపవాసాలనూ, దానధర్మాలనూ నిష్ఠగా ఆచరించిన వారికి తగిన ప్రతిఫలం అందేలా చూస్తాడనీ విశ్వాసం. పేదసాదలకు విధిగా దానధర్మాలు చేసిన వారికి సకల శుభాలూ అల్లాహ్ చేకూరుస్తాడు.

**ఆయన చేసి చూపెట్టారు!**

'ఆర్తులనూ, అనాథలనూ ఆదుకోవడం కన్నా ఉత్తమమైన కార్యం మరొకటి లేద'ని ప్రవక్త సెలవిచ్చారు. ఆయన స్వయంగా దాన్ని ఆచరించి చూపిన సంఘటన ఒకటి ఉంది:

ఈద్ రోజు ఉదయాన్నే నగర శివార్లలోని ఒక బహిరంగ ప్రదేశంలో ప్రార్థనలు ముగించుకొని మహా ప్రవక్త తిరిగి బయలుదేరారు. దారిలో కనిపించిన వారికి శుభాకాంక్షలు తెలుపుతూ ఇంటివైపు వస్తున్నారు. పండుగ రోజున వీధులన్నీ కోలాహలంగా ఉన్నాయి. పిల్లలు ఉరుకులతో, పరుగులతో, కేరింతలతో నవ్వుతూ, తుళ్ళుతూ ఉన్నారు.

దారిలో ఒక పక్కగా తల దించుకు కూర్చొని, ఏడుస్తున్న ఒక కుర్రాడిని (అతని పేరు జుహైర్ బిన్ సగ్హీర్) మహాప్రవక్త చూశారు. అతని దగ్గరకు వెళ్ళి, భుజం మీద చేయి వేసి, దయాపూరితమైన స్వరంతో అడిగారు "ఎందుకు ఏడుస్తున్నావ్?" అని.

"దయచేసి నన్ను ఒంటరిగా వదిలేయండి" అని వెక్కివెక్కి ఏడుస్తూ అన్నాడు ఆ కుర్రాడు. అతను కనీసం తలెత్తి చూడలేదు. తనను పలకరించినది ఎవరనేది కూడా పట్టించుకోలేదు.

ఆ బాలుడి తలపై మహాప్రవక్త చేయి వేసి నిమురుతూ మళ్ళీ అడిగారు- "ఎందుకు ఏడుస్తున్నావ్?" అని.

ఈసారి ఆ బాలుడు సమాధానం చెబుతూ "మా నాన్న యుద్ధంలో అమరుడైపోయాడు. మా అమ్మ మరో వివాహం చేసుకుంది. నా సవతి తండ్రికి నేను అతని ఇంట్లో ఉండడం ఏ మాత్రం ఇష్టం లేదు. ఈ రోజు 'ఈద్' పండుగ. ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారు. పిల్లలందరూ కొత్త దుస్తులు వేసుకున్నారు. మంచి ఆహారం తింటున్నారు. కానీ నాకు నేను కట్టుకున్న దుస్తులు తప్ప మరేమీ లేవు. తినడానికి తిండి లేదు. ఆఖరికి బతకడానికి చిన్న చోటైనా లేదు" అన్నాడు విలపిస్తూ.

"నీ బాధ నాకు అర్థమైంది. నేను కూడా చిన్నప్పుడే తల్లితండ్రుల్ని కోల్పోయాను" అన్నారు ప్రవక్త.

'తను మాట్లాడుతున్నది ఒక అనాథతోనా?' అనే ఆశ్చర్యంతో ఆ కుర్రాడు తల పైకి ఎత్తాడు. ఎదురుగా మహా ప్రవక్త! అందరికీ ఎంతో పూజనీయుడైన వ్యక్తి. వెంటనే అతను లేచి ఆయన పాదాల మీద పడ్డాడు.

ఆయన అతణ్ణి పైకి లేపి, "ఒకవేళ నేను నీకు తండ్రి, నా భార్య అయేషా నీకు తల్లీ, నా కుమార్తె నీకు సోదరీ అయితే నువ్వు సంతోషంగా ఉంటావా?" అని అడిగారు.

"అంతకన్నా కావలసిందేముంది? లోకంలో అంతకన్నా గొప్ప విషయం ఏముంటుంది?" అన్నాడు ఆ కుర్రాడు సంభ్రమాశ్చర్యాలతో. అతని ముఖంలో ఆనందం ప్రవేశించింది.

అతణ్ణి ప్రవక్త తన ఇంటికి తీసుకువెళ్ళారు. కొత్త దుస్తులు ఇచ్చారు. విందు భోజనం పెట్టించారు. అది జుహైర్ జీవితంలో అద్భుతమైన ఈద్.

ఆ తరువాత అతను ప్రవక్తకు సహచరుడిగా మారాడు. "నేను ఆకలితో ఉన్నప్పుడు మహా ప్రవక్త నా ఆకలి తీర్చారు. నేను అప్పుడు ఒక అనాథను. కానీ ఇప్పుడు ప్రవక్త నా తండ్రి, హజ్రత్ అయేషా నా తల్లి. నేను అనాథను కాదు" అని ప్రకటించాడు.

అన్నిటికన్నా "గొప్ప కార్యాలు ఏవి?" అని ఒక సందర్భంలో ఎవరో మహా ప్రవక్తను అడిగారు. "మానవుల హృదయాలకు సంతోషం కలిగించడం! ఆకలితో ఉన్నవారికి ఆహారం ఇవ్వడం! బాధల్లో ఉన్నవారికి సాయం చెయ్యడం! బాధల్లో ఉన్నవారికి ఆ విషాదాన్ని తగ్గించడం!!" అని ఆయన చెప్పారు.

తారతమ్యాలు లేని సౌభ్రాతృత్వం... ఇదే ఈద్ ఇచ్చే సందేశం!

---

శ్రీశక్తి




# పూనమ్... ఒక షూర్ విన్నర్

**కరుడుగట్టిన ముఠాలకు కేరాఫ్ ఆ ప్రాంతం... ఆడపిల్లలకు చదువెందుకు దండగనే కుటుంబం... ఎదుగుదలకు అడ్డుగోడలుగా మారిన కట్టుబాట్లను తెంచేసి... విజయ పథాన నడిచిన వాసేపూర్ విద్యా కుసుమం పూనమ్ గుప్తా. ఉన్నత చదువులు చదివి... పారిశ్రామికవేత్తగా ఎదిగిన ఆమె ఇప్పుడు తనలాంటి ఎందరో అమ్మాయిలకు స్ఫూర్తి. గర్భనిర్ధారణ పరీక్షల కోసం కాగితంతో సరికొత్త డివైజ్‌ను తీసుకొచ్చి సంచలనంగా మారిన ముప్ఫై ఏళ్ల పూనమ్ అలుపెరుగని పరి'శ్రమ' ఇది...**

ఇంట్లో గర్భ నిర్ధారణ పరీక్షలంటే ప్రయాసతో కూడుకున్న పని. మార్కెట్‌లో లభించే సంప్రదాయ ఉత్పత్తులతో పరీక్షించడం కాస్త కష్టమే. పైగా వాటి వినియోగ పద్ధతి అంత పరిశుభ్రంగా కూడా ఉండదు. దీనికి ప్రత్యామ్నాయం కోసం వెతుకుతున్నప్పుడు నాకు వచ్చిన ఆలోచనే 'వీ షూర్' ఉత్పత్తి. దీనివల్ల నిలుచునే గర్భనిర్ధారణ పరీక్ష చేసుకోవచ్చు. పైగా గతంలో ఉన్న వాటిల్లా కష్టపడక్కర్లేదు. ఉపయోగించడం ఎంతో సులువు. ధర కూడా తక్కువ. అసలీ ఆలోచన ఎలా వచ్చిందని అడిగితే... ముందుగా నా గురించి చెప్పాలి.

**వద్దన్నా వినలేదు...**

ఝార్ఖండ్ రాష్ట్రం వాసేపూర్ ప్రాంతంలోని ధన్‌బాద్ నేను పుట్టిన ఊరు. మాది సంప్రదాయ ఉమ్మడి కుటుంబం. ఆడపిల్లలకు చదువు అక్కర్లేదనే వాదన బలంగా ఉండేది. వారి చదువుపై పెట్టే పెట్టుబడిని బ్యాంక్ ఖాతాలో జమ చేస్తే, అది వాళ్ల పెళ్లికి ఉపయోగపడుతుందనేది పెద్దల వాదన. అయితే నాకు బాగా చదువుకోవాలనే తపన. అందరిలా మా ఊళ్లోనే పన్నెండో తరగతి వరకు చదివాను. పట్టుదలగా రాస్తే... భువనేశ్వర్‌లోని ఓ ఇంజనీరింగ్ కాలేజీలో సీటు వచ్చింది. ఆడపిల్లను.. పైగా పరాయి ఊరు వెళ్లాలి. ఆసలు చదువు వద్దనే సమాజంలో ఎక్కడో భువనేశ్వర్ వెళ్లి ఇంజినీరింగ్ చేస్తానంటే ఒప్పుకొంటారా? బంధువులు వద్దంటే వద్దన్నారు. నేను వినలేదు. ఆ సమయంలో మా అమ్మ నాన్నలు అండగా నిలిచారు. నాన్న సూర్యనారాయణ గుప్తా మార్షల్ ఆర్ట్స్‌లో గ్రాండ్‌మాస్టర్. అమ్మ ఆశ గృహిణి. మేం ముగ్గురు సంతానం. ముగ్గురిలో నేనే అమ్మాయిని. అన్నదమ్ములతో పోటీపడి చదువుతానన్న నా పట్టుదల, ఆసక్తి చూసి అమ్మా నాన్నలు ఓకే చెప్పారు. బంధువులందరూ వద్దంటున్నా నన్ను భువనేశ్వర్ పంపారు. అలా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో చేరాను.

**నాతోనే మొదలు...**

మా కుటుంబంలో ఇంజనీరింగ్‌లో చేరిన మొట్టమొదటి అమ్మాయిని నేనేనంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందో వేరే చెప్పనక్కర్లేదు. అందుకే నాకు వచ్చిన ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలనుకున్నాను. దాన్ని నా కెరీర్‌కు ఒక మలుపుగా తిప్పుకున్నాను. ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ఉండగానే ఓ స్టార్టప్‌లో ఇంటర్న్‌షిప్ కోసం చేరాను. 2010లో ఇంజనీరింగ్ పూర్తయింది. కానీ అదే స్టార్టప్‌లో కొనసాగాను. అయితే నాలుగేళ్లు పని చేసినా అక్కడ ఎదుగుదల కనిపించలేదు. దీంతో ఆ ఉద్యోగం వదిలేశా. నైపుణ్యం పెంచుకోవడానికి నోయిడాలోని జీటీ యూనివర్సిటీ (2014)లో ఎంబీయే చదివా. నిర్వహణ తదితర అంశాలపై మంచి పట్టు వచ్చింది. తరువాత ఐటీ కన్సల్టెంట్‌గా హెచ్‌సీఎల్‌లో ఉద్యోగం.అదీ సంతృప్తినివ్వలేదు. ఇంకేదో విభిన్నంగా, కొత్తగా చేయాలన్న తపన. ఈ లోగా 2015లో పెళ్లయింది. ఆయన కాలేజీలో క్లాస్‌మేట్. పారిశ్రామికవేత్త. 'ఫార్ ఐ' అనే ప్రముఖ లాజిస్టిక్స్ సంస్థ వ్యవస్థాపకులు. పేరు గౌతమ్ కుమార్. ప్రేమ పెళ్లి. కొన్నాళ్లకు గర్భవతినయ్యాను. ఉద్యోగం వదిలేయడానికి అదే మంచి సమయమనిపించింది. హెచ్‌సీఎల్‌లో చేసిన రెండున్నరేళ్లలో కంపెనీల పనితీరు, హెచ్‌ఆర్ పాలసీలేంటో క్షుణ్ణంగా తెలుసుకోగలిగాను.

**ఆయన భుజం తట్టారు...**

ఉద్యోగం అయితే మానేశాను. కానీ, స్వశక్తితో ఏదో ఒకటి చేయాలనే తపన అలాగే ఉండిపోయింది. మొదట పాప పుట్టే వరకూ పూర్తిగా సెల్ఫ్ కేర్ తీసుకోవాలని నిర్ణయించుకున్నా. ఇంట్లో ఖాళీగా ఉండటంతో 'స్టార్టప్ ఐడియా'ల కోసం ఇంటర్నెట్‌లో వెతికాను. పుస్తకాలు తిరగేశాను. నా భర్త పారిశ్రామికవేత్త కావడం కలిసొచ్చింది. సొంతంగా ఏం చేయాలనుకున్నా అందుకు తన పూర్తి సహకారం ఉంటుందని ఆయన భరోసానిచ్చారు.ఆడపిల్లగా ఇంతకుమించిన ప్రోత్సాహం ఇంకేం కావాలి?

**'పరీక్ష'ల్లో నుంచి పుట్టిన ఆలోచన...**

ఇంటర్నెట్‌లో ఎంత వెతికినా ఏదైతే బాగుంటుందనే దానిపై ఒక నిర్ణయానికి రాలేకపోయాను. మరో వైపు ఇంట్లో నేను గర్భ నిర్ధారణ పరీక్షలు అనేకసార్లు చేయాల్సి వచ్చింది. ఆ సమయంలోనే అర్థమైంది..ఈ విధానం ఎన్నో వ్యయప్రయాసలతో కూడుకున్నదని! 'సులువైన, సౌకర్యవంతమైన పద్ధతుల్లో ఎందుకు చేయకూడదు' అనిపించింది. ఆ ఆలోచనలో నుంచి పుట్టిందే 'వీషూర్'. నిలుచుని మూత్ర విసర్జన చేయడం ద్వారా గర్భ నిర్ధారణ పరీక్ష జరిపే డివైజ్ ఇది. నాకు తెలిసి ఈ తరహా పరీక్షా పరికరం దేశంలో ఇదొక్కటే. ఫన్నెల్ ఆకారంలో ఉండే ఈ పరికరం లోపల గర్భ నిర్ధారణ జరిపే స్ట్రిప్ ఉంటుంది. ఎంతో సులువుగా, సులభంగా 60 సెకన్లలోనే ఫలితాలు తెలుసుకోవచ్చు. అంతే కాదు... పేపర్‌తో రూపొందించిన గర్భ నిర్ధారణ పరీక్ష డివైజ్ ప్రపంచంలో ఇదొక్కటే. రీసైక్లింగ్ చాలా సులువు. మార్కెట్‌లో లభించేవన్నీ ప్లాస్టిక్‌తో చేసినవే.

**'అంకురా'ర్పణ...**

పాపకు జన్మనివ్వగానే ఇక 'వీషూర్' పనుల్లో పడ్డాను. ముందుగా డివైజ్‌ను తయారు చేయించి, నోయిడాలోని క్లినిక్‌లన్నీ తిరిగాను. ఊహించిన దానికంటే ఎన్నో రెట్ల ఆదరణ లభించింది. ప్రముఖ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ఓ గైనకాలజిస్టు గర్భ నిర్ధారణ పరీక్షల కోసం నేను రూపొందించిన పరికరాన్ని ఉపయోగించడానికి ఒప్పుకున్నారు. మంచి ఫలితాలు వస్తుండడంతో 'సరిగ్గా మార్కెట్ చేస్తే ఈ ఉత్పత్తికి మంచి డిమాండ్ ఉంటుంది' అని ఆమె సలహా ఇచ్చారు. వెంటనే పేటెంట్, ట్రేడ్‌మార్క్ కోసం దరఖాస్తు చేశా. అలా గత ఏడాది ఏప్రిల్‌లో 'వీషూర్' అంకుర సంస్థ ప్రారంభమైంది.

స్థానిక క్లినిక్‌లు, వైద్యులకైతే 'వీషూర్' పనితనం గురించి తెలిసింది. మరి ప్రచారం లేకుండా మార్కెట్‌లోకి విడుదల చేస్తే, ఉపయోగం ఏముంటుంది? ఈ ఆలోచనతోనే ముందుగా కొన్ని ఇ-కామర్స్ వెబ్‌సైట్స్‌లో టెస్ట్ రన్ పెట్టా. పదిహేను రోజుల్లోనే 150 కిట్లు అమ్ముడుపోయాయి. ముఖ్యంగా దక్షిణ భారత్‌లోని హైదరాబాద్, బెంగళూరు, చెన్నై తదితర నగరాల్లో మా ఉత్పత్తికి మంచి డిమాండ్ ఉంది. దీని వినియోగం సులభతరం, హైజీనిక్ మాత్రమే కాదు, తక్కువ(రూ.75) ఖరీదుకే లభించడమూ ఓ కారణం.

**ఏడాదిలో దశ మారింది...**

చిన్నమొత్తం పెట్టుబడితో ప్రారంభమైన సంస్థే అయినా, మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ వంటి వాటికి బాగా ఖర్చవుతుంది. మూడేళ్లలో ఖర్చుకు తగ్గ రాబడి వచ్చే స్థాయికి చేరుకొంటాం. నిజానికి మా కిట్ల తయారీ అంతా అవుట్‌సోర్సింగ్ ద్వారానే చేస్తాం. మార్కెటింగ్, డిస్ట్రిబ్యూషన్ నేను చూస్తాను. అటు కుటుంబం, ఇటు వ్యాపారం... రెండింటినీ సమన్వయం చేసుకోవడం పెద్ద సవాలుగా మారింది. అయినా వెనకడుగు వేసేది లేదు. 'వీషూర్' ప్రారంభించిన తరువాత 2018లో 'ఎంపవర్' ఇచ్చే 'టాప్ ఎంటర్‌ప్రెన్యూర్' అవార్డు దక్కింది. అలాగే కెనడా ప్రభుత్వ ఆహ్వానం మేరకు అక్కడ నిర్వహించిన 'మార్కెట్ యాక్సెస్ ప్రోగ్రామ్'లో పాల్గొన్నా. ఆ అనుభవం వెలకట్టలేనిది. 100 దేశాల నుంచి 8 వేల మందికి పైగా బడా పారిశ్రామికవేత్తలు, ఔత్సాహికులు హాజరయ్యారు. ఇప్పుడు నన్ను చూసి, మా కుటుంబంలో చాలా మంది అమ్మాయిలు బయటకు వస్తున్నారు. ఉన్నత చదువులు చదువుతున్నారు. వారందరికీ స్ఫూర్తిగా నిలవగలిగానన్న అనుభూతి నాకెంతో ఉత్సాహాన్నిస్తుంది.

● హనుమా


భర్త, బిడ్డతో...

## మార్కెట్‌ను అంచనా వేయండి...

కొత్తగా స్టార్టప్‌లు ప్రారంభించాలనుకొనేవారికి నేను ఇచ్చే సలహా... ముందుగా మార్కెట్‌ను అంచనా వేయాలి. మీరు తీసుకురావాలనుకున్న ఉత్పత్తికి మార్కెట్‌లో ఎంత డిమాండ్ ఉందనేది అధ్యయనం చేయాలి. నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలు, ఇబ్బందులపై దృష్టి పెడితే, ఏం ఉత్పత్తి చేయాలనేదానిపై స్పష్టత వస్తుంది. లక్ష్యాన్ని చేరుకొనే క్రమంలో సవాళ్లు ఎదురవుతాయి. వాటిని ఎదుర్కొని ముందడుగు వేస్తేనే విజయం. ఏం చేయాలన్నది నిర్ణయించుకోవడం తేలికే. కానీ దాన్ని అమల్లో పెట్టడమే అసలు సవాలు. ఏదైనా సరే ప్రయత్నించి చూడండి. అసలు ప్రయత్నమే చేయకుండా వదిలేస్తే ఎప్పటికీ అనుకున్నది సాధించలేరు. గెలుపు, ఓటములు మన చేతుల్లో ఉండవు. కానీ వంద శాతం ప్రయత్నిస్తే తప్పక విజయం వరిస్తుంది.

---

# వహ్వా... రంజాన్

వంటిల్లు

## షీర్ కుర్మా



**కావలసినవి**

పాలు - అరలీటరు, సేమ్యా - 50 గ్రాములు, పంచదార - పావుకప్పు, ఖర్జూర - నాలుగు, ఎండుద్రాక్ష - పావుకప్పు, బాదం - పావుకప్పు, జీడిపప్పు - పావుకప్పు, నెయ్యి - పావుకప్పు, కుంకుమపువ్వు - చిటికెడు, యాలకుల పొడి - అర టీస్పూన్.

**తయారీ**

- ఒక పాన్ తీసుకొని నెయ్యి వేసి, కాస్త వేడి అయ్యాక బాదం, జీడిపప్పు, ఎండు ద్రాక్ష వేసి వేయించుకోవాలి.
- మరొక పాన్‌లో నెయ్యి వేసి, వేడి అయ్యాక సేమ్యా వేసి బాగా వేయించుకోవాలి.
- అదే సమయంలో మరొక పాత్రలో పాలు వేడి చేసుకోవాలి. పాలు మరుగుతున్న సమయంలో పంచదార వేసి కలుపుకోవాలి.
- కాసేపయ్యాక వేయించిన సేమ్యా, డ్రై ఫ్రూట్స్‌ను వేసి కలియబెట్టుకోవాలి.
- కుంకుమపువ్వు వేసి చిన్నమంటపై కాసేపు ఉంచుకోవాలి. యాలకుల పొడి వేసి మరికాసేపు ఉడికించుకొని దింపుకోవాలి.
- ఖర్జూరతో గార్నిష్ చేసుకొని సర్వ్ చేసుకోవాలి.

## డబల్ కా మీఠా



**కావలసినవి**

బ్రెడ్ ముక్కలు - నాలుగు, నెయ్యి - సరిపడా, పంచదార - రెండు టేబుల్‌స్పూన్‌లు, పాలు - అర కప్పు, రోజ్ వాటర్ - ఒక టీస్పూన్, క్రీమ్ - అర కప్పు, బాదం పలుకులు - నాలుగు, జీడిపప్పు - నాలుగు పలుకులు.

**తయారీ**

- బ్రెడ్ ముక్కలను సగానికి కట్ చేసుకోవాలి. ఒకపాన్ తీసుకొని నెయ్యి వేసి కాస్త వేడి అయ్యాక బ్రెడ్ ముక్కలు వేసి వేయించాలి.
- మరొక పాత్రలో పాలు వేడి చేసుకోవాలి. పంచదార వేసి మరిగించుకొని పక్కన పెట్టుకోవాలి.
- వేయించిన బ్రెడ్ ముక్కలను చల్లారిన పాలలో ముంచి తీస్తూ ఒక ప్లేట్‌లో పెట్టుకోవాలి.
- ఆ బ్రెడ్ ముక్కలపై రోజ్ వాటర్, క్రీమ్‌ను లేయర్ వేసుకోవాలి.
- తరువాత బాదం, జీడిపప్పుతో గార్నిష్ చేసుకొని తింటే రుచిగా ఉంటుంది.

## కేసర్ ఫిర్నీ



**కావలసినవి**

పాలు - ఒక లీటరు, బియ్యం - అరకప్పు, కుంకుమపువ్వు - చిటికెడు, జీడిపప్పు - పది పలుకులు, పంచదార - అరకప్పు, యాలకుల పొడి - అర టీస్పూన్, రోజ్ వాటర్ - అర టేబుల్‌స్పూన్.

**తయారీ**

- బియ్యంను శుభ్రంగా కడిగి గంటన్నర పాటు నానబెట్టుకోవాలి.
- ఒక పాత్రలో పాలు మరిగించుకొని పక్కన పెట్టుకోవాలి.
- నానబెట్టిన బియ్యంలో నీళ్ల తీసేసి మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.
- ఇప్పుడు పాలను మళ్లీ వేడి చేయాలి. మెత్తగా గ్రైండ్ చేసిన బియ్యం పేస్టును వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి.
- తరువాత పంచదార వేసి కలియబెట్టుకోవాలి. యాలకుల పొడి, కుంకుమ పువ్వు వేసుకోవాలి. రోజ్ వాటర్ వేయాలి.
- మిశ్రమం చిక్కగా అవుతున్న సమయంలో స్టవ్‌పై నుంచి దింపుకొని చిన్నచిన్న కప్పుల్లో పోసి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.
- దీన్ని జీడిపప్పు, కుంకుమ పువ్వుతో గార్నిష్ చేసుకొని తింటే టేస్టీగా ఉంటుంది.

## ఖీర్



**కావలసినవి**

సేమ్యా - రెండు కప్పులు, పాలు - రెండు లీటర్లు, పంచదార - ఒకకప్పు, నెయ్యి - రెండు టేబుల్‌స్పూన్‌లు, జాజికాయ పొడి - రెండు టీస్పూన్‌లు, యాలకుల పొడి - రెండు టీస్పూన్‌లు, కుంకుమ పువ్వు - చిటికెడు, బాదం పలుకులు - పావుకప్పు, జీడిపప్పు - నాలుగైదు పలుకులు.

**తయారీ**

- ఒక పాన్ తీసుకొని నెయ్యి వేసి కాస్త వేడి అయ్యాక సేమ్యా వేసి వేయించుకోవాలి.
- సేమ్యా బాగా వేగాక పాలు పోసి ఉడికించుకోవాలి. ఉడికే సమయంలో బాగా కలుపుతూ ఉండాలి.
- పాలు మరుగుతున్న సమయంలో పంచదార వేసి బాగా కలియబెట్టాలి.
- సేమ్యా ఉడికి పాలపై తేలుతూ ఉంటుంది. ఇప్పుడు బాదం పలుకులు, జీడిపప్పు వేసుకోవాలి.
- జాజికాయ పొడి, యాలకుల పొడి, కుంకుమ పువ్వు వేసి కలియబెట్టుకోవాలి.
- మిశ్రమం చిక్కబడిన తరువాత దింపుకొని వేడి వేడిగా సర్వ్ చేసుకోవాలి.






# గొప్పవారంతా భారతీయులే!


హృతిక్‌రోషన్

"అతని పేరు ఆనంద్ కుమార్. బ్రిలియంట్ టీచర్. ఐఐటీ శిక్షణ ఇవ్వడంలో టాప్ ప్రొఫెసర్. ఓ విద్యాసంస్థలో ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆయన కొన్ని కారణాల వల్ల ఉద్యోగం మానేసి స్వతహాగా కోచింగ్ సెంటర్ ప్రారంభించి, ప్రతి ఏటా 30 మంది పేద, ఉత్తమ విద్యార్థులకు ఉచితంగా ఐఐటీలో కోచింగ్ ఇస్తుంటారు. ఈ ప్రయాణంలో ఆయన ఎదుర్కొన్న సమస్యలేంటి" అన్నది తెరపైనే చూడాలంటున్నారు హృతిక్‌రోషన్. ఆయన కథానాయకుడిగా వికాస్ బెహెల్ దర్శకత్వం వహించిన చిత్రం 'సూపర్ 30'. బీహార్‌కు చెందిన గణితవేత్త ఆనంద్ కుమార్ స్థాపించిన 'సూపర్30' అనే ఐఐటీ శిక్షణా సంస్థ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ట్రైలర్‌ను మంగళవారం విడుదల చేశారు. "ఇండియాను చీప్ లేబర్ దేశం అని అంటుంటారు. పెప్సీకో సంస్థకు అధినేతగా వ్యవహరించింది ఎవరు? యూనిలివర్ వంటి ఎన్నో సంస్థలను నడిపిస్తున్నది ఎవరు? ఈ విషయాలు తెలీకపోతే గూగుల్‌లో వెతకండి. అంతేకాదు గూగుల్‌కి హెడ్ ఎవరో కూడా అందులోనే తెలుసుకోండి. వీరందరూ మన భారతీయులే కదా' అన్న డైలాగ్‌తో 'సూపర్ 30' ట్రైలర్ మొదలైంది. ఆనంద్‌కుమార్ పాత్రలో హృతిక్ రోషన్ ఒదిగిపోయి నటించారు. సోషల్ మీడియాలో ఈ ట్రైలర్ వైరల్‌గా మారింది. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఐఐటీలో శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి ఎలా తీసుకెళ్లారు అన్నది ఈ సినిమా కథ అని ట్రైలర్ చెబుతోంది. జూలై 12న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## డైలీ సుడోకు - 41

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 6 | | | | | | 9 | | 7 |
| | 2 | | | | 3 | | 5 | |
| 1 | 4 | | | 8 | | | | |
| | | | | 7 | | | 9 | 6 |
| | | | 8 | | 6 | | | |
| 5 | 9 | | | 2 | | | | |
| | | | | 6 | | | 3 | 9 |
| | 1 | | 4 | | | | 7 | |
| 4 | | 7 | | | | | | 2 |

**ఎలా పూరించాలి?**

ప్రతి బాక్స్‌లో 9 గళ్లు ఉంటాయి. నిలువుగా, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి. ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 40 సమాధానం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 4 | 3 | 6 | 9 | 7 | 8 | 1 | 2 | 5 |
| 5 | 2 | 1 | 3 | 6 | 4 | 7 | 9 | 8 |
| 9 | 7 | 8 | 5 | 2 | 1 | 4 | 6 | 3 |
| 3 | 6 | 7 | 2 | 4 | 5 | 9 | 8 | 1 |
| 1 | 5 | 2 | 8 | 9 | 6 | 3 | 7 | 4 |
| 8 | 9 | 4 | 7 | 1 | 3 | 6 | 5 | 2 |
| 6 | 4 | 5 | 1 | 8 | 9 | 2 | 3 | 7 |
| 2 | 8 | 9 | 4 | 3 | 7 | 5 | 1 | 6 |
| 7 | 1 | 3 | 6 | 5 | 2 | 8 | 4 | 9 |




# గౌట్ సమస్యను నివారించవచ్చా?

నా వయసు 48 సంవత్సరాలు. కొంతకాలంగా మణికట్టు ప్రాంతంలో విపరీతమైన నొప్పి, సలపరం, వాపుతో బాధపడతున్నాను. దాంతో డాక్టరును సంప్రదించాను. వారి సూచన మేరకు మందులు వాడుతున్నప్పటికీ, తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుంది. పైగా నా రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు నార్మల్ లెవల్స్‌కు రావడం లేదు. ఈ సమస్య నుంచి హోమియో చికిత్స ద్వారా ఉపశమనం లభించే అవకాశం ఉందా? దయచేసి తెలియజేయగలరు.

సాధారణంగా రక్తంలో యూరిక్ ఆమ్లం అనే రసాయనం ఉంటుంది. అది ఉండవలసిన మోతాదు కన్నా ఎక్కువగా ఉన్నప్పుడు కీళ్లలోకి వచ్చి చేరుతుంది. కీళ్లలో యూరిక్ ఆమ్లం స్ఫటికాలు ఎక్కువయినప్పుడు కీళ్లు వాచిపోయి, కదలికలు కష్టంగా మారతాయి. దీనినే గౌట్ లేదా గౌటీ ఆర్థ్రైటిస్ అని అంటాం.



ఇది ముఖ్యంగా కాలి బొటన వేలు ప్రాంతంలో ఎక్కువగా ఏర్పడుతుంది. దీని వల్ల ఏర్పడే తీవ్రమైన నొప్పి, సలపరం, మంట, వాపు కారణంగా ఆ కీలుకు సంబంధించిన ప్రతి చిన్న కదలికైనా భరించలేనంత నొప్పిగా ఉంటుంది. సరైన చికిత్స అందించకుండా నిర్లక్ష్యం వహించినట్లయితే అది కీళ్లను పూర్తిగా దెబ్బతీసే ప్రమాదం ఉంటుంది. అయితే ఈ వ్యాధి గురించి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కాన్స్‌టిట్యూషనల్ హోమియో వైద్య విధానం ద్వారా రక్తంలోని 'యూరిక్ ఆమ్లం' స్థాయిలను నియంత్రణలో ఉంచడమే కాకుండా మరల గౌట్ వ్యాధి తలెత్తకుండా సంపూర్ణంగా నయం చేసే అవకాశం ఉంది.

**కారణాలు:** ప్యూరిన్స్ అధికంగా ఉండే లివర్, మంసం, పుట్టగొడుగులు, స్వీట్‌బ్రెడ్ వంటి ఆహారంతో పాటు మద్యపానం అధికంగా తీసుకున్నప్పుడు యూరిక్ ఆమ్లం స్థాయిలు పెరిగి గౌట్ వ్యాధికి దారితీస్తాయి. అధిక బరువు, మధుమేహం, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ అధికంగా ఉండడం వంటివి ఈ వ్యాధి రావడానికి కారణాలు కావచ్చు.

**లక్షణాలు:** తీవ్రతను బట్టి గౌట్ లక్షణాలు చాలా ప్రస్ఫుటంగానే కనిపిస్తాయి. ఈ సమస్య ఎక్కువగా కాలి బొటన వేలిలో కనిపిస్తుంది. ఉదయాన్నే లేదా అర్ధరాత్రి గానీ బొటన వేలులో విపరీతమైన నొప్పి, సలపరం, మంటతో పాటు వాపు ఉంటుంది. ఈ ప్రాంతమంతా ఎర్రగా కందిపోయి ఉంటుంది. ఇవన్నీ గౌట్ వ్యాధిలో

**కనిపించే లక్షణాలు:** మొదట్లో ఈ వ్యాధి ఒకటి లేదా రెండు కీళ్లకు మాత్రమే పరిమితమైనప్పటికీ నిర్లక్ష్యం చేస్తే, ఇతర కీళ్లను కూడా దెబ్బతీసే అవకాశముంటుంది. కాబట్టి తగిన జాగ్రత్తలు, చికిత్స తీసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి కీళ్లను కాపాడుకోవచ్చు.

**హోమియోకేర్ చికిత్స:** హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో అధునాతనమైన జెనెటిక్ కాన్సిట్యూట్యూషనల్ హోమియో వైద్య విధానం ద్వారా రోగి మానసిక, శరీర స్థితిగతులను విచారించి సరైన చికిత్స అందించడం ద్వారా గౌట్ వ్యాధిని నియంత్రణలో ఉంచే అవకాశం ఉంది. ఈ చికిత్స ద్వారా కీళ్లలో మరోసారి స్ఫటికాలు ఏర్పడకుండా చేసి, రక్తప్రసరణలోని వివిధ రసాయనాల సమతుల్యతను స్థిరంగా ఉంచడం వల్ల వ్యాధి మళ్లీ తిరగబెట్టకుండా నియంత్రించే అవకాశం ఉంటుంది.

దాదాపు 42 సంవత్సరాల వ్యక్తి మా క్లినిక్‌కు వచ్చారు. రెండు సంవత్సరాలుగా గౌట్ వ్యాధితో బాధపడుతున్నారు. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం కనిపించకపోవడంతో హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌ను సంప్రదించారు. పద్దెనిమిది నెలల చికిత్స తరువాత అతడు ఎటువంటి వాపు, సలపరం, నొప్పి లేకుండా, ఎవరి సహాయం లేకుండా నడవగలుగుతున్నారు.


డాక్టర్ శ్రీకాంత్ మోర్లవర్ CMD
హోమియోకేర్ ఇంటర్నేషనల్
టోల్ ఫ్రీ : 1800 108 1212
ఉచిత కన్సల్టేషన్ 9550001188/99
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి















# విదేశాల్లో... విశ్రాంతిలో!

ఐరోపాలో మహేశ్‌బాబు కుటుంబం, ఆఫ్రికాలో రామ్‌చరణ్ దంపతులు విశ్రాంతి తీసుకుంటున్నారు. వేర్వేరుగా వేర్వేరు దేశాలకు విశ్రాంతి కోసం వెళ్ళిన వీరిద్దరూ ఇంకా ఇండియా రాలేదు. 'మహర్షి' విజయం సాధించిన సందర్భంగా మహేశ్ కుటుంబం సెలబ్రేట్ చేసుకుంటుంటే... ఈ నెల 14న వివాహ వార్షికోత్సవం సందర్భంగా రామ్‌చరణ్, ఉపాసన దంపతులు ఆఫ్రికా దేశాలకు వెళ్ళారు. ప్రస్తుతం వీరు టాంజానియాలో ఉన్నారు. తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో మహేశ్ సతీమణి నమ్రత, ఉపసాన పోస్ట్ చేసిన ఫొటోలివి!





# మూడో గదిలో తమన్నా!

ఓంకార్ దర్శకత్వంలో వచ్చిన 'రాజుగారి గది' సిరీస్ సినిమాలు ఎంతగా విజయం సాధించాయో తెలిసిందే. మొదటి భాగంలో ఓంకార్ సోదరుడు అశ్విన్, ధన్య బాలకృష్ణన్ జంటగా నటించగా, రెండో భాగంలో అక్కినేని నాగార్జున, సమంత, సీరత్ కపూర్ ముఖ్య పాత్రలు పోషించారు. ఇప్పుడు 'రాజుగారి గది 3' కూడా రాబోతుంది. ఇందులో తమన్నా మేజర్ రోల్ పోషించనుంది. కథ మొత్తం తమన్నా చుట్టూ తిరుగుతుందట. మొదటి రెండు భాగాల్లో నటించిన ఆర్టిస్టులు ఇందులో కూడా కనిపిస్తారు. అయితే హీరోగా నాగార్జున నటిస్తున్నారా? లేక మరో నటుడు నటిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. ఓంకార్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రం షూటింగ్ వచ్చే నెలలో ప్రారంభించి మూడు నెలల్లో సినిమా పూర్తి చేస్తారని సమాచారం.





కీర్తి సురేశ్ నాగార్జున

కీర్తి సురేశ్

నాగార్జున హీరోగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'మన్మథుడు 2' చిత్రీకరణలో మంగళవారం కీర్తి సురేశ్ పాల్గొంటున్నారు. ఈ చిత్రంలో రకుల్‌ప్రీత్ సింగ్ హీరోయిన్. సమంత అతిథి పాత్ర చేశారు. కీర్తి సురేశ్ కూడా అతిథి పాత్రలో నటిస్తున్నారని తెలిసింది.

# కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది!

\- హవీశ్

"సినిమా చాలా బాగా వచ్చింది. కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని ఆశిస్తున్నాను. రమేశ్‌వర్మ కథను నేను ఊహించిన దానికంటే నిజార్ షఫీ గ్లామరస్‌గా, రొమాంటిక్‌గా తీశారు. హీరోయిన్లు అందరూ కథపై నమ్మకంగా ప్యాషనేట్‌గా వర్క్ చేశారు" అని హవీశ్ అన్నారు. నిజార్ షఫీ దర్శకత్వంలో హవీశ్ హీరోగా రమేశ్‌వర్మ నిర్మించిన సినిమా 'సెవెన్'. అభిషేక్ నామా విడుదల చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ "బుధవారం రాత్రి 7.30, 9.30 గంటలకు మల్టీప్లెక్స్‌లలో పెయిడ్ ప్రీమియర్లతో విడుదలవుతోందీ సినిమా. ప్రపంచవ్యాప్తంగా అన్ని థియేటర్లలో గురువారం విడుదల చేస్తున్నాం" అన్నారు. నందితా శ్వేత మాట్లాడుతూ "రమ్య పాత్రలో నటించాను. నటనకు ఆస్కారమున్న పాత్ర. ప్రచార చిత్రాలు చూస్తే... డీసెంట్, హోమ్లీ సిటీ అమ్మాయిగా కనిపిస్తా. రొమాంటిక్ సస్పెన్స్ థ్రిల్లర్ కదా, సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి. ఆరుగురు హీరోయిన్లు ఉన్నారు కాబట్టి ప్రేక్షకులకు బోర్ కొట్టదు" అన్నారు. "మాస్ ఎంటర్‌టైనర్, థ్రిల్లర్ ఫిల్మ్ 'సెవెన్'. విభిన్నమైన పాత్రలో కనిపిస్తా. ప్రతి ప్రేమకథ, మరో ప్రేమకథతో ఇంటర్‌లింక్ అయి ఉంటుంది" అని త్రిధా చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో పూజితా పొన్నాడ పాల్గొన్నారు.



త్రిధా చౌదరి, హవీశ్, నందితా శ్వేత, పూజితా పొన్నాడ

# నటనపైనే దృష్టి పెట్టా!

\- విజయ్ ఆంటోనీ



"హీరోగా కెరీర్ ప్రారంభంలో నాకు ఎవరూ మద్దతు ఇవ్వలేదు. నేనూ ఇతరుల డబ్బుతో రిస్క్ చేయకూడదనుకున్నా. అందుకని, నా సినిమాలను నేనే నిర్మించా. ఇప్పుడు ప్రేక్షకుల్లో, ముఖ్యంగా ఇండస్ట్రీలో నాపై నమ్మకం పెరిగింది. ఇతర నిర్మాణ సంస్థలు నాతో సినిమాలు చేయడానికి ముందుకొస్తున్నాయి. అందుకని, నేను సినిమాలు నిర్మించడం మానేశా. బయట నిర్మాణ సంస్థలకు డేట్స్ ఇస్తున్నా. పది సినిమాలు లైనులో ఉన్నాయి" అని విజయ్ ఆంటోనీ అన్నారు. ఆండ్రూ లూయిస్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ, అర్జున్ నటించిన తమిళ చిత్రం 'కొలైగారన్'. నిర్మాతలు టి. నరేశ్‌కుమార్, టి. శ్రీధర్ ఈ చిత్రాన్ని 'కిల్లర్' పేరుతో తెలుగులో అనువదించారు. శుక్రవారం సినిమా విడుదలవుతున్న సందర్భంగా విజయ్ ఆంటోనీ మాట్లాడుతూ "విజువల్ కమ్యునికేషన్‌లో ఆండ్రూ నా క్లాస్‌మేట్. అప్పుడు భవిష్యత్తులో మంచి దర్శకుడు అవుతాడనుకోలేదు. క్యాజువల్‌గా మాట్లాడుకునేవాళ్ళం. మా మధ్య ప్రొఫెషనల్ డిస్కషన్స్ తక్కువ. ఐదేళ్ళ క్రితం దర్శకుడిగా ఓ తమిళ సినిమా చేశాడు. తర్వాత నా దగ్గరకు వచ్చి ఒక కథ చెప్పాడు. నచ్చడంతో ఓకే చెప్పేశా. అదే ఈ 'కిల్లర్'. సింపుల్ కథను స్క్రీన్‌ప్లేతో ఆండ్రూ చక్కగా మలిచాడు. ఇదొక సస్పెన్స్ మూవీ. నేను కిల్లర్‌గా, అర్జున్‌గారు పోలీసాఫీసర్‌గా నటించాం. పక్కా కమర్షియల్ సినిమా. ప్రస్తుతం నిర్మాణం, సంగీత బాధ్యతలను పక్కన పెట్టి... నటనపైనే దృష్టి పెట్టాను. తమిళంలో 'ఖాకి', అరుణ్‌విజయ్, ప్రకాశ్‌రాజ్, జగపతిబాబుతో కలిసి 'జ్వాల', ఆనంద్‌కుమార్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నా" అన్నారు.

# పండుగాడు ఫోటో తీస్తే..

అలీ హీరోగా గుదిబండి వెంకట సాంబిరెడ్డి నిర్మించిన చిత్రం 'పండు గాడి ఫోటో స్టూడియో'. రిషిత, టీనా చౌదరి నాయికలు. దిలీప్ రాజా దర్శకుడు. చిత్రీకరణ, నిర్మాణానంతర కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. దర్శకుడు మాట్లాడుతూ "ఇందులో పండు ఎవరికి ఫొటో తీస్తే వాళ్లకి పెళ్లి అయిపోతుంది. జంధ్యాల మార్క్ కామెడీతో రూపొందిన సినిమా ఇది. ఈ నెలాఖరులో సినిమాను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.



రిషిత, అలీ

# కాలంతో మారకపోతే... ఇండస్ట్రీలో ఉండలేం!

\- టి.ఎన్. కృష్ణ



"ప్రేమకు, శృంగారానికి ఎంతో తేడా ఉంది. 'హిప్పీ'లో శృంగారం లేదు. ప్రేమ మాత్రమే ఉంది. పాత సినిమాల్లో ముద్దులకు బదులు చిలకలు, పువ్వులను చూపించేవారు. ఇప్పుడలా చూపించలేం! సామాజిక మాధ్యమాలు వచ్చాక... సంస్కృతి పరంగా మార్పులొచ్చాయి. మార్పు మంచికా? చెడుకా? అనేది చర్చించాల్సిన అంశం. అయితే... మారుతున్న కాలంతో మనమూ మారాలి. లేదంటే ఇండస్ట్రీలో ఉండలేం. బయటకు గెంటేస్తారు. సినిమాల్లో కాదు, ప్రతి ఇండస్ట్రీలో కాలంతో మారాలి" అని టి.ఎన్. కృష్ణ అన్నారు. కార్తికేయ హీరోగా ఆయన దర్శకత్వంలో కలైపులి ఎస్. థాను నిర్మించిన 'హిప్పీ' గురువారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా టి.ఎన్. కృష్ణ మాట్లాడుతూ "తమిళంలో 'ఆర్‌ఎక్స్ 100' రీమేక్ చేయమని సంప్రదిస్తే... ఆ సినిమా చూశా. అప్పుడు కార్తికేయతో స్ట్రయిట్ సినిమా చేస్తే బావుంటుదని ఫోన్ చేశా. తను 'నువ్వు నేను ప్రేమ'కు ఫ్యాన్. వెంటనే కలుద్దామని అనడంతో హైదరాబాద్ వచ్చి 'హిప్పీ' కథ చెప్పా. 'నా తదుపరి చిత్రం ఇదే అయితే బావుంటుంది' అన్నాడు. అప్పటికి థానుగారికి కథ చెప్పా. ఆయనకు కార్తికేయ గురించి చెప్పి, 'తెలుగులో చేద్దామా?' అని అడిగా. 'నీ కథ నచ్చింది. ఏ భాషలో చేసినా ఓకే' అన్నారు. అలా ఈ 'హిప్పీ' మొదలైంది. 'ప్యారడైజ్ లాస్ట్' పుస్తకం ఆధారంగా కథ రాశా. మనసులో ఏది అనిపిస్తే... అది చెప్పేసే పాత్రలో కార్తికేయ నటించాడు. యువతరం మధ్య రిలేషన్‌షిప్‌లో సమస్యలు ఎలా, ఎందుకు వస్తున్నాయి? యువతీయువకుల మధ్య స్నేహం వంటి అంశాలను చిత్రంలో చర్చించా. ఈతరం ప్రేక్షకులు కోరుకునే విధంగా ఉంటుంది. సినిమా చూసిన తమిళ హీరోలు రీమేక్ రైట్స్ అడుగుతున్నారు. అలాగే, థానుగారికి తెలుగు, తమిళ భాషల్లో ఓ సినిమా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో తెలుగు సినిమా చేస్తానని మాటిచ్చా. తెలుగులో వరుసగా సినిమాలు చేయాలనుంది" అన్నారు.










## అసిస్టెంట్లు

ఖాళీలు 5500

సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ట్రేడ్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్ వారీ ఖాళీలు: కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 1400, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్ 50, హిందీ 50), సెక్రటేరియల్ అసిస్టెంట్ 50, ఎలక్ట్రీషియన్ 1600, ఫిట్టర్ 1500, వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్) 390, టర్నర్ 50, మెషినిస్ట్ 50, డీజిల్ మెకానిక్ 120, డ్రాఫ్ట్‌మన్ (సివిల్ 25, మెకానికల్ 15), మెకానిక్ ఆటో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ 100, ప్లంబర్ 50, కార్పెంటర్ 50.
- అర్హత: ట్రేడ్‌ని అనుసరించి 8వ తరగతి / 10వ తరగతి ఉత్తీర్ణతతోపాటు ఎన్‌సీవీటీ / ఎస్‌సీవీటీ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- వయసు: దరఖాస్తు నాటికి డ్రాఫ్ట్‌మన్, కోపా, స్టెనోగ్రాఫర్, సెక్రటేరియల్ అసిస్టెంట్ అభ్యర్థులకు 16 ఏళ్లు, మిగిలిన ట్రేడ్స్‌కు 18 ఏళ్లు నిండి ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఫిట్‌నెస్ ఆధారంగా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 23
- వెబ్‌సైట్: www.secl-cil.in

## అప్రెంటీస్‌లు

ఖాళీలు 180

చత్తీస్‌గఢ్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ)కి చెందిన బైలదిల్లా ఐరన్ ఓర్ మైన్ అప్రెంటీస్‌ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- కేడర్‌వారీ ఖాళీలు: ట్రేడ్ అప్రెంటీస్‌లు 122, గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు 27, టెక్నీషియన్ అప్రెంటీస్‌లు 11, టెక్నీషియన్ ఒకేషనల్ అప్రెంటీస్‌లు 20
- అర్హత: సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ / ఇంటర్ (ఒకేషనల్) / డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.
- ఇంటర్వ్యూలు: జూన్ 15 నుంచి 25 వరకు
- వెబ్‌సైట్: www.nmdc.co.in

## బోధనేతర సిబ్బంది

ఖాళీలు 99

హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినర్స్, ఇతర ఆఫీసు సిబ్బంది
- అర్హత: ఉద్యోగ నిబంధనల ప్రకారం డిగ్రీ/ పీజీ / పీహెచ్‌డీ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, టెస్ట్/ ఇంటర్వ్యూ, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 8
- వెబ్‌సైట్: www.manuu.ac.in

## పారామెడికల్ స్టాఫ్

ఖాళీలు 58

వెస్టరన్ రైల్వే (ముంబై) ఆధ్వర్యంలోని జగ్జీవన్‌రాం హాస్పిటల్ పారామెడికల్ సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: స్టాఫ్ నర్స్ 48, ల్యాబ్ అసిస్టెంట్ 3, రేడియోగ్రాఫర్ 1, లేడీ హెల్త విజిటర్ 1, ఓరల్ డెంటల్ హైజెనిస్ట్ 1, హీమోడయాలిసిస్ టెక్నీషియన్ 1, ఈసీజీ టెక్నీషియన్ 1, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ /రీఫ్రాక్షనిస్ట్ 1, డెంటల్ టెక్నీషియన్ 1
- అర్హత: ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు ఉద్యోగాన్ని అనుసరించి సంబంధిత విభాగంలో సర్టిఫికెట్ కోర్సు లేదా డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీలు: జూన్ 11 - 14
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూన్ 6
- వెబ్‌సైట్: www.wr.indianrailway.gov.in



జాబ్ సెర్చ్

# మూడడుగులు ముందుంటేనే

జాబ్ మార్కెట్ పరిస్థితులు ఎప్పటికప్పుడు మారిపోతుంటాయి. అనుకున్నంత సులభంగా అవకాశాలు లభించవు. పదుల్లో ఉండే అవకాశాలకు వేలాది మంది పోటీ పడుతుంటారు. ఇలా విద్యార్థి నుంచి ఉద్యోగిగా జీవితంలో మరో మెట్టుకు ఎదిగే క్రమంలో ఎన్నో అనుభవాలు ఎదురవుతుంటాయి. అందుకు అనుగుణంగా సిద్ధమైతేనే పోటీలో ముందు వరుసలో నిలవడంతోపాటు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలం. ప్రస్తుత డిజిటల్ యుగంలో నియామక ప్రక్రియలన్నీ ఆన్‌లైన్ రూపును సంతరించుకున్నాయి. రెజ్యూమె నుంచి ఇంటర్వ్యూ వరకు ప్రతి విషయంలో అందరి కంటే ఒకటి కాదు.. మూడు అడుగులు ముందు ఉండాలి. అప్పుడే ఉద్యోగాన్వేషణ విజయ తీరాలకు చేరుతుంది.

విద్యార్థి జీవితం నుంచి నిత్యం సవాళ్లను ఎదుర్కొనే ఉద్యోగిగా మారే క్రమంలో ఎన్నో విషయాలను నేర్చుకోవాలి. డిజిటల్ యుగంలో వస్తున్న ప్రతి మార్పును అవగాహన చేసుకోవాలి. తదనుగుణంగా జాబ్ సీకర్‌గా జాబ్ సెర్చ్ వ్యూహాలను కూడా మార్చుకోవాల్సి ఉంటుంది. కొత్త విషయాలను నేర్చుకోవడంతోపాటు కొన్ని అంశాల్లో అప్‌డేట్ కావాల్సి ఉంటుంది.

### రెజ్యూమె ఒక్కటే సరిపోదు

చాలా మంది అవకాశాల కోసం ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ మార్గాల్లో సెర్చ్ చేస్తుంటారు. ఆ సందర్భంగా ఏదైనా వేకెన్సీ నోటిఫికేషన్ చూడగానే రెజ్యూమె ఫార్వర్డ్ చేస్తుంటారు. దాంతో అంతా దానంతటదే జరిగిపోతుందనే భావనలో ఉంటారు. అది సరికాదు. ప్రస్తుతం పోటీ బాగా పెరిగింది. కాబట్టి మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా సక్సెస్‌ఫుల్ జాబ్ సీకర్‌గా నిలవాలంటే అందరిలా కాకుండా భిన్నంగా ఆలోచించాలి. జాబ్ సీకర్‌గా నిత్యం క్రీయాశీలంగా ఉండాలి. జాబ్ సెర్చింగ్‌లో నూతన / ప్రత్యామ్నాయ మార్గాలను కనిపెట్టాలి. రెజ్యూమె ఫార్వర్డ్ చేయడమే కాకుండా కార్పొరేట్ అలూమ్ని గ్రూప్, ఫ్రెండ్స్, సీనియర్స్ ఇలా పరిచయం ఉన్న వారితో నిత్యం టచ్‌లో ఉండాలి. తద్వారా వారిలో ఎవరైనా తమకు దృష్టిలో ఉన్న అవకాశాలకు మిమ్మల్ని రిఫర్ చేయవచ్చు. అంతేకాకుండా మీరు చేసిన ప్రాజెక్ట్ ద్వారా కంపెనీ హెచ్‌ఆర్‌ను నేరుగా అప్రోచ్ కావచ్చు. ఇలా కూడా అవకాశం దక్కవచ్చు. ఇంకా మీకు అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను సద్వినియోగపరచుకోవాలి.

### అప్‌డేట్.. అప్‌డేట్

జాబ్ సీకర్‌గా ఉండాల్సిన అత్యంత ముఖ్యమైన లక్షణం సంబంధిత రంగానికి చెందిన నాలెడ్జ్, స్కిల్స్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకుంటూ ఉండటం. జాబ్‌కు కావల్సిన స్కిల్స్ అన్నీ మీలో ఉన్నాయి అనే భావన రిక్రూటర్‌లో కలగాలి. ఆన్‌లైన్ కోర్సులు, వెబినార్స్, వర్క్‌షాప్స్ ద్వారా స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు. వీటన్నింటిని రెజ్యూమెలో అప్‌డేట్ చేస్తూ ఉండాలి. ఎందుకంటే డిగ్రీ పూర్తికాగానే చేస్తున్న ప్రయత్నాల వల్ల రెజ్యూమెలో గ్యాప్ కనిపిస్తుంది. ఆ గ్యాప్‌ను నాలెడ్జ్, స్కిల్స్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి సద్వినియోగం చేసుకున్నాడనే భావన కూడా కలుగుతుంది.

### గణాంకాలతో చెప్పాలి

మరో కీలక అంశం విషయాన్ని స్పష్టంగా వివరించడం. ఆన్‌లైన్ / రెజ్యూమెలో మీరు సాధించిన విజయాలను గణాంకాల రూపంలో వివరిస్తే ప్రభావవంతంగా ఉంటుంది. ఉదాహరణకు చదువుకునే రోజుల్లో మీరు చేసిన ఒక సైన్స్ ప్రాజెక్ట్ వల్ల కాలేజీకి రూ. 2 లక్షలు ఆదా అయ్యాయి. ఆ విషయాన్ని గణాంకాల రూపంలో ప్రస్తావించాలి. ఒక వేళ జాబ్ చేస్తుంటే... మీ నైపుణ్యంతో కంపెనీ ఎంత శాతం లాభం సాధించిందో గణాంకాల సహాయంతో వివరించాలి. తద్వారా మీ నైపుణ్యంపై రిక్రూటర్లకు అంచనా ఏర్పడుతుంది. కాబట్టి విజయాలను నెంబర్స్ రూపంలో ప్రెజెంట్ చేయడం సక్సెస్‌ఫుల్ జాబ్ సీకర్‌కు ఉండాల్సిన మరో లక్షణం.

### ఎప్పటివి అప్పుడే

లక్ష్య సాధనలో ముఖ్యమైన అంశం ఎప్పుడు చేయాల్సిన పనులను అప్పుడే పూర్తి చేయడం. ఎట్టి పరిస్థితుల్లోను రేపు, ఎల్లుండి అంటూ పనులను వాయిదా వేయకూడదు. ఉదయం లేవగానే ఆ రోజు చేయాల్సిన పనులను నోట్ చేసుకోవాలి. ఆ రోజే వాటిని పూర్తి చేయాలి. తద్వారా లక్ష్యం పట్ల అంకిత భావం, క్రమశిక్షణ అలవడతాయి. ఏపనిలోనైనా విజయం సాధించాలంటే ఇవే కీలకం. ఈ సందర్భంగా అమెరికన్ రచయిత టామ్ పీటర్ చెప్పిన ఒక సంఘటనను స్ఫూర్తిగా తీసుకోవాలి. అమెరికన్ బ్యాంకర్ జేపీ మోర్గాన్‌ను కలవడానికి ఓ రోజు ఒక వ్యక్తి వచ్చాడు. అతని చేతిలో ఒక కవర్ ఉంది. దాన్ని మోర్గాన్‌కు చూపిస్తూ ఇందులో సక్సెస్ ఫార్ములా ఉంది, దీన్ని ఆచరిస్తే మీ జీవితాంతం సక్సెస్ మీ వెంటే ఉంటుంది అన్నాడు. అందుకే ఈ కవర్‌ను 25 వేల డాలర్లకు మీకు అమ్మాలనుకుంటున్నా అని చెప్పాడు. దానికి స్పందనగా మోర్గాన్.. జెంటిల్‌మెన్, మీరెవరో, ఆ కవర్‌లో ఏముందో నాకు తెలియదు. కాకపోతే ఆ కవర్‌ను చూపిస్తే అందులోని విషయం నచ్చితే మీరు కోరుకుంటున్న డబ్బు ఇస్తాను అన్నాడు. అప్పుడు ఆ వ్యక్తి మోర్గాన్‌కు ఆ కవర్‌ను అందజేశాడు. దాన్ని చూసిన మోర్గాన్ ఏమీ మాట్లాడకుండానే ఆ వ్యక్తికి 25 వేల డాలర్లు ఇచ్చి పంపించేశాడు. ఇంతకీ ఆ కవర్‌లో ఉన్న రెండు విషయాలు ఏంటో తెలుసా..

1. Every morning, write down a list of the things that need to be done that day.
2. Do them.

అంటే... ప్రతి ఉదయం ఆ రోజు చేయాల్సిన పనులను నోట్ చేసుకోవాలి. వాటిని అదే రోజు పూర్తి చేయాలి. విజయవంతుల లక్షణం కూడా ఇదే. ఏ రోజు పనిని అదే రోజు అనుకున్న సమయానికి ముగిస్తారు.

### ఆన్‌లైన్‌లో చురుగ్గా..

ప్రస్తుతం జాబ్ సెర్చింగ్ అనేది పూర్తిగా డిజిటల్ మోడ్‌లోకి మారిపోయింది. ఈ నేపథ్యంలో సక్సెస్‌ఫుల్ జాబ్ సీకర్‌గా నిలవాలంటే ఆన్‌లైన్‌లో యాక్టివ్‌గా ఉండటం తప్పనిసరి. రిక్రూటర్లు కూడా ఆన్‌లైన్ ప్రొఫైల్స్ ద్వారా తమకు కావల్సిన అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేసుకుంటున్నారు. కాబట్టి మీకు సంబంధించిన పూర్తి వివరాలు అంటే అర్హతలు, నైపుణ్యాలు, విజయాలు, గత అనుభవం వంటి అంశాలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలి. అయితే రిక్రూటర్లు రెజ్యూమెతోపాటు అదనపు సమాచారం కోసం ఆన్‌లైన్ / సోషల్ మీడియాలో మీ రెప్యూటేషన్‌ను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. కాబట్టి ఆన్‌లైన్ ప్రొఫైల్‌ను జాబ్ సెర్చ్‌కు అనుకూలంగా ఉండేలా చూసుకోవాలి. సంబంధిత గ్రూప్స్‌లోని ఇండస్ట్రీ నిపుణులు, ప్రొఫెషనల్స్‌తో ఇంటరాక్ట్ అవుతూ ఉండాలి.

### ఇంటర్న్‌షిప్ వైపు

అన్ని విధాల ప్రయత్నిస్తున్నప్పటికీ పూర్తి స్థాయి (ఫుల్ టైమ్ జాబ్) ఉద్యోగం లభించని పక్షంలో ఇంటర్న్‌షిప్ వైపు దృష్టి సారించడం ప్రయోజనకరం. తద్వారా ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. కాలేజీ విద్య ద్వారా లభించని నైపుణ్యాలు, అనుభవం వంటి వాటిని ఇంటర్న్‌షిప్‌తో పొందొచ్చు.



దిక్సూచి

# బెస్ట్ టాలెంట్ కోసం.. టీసీఎస్ అర్హత పరీక్ష

కాలానికి అనుగుణంగా సాఫ్ట్‌వేర్ రంగంలో నియామక ప్రక్రియలు ఎప్పటికప్పుడు మారుతూనే ఉన్నాయి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్, ఆఫ్ క్యాంపస్, హ్యాకథాన్స్ ఇలా ఎన్నో పద్ధతుల ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేసుకుంటున్నాయి. ఇప్పుడు వీటన్నిటికి భిన్నంగా ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవడానికి, ముఖ్యంగా ఫ్రెష్ గ్రాడ్యుయేట్ల కోసం టెక్నాలజీ దిగ్గజం.. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్) 'నేషనల్ క్వాలిఫైర్ టెస్ట్ (ఎన్‌క్యూటీ)' పేరుతో ఒక కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. దీనికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలైంది...

ఈ నూతన ప్రక్రియను 'టీసీఎస్ - ఎన్‌క్యూటీ ఆఫ్-క్యాంపస్ ఫర్ 2019 వైఓపీ'గా వ్యవహరిస్తారు. బెస్ట్ టాలెంట్‌ను ఎంపిక చేసుకోవాలనే ఉద్దేశంతో బిజినెస్ 4.0 వ్యూహంలో భాగంగా ఎన్‌క్యూటీ విధానాన్ని టీసీఎస్ మొదలుపెట్టింది. తాజా గ్రాడ్యుయేట్లకు టీసీఎస్-నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్ ఒక వరం అని చెప్పొచ్చు. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ అనేది పట్టణాల్లోని కొన్ని ప్రముఖ కాలేజీలకు మాత్రమే పరిమితం. మిగతా కాలేజీలు, గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలలను ఏవో కొన్ని ప్రాధాన్యం లేని కంపెనీలు మాత్రమే ప్లేస్‌మెంట్ డ్రైవ్ కోసం సందర్శిస్తుంటాయి. దీంతో ఆయా కాలేజీల్లోని విద్యార్థులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం దక్కడం లేదు. ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని టీసీఎస్ 'నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్' అనే ప్రక్రియను ప్రవేశపెట్టింది.

### అందరికి అవకాశం

'నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్' అనేది ఒక రకమైన అర్హత పరీక్ష. దీన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఈ పరీక్షకు అన్ని ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులతోపాటు నిర్దేశించిన అర్హతలు ఉన్న విద్యార్థులు కూడా హాజరుకావచ్చు. ఇందులో ప్రతిభ చూపినవారు తరవాత దశకు అర్హత సాధిస్తారు. ఇలా అర్హులైన వారికి ఆ విద్యార్థి నివాస ప్రాంతాన్ని బట్టి వారికి అందుబాటులో ఉన్న టీసీఎస్ గుర్తించిన విద్యాసంస్థలో వీడియో ఇంటర్వ్యూ లేదా ముఖాముఖి ఇంటర్వ్యూలు జరపనున్నారు. ఈ విధంగా అన్ని దశల్లో మెరిట్ చూపిన వారికి టీసీఎస్‌లో జాబ్‌ను ఆఫర్ చేస్తారు. అయితే ఐఐటీ, ఎన్‌ఐటీలు, ఐఐఎంల్లో మాత్రం టీసీఎస్ క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ యథాతథంగా ఉంటాయి. ఈ విధానం దానికి అదనంగా మాత్రమే కొనసాగుతుంది.

### రెండు దశలుగా

నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్‌లో ఉండే రాత పరీక్ష, ఇంటర్వ్యూ అనే రెండు దశల ఆధారంగా ఉద్యోగుల ఎంపిక ప్రక్రియ సాగుతుంది. రాత పరీక్షలో ప్రధానంగా విద్యార్థుల ఆప్టిట్యూడ్‌ను పరిశీలిస్తారు. వీటితోపాటు విద్యార్థుల్లోని కోడింగ్ పరిజ్ఞానం, బేసిక్ సబ్జెక్టులైన సీ, సీ++ల్లో ప్రోగ్రామింగ్ లాజిక్‌ను పరీక్షించే విధంగా కూడా ప్రశ్నలు వస్తాయి. మొత్తమ్మీద రాత పరీక్షలో సమాధానాలను గుర్తించడానికి 90 నిమిషాల సమయం ఇస్తారు. ఇందులో నాలుగు విభాగాల నుంచి ఇచ్చే ప్రశ్నలు, వాటిని సాధించడానికి కేటాయించిన సమయం.. ఇంగ్లీష్ (10 ప్రశ్నలు, 10 నిమిషాలు), క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ (20 ప్రశ్నలు, 40 నిమిషాలు), ప్రోగ్రామింగ్ కాన్సెప్ట్స్ (10 ప్రశ్నలు, 20 నిమిషాలు), కోడింగ్ (ప్రాబ్లమ్ స్టేట్‌మెంట్, 20 నిమిషాలు). రాత పరీక్షలో స్టాండర్డ్, అడ్వాన్స్‌డ్ మోడల్స్ సమ్మిళితంగా ప్రశ్నలను రూపొందిస్తారు. కొన్ని ప్రశ్నలు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటే, మరికొన్ని ఖాళీలు పూరించడం రూపంలో ఉంటాయి.

ఆబ్జెక్టివ్ విధానంలోని ప్రశ్నలకు రుణాత్మక మార్కులు కూడా ఉంటాయి. ఇందులో క్వాలిఫై అయిన వారికి తరవాత ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూలో మూ డు దశలు ఉంటాయి. అవి.. టెక్నికల్, మేనేజీరియల్, హెచ్‌ఆర్. రాత పరీక్షను జూన్ 16న నిర్వహిస్తారు. రాత పరీక్ష ఫలితాలు, ఇంటర్వ్యూ షెడ్యూల్‌ను అభ్యర్థులకు మెయిల్ చేస్తారు. నేషనల్ క్వాలిఫయర్ టెస్ట్‌కు సంబంధించిన సలహాలు, సూచనలను టీసీఎస్ వెబ్‌సైట్ నుంచి పొందొచ్చు.

### అర్హతలు

- 2019లో బీఈ / బీటెక్ / ఎంఈ / ఎంటెక్ / ఎంఎస్సీ / ఎంసీఏ పూర్తి చేసి ఉండాలి (ఫుల్ టైమ్ / రెగ్యులర్ విధానంలో).
- స్ట్రీమ్స్: అన్ని ఇంజనీరింగ్ స్ట్రీమ్స్
- అకడమిక్‌గా అన్ని కోర్సులను 60 శాతం మార్కులతో పూర్తి చేయాలి (10వ తరగతి నుంచి డిగ్రీ / పీజీ దాకా)
- ఎంసీఏ అభ్యర్థులు డిగ్రీలో బీఎస్సీ / బీకామ్ / బీసీఏ / బీఏ (మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్) చదివి ఉండాలి.
- ఎంఎస్సీకి సంబంధించి చదవాల్సిన బ్రాంచ్‌లు: కంప్యూటర్ సైన్స్ /ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ / సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్.
- మొత్తమ్మీద రెండేళ్లకు మించి అకడమిక్ గ్యాప్ ఉండొద్దు.
- ఒకటికి మించి బ్యాక్‌లాగ్ ఉండకూడదు.
- రిజిస్ట్రేషన్: ఆన్‌లైన్ ద్వారా
- రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ: జూన్ 10, 2019
- వెబ్‌సైట్: www.careers.tcs.com

### నెలలోపే పూర్తి

టీసీఎస్ గతేడాది వరకు ఎంపిక చేసిన 370 క్యాంపస్‌ల్లో వేర్వేరుగా ప్లేస్‌మెంట్ డ్రైవ్స్ నిర్వహించేది. ఈ ప్రక్రియ అంతా పూర్తవ్వడానికి మూడు నుంచి నాలుగు నెలల సమయం పడుతూ ఉండేది. తాజా విధానం వల్ల నియామక ప్రక్రియ మొత్తం మూడు నుంచి నాలుగు వారాల్లోనే పూర్తవుతుంది. గతేడాది ఈ పరీక్ష కోసం దేశవ్యాప్తంగా 2 లక్షల 80 వేల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. స్థానిక, మారుమూల కాలేజీల్లో చదివే విద్యార్థులు టీసీఎస్ వంటి ప్రముఖ సంస్థల నియామక ప్రక్రియలో పాల్గొనే అవకాశం దాదాపుగా ఉండదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మారుమూల ఇంజనీరింగ్ కాలేజీల్లో చదివే విద్యార్థులకు, ముఖ్యంగా ఫ్రెషర్స్‌కు తమ ప్రతిభను నిరూపించుకునే వేదిక ఉండాలనే ఉద్దేశంతో ఈ టెస్ట్‌ను టీసీఎస్ ప్రవేశపెట్టింది.

## నెఫ్రోప్లస్ నుంచి 'ఫ్రీడం' డయాలసిస్ సేవలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న రోగుల కోసం హైదరాబాద్ కేంద్రంగా పని చేసే నెఫ్రొప్లస్ కొత్త పథకం ప్రారంభించింది. పెరిటోనియల్ డయాలసిస్ పథకంగా పిలిచే ఈ పథకం కింద రోగుల పొత్తికడుపు వద్ద రక్తంలో ఉండే మలినాలను వారి ఇంటి దగ్గరే శుద్ధి చేస్తారు. తమ సేవలు అందుబాటులో ఉన్న దేశంలోని 100 నగరాల్లో ఈ పథకం అందుబాటులో ఉంటుందని నెఫ్రొప్లస్ తెలిపింది. ఈ ఫ్రీడం పథకం కింద డయాలసిస్ అవసరమైన కిడ్నీ రోగులకు సమయానికి డయాలసీస్ సేవలతో పాటు ప్రతి నెలా డైట్ కన్సల్టేషన్ అందించనున్నట్టు పేర్కొంది. దేశంలో తొలిసారిగా నెఫ్రొప్లస్ సంస్థే ఇలాంటి డయాలసిస్ సేవలను ప్రారంభించినట్టు కంపెనీ సీఈఓ విక్రం ఉప్పల ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆడిటర్లపై కఠిన చర్యలు తీసుకోండి

» నష్టాలను రికవరీ చేసుకోవాల్సిందే..

» ఐఎల్ & ఎఫ్ఎస్ కేసులో ఎస్ఎఫ్ఐఓ సిఫారసు




న్యూఢిల్లీ: ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కేసులో మోసాలకు పాల్పడిన ఆడిటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఓ) సిఫారసు చేసింది. అంతేకాకుండా వారి నుంచి నష్టాలను రికవరీ చేసుకోవాలని సూచించింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు చెందిన మాజీ అధికారులు సహా ఆడిటర్లు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు ఒక కోటరీగా ఏర్పడి సంస్థను సంక్షోభంలోకి నెట్టారని, వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐఓ సిఫారసు చేసింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) కూడా ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌పై చేపట్టిన అంతర్గత విచారణలో సంస్థలో ఉన్న లోపాలను గుర్తించటమే కాకుండా పూర్తి స్థాయిలో నివేదికను సమర్పించిందని పేర్కొంది. కంపెనీల చట్టం ప్రకారం ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఎఫ్ఐఎన్) ప్రస్తుత మేనేజ్‌మెంట్ నుంచి నష్టాలను రికవరీ చేసుకోవటమే కాకుండా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐఓ సూచించింది. ఐఎఫ్ఐఎన్‌లో జరిగిన భారీ మోసం వెనుక తొమ్మిది మంది సభ్యులతో కూడిన కోటరీ కీలకంగా ఉందని ఎస్ఎఫ్ఐఓ తన మొదటి చార్జిషీట్‌లో తెలిపింది. ఆడిటర్లు, ఇండిపెండెంట్ డైరెకర్లు.. ఐఎఫ్ఐఎన్‌కు తమ వ్యక్తిగత ఆస్తిగా భావిస్తూ అవకతవకలను పాల్పడ్డారని పేర్కొంది. అంతేకాకుండా ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ గ్రూప్‌లో కీలకంగా ఉన్న ఐఎఫ్ఐఎన్ వ్యవహారాలను మరింత లోతుగా పరిశీలించి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని తన చార్జిషీట్‌లో ఎస్ఎఫ్ఐఓ తెలిపింది.

ఐఎఫ్ఐఎన్ ఎలాంటి నిబంధనలు పాటించకుండా అడ్డగోలుగా రుణాలను ఇస్తోందని 2015లో ఆర్‌బీఐ తన తనిఖీ నివేదికలో తెలిపిందని విచారణ సంస్థ వెల్లడించింది. అలాగే తన ఆస్తులకు సంబంధించి కూడా తప్పుడు లెక్కలు వేసుకుందని పేర్కొందని తెలిపింది. అయితే లోపాలున్నప్పటికీ ఐఎఫ్ఐఎన్‌పై ఎలాంటి జరిమానాను విధించకుండా పరిస్థితులను చక్కదిద్దుకోవాలని సూచించిందని ఎస్ఎఫ్ఐఓ తన చార్జిషీట్‌లో తెలిపింది. అంతేకాకుండా కార్యకలాపాలను యధాతథంగా నిర్వహించుకునేందుకు అనుమతించిందని పేర్కొంది. అనంతర కాలంలో ఐఎఫ్ఐఎన్ వ్యవహారం సంక్లిష్ఠంగా మారటంతో 2017 నవంబరు 1న గ్రూప్ కంపెనీల వర్గీకరణపై ఐఎల్ అండ్ ఎఫ్ఎస్‌కు లేఖ రాసిందని తెలిపింది. సరైన సమయంలో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే పరిస్థితి చేయిదాటకపోయేదని ఎస్ఎఫ్ఐఓ తన చార్జిషీట్‌లో పేర్కొంది.

# ఇక పబ్లిక్ ఇష్యూల సందడి!

## మార్చి 31 నాటికి సెబీ నుంచి 59 కంపెనీలకు అనుమతి

## రూ. 53,000 కోట్ల సమీకరణ లక్ష్యం

ఆంధ్రజ్యోతి బిజినెస్ డెస్క్

ఈసారి ఎన్నికల్లోనూ ప్రజలు ఎన్‌డీఏకు స్పష్టమైన మెజారిటీ కట్టబెట్టడంతో గత కొన్ని నెలలుగా మార్కెట్లో నెలకొన్న రాజకీయ అనిశ్చితికి తెరపడింది. ఎన్నికల ఫలితాలు ఈక్విటీ మదుపర్లు, సంస్థాగత పెట్టుబడిదారుల్లో ఉత్సాహం పెంచాయి. సంస్కరణల కొనసాగింపు ఆశలతో కొనుగోళ్లు పోటెత్తాయి. దాంతో ఈక్విటీ సూచీలిప్పటికే సరికొత్త గరిష్ఠాలను తాకాయి. సెకండరీ మార్కెట్లోని ప్రస్తుత సందడిని త్వరలోనే ప్రైమరీ మార్కెట్లోనూ చూడవచ్చని విశ్లేషకులంటున్నారు. మూడు త్రైమాసికాలుగా స్తబ్దుగా ఉన్న ప్రైమరీ మార్కెట్లో మళ్లీ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీఓ)ల తాకిడి పెరగవచ్చని వారంటున్నారు. పలు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయని, ప్రైమరీ మార్కెట్ గడప తొక్కేందుకు తేదీలను ఖరారు చేసుకునే పనిలో ఉన్నాయని మర్చంట్ బ్యాంకింగ్ వర్గాలంటున్నాయి. జూలైకల్లా ప్రైమరీ మార్కెట్ కూడా సందడిగా మారవచ్చని అంటున్నారు. ప్రైమ్ డేటాబేస్ వద్దనున్న వివరాల ప్రకారం.. ఈ మార్చి 31 వరకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి 'సెబీ' నుంచి ఐపీఓ అనుమతులు పొందిన 59 కంపెనీలు సరైన సమయం కోసం వేచి చూస్తున్నాయి. వీటన్నింటి నిధుల సేకరణ లక్ష్యం రూ.53,000 కోట్ల పైమాటే. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 7 పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. మార్కెట్ నుంచి రూ.5,033 కోట్లు సమీకరించగలిగాయి. గత ఏడాదిలో ఇదే కాలానికి 24 కంపెనీలు ఐపీఓ ద్వారా రూ.30,959 కోట్లు సమీకరించాయి.

### క్యూ కట్టనున్న క్యూఐపీలు

ఐపీఓలతో పాటు క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారానూ నిధుల సేకరణకు పలు కంపెనీలు క్యూ కట్టే అవకాశం ఉంది. ఐపీఓల కంటే ముందు క్యూఐపీల సందడి ప్రారంభం అయ్యే అవకాశాలెక్కువగా ఉన్నాయి. ఎందుకంటే, 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇదే ట్రెండ్ కన్పించింది. 2019లోనూ అదే పునరావృతం కావచ్చని మార్కెట్ వర్గాలంటున్నాయి.

### పెన్నా సిమెంట్‌కు సెబీ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఐపీఓ ప్రతిపాదనకు సెబీ ఆమోదం తెలిపింది. ఈ కంపెనీ గత ఏడాది నవంబర్ 5న సెబీ వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేయగా.. గతనెల 31న నియంత్రణ మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.1,550 కోట్ల నిధులు సేకరించాలని పెన్నా సిమెంట్ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా రూ.1,300 కోట్ల విలువైన కొత్త షేర్లతోపాటు ప్రమోటర్ కంపెనీ పీఆర్ సిమెంట్ హోల్డింగ్స్ లిమిటెడ్‌కు చెందిన రూ.250 కోట్ల వాటాను విక్రయించనుంది.

### ఐపీఓకు శ్యామ్ స్టీల్స్

శ్యామ్ స్టీల్ ఇండస్ట్రీస్ ఐపీఓకు రాబోతోంది. ఇందుకోసం సెబీ వద్ద దరఖాస్తు చేసుకుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.500 కోట్లు సేకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఆఫర్‌లో భాగంగా రూ.200 కోట్ల విలువైన కొత్త షేర్ల జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిన రూ.300 కోట్ల విలువైన 66.70 లక్షల షేర్లను విక్రయించనుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధులతో రుణభారాన్ని తగ్గించుకోనున్నట్లు దరఖాస్తులో వెల్లడించింది.

### 82% తగ్గిన ఐపీఓ నిధుల సేకరణ

మార్చి 31తో ముగిసిన గత ఆర్థిక సంవత్సరం (2018-19)లో ఐపీఓ(ఎస్ఎంఈలు మినహాయించి) ద్వారా సేకరించిన నిధుల విలువ 82 శాతం క్షీణించి రూ.14,674 కోట్లకు పరిమితమైంది. గతసారి కేవలం 14 కంపెనీలే పబ్లిక్ ఆఫరింగ్‌కు వచ్చాయి. 2014-15 తర్వాత ఐపీఓల సంఖ్యలో ఇదే కనిష్ఠ స్థాయి. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 45 కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. తద్వారా మార్కెట్ నుంచి రూ.81 వేల కోట్లకు పైగా నిధులు సేకరించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2019-20)లో ఏప్రిల్ 30 నాటికి 3 కంపెనీలు (నియోజెన్ కెమికల్స్, పాలీక్యాబ్, మెట్రోపోలీస్ హెల్త్‌కేర్) పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.2,682 కోట్లు సేకరించగలిగాయి.




### గత ఐదేళ్ల ఐపీఓల ముఖచిత్రం

| ఆర్థిక సంవత్సరం | ఐపీఓల సంఖ్య | సేకరించిన నిధులు (రూ.కోట్లలో) | నిధుల సేకరణలో వృద్ధి(%) |
|---|---|---|---|
| 2014-15 | 8 | 2,770 | 201 |
| 2015-16 | 24 | 14,500 | 423 |
| 2016-17 | 25 | 28,225 | 95 |
| 2017-18 | 45 | 81,553 | 189 |
| 2018-19 | 14 | 14,674 | -82 |

# ఆ ధర మేం భరించలేం

## 5జీ స్పెక్ట్రమ్‌పై టెలికాం పరిశ్రమ

## వచ్చే ఆరు నెలల్లో వేలం

న్యూఢిల్లీ : భారత్‌లో 5జీ స్పెక్ట్రమ్ ధర దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలతో పోల్చితే 30 నుంచి 40 శాతం అధికంగా ఉన్నట్టు దేశీయ టెలికాం పరిశ్రమ భావిస్తోంది. ఈ ఏడాది చివరిలోగా 5జీ స్పెక్ట్రమ్ వేలం నిర్వహించనున్నామని, 100 రోజుల్లోనే 5జీ ప్రయోగాత్మక పరీక్షలు కూడా ప్రారంభిస్తామని టెలికాం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన రవి శంకర్ ప్రసాద్ ప్రకటించిన కొద్ది గంటల వ్యవధిలోనే ఈ స్పందన వచ్చింది. 5జీ స్పెక్ట్రమ్ ధరలు భరించలేనంత భారంగా ఉన్నాయని, తమ ఆర్థిక స్థితి తలకిందులవుతుందని పలువురు ఆపరేటర్లు భావిస్తున్నట్టు సెల్యులార్ ఆపరేటర్ల సంఘం డైరెక్టర్ జనరల్ రాజన్ మాథ్యూస్ చెప్పారు. 5జీ సేవలు దేశంలో సామాజిక లక్ష్యాలను కూడా నెరవేర్చేలా ఉండే విధంగా స్పెక్ట్రమ్ ధరలో ప్రోత్సాహకాలివ్వాలని ఆయన కోరారు. 5జీ స్పెక్ట్రమ్ హేతుబద్ధమైన ధరలకు అందుబాటులో ఉంచాలని, పన్నులు, సుంకాలు కూడా తక్కువగా నిర్ణయించాలని వొడాఫోన్ ఐడియా సీఈఓ, సెల్యులార్ ఆపరేటర్ల సంఘం కొత్త అధ్యక్షుడు బాలేశ్ శర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 5జీ సేవలకు దీటుగా నెట్‌వర్క్ సామర్థ్యాలు విస్తరించడానికి భారీగా ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. 5జీ సహా దేశంలో 8644 మెగాహెడ్జ్ స్పెక్ట్రమ్ ధరను రూ.4.9 లక్షల కోట్లుగా ట్రాయ్ ఇప్పటికే సిఫారసు చేసింది. కాగా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్న టెలికాం పరిశ్రమ సవాళ్లపై అన్ని వర్గాలతోను సవివరంగా చర్చించాలని కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే నిర్ణయించింది. 5జీ ద్వారా టెక్నాలజీ గ్రామీణ ప్రజల ముంగిటిలోకి వెళ్తుందని రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. వచ్చే ఆరు నెలల కాలంలో 5జీ స్పెక్ట్రమ్ వేలం వేయనున్నట్టు ప్రకటించారు. అలాగే ప్రభుత్వ రంగ కంపెనీలు బీఎస్ఎన్ఎల్, ఎంటీఎన్ఎల్ పునరుజ్జీవానికి కూడా తక్షణ ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ప్రసాద్ చెప్పారు.




### కష్టాల్లో టవర్ల కంపెనీలు : క్రిసిల్

ముంబై : టెలికాం రంగంలో చోటు చేసుకుంటున్న విలీనాలు, కొనుగోళ్ల ప్రభావం టెలికం టవర్ల కంపెనీలపైనా కనిపిస్తోంది. ఈ పరిణామంతో దేశంలో టెలికాం ఆపరేటర్ల సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 2012లో టెలికాం సేవలు అందించే కంపెనీల సంఖ్య 15 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య ఐదుకు పడిపోయిందని క్రిసిల్ సంస్థ తన తాజా నివేదికలో పేర్కొంది. మార్కెట్ వాటా పరంగా చూస్తే ప్రస్తుతం 90 శాతం వాటా వొడాఫోన్ ఐడియా, ఎయిర్‌టెల్, రిలయన్స్ జియో కంపెనీలదే. దీంతో తమ సేవల కోసం టెలికాం టవర్లను అద్దెకు తీసుకోవలసిన అవసరం టెలికాం ఆపరేటర్లకు తగ్గింది. ఫలితంగా గత ఏడాది అక్టోబరు నుంచి టవర్ల అద్దెలు గణనీయంగా తగ్గాయి.

## బడ్జెట్ కసరత్తు షురూ

న్యూఢిల్లీ: మోదీ 2.0 ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ వచ్చే నెల 5న తన తొలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. వచ్చే వారం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరపు పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పనకు కసరత్తు ప్రారంభం కానుంది. దాంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యాలయం ఉన్న నార్త్ బ్లాక్‌ను సోమవారం నుంచి బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు వరకు దిగ్బంధం చేయనున్నారు. అంటే, వచ్చే వారం నుంచి సందర్శకులు, మీడియాకు నార్త్ బ్లాక్‌లోకి ప్రవేశం ఉండదు. బడ్జెట్ తయారీని రహస్యంగా ఉంచేందుకు భద్రతా సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయనున్నారు. ఎలక్ట్రానిక్ స్వీపింగ్ డివైజ్ వంటి నిఘా పరికరాలను సైతం అమర్చనున్నారు. అంతేకాదు, మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తిగత ఈ-మెయిల్ వసతులను బ్లాక్ చేయడం జరుగుతుంది. నార్త్ బ్లాక్ ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) అధికారులు, ఢిల్లీ పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు జరపనున్నారు. 17వ లోక్‌సభ తొలి బడ్జెట్ సమావేశాలు ఈనెల 17న ప్రారంభమై వచ్చే నెల 26న ముగియనున్నాయి.

### రూపొందించేది వీరే..

- నిర్మలా సీతారామన్ - ఆర్థిక మంత్రి
- అనురాగ్ సింగ్ ఠాకూర్- ఆర్థిక శాఖ సహాయ మంత్రి
- కృష్ణమూర్తి సుబ్రమణియన్ - ప్రధాన ఆర్థిక సలహాదారు
- సుభాష్ చంద్ర గార్గ్- ఆర్థిక కార్యదర్శి
- రాజీవ్ కుమార్- ఆర్థిక సేవల కార్యదర్శి
- గిరీష్ చంద్ర ముర్ము- వ్యయ విభాగ కార్యదర్శి
- అజయ్ భూషణ్ పాండే- రెవెన్యూ కార్యదర్శి
- అతను చక్రబర్తి- డీఐపీఏఎం కార్యదర్శి

## యూకేలో డిజిటల్ నిపుణులకు కొరత

న్యూఢిల్లీ : యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో డిజిటల్ ఉద్యోగాలు చేసేందుకు సరైన నిపుణులు లేరని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), బ్రిటిష్ పరిశ్రమల సమాఖ్య (సీబీఐ) నివేదిక వెల్లడించింది. సాధారణ కంప్యూటర్ పరిజ్ఞానం లేని ఉద్యోగులను కొన్ని కంపెనీల్లో గుర్తించినట్లు ఆ నివేదిక తెలిపింది. డాక్యుమెంట్లు రాయటం, స్ప్రెడ్‌షీట్స్‌ను ఉపయోగించటం సహా బేసిక్ కంప్యూటర్ స్కిల్స్ లేని వారు ఉద్యోగులుగా ఉన్నారని 'డెలివరింగ్ స్కిల్స్ ఫర్ ది న్యూ ఎకానమీ' పేరుతో రూపొందించిన నివేదికలో టీసీఎస్, సీబీఐ వెల్లడించాయి. దాదాపు 250కి పైగా కంపెనీలను సర్వే చేసి టీసీఎస్,సీబీఐ ఈ నివేదికను రూపొందించాయి. వచ్చే మూడేళ్ల కాలంలో యూకేలోని కంపెనీలకు డిజిటల్ నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులు భారీ సంఖ్యలో అవసరమవుతారని అంచనా వేస్తున్నట్లు నివేదిక తెలిపింది. అయితే 67 శాతం కంపెనీలు.. డిజిటల్ ఖాళీలను భర్తీ చేసుకోవటం కష్టమని భావిస్తున్నాయని పేర్కొంది. సాధారణ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన నిపుణులను గుర్తించటం చాలా కష్టమైన పని అని పలు కంపెనీలు వెల్లడించాయని నివేదిక తెలిపింది.

## గ్రీన్‌కో రూ.3,415 కోట్లు సమీకరణ

» జీఐసీ, ఏడీఐఏలతో ఒప్పందం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : పునరుత్పాదక ఇంధన వనరుల రంగంలోని గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్ 49.5 కోట్ల డాలర్ల (రూ.3,415 కోట్లు) ఈక్విటీ నిధుల సమీకరణకు జీఐసీ అనుబంధ సంస్థ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీలతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ నిధుల సమీకరణ అనంతరం జీఐసీ ప్రధాన వాటాదారుగా ఉంటుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రీన్‌కోకు ప్రస్తుతం పవన, సౌర, జల వనరుల ద్వారా 4.2 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యం కలిగి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని పిన్నాపురం, కర్ణాటకలోని సౌందట్టి వద్ద ఒక్కోటి 1.2 గిగావాట్ల సామర్థ్యం గల రెండు ప్రాజెక్టులు చేపట్టేందుకు ఈ నిధులు సమీకరించినట్టు గ్రీన్‌కో ఆ ప్రకటనలో తెలిపింది. ఈ ప్రాజెక్టుల పెట్టుబడి అంచనా రెండు వందల కోట్ల డాలర్లని (రూ.13,800 కోట్లు) గ్రీన్‌కో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ చలమలశెట్టి తెలిపారు.



## హైదరాబాద్ మార్కెట్లోకి అప్రిలియా స్టార్మ్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్ డెస్క్) : పియాజియో ఇండియా.. అప్రిలియా శ్రేణిలో కొత్త స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. కంపెనీ 125 సీసీ త్రీ వాల్వ్ ఇంజిన్‌తో 'అప్రిలియా స్టార్మ్' పేరుతో ఈ స్కూటర్‌ను విడుదల చేసింది. హైదరాబాద్‌లో ఈ స్కూటర్ ఎక్స్‌షోరూమ్ ధర రూ.65,000. రేసర్లను దృష్టిలో ఉంచుకుని డిజైన్ చేసిన ఈ స్కూటర్‌ను సాధారణ రైడర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీర్చిదిద్దినట్టు పియాజియో ఇండియా హెడ్ ఆశిష్ యక్మీ చెప్పారు. తేలిక పాటి ఎరుపు, పసుపు రంగుల్లో 'అప్రిలియా స్టార్మ్' స్కూటర్లు లభిస్తాయి. అనేక అత్యాధునిక ఫీచర్లతో ఈ కొత్త స్కూటర్లను భారత మార్కెట్లోకి విడుదల చేస్తున్నట్టు ఆశిష్ చెప్పారు.

## చిన్న పరిశ్రమలకు ప్రోత్సాహం

### మౌలిక వసతులకు కొత్త ఉత్తేజం: గడ్కరీ

న్యూఢిల్లీ : దేశంలో మౌలిక వసతులకు కొత్త ఉత్తేజం కల్పించడం, చిన్న పరిశ్రమల్లో అధిక ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావటం తన ప్రాధాన్యతలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశంలో మౌలిక వసతులు కొత్త పుంతలు తొక్కిస్తానని ఆయన అన్నారు. కేంద్ర రోడ్డు రవాణా, హైవేలు, ఎంఎస్ఎంఈ శాఖల మంత్రిగా ఆయన మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటుగా ఎంఎస్ఎంఈ శాఖ సహాయమంత్రి ప్రతాప్ చంద్ర సారంగి కూడా పదవీ బాధ్యతలు చేపట్టారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజితం చేసి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సూక్ష్మ, గ్రామీణ పరిశ్రమలను కూడా ప్రోత్సహిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ముడి సరుకు పుష్కలంగా అందుబాటులో ఉంటుందని, వివిధ ఉత్పత్తుల తయారీకి దాన్ని గ్రామీణ పరిశ్రమలు వినియోగించుకునే వీలు కలుగుతుందని ఆయన తెలిపారు. వాణిజ్య శాఖతో చర్చించి మనం ఏయే వస్తువులు దిగుమతి చేసుకుంటున్నామో గుర్తించి, వాటిని దేశంలోనే తయారుచేసేందుకు గల అవకాశాలు అన్వేషించాలని తమ కార్యదర్శి, ఆర్థిక సలహాదార్లను కోరినట్టు ఆయన చెప్పారు. ఈ ప్రయత్నం విజయవంతమైతే దిగుమతి బిల్లు కూడా గణనీయంగా తగ్గుతుందని ఆయన తెలిపారు. దేశ ఆర్థిక రంగాన్ని పరుగులు తీయించడంలోను, పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించడంలోనూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల రంగానిదే కీలకపాత్ర అని, వాటికి మరింత ప్రోత్సాహం కల్పించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. చిన్న తరహా పరిశ్రమలు ఎక్కువగా మూతపడడానికి కారణాలేమిటో పరిశీలిస్తామని ఆయన చెప్పారు. జీడీపీలో సేవారంగంలో 25 శాతం, ఎగుమతుల్లో 45 శాతం, మొత్తం తయారీ రంగం ఉత్పత్తిలో 33 శాతం వాటా చిన్న తరహా పరిశ్రమల నుంచే లభిస్తోంది.

## ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు పథకం

» కేంద్ర మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ వెల్లడి

న్యూఢిల్లీ: దేశంలో మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటును ప్రోత్సహించేందుకు 'గ్రామ్ సమృద్ధి యోజన' పేరుతో త్వరలోనే ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి హర్‌సిమ్రత్ కౌర్ బాదల్ తెలిపారు. మంగళవారం ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో ఈ విషయాలను వెల్లడించారు. ప్రపంచ బ్యాంక్‌తో కలిసి చేపట్టిన ఈ పథకంలో భాగంగా చిన్న రైతులు రూ.10 లక్షల లోపు మూలధనంతో మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు కేంద్రం తోడ్పడనుంది. దేశవ్యాప్తంగా 60,000-70,000 యూనిట్లను ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి కల్పనపైనా దృష్టి సారించనున్నట్లు మంత్రి చెప్పారు. అంతేకాదు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ఫండింగ్ సమకూర్చేందుకు వీలుగా ఓ ఎన్‌బీఎఫ్‌సీ (నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ)ని సైతం ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు ఆమె తెలిపారు. జాతీయ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీని ప్రవేశపెట్టడంతోపాటు వరల్డ్ ఫుడ్ ఇండియా కార్యక్రమాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్వహించడంపైనా దృష్టి పెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు.



## ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కొత్తగా

### ధర రూ.57 వేల వరకు తగ్గింపు

న్యూఢిల్లీ: ఫోర్డ్ ఇండియా తన కాంపాక్ట్ ఎస్‌యూవీ మోడల్ ఎకోస్పోర్ట్‌లో 2019 ఎడిషన్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. సరికొత్త హంగులు, ఫీచర్లతో కూడిన కొత్త ఎకోస్పోర్ట్ ధరలను గత ఏడాది ఎడిషన్‌తో పోలిస్తే రూ.8,300 నుంచి రూ.57,400 వరకు తగ్గించింది. పెట్రోల్, డీజిల్ ఆప్షన్లలో లభించే 2019 ఎడిషన్ ధర శ్రేణి రూ.7.69- 11.33 లక్షల స్థాయిలో ఉంది. థండర్ ఎడిషన్‌లో పెట్రోల్ వేరియంట్ రూ.10.18 లక్షలు, డీజిల్ వేరియంట్ రూ.10.68 లక్షలకు లభించనుంది. పెట్రోల్ వేరియంట్లు 1.5 లీటర్, 1 లీటర్ ఎకోబూస్ట్ ఇంజన్ ఆప్షన్లలో, డీజిల్ వేరియంట్లు 1.5 లీటర్ ఇంజన్‌తో అందుబాటు ఉంటాయని కంపెనీ పేర్కొంది.

# ఐఓసీ పైప్‌లైన్ ప్రాజెక్టులో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌కు వాటా



న్యూఢిల్లీ : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) చేపట్టిన భారీ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులో భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం చెరో 25 శాతం వాటా తీసుకున్నాయి. దేశంలోని నాలుగో వంతు జనాభా వంట గ్యాస్ అవసరాలు తీర్చేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టు విలువ రూ.9000 కోట్లు. అందులో తాము చెరి 25 శాతం వాటా తీసుకుంటున్నట్టు బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ రెగ్యులేటరీ సంస్థలకు విడివిడిగా పంపిన సమాచారంలో తెలిపాయి. ఆ రెండు కంపెనీలూ తీసుకుంటున్న వాటా పోను మిగతా 50 శాతం వాటా ఐఓసీ చేతిలో ఉంటుంది. 2016 సంవత్సరంలో ఐఓసీ ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టులో భాగస్వాములయ్యేందుకు సంబంధించిన అంగీకారాన్ని రెండు కంపెనీలు సోమవారం సంతకాలు చేశాయి. గుజరాత్‌లోని కాండ్లా నుంచి ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ వరకు 2,757 కిలోమీటర్ల నిడివిలో ఈ ఎల్‌పీజీ పైప్‌లైన్ నిర్మిస్తారు. కాండ్లా రేవులో ఎల్‌పీజీ దిగుమతి చేసుకోవడంతో పాటు దేశీయ చమురు కంపెనీల నుంచి కూడా గ్యాస్ సేకరించి అహ్మదాబాద్, ఉజ్జయిని, భోపాల్, కాన్పూర్, అలహాబాద్, వారణాసి, లక్నో మీదుగా గోరఖ్‌పూర్‌నకు తరలించడం ఈ పైప్‌లైన్ లక్ష్యం. ఏటా 60 లక్షల టన్నుల ఎల్‌పీజీ తరలింపగల సామర్థ్యం దేశంలోనే అతి పొడవైన ఈ పైప్‌లైన్‌కు ఉంటుంది. వచ్చే నాలుగు సంవత్సరాల కాలంలో నిర్మాణం పూర్తి చేయనున్న ఈ పైప్‌లైన్ ప్రాజెక్టుకు ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 24న శంకుస్థాపన చేశారు. ఈ పైప్‌లైన్ మార్గంలో మూడు కంపెనీలకు చెందిన 22 బాట్లింగ్ ప్లాంట్లకు ఎల్‌పీజీ సరఫరా అవుతుందని మూడు కంపెనీలు తెలిపాయి. వాటిలో 3 గుజరాత్‌లో, 6 మధ్యప్రదేశ్‌లో, 13 ఉత్తరప్రదేశ్‌లో ఉన్నాయి. ఇదికాకుండా రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలోని మరో 21 బాట్లింగ్ ప్లాంట్లకు కూడా రోడ్డు మార్గంలో సరఫరా చేసేందుకు ఈ పైప్‌లైన్ గ్యాస్ అందుబాటులో ఉంటుంది. ఏటా 30 లక్షల టన్నుల గ్యాస్‌ను అందుబాటులో ఉంచేందుకు ఐఓసీ సంసిద్ధత ప్రకటించింది. హెచ్‌పీసీఎల్ 18 లక్షల టన్నులు, బీపీసీఎల్ 17 లక్షల టన్నుల గ్యాస్ అందించేందుకు అంగీకరించాయి. ఈ పైప్‌లైన్ ద్వారా 2.42 లక్షల టన్నుల గ్యాస్ రవాణా చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా ఆసక్తి ప్రదర్శించింది. స్వచ్ఛ ఇంధనాలకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యం దృష్ట్యా 2031-32 నాటికి దేశంలో ఎల్‌పీజీ డిమాండుతో పోల్చితే కోటి టన్నుల మేరకు గ్యాస్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నట్టు ఐఓసీ తెలిపింది. గత ఏడాది గ్యాస్ డిమాండు 10.5 శాతం పెరిగింది. దేశంలో గ్యాస్ వినియోగం 84 లక్షల టన్నులుండగా అందులో సగం దేశంలో ఉత్పత్తి అవుతోంది. 2032 నాటికి పెరగనున్న డిమాండును పరిగణనలోకి తీసుకుంటే అదనపు గ్యాస్ కోసం దిగుమతులపై ఆధారపడక తప్పదని, అలా దిగుమతి చేసుకున్న గ్యాస్ బాట్లింగ్ ప్లాంట్లకు రవాణా చేయడంలో ఈ పైప్‌లైన్ కీలకంగా ఉంటుందని ఐఓసీ తెలిపింది.



# ప్రత్యేక కంపెనీకి ఎయిర్ ఇండియా అప్పులు

- వాటా విక్రయం వేగిరం
- జూలై 7 నాటికి ప్రాథమిక బిడ్లకు ఆహ్వానం!

న్యూఢిల్లీ : ఎయిర్ ఇండియా ఈక్విటీలో మొత్తం వాటాను వీలైనంత త్వరగా ప్రైవేట్ కంపెనీలకు అమ్మేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్టు సమాచారం. ఇందుకోసం అమ్మకం ప్రక్రియను మరింత ఆకర్షణీయంగా రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఎయిర్ ఇండియాకు చెందిన రూ.29,464 కోట్ల అప్పుల్ని, కీలకేతర ఆస్తుల్ని స్పెషల్ పర్పజ్ వెహికల్ (ఎస్‌పీవీ) పేరుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంపెనీకి బదిలీ చేస్తోంది. ఇలా అప్పులు తీసేసి, కీలక ఆస్తుల్ని మాత్రమే అమ్మకానికి పెడితే ప్రైవేట్ కంపెనీలు ముందుకొస్తాయని ప్రభుత్వ ఆశ. వీలైనంత త్వరగా ఈ పని పూర్తి చేసి జూలై 7 నాటికి ప్రైవేట్ కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ) బిడ్స్ పిలవాలని నిర్ణయించినట్టు సమాచారం. ఎయిర్ ఇండియా ఈక్విటీలో 74 శాతం విక్రయించేందుకు ప్రభుత్వం గత ఏడాది ప్రయత్నించింది. అయితే ఏ కంపెనీ ముందుకు రాకపోవడంతో ఆ ప్రయత్నం బెడిసి కొట్టింది.

# లాభాల స్వీకరణ

## 184 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్



ముంబై : లాభాల స్వీకరణ అమ్మకాలతో మంగళవారం స్టాక్ మార్కెట్ ర్యాలీకి బ్రేక్ పడింది. అయినా సెన్సెక్స్ 40,000 పాయింట్ల పైన, నిఫ్టీ 12,000 పాయింట్ల ఎగువనే క్లోజయ్యాయి. ఇటీవల బాగా పెరిగిన ఐటీ, ఆటో కంపెనీల షేర్లలో మదుపరులు పెద్దఎత్తున లాభాల స్వీకరణకు దిగారు. దీంతో 184.08 పాయింట్ల నష్టంతో సెన్సెక్స్ 40,083.54 దగ్గర, 66.90 పాయింట్ల నష్టంతో నిఫ్టీ 12,021.65 వద్ద ముగిశాయి. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల షేర్లలో 17 కంపెనీల షేర్లు నష్టపోయాయి. గురువారం వెలువడే ఆర్‌బీఐ ద్రవ్య, పరపతి విధాన సమీక్ష కోసం మార్కెట్ ఆత్రుతగా ఎదురుచూస్తోంది. ఆర్‌బీఐ కీలకమైన రెపో రేటు తగ్గిస్తుందో లేదోనన్న ఆందోళన ట్రేడర్లు, మదుపరులను వెంటాడింది. దీంతో ఎందుకైనా మంచిదని లాభాల స్వీకరణకు దిగినట్టు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఆసియా మార్కెట్లు నష్టాల్లో ఉండడమూ మదుపరుల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బీఎస్ఈ సెక్టోరియల్ సూచీల్లో ఐటీ, టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్స్ కూడా నష్టపోయాయి. క్యాపిటల్ గూడ్స్, టెలికాం సూచీలు మాత్రమే కొద్దిపాటి లాభాలతో ముగిశాయి. సెన్సెక్స్ షేర్లలో హీరో మోటోకార్ప్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఏషియన్ పెయింట్స్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఇన్ఫోసిస్ కంపెనీల షేర్లు 3.08 శాతం వరకు నష్టపోయాయి. యెస్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, యాక్సిస్ బ్యాంక్ వంటి కొద్ది కంపెనీల షేర్లు మాత్రమే స్వల్పలాభాలతో ముగిశాయి.

### ఆరేళ్ల గరిష్ఠానికి ఎఫ్‌పీఐల పెట్టుబడులు

భారత ఆర్థిక వ్యవస్థ అంతంత మాత్రంగానే ఉన్నా విదేశీ పోర్ట్‌ఫోలియో సంస్థ (ఎఫ్‌పీఐ)లు భారత స్టాక్ మార్కెట్లో పెద్దఎత్తున పెట్టుబడి పెడుతున్నాయి. ఎన్ఎస్ఎల్ గణాంకాల ప్రకారం చూస్తే ఈ ఏడాది జనవరి నుంచి మే వరకు ఈ సంస్థలు భారత ఈక్విటీ మార్కెట్లో దాదాపు 1,100 కోట్ల డాలర్ల (సుమారు రూ.77,000 కోట్లు) పెట్టుబడులు పెట్టాయి. అమ్మకాలు పోను నికరంగా చూసినా ఈ సంవత్సరం మొదటి ఐదు నెలల కాలంలో ఎఫ్‌పీఐలు భారత మార్కెట్లో రూ.76,051 కోట్ల పెట్టుబడులు పెట్టాయి. గత ఆరేళ్లలో ఎఫ్‌పీఐలు ఎన్నడూ ఒక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో, ఇంత భారీ స్థాయిలో భారత మార్కెట్లో షేర్లు కొనుగోలు చేయలేదని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో ఎఫ్‌పీఐలు భారత మార్కెట్లో రూ.1,599 కోట్ల విలువైన షేర్లను విక్రయించాయి.

### నేడు మార్కెట్లకు సెలవు

రంజాన్‌ను పురస్కరించుకుని మార్కెట్లకు సెలవు ప్రకటించారు. దీంతో బుధవారం స్టాక్ మార్కెట్‌తో పాటు ఫారెక్స్, కమొడిటీస్ మార్కెట్లు కూడా పని చేయవు.

## డెల్, జీప్, ఎల్ఐసీ విశ్వసనీయమైన బ్రాండ్లు

న్యూఢిల్లీ: దేశంలో అత్యంత విశ్వసనీయమైన వెయ్యి బ్రాండ్లలో డెల్, జీప్, ఎల్ఐసీలకు మొదటి మూడు స్థానాలు దక్కాయి. దేశంలోని 16 నగరాల్లో దాదాపు 2,315 మందిని సర్వే చేసి టీఆర్‌ఏ రీసెర్చ్ అనే సంస్థ 'టీఆర్‌ఏ బ్రాండ్ ట్రస్ట్ రిపోర్ట్, 2019' పేరుతో ఈ జాబితా విడుదల చేసింది. అమెజాన్, యాపిల్ ఐఫోన్ బ్రాండ్లకు వరుసగా నాలుగు, ఐదు స్థానాలు దక్కాయి. టాప్-7 బ్రాండ్లలో మన దేశానికి చెందిన బ్రాండ్ ఎల్ఐసీ మాత్రమే ఉంది. టాటా గ్రూప్‌నకు చెందిన 23 బ్రాండ్లకు ఈ జాబితాలో చోటు లభించింది.

## బ్రిటన్‌ను మించనున్న భారత ఆర్థిక వ్యవస్థ

**ఐహెచ్ఎస్ మార్కిట్ నివేదిక**

న్యూఢిల్లీ : కొన్ని ఇబ్బందులున్నా ఆర్థికంగా భారత్ ఎదిగి పోతోందని అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం భారత ఆర్థిక వ్యవస్థ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ) విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు మించిపోనుంది. ప్రస్తుత మారకం రేటు ప్రకారం ఇది సుమారు రూ.210 లక్షల కోట్లకు సమానం. దీంతో భారత ఆర్థిక వ్యవస్థ ఈ సంవత్సరం బ్రిటన్‌ను పక్కకు నెట్టి ప్రపంచంలో ఐదో అతి పెద్దఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ఐహెచ్ఎస్ మార్కిట్ అనే అంతర్జాతీయ సంస్థ ఒక నివేదికలో వెల్లడించింది. 2025 నాటికి ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో జపాన్‌నూ అధిగమించి.. భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా వేసింది.

## టెక్నో పెయింట్స్‌కు అవార్డు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): టెక్నో పెయింట్స్‌కు బ్రాండ్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఏపీ ఎస్ రిసెర్చ్ అండ్ మీడియా కంపెనీ నుంచి ఇంటర్నేషనల్ ప్రొడక్ట్ అండ్ సర్వీస్ అవార్డు లభించింది. టెక్నో పెయింట్స్ బ్రాండ్‌తో హైదరాబాద్‌కు చెందిన ఫార్చ్యూన్ పెయింట్స్ రంగులను తయారుచేస్తోంది. నాణ్యతకు సంబంధించి 'క్వాలిటీ పెయింట్ మాన్యుఫ్యాక్చరర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు లభించినట్లు ఫార్చ్యూన్ పెయింట్స్ అధిపతి ఆకూరి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కంపెనీ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు.

# ముమ్ముందూ ఒత్తిడే..!

## అమెరికా మార్కెట్లో ఔషధ ధరలపై డాక్టర్ రెడ్డీస్

### ఆదాయం, లాభదాయకత తగ్గొచ్చన్న కంపెనీ

హైదరాబాద్: అమెరికా మార్కెట్లో ఔషధ విక్రయ మార్గాల స్థిరీకరణ ముమ్ముందూ కొనసాగుతుందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ భావిస్తోంది. తత్ఫలితంగా తమతో పాటు ఇతర ఫార్మా కంపెనీలు ఎదుర్కొంటున్న ధరల ఒత్తిడి భవిష్యత్‌లోనూ కొనసాగనుందని డాక్టర్ రెడ్డీస్ అంటోంది. దాంతో కంపెనీ ఆదాయం, మార్జిన్లు, లాభదాయకత ముమ్ముందు మరింత తగ్గవచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. ఉత్తర అమెరికా గ్లోబల్ జెనరిక్స్ విభాగ ఆదాయంలో 10 అతిపెద్ద అమెరికన్ కస్టమర్ల వాటానే 77 శాతమని కంపెనీ పేర్కొంది.

ఔషధ టోకు, రిటైల్ చానళ్లు, ప్రైవేట్ బీమా కంపెనీలు, మానేజ్డ్ కేర్ (ఆరోగ్య బీమా సేవల తరహా) సంస్థలు, ఆసుపత్రులు, ఔషధాలను కొనుగోలు చేసే ఇతర సంస్థల్లో స్థిరీకరణ, అనుసంధానాల కొనసాగింపు ఫార్మా తయారీదారులపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయి. ఈ విభాగాల్లో ఏకీకరణలతో వాటి కొనుగోళ్ల పరపతి పెరుగుతోంది. పర్యవసానంగా ఫార్మా కంపెనీలు ఔషధ ధరల్లో ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తోందని అమెరికన్ నియంత్రణ మండలి 'యునైటెడ్ స్టేట్స్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్'కు సమర్పించిన ఫైలింగ్‌లో డాక్టర్ రెడ్డీస్ పేర్కొంది. ఇతర ఫార్మా కంపెనీల్లాగే డాక్టర్ రెడ్డీస్ కూడా హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్లు, రిటైల్ చైన్స్‌తోపాటు హాస్పిటళ్లు, ఫార్మసీల ద్వారా అమెరికా మార్కెట్లో ఔషధాలు విక్రయిస్తోంది.

### కొత్త ట్రెండ్‌లతో మరింత పోటీ

అమెరికాలో రిటైల్ ఫార్మసీలకు ప్రాతినిధ్యం వహిస్తూ పెద్దమొత్తాల్లో ఔషధాలు కొనుగోలు చేసే గ్రూప్‌లు పుట్టుకొస్తున్నాయి. అంతేకాదు, మానేజ్డ్ కేర్‌తో పాటు అదే తరహా సంస్థల ప్రాబల్యం, ప్రభావంతో జెనరిక్ ఫార్మా కంపెనీల మధ్య పోటీ పెరిగింది. ఎలాగైనా తమ ఉత్పత్తులను ఆ గ్రూప్ ఔషధ పత్రాల్లో చేర్చాలన్న పోటీ ధరలపై ఒత్తిడి పెంచుతోంది. అమెజాన్, బెర్క్‌షైర్ హాత్‌వే, జేపీ మోర్గాన్‌లు తమ వద్ద పనిచేస్తున్న 10 లక్షల మంది ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ కోసం చేతులు కలిపాయి. సంయుక్తంగా స్వతంత్ర హెల్త్‌కేర్ కంపెనీని ఏర్పాటు చేయాలనుకుంటున్నట్లు గత ఏడాది జనవరిలో ప్రకటించాయి. ఈ తరహా కార్యక్రమాలు ఫార్మా కంపెనీల మధ్య పోటీని మరింత పెంచనున్నాయని, దాంతో ధరలపై ఒత్తిడి మరింతగా పెరగవచ్చని డాక్టర్ రెడ్డీస్ గతంలో పేర్కొంది.

**ఉత్తర అమెరికా మార్కెట్ ఆదాయం**

- 2018-19- రూ.12,290 కోట్లు
- 2017-18- రూ.11,401 కోట్లు
- 8 శాతం- 2018-19లో ఉత్తర అమెరికా మార్కెట్ ఆదాయ వృద్ధి

### ప్రాధాన్య హోదా రద్దు ప్రభావం ఉండదు..

భారత్‌కు వాణిజ్యపరమైన ప్రాధాన్య హోదాను అమెరికా రద్దు చేయడంతో ఔషధ ఎగుమతులపై ప్రత్యక్షంగా ఎలాంటి ప్రభావం ఉండదని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ తెలిపింది.

### 2 శాతం తగ్గిన షేరు

మంగళవారం బీఎస్ఈలో డాక్టర్ రెడ్డీస్ షేరు 2.25 శాతం నష్టపోయి రూ.2,657.80 వద్ద ముగిసింది.

# అరబిందో యూనిట్-3పై ఎఫ్‌డీఏ అభ్యంతరాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్‌లోని యూనిట్-3పై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యూఎస్ఎఫ్‌డీఏ) 10 అభ్యంతరాలను తెలిపిందని అరబిందో ఫార్మా వెల్లడించింది. హైదరాబాద్ సమీపంలోని బాచుపల్లి వద్ద ఉన్న యూనిట్ -3 ఫార్ములేషన్ ప్లాంట్‌లో గత నెల 13 నుంచి 24 వరకు ఎఫ్‌డీఏ తనిఖీలు చేపట్టి ఈ అభ్యంతరాలను వ్యక్తం చేసిందని పేర్కొంది. ఈ మేరకు ఎఫ్‌డీఏ నుంచి పది అభ్యంతరాలతో కూడిన ఫారమ్ 483ను అందుకున్నట్లు అరబిందో తెలిపింది. అయితే ఈ అభ్యంతరాల్లో కొన్ని మళ్లీ వచ్చినవి కాగా కొన్ని సాధారణ అభ్యంతరాలని పేర్కొంది. నిర్దేశిత సమయంలో ఎఫ్‌డీఏకు వీటిపై సమాధానమివ్వనున్నట్లు తెలిపింది.

## 'సహారా' గ్రూప్ నుంచి విద్యుత్ వాహనాలు

లఖ్‌నవ్ : సహారా గ్రూప్ విద్యుత్ మోటారు వాహనాల (ఈవీ) విభాగంలోకి ప్రవేశిస్తోంది. సహారా ఇండియా పరివార్ చైర్మన్ సుబ్రతా రాయ్ మంగళవారం ఈ విషయం చెప్పారు. 'సహారా ఇవోల్స్' బ్రాండ్ పేరుతో ఈ విభాగంలోకి అడుగుపెడుతున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బ్యాటరీతో నడిచే స్కూటర్లు, బైకులు, ఆటోలు, సరుకు రవాణా వాహనాలు, మార్కెట్లోకి విడుదల చేస్తామన్నారు. ఈ వాహనాల బ్యాటరీల చార్జింగ్‌కు అవసరమైన చార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీలు మార్చుకునే సదుపాయాల్ని కూడా సహారా గ్రూప్ అందుబాటులోకి తీసుకువస్తోంది. తొలుత లఖ్‌నవ్‌లో ఈ సేవలను ప్రారంభించి తర్వాత దేశవ్యాప్తంగా ఈ నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు సుబ్రతా రాయ్ తెలిపారు.

## బులియన్



| బంగారం (10 గ్రాములు) | హైదరాబాద్ | విజయవాడ | విశాఖపట్నం | ప్రొద్దుటూరు | చెన్నై |
|---|---|---|---|---|---|
| 24 క్యారెట్లు | 32,370 | --- | --- | 33,300 | 32,500 |
| క్రితం ముగింపు | 32,390 | --- | --- | 33,150 | 32,260 |
| 22 క్యారెట్లు | 30,820 | --- | --- | 30,800 | 30,970 |
| క్రితం ముగింపు | 30,830 | --- | --- | 30,700 | 30,760 |
| వెండి (కిలో) | 36,700 | --- | --- | 37,700 | 39,600 |
| క్రితం ముగింపు | 36,500 | --- | --- | 37,600 | 39,400 |

**రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.85 — నెక్ (100 గుడ్లు)**



| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 325 | చిత్తూరు | 378 |
| వరంగల్ | 328 | చెన్నై | 385 |
| విజయవాడ | 320 | నమక్కల్ | 375 |
| గోదావరి | 320 | బెంగళూరు | 360 |
| విశాఖపట్నం | 330 | ముంబై | 380 |

**ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్**



| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 125 | విజయవాడ | 112 |
| కరీంనగర్ | 125 | గుంటూరు | 112 |
| వరంగల్ | 125 | ఒంగోలు | 114 |
| మహబూబ్‌నగర్ | 125 | చిత్తూరు | 113 |
| కర్నూలు | 125 | నెల్లూరు | 113 |
| విశాఖపట్నం | 102 | అనంతపురం | 109 |
| గోదావరి | 109 | | |

## బీఎస్ఈలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ADITYA SPIN. 3.9(4)90
AGRO TECH FO 528.75(525)760
ALPHAGEO (I) 469.8(478.3)132
ALU FLUORIDE 100.05(99.3)3477
AMAR RAJA BA 637.75(637.3)12730
ANDHRA BANK 24.8(24.7)29390
ANDHRA CEMEN 4.56(4.55)8571
ANDHRA PETRO 55.75(56.15)47033
ANJANI PORTL 178.45(188.15)1576
ASTRA MICRO 90.85(87.6)33610
AUROB.PHARMA 654.1(657.25)105711
AVANTEL LTD 274(271.45)360
AVANTI FEEDS 368.25(365.55)38819
B.N.RATHI SE 21.2(20)423
BALAJI AMINE 401.55(396.25)2865
BAMBINO AGRO 170(175)3650
BARTRONICSIN 5.78(5.89)2297
BCG 4.46(4.61)9125790
BHAGIRA.CHEM 512.9(514.9)721
BHAGYA INL 27.55(27.6)3501
BHARATFIN 1033.6(1042.65)239720
CAMBRIDGE 40.6(43)2533
CCHHL 7.29(6.95)1237
CCL PRODUCTS 263.4(255.85)1823
CELESTIAL 5.23(5.15)5380
CIL SECURITS 14.55(14.55)134
COROM INTER 432.45(437.05)3689
CUBEX TUBING 12.4(12.47)390
CYBERMATE 2.19(2.26)41525
CYIENT 560(557.9)2108
DANLAW TECH. 90.4(91.55)672
DECAN CEMENT 408.15(424.6)442
DHAN ROTO SP 27.3(26)24
DIAMONPOWER 1(1)125
DIVI'S LAB. 1584.3(1611.1)34337
DIVYA.GRANIT 80(80)150
DQ ENT 5.53(5.45)3465
DR.REDDY'S 2657.8(2718.9)158092
EMPEE SUGARS 1.08(1.08)1501
EVEREST ORG. 179.9(174)655
FACOR ALLOYS 1.76(1.78)16674
GATI LTD. 75.2(75.95)116781
GAYATRI BIO 1.62(1.55)100
GAYATRI PROJ 180.95(184.1)1082
GENNEX LAB 4.03(4.24)277046
GMR INFRASTR 15.3(15.45)692114
GODAVARI DRU 22.3(23.45)2386
GOLDSTONE EN 12.8(12.21)2631
GRANULES (I) 109.8(109.8)11436
GVK POWERINF 6.77(6.85)216827
HBL P SYS 24.55(24.55)10116
HERITGFOOD 404.15(391.15)25096
HIND.FLUROCA 13.47(14.1)1100
INCAP LTD. 35.15(37)1
IPAPPM 420.3(422.25)20301
IVRCL LTD .7(.67)11626
KAKATIYA CEM 202.2(204.55)3800
KALLAM 16.15(15.2)7473
KAVERI SEED 534.1(539.05)47344
KCP LTD 88.95(90.65)1825
KERNEX MICRO 25.6(25.6)830
KNR CONST 287.25(288.15)8070
LOKESH MACH 45.45(46.6)200
LOTUS CHOC 20(20.5)20674
MADHUCON PRJ 8.49(8.93)6882
MOLD-TEK TEC 54.75(56.55)3708
MOSCHIP 18.7(18.15)10223
MSR INDIA 9.5(9.35)1715
N C L IND. 146.25(152.35)2185
NACLIND 31.8(29.85)51170
NATCO PHARM 546.95(532.95)14222
NCC 97.85(99.2)1150761
NEHA INTER. 2.29(2.41)29621
NETTLINX LTD 36.7(36.8)48296
NEULAND LAB. 595.85(603.5)336
NIHAR INFO 9.5(9.55)327
NILE LTD. 273.55(274.9)1951
OIL COUNTRY 11.48(11.6)1305
OLECTRA 205.85(210)16961
PADMALAYA TE 1.98(1.89)1083
PENNAR STEEL 38.25(37.9)20743
PFL INFOTECH 9.55(9.1)12
PHYTOCHEM I. 26.5(28.05)407
PITTIENG 46.15(46.1)3457
POKARNA LTD 173.55(176.15)2520
PRAJAY ENGS. 8.25(8.2)3370
PREMIER EXPL 227.6(227.35)2973
PRSMJOHNSN 96.65(99.4)60330
RAIN 115(113.2)166988
RAJ PACKAGIN 24.95(26)109
REG.CERAMIC 2.53(2.66)96
RESTILE CER. 3.47(3.49)3755
SAGAR CEM. 693.7(688)152
SAMKRG PIST. 153.7(157.5)2590
SAMPRE NUTRI 16.85(16.1)2344
SANGHI IND. 65.7(69.2)7873
SATVAH.ISPAT 8.1(8)40
SAVEN TECHNO 19.75(18.9)357
SIBAR AUTO 24.5(25.75)410
SMS PHARMACE 58.85(57.75)1737
SREE RAYALA 143.8(144.8)4366
STEEL EXCH 11.85(11.75)140823
SUJANA INDUS .28(.27)23268
SURANATP 4.1(4.29)3256
SURYACHAKRA .23(.22)27771
SURYAMBA SP 61.2(58.9)10
SURYLAK.COTT 27.9(28.45)356
SUVEN LIFE S 273.7(271.55)26952
TAJ GVK HOTL 196.8(206.45)3121
TANLA 58.65(55.9)305216
TCI INDUS. 920.95(880.95)10
TRANSCORP IN 18.55(18.6)1918
TRANSGENE BI 3.98(4)18451
TRANSPORT CO 306.8(313)1749
VICEROY HOTE 2.67(2.76)11282
VIJAY TEXTIL 22.85(21.55)2752
VIMTA LABS 191.1(192)398
VIRAT CRANE 27.05(27.2)4790
VIRINCHI 80.95(83.7)19443
VISAKA IND. 419.75(408.15)4763
VISTA PHARMA 14.65(14.45)9188
VIVIMED LABS 20.95(21.15)34700
VST INDUS. 3453.75(3482.4)205
WATERBASE 134.85(135.85)31193
XLENERGY .8(.84)84
ZEN TECH 72.8(72.8)3400
ZENOTECH 21.1(21)1850

## ఎన్ఎస్ఈ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 554.1(560.1)11712
AARTIIND 1846.2(1863.9)44831
ABAN 48.15(48.6)41143
ABB 1561.65(1593.35)97405
ABFRL 217.85(218.85)433871
ACC 1657.65(1725.2)1180729
ADANIENT 157.6(159.05)5502910
ADANIPORTS 425.55(424.75)7683485
ADANIPOWER 50.3(50.35)9212403
ADANITRANS 231.8(235.7)57830
AEGISCHEM 217.2(218.9)70445
AHLUCONT 335.75(332.85)3279
AIAENG 1804.05(1794.3)10634
AJANTPHARM 1032.65(1048)385914
AKZOINDIA 1790.35(1793.7)11418
ALBK 45.3(44.55)5733813
ALLCARGO 110.35(109.05)114759
ALOKTEXT 3.85(3.7)720696
AMARAJABAT 636.4(637.45)500959
AMBUJACEM 226.95(237.15)3043423
ANANTRAJ 33.65(33.9)258230
ANDHRABANK 24.75(24.65)1160221
APARINDS 667.5(669.65)3711
APLLTD 511.15(518.95)26155
APOLLOHOSP 1332.3(1357.3)1306110
APOLLOTYRE 197.3(196.35)4667323
ARVIND 76.5(75.7)1331677
ASHIANA 130.5(120)267879
ASHOKA 144.95(146.95)184334
ASHOKLEY 93.05(91.85)24114157
ASIANPAINT 1421.5(1459.25)1493226
ASTRAL 1317.7(1337.15)15726
ASTRAZEN 1925.95(1944.9)6128
ATUL 3963.55(3989.85)9198
AUROPHARMA 653.75(656.85)2104475
AXISBANK 822.8(812.65)9515354
BAJAJ-AUTO 2983.9(3034.6)450220
BAJAJCON 336.4(338.35)30718
BAJAJELEC 532.9(537.85)53674
BAJAJFINSV 8312.85(8348.1)132333
BAJAJHIND 9(8.95)1969845
BAJAJHLDNG 3503.35(3505.3)67310
BALKRISIND 794.25(784.7)1092664
BALLARPUR 2.4(2.45)1023380
BALMLAWRIE 193.35(193.6)53992
BALRAMCHIN 163.45(155.8)2855320
BANKBARODA 132.6(131.55)27690204
BANKINDIA 96.4(95.25)10527117
BASF 1362.4(1373.4)2501
BATAINDIA 1374.6(1362.8)1092980
BBTC 1149.15(1158.5)51708
BEML 990.9(1000)1366539
BERGEPAINT 323.35(327.55)1527521
BFUTILITIE 202.25(200.75)428972
BGRENERGY 57.15(58.85)49100
BHARATFIN 1031.15(1042.45)1263219
BHARATFORG 463(464.5)1066086
BHARTIARTL 352.4(352.75)6625043
BHEL 70.9(71.55)15631724
BIOCON 540.65(553.4)2369245
BIRLACORPN 654.3(669.55)102194
BLISSGVS 161.65(163.15)1148730
BLUEDART 2662.55(2696.8)15925
BLUESTARCO 799.8(800.35)49840
BOMDYEING 129.7(125.45)1689740
BOSCHLTD 17401.3(17404.85)18088
BPCL 408.35(417.1)3727312
BRFL 8.3(8.35)12140
BRIGADE 252.1(251.75)24777
BSOFT 95.7(95.5)1033900
CADILAHC 257.3(252.85)2303202
CANBK 274.7(272.15)7201934
CARERATING 976.7(973.35)9479
CASTEXTECH .8(.75)74102
CASTROLIND 149.9(149.65)867290
CCL 265.05(257.8)37050
CEATLTD 1012.55(984.45)916621
CENTRALBK 25(24.9)1342711
CENTURYPLY 172.3(173.75)75342
CENTURYTEX 1023.55(1056.55)479069
CERA 2942.7(2990.2)5687
CESC 777.95(769.4)906040
CHAMBLFERT 180.5(181.95)236831
CHENNPETRO 219.05(223.25)344210
CHOLAFIN 1523.2(1532.4)206271
CIPLA 562.65(568.25)1558827
CLNINDIA 299.3(300.05)26109
COALINDIA 263.4(260.9)6111033
COLPAL 1149.4(1168.8)601434
COROMANDEL 432.35(436.95)287967
CORPBANK 25.3(24.9)269310
COX&KINGS 90.75(91.35)150203
CRISIL 1499.6(1499.65)6538
CUB 216.2(214)813560
CUMMINSIND 778.1(772.4)331838
CYIENT 558.3(558.1)55665
DABUR 405.55(408.8)1662840
DBCORP 196.3(195.4)331807
DBREALTY 14.75(14.55)90732
DCBBANK 237.85(233.2)2115144
DCMSHRIRAM 526.95(531.45)247415
DEEPAKFERT 140.5(143.1)158974
DELTACORP 207.7(207.6)1110744
DEN 57.45(56.95)27248
DHANUKA 388.25(379.7)28363
DHFL 111.75(113.2)14080996
DISHTV 27.5(28.7)12513091
DIVISLAB 1586.35(1616.25)803652
DLF 195.45(196.15)14559889
DREDGECORP 408.7(404.35)274753
DRREDDY 2665.35(2724.1)2438393
DYNAMATECH 1442.35(1415.1)225
ECLERX 937.2(933.45)8390
EDELWEISS 200.45(205.3)2783768
EICHERMOT 20043.45(19948.15)127955
EIDPARRY 188.6(189.55)136353
EIHOTEL 179.95(179.1)114594
ELECTCAST 18.25(18.2)193875
ELGIEQUIP 275.35(278.9)5718
EMAMILTD 346.45(349.35)109993
ENGINERSIN 121.1(122.75)946941
EROSMEDIA 66.4(66.5)171482
ESCORTS 603(605.75)1739309
ESSDEE 8.95(8.55)15972
ESSELPACK 130.25(129.85)287971
EVEREADY 92.35(91.2)203949
EXIDEIND 214.9(214.8)1515376
FCONSUMER 42.75(42.7)705284
FDC 203.1(199.3)584761
FEDERALBNK 107.8(107.6)9959995
FINCABLES 457(454.5)26064
FINPIPE 492.15(492.3)9744
FLFL 459.65(459.65)105513
FORTIS 124(124.95)822997
FSL 53.55(53.55)1508522
GAIL 358.25(357.45)3121245
GATI 75.3(76.05)603408
GDL 147.55(144.75)36636
GEPIL 908.6(881.4)165381
GESHIP 278.25(280.9)194688
GET&D 257.25(258.15)25535
GILLETTE 7417.85(7390.1)9442
GLAXO 1270(1273.95)23231
GLENMARK 540.6(546.35)463313
GLOBOFFS 10.15(10.15)2956
GMDCLTD 80.15(79.9)117185
GMRINFRA 15.3(15.4)9105185
GODFRYPHLP 922.5(912.95)160928
GODREJCP 700.4(706.85)529226
GODREJIND 500.35(499.45)1056499
GODREJPROP 878.6(900.75)641621
GPPL 85.55(85.9)51685
GRANULES 109.7(110.1)180533
GREAVESCOT 152.75(152.4)1201380
GREENPLY 169.35(166.4)56013
GRINDWELL 584.6(586.8)9566
GRUH 321.5(317.05)773344
GSFC 105.4(106.2)526986
GSKCONS 7605(7647.9)14598
GSPL 195.45(197.5)426905
GUJFLUORO 1052.55(1053.2)139477
GULFOILLUB 890(890.25)17708
GVKPIL 6.8(6.85)1150618
HATHWAY 24.75(24.65)119919
HAVELLS 779.9(769.95)1967107
HCC 12.6(12.7)945490
HCL-INSYS 15.3(15.4)318414
HCLTECH 1085.85(1115.2)2064485
HDFC 2223.95(2230.45)2430870
HDFCBANK 2452.3(2457.1)1610747
HDIL 21.7(21.7)1429390
HEIDELBERG 211.1(207.6)290394
HEROMOTOCO 2752.7(2840.25)1051402
HEXAWARE 348.5(359.55)766161
HFCL 21.35(22)4278032
HIMATSEIDE 193.85(195.45)55632
HINDALCO 197.8(199.4)4728557
HINDCOPPER 44.25(43.65)969869
HINDPETRO 317.85(324.75)6765405
HINDUNILVR 1815.6(1839.7)842283
HINDZINC 246.65(248.55)891462
HMT 17.4(17.95)3297
HMVL 109.8(108.85)9574
HONAUT 26407.2(26693.6)1110
HOTELEELA 9.05(9)122341
HSIL 285.9(287.55)21608
HTMEDIA 31.95(32.9)125679
IBREALEST 123.55(124.65)5577354
IBULHSGFIN 796.45(810.85)5211001
ICICIBANK 419.1(422.9)14514451
ICRA 2958.65(2942.3)46
IDBI 39.7(36.85)28869821
IDEA 13.85(14)64187215
IDFC 38.45(38.55)4416882
IFBIND 746.85(739.4)8521
IFCI 9.65(9.6)5175837
IGARASHI 244.6(246.05)30285
IIFL 171.1(180.1)8844
IL&FSTRANS 3.65(3.65)151609
INDHOTEL 152.8(155.1)600737
INDIACEM 101.95(107.4)12354853
INDIANB 273.3(287.7)6330574
INDOCO 179.5(183.1)90216
INDUSINDBK 1638(1662.65)2614383
INEOSSTYRO 491.1(482.5)15859
INFRATEL 274(268.75)2551900
INFY 735.3(744.65)11733702
INGERRAND 636.1(636.8)4813
INOXLEISUR 371.95(362.3)548103
INOXWIND 68.95(70.2)44116
INTELLECT 270.1(261)599836
IOB 12.15(11.95)720914
IOC 165.35(169.7)9515155
IPAPPM 420.6(422.55)122372
IPCALAB 933.6(925)96294
IRB 121.05(123)3674213
ITC 279.25(278.55)13850737
J&KBANK 60.85(58.85)2864102
JAGRAN 111.95(114)26504
JAICORPLTD 121.55(122.35)826526
JBCHEPHARM 384.05(375.95)76549
JBFIND 17.75(17.85)62457
JCHAC 1819.3(1834.9)1487
JETAIRWAYS 141.15(141.1)8349467
JINDALPOLY 243.4(244.45)15858
JINDALSTEL 161.6(160.35)5068423
JISLJALEQS 49.2(49.65)7994240
JKCEMENT 1037.3(1049.6)93175
JKIL 161.4(163.6)235701
JKLAKSHMI 377.2(386.4)86349
JKTYRE 82.1(83.8)1180610
JMFINANCIL 94.05(94.35)192831
JPASSOCIAT 4.7(4.75)5064024
JPINFRATEC 2.1(2)609412
JPPOWER 2.45(2.5)2198789
JSWENERGY 73.35(72.8)507387
JSWHL 2995.25(3007.7)5396
JUBILANT 460.25(488.3)1119289
JUBLFOOD 1357.1(1342.5)1412660
JUSTDIAL 757.15(795)12613031
JYOTHYLAB 170.5(169.95)113281
KALPATPOWR 516.55(519)27662
KANSAINER 459.85(466.05)137531
KEC 316.2(322.55)180546
KESORAMIND 72.7(72.85)804374
KIRLOSENG 193.55(191.95)28818
KITEX 113.85(113.95)70268
KOLTEPATIL 234.7(232.6)25820
KOTAKBANK 1531.35(1531.25)1174433
KRBL 342.4(343.25)76353
KSCL 533(538.3)223809
KSK .9(.9)419275
KTKBANK 113.45(113.15)2106447
KWALITY 5.25(5.3)814916
L&TFH 136.4(136.2)4097203
LAKSHVILAS 73.9(74.2)365259
LAOPALA 199.3(204.4)11226
LAXMIMACH 5473.15(5501.55)2322
LICHSGFIN 566.1(559.1)1603555
LT 1569.8(1559.4)3854101
LUPIN 740.1(745.25)811822
M&M 650.75(653.4)1640476
M&MFIN 433.3(435.45)1386846
MAGMA 130.15(131.4)991050
MAHINDCIE 241.95(242.75)287108
MAHLIFE 425.4(417.3)71793
MANAPPURAM 138.95(134.5)10650609
MANPASAND 46.5(48.9)193939
MARICO 376.65(377.45)750693
MARKSANS 21.8(22.35)1139367
MARUTI 7051.8(7022.9)575281
MAYURUNIQ 299.55(302.2)11284
MCLEODRUSS 33.35(33.35)93558
MERCK 3970.5(4005.3)25679
MHRIL 230(233.8)35373
MINDACORP 118(115.85)36014
MINDTREE 971.8(981.25)851558
MMTC 26.25(25.65)840923
MOIL 154.8(155.65)121024
MONSANTO 2405.35(2426.2)2733
MOTHERSUMI 114.85(113.75)13969002
MOTILALOFS 793.15(796.15)22872
MPHASIS 969.55(988.6)322288
MRF 57382.45(56002.45)11498
MRPL 63(63.3)923174
MTNL 9.9(10)5107827
MUTHOOTFIN 645.7(642.4)980250
NATCOPHARM 542.5(535.4)254338
NATIONALUM 50.3(50.2)5229754
NAUKRI 2253.4(2310.75)445102
NAVKARCORP 35.6(35.4)176219
NCC 97.75(99)15488084
NETWORK18 31.3(32)105894
NHPC 25(24.85)2347647
NIITTECH 1305.7(1311.55)241167
NITINFIRE 1(1)41894
NLCINDIA 65.8(66.1)204412
NMDC 103.6(103.8)4479899
NTPC 135.05(133.1)10439893
OBEROIRLTY 555.35(560.2)211685
OFSS 3377.2(3435.95)19322
OIL 182.15(182.3)1452706
OMAXE 204.75(205.95)192055
ONGC 170.6(172.15)8578302
ORIENTBANK 100.9(98.15)15474905
ORIENTCEM 119(118.95)155684
ORISSAMINE 801.45(798.25)13432
PAGEIND 20115.3(21102)51485
PARSVNATH 4.4(4.4)41608
PCJEWELLER 73.7(75)32012074
PEL 2209.2(2223.3)506924
PERSISTENT 593.85(584.5)93834
PETRONET 246.75(245.5)1707772
PFC 129.65(127.65)9846438
PFIZER 3115.55(3131.05)8722
PFS 16.15(16.15)253725
PGHH 10869.2(10969.6)1685
PHOENIXLTD 667.65(664.1)85800
PIDILITIND 1279.5(1295.7)659730
PIIND 1144.75(1138.85)223984
PNB 82.4(82.05)31249718
POWERGRID 192.95(193.05)6439005
PRAJIND 150.85(146.7)2791675
PRESTIGE 286.7(288.6)492068
PRSMJOHNSN 96.7(99.35)329559
PTC 70.2(70.65)291597
PUNJLLOYD 1.7(1.7)439939
PURVA 79.85(81.55)63659
PVR 1777.05(1787.05)411703
RADICO 329.1(333.8)496943
RAIN 115.2(113.1)1160621
RAJESHEXPO 656.45(658.65)194686
RALLIS 152(151.7)41397
RAMCOCEM 808.05(824.05)465376
RAMCOSYS 230.25(233.7)73360
RATNAMANI 945.9(947.45)38956
RAYMOND 850.9(840.9)622882
RCF 63.6(63.45)1103929
RCOM 1.95(2)15117466
RECLTD 148.65(145.25)8024933
REDINGTON 103.6(102.6)317286
RELAXO 845.75(849.7)19466
RELCAPITAL 120.9(120.75)16154393
RELIANCE 1351.65(1360.2)7059911
RELINFRA 96.95(98.95)14043431
RENUKA 10.2(10.15)544698
REPCOHOME 400.3(399.85)704286
RIIL 328.8(333.25)188249
RKFORGE 497(506.85)67799
RNAVAL 7.7(7.8)493510
ROLTA 6.4(6.55)160459
RPOWER 7(7.3)51195744
RTNPOWER 2.3(2.25)714185
RUCHISOYA 7.1(6.95)2097719
SADBHAV 256.7(256.9)98504
SADBHIN 79.65(81.75)7270
SAIL 50.5(51.25)23146171
SANOFI 5391.25(5435.85)16517
SBIN 352.4(355.45)18130636
SCHAEFFLER 5063(5070.7)1463
SCHNEIDER 99.1(99.3)34978
SCI 33.1(32.6)380446
SHARDACROP 360.45(350.55)4180
SHILPAMED 347.65(346.55)5355
SHK 153.75(151.9)58334
SHOPERSTOP 484.75(484.85)11943
SHREECEM 21200.5(21877.65)24518
SHRIRAMCIT 1610.6(1549.9)4575
SIEMENS 1267.25(1280.05)357442
SIMPLEXINF 146.6(149.05)40518
SINTEX 5.9(6)3036322
SITINET 2.85(2.85)257011
SJVN 25.4(25.25)913385
SKFINDIA 1895.1(1893.85)3199
SMLISUZU 849.85(850.2)11298
SNOWMAN 36.25(37)81234
SOBHA 554.85(539.4)536711
SOMANYCERA 435.9(444.4)7031
SONATSOFTW 349.35(346.85)59780
SOUTHBANK 14.25(14.15)7342988
SPARC 142.25(144.3)257289
SREINFRA 24.55(24.45)439656
SRF 2896(2858.65)344046
SRTRANSFIN 1165.4(1169.55)1033967
STAR 433.3(434.95)627923
STCINDIA 123.2(120.95)162100
SUNDARMFIN 1677.55(1679.75)8926
SUNDRMFAST 542.05(540.45)24177
SUNPHARMA 411.15(416.8)3279047
SUNTV 536.9(542.9)2388316
SUPREMEIND 1061.7(1070.95)296055
SUVEN 273.3(272.2)97854
SUZLON 5.45(5.5)32476660
SWANENERGY 105.4(105.4)107682
SYMPHONY 1433.55(1486.15)29593
SYNDIBANK 36.75(35.9)10208536
SYNGENE 681.4(683.8)79076
TAKE 150.7(150.8)236708
TATACHEM 630.95(630.65)1069302
TATACOFFEE 91.15(90.9)376405
TATACOMM 537.6(540.5)121930
TATAELXSI 868(880.15)377346
TATAGLOBAL 253.45(244.95)10943654
TATAMOTORS 173.25(174.5)17428731
TATAMTRDVR 85.7(84.95)2941267
TATAPOWER 66.7(68.35)4864404
TATASPONGE 720.8(725.45)18662
TATASTEEL 497.65(497.65)6212566
TATASTLBSL 30.8(30.9)631372
TBZ 52.95(52.85)30690
TCS 2183.1(2242.3)2408658
TECHM 748.3(757.6)2332547
TEXRAIL 73.75(76)119338
THERMAX 1016.6(1008.35)34335
THOMASCOOK 238.55(236.4)81573
TIDEWATER 5021.4(5036.55)754
TIMKEN 695.4(691.85)8376
TITAN 1248(1266.25)1378780
TNPL 192.7(194.5)33544
TORNTPHARM 1533.35(1537.8)118779
TORNTPOWER 245.9(247.3)575821
TREEHOUSE 4.85(4.95)26087
TRIDENT 66.6(66.5)559096
TRITURBINE 106.45(108)17539
TTKPRESTIG 7217.5(7138.7)3898
TTML 4.95(4.5)1746038
TV18BRDCST 29(28.05)4535880
TVSMOTOR 494.75(499.9)2088842
TVSSRICHAK 2048.3(2045.95)1091
TVTODAY 282.8(288.95)20860
UBL 1339.65(1333.5)500384
UCOBANK 17.75(17.6)388485
UFLEX 273.25(268.55)112556
ULTRACEMCO 4692(4762.3)529891
UNICHEMLAB 188.05(189.85)19629
UNIONBANK 78.05(76.55)15631329
UNITECH 1.2(1.2)3728854
UPL 1010.95(1007.1)1137729
VAIBHAVGBL 746.2(776.5)8389
VAKRANGEE 41.4(45.05)6966119
VEDL 165.9(164.2)7576919
VIDEOIND 2(2.05)98092
VINATIORGA 2089.75(2153.05)63609
VIPIND 444.65(445.9)184960
VOLTAS 598.6(591.1)1706416
VRLLOG 287.05(288.35)42947
VSTIND 3455.1(3483.95)1310
VTL 1102.75(1089.2)5119
WABAG 334.15(320.6)269714
WABCOINDIA 6204.9(6208.6)2454
WELCORP 142.4(142.75)542862
WELSPUNIND 55.8(55.15)589459
WHIRLPOOL 1535.1(1469.9)142950
WIPRO 293.75(291.3)11081667
WOCKPHARMA 405.75(398.5)1130032
WONDERLA 305(310.5)12146
ZEEL 346.05(359.55)9926310
ZEELEARN 27.35(28.2)112953
ZYDUSWELL 1329.65(1321.1)3827



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమావేశమైన సీఎం జగన్

# జ్యుడీషియల్ కమిషన్ కోసం.. న్యాయమూర్తిని కేటాయించండి

- హైకోర్టు ఏసీజేకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి
- జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌తో జగన్ భేటీ

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి) రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో భాగంగా చేపట్టే నిర్మాణాల్లో పారదర్శకత ఉండేలా.. నిర్మాణ సంస్థలకు బాధ్యతలు అప్పగించే విషయంలో అనుసరించే టెండర్ల విధానంలో లోపాలు లేకుండా.. అవినీతిరహితంగా ఉండేలా చూసేందుకు ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించాలనుకుంటోందని సీఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపారు. దీనికి ఓ సిటింగ్ న్యాయమూర్తిని కేటాయించాలని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రవీణ్‌కుమార్‌ను కోరారు. ఏసీజేని మంగళవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో సీఎం కలిశారు. జగన్ సీఎం అయ్యాక ఏసీజేని తొలిసారిగా కలుసుకోవడంతో ఈ భేటీకి ప్రాధాన్యం నెలకొంది. సాయంత్రం 6 గంటల సమయంలో ఉండవల్లిలోని తన నివాసానికి వచ్చిన జగన్‌ను జస్టిస్ ప్రవీణ్‌కుమార్ సాదరంగా ఆహ్వానించారు. సీఎం ఆయన్ను దుశ్శాలువాతో సత్కరించారు. సీఎం వెంట ప్రభుత్వ సలహాదారు అజేయ కల్లాం, అడ్వకేట్ జనరల్ సుబ్రహ్మణ్యం శ్రీరాం, న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం 45 నిమిషాలు చర్చించుకున్నారు. అవినీతి రహితంగా పరిపాలిస్తానని పేర్కొన్న జగన్.. పారదర్శక టెండర్ల ప్రక్రియ కోసం జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తొలినాడే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆయన హైకోర్టు ఏసీజేని కలిశారు. పారదర్శక పాలన అందించేందుకు తమ ప్రభుత్వం చేపట్టదలచిన చర్యల గురించి వివరించారు. ప్రభుత్వ పనుల్లో అవకతవకలకు అవకాశం లేకుండా చూసేందుకు తాము చేపట్టనున్న ప్రయత్నాలను విశదీకరించారు. ప్రభుత్వ టెండర్లు పారదర్శకంగా ఉండేలా, అక్రమాలకు అవకాశం లేకుండా పర్యవేక్షించేలా జ్యుడీషియల్ కమిషన్ ఏర్పాటు చేయదలచినట్లు పేర్కొన్నారు. ఆ కమిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో కొనసాగించాలని భావిస్తున్నట్లు చెప్పారని తెలిసింది. ఇందుకోసం ఓ సిట్టింగ్ న్యాయమూర్తిని ప్రత్యేకంగా కేటాయించాలని అభ్యర్థించినట్లు సమాచారం. తమ ప్రభుత్వంలో జరుగబోయే టెండర్ల ప్రక్రియ మొత్తం సదరు న్యాయమూర్తి సలహాలు, సూచనలు, మార్గదర్శకాల మేరకు జరుగుతుందని.. తద్వారా ఎలాంటి విమర్శలకు అవకాశం లేకుండా చేయడం తమ ఉద్దేశమని సీఎం చెప్పినట్లు తెలిసింది. కాగా.. హైకోర్టు భవనంలో సదుపాయాల కల్పనపైనా, సమస్యలపైనా ఏసీజే, జగన్ చర్చించినట్లు తెలిసింది.

## 15న ఢిల్లీకి జగన్

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 15వ తేదీన ఢిల్లీకి వెళ్తున్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొని రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, ఆర్థిక లోటు భర్తీ, ప్రత్యేక హోదా ఆవశ్యకత తదితర అంశాలను లేవనెత్తనున్నారు.

## యానాంకూ హోదా ప్రయోజనాలు

- జగన్‌కు పుదుచ్చేరి మంత్రి వినతి

యానాం, జూన్ 4: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా వస్తే.. దాని ప్రయోజనాలు తూర్పుగోదావరి జిల్లాలో కలిసి ఉండే యానాం నియోజకవర్గానికి కూడా వర్తింపజేసేలా చూడాలని యానాం ఎమ్మెల్యే, పుదుచ్చేరి ఆరోగ్య మంత్రి మల్లాడి కృష్ణారావు కోరారు. మంగళవారం ఆయన తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో భేటీ అయ్యారు.

# 12 నుంచి అసెంబ్లీ!

- ఐదు రోజుల పాటు జరిగే అవకాశం
- 10న కేబినెట్ భేటీలో తేదీల ఖరారు!

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర శాసనసభ సమావేశాలకు ముహూర్తం ఖరారు నుంచి బహుశా ఈ నెల 12వ తేదీన ఇవి ప్రారంభమవుతాయని విశ్వసనీయంగా తెలిసింది. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ అధికార పక్ష హోదాలో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించేందుకు సమాయత్తమవుతోంది. ఏడో తేదీన వైసీపీ శాసనసభాపక్ష సమావేశం జరుగనుంది. తన మంత్రివర్గంలోకి ఎవరెవరిని.. ఎందుకు తీసుకుంటున్నదీ జగన్మోహన్‌రెడ్డి వెల్లడిస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. 8న ఆయన సచివాలయంలోని తన చాంబర్లో అధికారికంగా అడుగుపెడతారు. అదే రోజు ఆయన మంత్రివర్గ సహచరులతో గవర్నర్ నరసింహన్ ప్రమాణం చేయిస్తారు. అనంతరం పదో తేదీన రాష్ట్ర కేబినెట్ తొలి సమావేశం జరుగుతుంది. ఆ సందర్భంగా అసెంబ్లీ సమావేశాల తేదీలను ఖరారుచేస్తారు. ఈ నెల 12 నుంచి ఐదు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని జగన్ ప్రాథమికంగా నిర్ణయించారు. దీనిపై కేబినెట్‌లో తీర్మానం చేశాక.. శాసనసభా కార్యదర్శికి అందజేస్తారు. సమావేశాల తొలిరోజున ప్రొటెం స్పీకర్ శాసనసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సమావేశాల అనంతరం మరో విడతలో పూర్తిస్థాయిలో బడ్జెట్ సమావేశాలను నిర్వహిస్తారని చెబుతున్నారు.



ముఖ్యమంత్రి జగన్‌ను ఆప్యాయంగా ముద్దాడుతున్న స్వరూపానందేంద్ర సరస్వతి

# శారదా పీఠంలో జగన్

- సీఎంను ముద్దాడిన పీఠాధిపతి
- స్వరూపానందేంద్ర సరస్వతితో 50 నిమిషాలకుపైగా చర్చలు
- రెండు గంటలకుపైగా పూజలు
- సీఎం హోదాలో తొలిగా విశాఖకు

విశాఖపట్నం, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖలోని శారదా పీఠాన్ని సందర్శించారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి ఆశీస్సులు తీసుకున్నారు. సీఎం హోదాలో తొలిసారిగా విశాఖ వచ్చిన ఆయన విమానాశ్రయం నుంచి నేరుగా చినముషిడివాడలోని శారదా పీఠానికి మధ్యాహ్నం 12.20 గంటలకు చేరుకున్నారు. రెండు గంటల పన్నెండు నిమిషాల పాటు పీఠంలో గడిపారు. అక్కడ వేద పండితులు పూర్ణకుంభంతో జగన్‌కు ఘన స్వాగతం పలికారు. జగన్ సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించి స్వరూపానందేంద్రని దర్శించుకొన్నారు. పీఠాధిపతికి భక్తితో నమస్కరించి తులసి, పూలమాలలు, పట్టు వస్త్రాలు, పండ్లు సమర్పించారు. జగన్‌ను స్వరూపానందేంద్ర సరస్వతి ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని ముద్దాడి ఆశీస్సులు అందించారు. ఏకాంత మందిరంలో ఇరువురు సుమారు 50 నిమిషాలపాటు ఏకాంత చర్చలు జరిపారు. అక్కడి నుంచి శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి సన్నిధికి జగన్ చేరుకున్నారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శారదాంబ పీఠార్చన సన్నిధిలో కొద్దిసేపు గడిపారు. మధ్యాహ్నం 2.32 గంటలకు విశాఖ విమానాశ్రయానికి పయనమయ్యారు. జగన్ వెంట పార్లమెంటు సభ్యులు విజయసాయిరెడ్డి, ఎంవీవీ సత్యనారాయణ, భీశెట్టి సత్యవతి, మాధవి, ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బొత్స సత్యనారాయణ ఉన్నారు.



కేన్సర్ బాధితుడి స్నేహితులతో మాట్లాడుతున్న సీఎం జగన్

### పీఠానికి ఆలస్యంగా..

సీఎం జగన్ పీఠానికి 2 గంటలు ఆలస్యంగా చేరుకున్నారు. షెడ్యూల్ ప్రకారం ఆయన ఉదయం 10.20 గంటలకు చేరుకోవాల్సి ఉంది. తనను చూసేందుకు వచ్చిన అభిమానులకు, కార్యకర్తలకు ఆయన కారులో నుంచే అభివాదం చేశారు. సీఎం పర్యటన సందర్భంగా పీఠం పరిసరాల్లో భారీగా పోలీసులను మోహరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. ఉదయం 11.55 గంటలకు ప్రత్యేక విమానంలో జగన్ విజయవాడ నుంచి విశాఖపట్నం చేరుకున్నారు. ఎయిర్‌పోర్టు గేట్-3 నుంచి బయటకు వచ్చిన ఆయన.. అక్కడున్న జన సందోహాన్ని చూసి కారు ఆపారు. అక్కడే ఉన్న వైసీపీ అగ్రనాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువాలు కప్పారు. అందరికీ అభివాదం చేసి కారెక్కి నేరుగా పీఠానికి వెళ్లిపోయారు. జగన్ పర్యటన సందర్భంగా జనం రోడ్డుకు ఇరువైపులా నిలబడి చేతులు ఊపుతూ స్వాగతం పలికారు.

### కేన్సర్ బాధితుడికి సాయం

- కాన్వాయ్‌లో వెళుతూ బ్యానర్ చూసి ఆగిన జగన్

కేన్సర్ బాధితుడి చికిత్స విషయంలో సీఎం జగన్ భరోసా ఇచ్చారు. పూర్తి ఖర్చులు ప్రభుత్వమే భరించి, వైద్యం చేయిస్తుందని హామీ ఇచ్చారు. శారదా పీఠాన్ని దర్శించుకొని వెనుదిరిగిన సమయంలో.. కొంతమంది 'సేవ్ అవర్ ఫ్రెండ్ నీరజ్ కుమార్' అని రాసి ఉన్న బ్యానర్ పట్టుకుని నిలబడి ఉండటాన్ని జగన్ గమనించారు. కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త కేకే రాజును విషయం ఆరా తీశారు. జాగరపు నీరజ్‌కుమార్(17) అనే యువకుడు కొంతకాలంగా బ్లడ్‌కేన్సర్‌తో బాధపడుతున్నాడని, ప్రస్తుతం హైదరాబాద్ బసవతారక కేన్సర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని కేకే రాజు ఆయనకు వివరించారు. చికిత్సకు రూ.20 లక్షలు అవసరం అని ఆయన సీఎం దృష్టికి తెచ్చారు. అది విని చలించిపోయిన జగన్, నీరజ్ చికిత్సకు అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న కలెక్టర్ కె.భాస్కర్‌కు తదానుగుణమైన ఆదేశాలిచ్చారు.

### నెరవేరిన ఆశ...'థ్యాంక్యూ సీఎం'

సీఎం జగన్‌కి ఆశా కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల వేతనాలను రూ.3 వేల నుంచి రూ.10 వేలకు పెంచాలని జగన్ సోమవారం నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు కృతజ్ఞతగా అధికసంఖ్యలో ఆశా కార్యకర్తలు చినముషిడివాడ తరలివచ్చారు. శారదా పీఠానికి వెళ్లే మార్గంలో జగన్‌కోసం రహదారికి ఇరువైపులా బారులుతీరారు. జగన్ కాన్వాయ్ రాగానే 'థ్యాంక్యూ సీఎం' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

# 10 రోజుల్లో 'బెల్టు' తీసేయాలి

- పనిచేస్తే రివార్డులు, లేదంటే చర్యలు
- ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు
- ఎక్సైజ్ సమీక్షలో ఉన్నతాధికారులు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): దశలవారీగా మద్య నిషేధం సీఎం జగన్ ఆకాంక్ష అని, అందుకు అనుగుణంగా పనిచేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఎంకే మీనా అధికారులను కోరారు. బెల్టు షాపులను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎక్సైజ్ శాఖ, జిల్లాల అధికారులకు స్పష్టం చేశారు. వెంటనే రంగంలోకి దిగి.. పది రోజుల్లో రాష్ట్రంలో ఒక్క బెల్టు షాపు కూడా లేకుండా చేయాలని ఆదేశించారు. డిప్యూటీ, అసిస్టెంట్ కమిషనర్లు, సూపరింటిండెంట్లతో రెవెన్యూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.సాంబశివరావు, ఎక్సైజ్ కమిషనర్ ఎంకే మీనా, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ హరికుమార్ మంగళవారం విజయవాడలో సమీక్ష నిర్వహించారు. మీనా మాట్లాడుతూ.. బెల్టు షాపుల సమాచారం సేకరించి, ప్రతి గ్రామంలోనూ సమావేశం నిర్వహించి నిర్వాహకులకు హెచ్చరికలు జారీచేయాలన్నారు. అప్పటికీ దారిలోకి రాకపోతే నాన్ బెయిలబుల్ కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని సూచించారు. ప్రతి గ్రామానికీ ఒక కానిస్టేబుల్, మండలానికో ఎస్ఐని దీనికి బాధ్యుల్ని చేస్తామన్నారు. ఆయా ప్రాంతాల్లో బెల్టు షాపుల నిర్మూలన బాధ్యత వారిదేనని, ఆ దిశగా పనిచేస్తే రివార్డులు, లేదంటే చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. మద్య నిషేధం కోసం చర్యలు చేపడితే నాటుసారా పెరిగే అవకాశముంది కాబట్టి దానిపైనా దృష్టి సారించాలన్నారు. దీనికోసం మూడు నెలల కార్యాచరణను రూపొందిస్తామన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డి.సాంబశివరావు మాట్లాడుతూ.. బెల్టు షాపుల నియంత్రణలో అలసత్వాన్ని అంగీకరించబోమన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. లేనిపక్షంలో కానిస్టేబుల్ నుంచి అదనపు కమిషనర్ వరకు ఎవరిపై అయినా చర్యలు తీసుకుంటామన్నారు.

# రెరాలో ఉద్యోగులకు ఉద్వాసన!

- కాంట్రాక్టు సిబ్బందికి టెర్మినేషన్ లేఖలు
- త్వరలో పాలకవర్గం రాజీనామా
- దానికి ముందే ఉద్యోగులపై వేటు!

(ఆంధ్రజ్యోతి-అమరావతి)

రాష్ట్రంలో స్థిరాస్తి రంగాన్ని క్రమబద్ధీకరించి, అటు వినియోగదారులకు, ఇటు రియల్టర్లకు మేలు చేకూర్చాలనే ఆశయంతో గత రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(ఏపీ రెరా)లోని కాంట్రాక్టు ఉద్యోగుల్లో కొందరికి ఉన్నపళంగా టెర్మినేషన్ నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారు. పాలకవర్గం ముందస్తు నోటీసులేమీ ఇవ్వకుండానే తమకు ఉద్వాసన పలకడం నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని వారు మండిపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలక పక్షం పరాజయం పాలైనప్పుడు.. వివిధ సంస్థల పాలకవర్గాలు రాజీనామా చేయడం ఆనవాయితీ. ఇటీవలి ఎన్నికల్లో తెలుగుదేశం ఓడిపోయి, వైసీపీ గద్దెనెక్కగానే రాష్ట్రంలో టీడీపీ ద్వారా నామినేటెడ్ పదవులు పొందిన వారిలో కొందరు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. మరికొందరు అదే బాటలో ఉన్నారు. ఏపీ రెరా పాలకవర్గం కూడా వైదొలుగుతుందని భావించారు. అయితే తాము నామినేటెడ్ సభ్యులం కాదని.. ప్రభుత్వ నోటిఫికేషన్‌ను అనుసరించి దరఖాస్తు చేసుకోగా తమను ఎంపిక చేశారని.. అందువల్ల ప్రభుత్వం మారినా తాము రాజీనామా చేయాల్సిన అవసరం లేదని రెరా పాలకవర్గ సభ్యులు ఇప్పటివరకూ వాదిస్తూ వచ్చారు. అలా కాదని కొత్త ప్రభుత్వం తమను తొలగిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయిద్దామని కూడా పాలకవర్గంలోని ఒక కీలక సభ్యుడు, ఆయనకు వత్తాసు పలికే ఒక ఉన్నతాధికారి భావించారని సమాచారం. అయితే.. గత ప్రభుత్వాలు నియమించిన నామినేటెడ్ సభ్యులు స్వచ్ఛందంగా వైదొలగకపోతే వారి తొలగింపునకు ప్రభుత్వం త్వరలో ఉత్తర్వులు ఇవ్వబోతోందని తెలియడంతో వీరు వెనక్కి తగ్గారు. కొద్ది రోజుల్లోనే రెరా పాలకమండలి రాజీనామా చేయనున్నట్లు తెలుస్తోంది. అయితే తాము రాజీనామా చేసేలోపే.. సంస్థలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న సుమారు 25-30 మందిని కూడా తొలగించాలని పాలకవర్గ సభ్యులు భావిస్తున్నట్లు తెలిసింది. ఇందులో భాగంగా మంగళవారం వారిలో కొందరికి ముందస్తు నోటీసులేమీ ఇవ్వకుండానే, అకస్మాత్తుగా టెర్మినేషన్ నోటీసులు ఇచ్చారని తెలుస్తోంది. తాము తీసుకున్న కొన్ని నిర్ణయాలు, ఇచ్చిన అనుమతులపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తాము వైదొలగి, ఉద్యోగులు మాత్రం కొనసాగితే భవిష్యత్‌లో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతాయనే నోటీసులు ఇస్తున్నట్లు సమాచారం.

## ఆ యూనియన్లతో మాకు సంబంధం లేదు

- ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): "ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఏపీ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌తో ఏపీ జేఏసీకి ఎలాంటి సంబంధం లేదు. ఈ విషయాన్ని ఏపీ జేఏసీ అమరావతి సభ్యులు గుర్తించాలి" అని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సీఎంని కలిసి నవరత్నాల అమలు, ప్రత్యేక హోదా సాధనకు ఉద్యోగుల పక్షాన పూర్తి సంఘీభావం తెలుపుతామన్నారు.

# ప్లీజ్.. హోదాపై కనికరించండి

- మరోసారి మోదీకి వినతి!
- 9న రాష్ట్రానికి రానున్న ప్రధాని
- ఆ సందర్భంగా వినతిపత్రం సమర్పణ
- నిధులెన్ని రావాలో ఆర్థిక శాఖ కసరత్తు
- విభజన కష్టాలపై అధికారుల ఫోకస్

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర విభజన బిల్లుపై చర్చ సందర్భంగా.. 13 జిల్లాలతో కూడిన ఏపీకి ప్రత్యేక హోదా కల్పిస్తామని నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ రాజ్యసభలో ప్రకటన చేశారు. కేంద్ర కేబినెట్ కూడా దీనికి ఆమోదం తెలిపింది. తర్వాత అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటివరకు దీనిని అమలు చేయలేదు. ప్రధాని మోదీ ఈ నెల 9న తిరుమలకు వస్తున్నందున.. ఆ సందర్భంగా విభజన చట్టం, ప్రత్యేక హోదా అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఒక వినతిపత్రం అందజేయనుంది. విభజన చట్టంలోని అంశాల అమలు, హామీలు నెరవేరలేదనే అంశాన్ని వినతిపత్రంలో ప్రధానంగా ప్రస్తావించనున్నారు. రెవెన్యూ లోటు నుంచి వెనుకబడిన జిల్లాలకు ఆర్థిక సాయం వరకు.. జాతీయ విద్యా సంస్థల నుంచి పోలవరం ప్రాజెక్టు దాకా.. కేంద్ర సంస్థల నుంచి రాజధాని నిర్మాణం వరకు.. అన్నిటికీ కేంద్రం నుంచి అరకొర సాయం అందడం.. మరికొన్నిటి విషయంలో అసలే సాయం చేయకపోవడాన్ని మరోసారి ప్రధాని దృష్టికి తీసుకెళ్లేందుకు ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ సాక్షిగా ఆంధ్రకు ప్రత్యేక హోదా హామీ ఇచ్చినప్పటికీ.. ఏ రాష్ట్రానికీ ప్రత్యేక హోదా ఇవ్వకూడదని కేంద్ర మంత్రిమండలి ఆ తర్వాత తీర్మానించింది. ఈ మేరకు 14వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిందంటూ హోదాకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. హోదాకు సమానంగానే కేంద్ర ప్రాయోజిత పథకాలు, ఈఏపీలకు కేంద్రం 90 శాతం వాటా భరిస్తుందని అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ మీడియా సమావేశంలో ప్రకటించారు. కానీ 2017లో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్యాకేజీ కేవలం కేంద్ర ప్రాయోజిత పథకాలకే వర్తిస్తుందని తీర్మానించారు.



### 90 వేల కోట్లకుపైగా..

విభజన చట్టం, హామీల ప్రకారం కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.90,283.26 కోట్లు రావలసి ఉందని ఈ ఏడాది జనవరిలో ఆర్థిక శాఖ శ్వేతపత్రం విడుదల చేసింది. రాజధాని నిర్మాణానికి ఆర్థిక సాయం వంటి అంశాలు కొంతమేర అమలు కాగా.. గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు, ఢిల్లీలోని ఏపీ భవన్ ఆస్తుల విభజన, పన్ను బకాయిలు, రుణాలు, రీఫండ్‌లు, 9వ షెడ్యూల్లోని ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్ల విభజన, పదో షెడ్యూల్ సంస్థల విభజన, నదీయాజమాన్య బోర్డుల వంటివి అమలు కాలేదు. ఎంత రావాలంటే..

- పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా రూ.4,500 కోట్ల రీయింబర్స్‌మెంట్ రావాలి.
- విభజన చట్టం ప్రకారం రాజధానికి రూ.2500 కోట్లు రావాలి. ఇప్పటి వరకు రూ.1500 కోట్లు మాత్రమే వచ్చాయి.
- వెనుకబడిన 7 జిల్లాలకుగాను జిల్లాకు ఏడాదికి రూ.50 కోట్ల చొప్పున మొదటి మూడేళ్లు రూ.1,050 కోట్లు విడుదల చేశారు. నాలుగో ఏడాదికి రూ.700 కోట్లు విడుదల చేసిన కేంద్రం వారం రోజుల్లో వాటిని వెనక్కి తీసుకుంది. వాటితో పాటు ఐదో ఏడాది నిధులు ఇంతవరకు ఇవ్వలేదు.
- రాష్ట్రంలో 11 జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం తాత్కాలిక ప్రాంగణాల్లో ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఎం, ఐఐఎస్ఈఆర్, ఐఐఐటీడీఎం, ఐఐపీఈ, ఎన్ఐడీఎం, కేంద్ర విశ్వవిద్యాలయం, ఏఐఐఎంఎస్ ప్రారంభమయ్యాయి. గిరిజన, కేంద్ర వ్యవసాయ వర్సిటీ ప్రారంభం కావాలి. ఈ 11 విద్యాసంస్థలకు రూ.12,746 కోట్లు కావలసి ఉండగా.. కేంద్రం 2014-19 మధ్య కాలంలో రూ.845 కోట్లే విడుదల చేసింది.
- 2014 ఫిబ్రవరిలో విభజన బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా అప్పటి ప్రధాని మన్మోహన్ ఇచ్చిన ఆరు హామీల్లో ఒకటి అసలు అమలు నోచుకోకపోగా.. 5 హామీలు పాక్షికంగా అమలయ్యాయి.
- విభజన జరిగిన తొలి ఏడాదిలో రెవెన్యూ లోటు భర్తీకి రూ.16,078 కోట్లు ఇవ్వాల్సి ఉండగా.. కేంద్రం రూ.3,979.5 కోట్లు మాత్రమే ఇచ్చింది.
- విభజన చట్టంలోని వివిధ నిబంధనల కింద రాష్ట్రానికి రూ.14,259.32 కోట్లు ఇచ్చింది. ఇందులో రాష్ట్రం రూ.13,700 కోట్లకు వినియోగపత్రాలు సమర్పించింది.

# ఆ నిధులకు నీళ్లొదిలినట్లే!

- 26,700 కోట్లు కేంద్రం నుంచి రానట్లే!
- ఆర్థిక శాఖ అధికారుల అనుమానం
- రాకుంటే మరో 6 వేల కోట్లకూ గండి
- కొత్త బడ్జెట్‌లో 25,000 కోట్ల పాత బిల్లులు
- ముఖ్యమంత్రికి వివరించిన అధికారులు

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఓటాన్ అకౌంట్ బడ్జెట్(2019-20)లో అంచనా వేసిన ఆదాయంలో దాదాపు రూ.26,700 కోట్ల నిధులు రాకపోవచ్చని ఆర్థిక శాఖ అనుమానం వ్యక్తం చేస్తోంది. ఇదే అంశాన్ని ఇటీవల ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం వైఎస్ జగన్‌కు ఆ శాఖ అధికారులు వివరించారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ఇంకా రావలసిన రెవెన్యూ లోటు రూ.11,961 కోట్లను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో గ్రాంట్ల ద్వారా రావలసిన ఆదాయంగా చూపించారు. గడచిన ఐదేళ్లలో కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వమే ఇప్పుడూ ఉంది కాబట్టి ఆ నిధులు ఇక రాష్ట్రానికి రాకపోవచ్చని ఆర్థిక శాఖ అధికారులు భావిస్తున్నారు. 2014-15 రెవెన్యూ లోటు రూ16,000 కోట్లు ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం గణాంకాలను గతంలో తోసిపుచ్చిన కేంద్రం.. ఇప్పుడు కూడా అదే ధోరణి కొనసాగించే అవకాశం ఉందని భావిస్తున్నారు. అలాగే ప్రత్యేక ప్యాకేజీ కింద విదేశీ రుణ సాయంతో నడిచే ప్రాజెక్టు(ఈఏపీ)ల కోసం కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.9,760 కోట్లు గ్రాంటు రూపంలో రావాలని ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో పేర్కొన్నారు. అయితే మొదట ప్రకటించిన ప్యాకేజీలో ఈఏపీలను చేర్చిన కేంద్రం.. తర్వాదొ కేబినెట్ సమావేశంలో తొలగించింది. అందుచేత ఈ నిధులు కూడా రాష్ట్రానికి వచ్చే అవకాశం లేదని ఆర్థిక శాఖ భావిస్తోంది. పన్ను ఆదాయాన్ని కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.5,000 కోట్ల మేర ఎక్కువగా చూపించినట్లు ఆ శాఖ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో పన్ను ఆదాయం బడ్జెట్లో అంచనా వేసిన మొత్తం కంటే రూ.5,000 కోట్ల మేర తగ్గొచ్చని తెలిపారు. మొత్తంగా బడ్జెట్‌లో పేర్కొన్న ఆదాయం కంటే రూ.26,700 కోట్ల మేర తగ్గే అవకాశాలున్నాయని అంచనా వేశారు.

**ఆ జిల్లాలకిచ్చే నిధుల మాటేంటో?:** వెనుకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన నిధులు గత రెండేళ్ల నుంచి కేంద్రం ఆపేసింది. వాటిని కూడా రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాంట్ల కింద వచ్చే ఆదాయంగా చూపించారు. ఈ మొత్తం రూ.700 కోట్లు ఉంటుంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.4,500 కోట్ల మేర రీయింబర్స్ చేయాల్సి ఉంది. విభజన చట్టం ప్రకారం రాజధానికి ఇంకా రూ.1000 కోట్లు రావలసి ఉంది. కేంద్రం కనికరిస్తే ఈ రూ.6,200 కోట్లు రాష్ట్రానికి వస్తాయని, లేదంటే ఆ నిధులు కూడా నష్టపోవలసి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

### కొత్త బడ్జెట్‌లో పాత బిల్లుల చెల్లింపులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో చెల్లించాల్సిన గత ఆర్థిక సంవత్సరపు బిల్లుల భారం దాదాపు రూ.25,000 కోట్ల వరకు ఉందని ఆర్థిక శాఖ అధికారులు తెలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో వీటికంటూ ప్రత్యేక కేటాయింపులు చేయలేదు. దీంతో ఈ చెల్లింపుల ప్రభావం ప్రస్తుత బడ్జెట్ ఆదాయ-వ్యయ ప్రణాళికలను దెబ్బతీసే ప్రమాదముందని భావిస్తున్నారు. కేంద్ర కనికరించి నిధులను సక్రమంగా విడుదల చేస్తే సులభంగా గట్టెక్కవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## అడ్వకేట్ జనరల్‌గా సుబ్రమణ్యం శ్రీరామ్

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ.. నేడు బాధ్యతలు స్వీకారం



అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ఏపీ అడ్వకేట్ జనరల్(ఏజీ)గా సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యం శ్రీరామ్ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ఎల్వీ సుబ్రమణ్యం మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం ఉదయం 9.30-10.30 గంటల మధ్య హైకోర్టులోని తన కార్యాలయంలో శ్రీరామ్ ఏజీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. కాగా, టీడీపీ సర్కార్ హయాంలో ఏజీగా ఉన్న దమ్మాలపాటి శ్రీనివాస్ చేసిన రాజీనామాను ప్రభుత్వం మంగళవారం ఆమోదించింది.

### రాజ్యాంగ కేసుల్లో దిట్ట

ఏపీ అడ్వకేట్ జనరల్‌గా నియమితులైన ఎస్.శ్రీరామ్ రాజ్యాంగం, విద్య, సర్వీస్ వివాదాల కేసులు వాదించడంలో దిట్టగా పేరుంది. 1969లో ఆయన జన్మించారు. జస్టిస్ సీవీ రాములు న్యాయవాదిగా ఉన్న సమయంలో 1992 ఆగస్టులో ఆయన ఈ వృత్తిలోకి ప్రవేశించారు. సీవీ రాములు హైకోర్టు న్యాయమూర్తి కావడంతో 1996 నుంచి శ్రీరామ్ సొంతంగానే ప్రాక్టీసు చేస్తున్నారు. 2009 నుంచి 2011 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకోండి: సుశీల

చెన్నై, జూన్ 4(ఆంధ్రజ్యోతి): "ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలి రోజే పేదల సంక్షేమం కోసం పథకాలు ప్రకటించిన సీఎం జగన్మోహన్‌రెడ్డి.. సంగీత రంగంలో విశేష కృషి చేసి, ఎలాంటి ఆసరా లేకుండా ఉన్న పేద, వృద్ధ కళాకారులను కూడా ఆదుకోవాలి" అని ప్రసిద్ధ నేపథ్య గాయని, గాన కోకిల పి.సుశీల విజ్ఞప్తి చేశారు. ఆమె మంగళవారం చెన్నైలో విలేకరులతో మాట్లాడారు. "సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక శాసనసభ స్థానాలు గెల్చుకుని అద్భుత విజయం సాధించిన వైసీపీకి, ఆ పార్టీని నడిపించిన యువనేత జగన్మోహన్‌రెడ్డికి నా, మా పి.సుశీల స్వరాలయ ట్రస్టు తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు. పదేళ్ల క్రితం దివంగత నేత వైఎస్ఆర్ అమృతహస్తాలతోనే ఈ ట్రస్టుని ప్రారంభించాం. ఆయన చల్లని దీవెనలతో ట్రస్టు ద్వారా తరువాతి తరం గాయనీ గాయకులకు జాతీయ అవార్డులను, వృద్ధ సంగీత కళాకారులకు పెన్షన్లు అందిస్తున్నాం. ఏపీకి కొత్త ముఖ్యమంత్రిగా ఎన్నికైన జగన్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నా" అని సుశీల పేర్కొన్నారు.

## జస్టిస్ సుభాషణ్‌రెడ్డి కీర్తి అజరామరం

- హైకోర్టు ఘన నివాళి

అమరావతి, జూన్ 4(ఆంధ్రజ్యోతి): ప్రజలకు న్యాయ సేవ అందించడంలో దివంగత న్యాయమూర్తి జస్టిస్ సుభాషణ్‌రెడ్డి అజరామరమైన కీర్తిని సొంతం చేసుకున్నారని హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సి. ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల కన్నుమూసిన జస్టిస్ సుభాషణ్‌రెడ్డికి రాష్ట్ర హైకోర్టు ఆవరణలో మంగళవారం సాయంత్రం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రిజిస్ట్రార్ జనరల్ సీహెచ్ మానవేంద్రనాథ్ రాయ్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని వెంకటేశ్వర్లు, పలువురు రిజిస్ట్రార్‌లు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఊపిరున్నంత వరకూ కాంగ్రెస్‌లోనే...

- 9న పీఎం మోదీని తిరుపతిలో కలుస్తాం: రఘువీరా

మడకశిర, జూన్ 4: "రాజకీయాల్లో ఓపికున్నంత వరకు, ఊపిరున్నంత వరకు కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతా. పార్టీ మారతానన్నవి వదంతులు మాత్రమే" అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా నీలకంఠాపురంలో మంగళవారం మాట్లాడారు. "ఎన్నికల్లో గెలుపోటములు సర్వసాధారణం. దేశంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ నాయకత్వంలోనే ముందుకు సాగుతుంది. రాహుల్ రాజీనామాను ఉపసంహరించుకోవాలని కోరుతాం. ప్రధాని మోదీ ఈ నెల 9న తిరుపతికి వస్తున్నారు. తిరుపతిలో మాకు సమయం ఇవ్వాలని ప్రధానికి లేఖ రాస్తున్నాం. ప్రధానిని కలిసి ప్రత్యేక హోదా, పోలవరం నిర్మాణం పూర్తి, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, రాజధాని నిర్మాణం పూర్తిచేసేందుకు సహకారం అందించాలని కోరుతాం" అని రఘువీరా తెలిపారు.

## నా కుమారుడి ఓటమికి సచిన్ పైలట్‌దే బాధ్యత: గెహ్లోత్



జైపూర్, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో ఘోర పరాజయం రాజస్థాన్ కాంగ్రెస్‌లో చిచ్చు రేపుతోంది. రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఉన్నప్పటికీ మొత్తం 25 లోక్‌సభ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవకపోవడంతో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్, ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మధ్య విభేదాలు బయటపడుతున్నాయి. జోధ్‌పూర్ నియోజకవర్గం నుంచి తన కుమారుడు వైభవ్ గెహ్లోత్ ఓటమికి సచిన్ పైలట్ బాధ్యత వహించాలని సీఎం అశోక్ గెహ్లోత్ వ్యాఖ్యానించారు. ఆ స్థానం నుంచి కచ్చితంగా గెలుస్తామని, వైభవ్‌కు టికెట్ ఇవ్వాలని సచిన్ స్వయంగా సూచించారని అన్నారు. అందుకే వైభవ్ ఓటమికి సచిన్ బాధ్యత వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్‌కు పెట్టని కోట వంటి జోధ్‌పూర్‌లోనే తన కుమారుడి ఓడిపోవడాన్ని గెహ్లోత్ జీర్ణించుకోలేకపోతున్నారు. దీనికి సచిన్ పైలట్ సహాయ నిరాకరణే కారణమని అశోక్ భావిస్తున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు. అయితే, సీఎం వైఖరి వల్లే ఈ ఫలితాలు వచ్చాయని, దీనికి ఆయనే బాధ్యత వహించాలని పలువురు నేతలు డిమాండ్ చేస్తున్నారు.

**రాజస్థాన్**



# కర్ణాటక సంక్షోభం తీవ్రరూపు!

## జేడీఎస్ రాష్ట్ర చీఫ్ రాజీనామా.. కాంగ్రెస్‌లో తారస్థాయికి కీచులాటలు

- సర్కారుకు ఇద్దరు సీనియర్ల హెచ్చరిక?
- దేవెగౌడను నమ్మకంగా ముంచేశారు
- సీఎం కుమారస్వామికి మిత్రహింస
- జేడీఎస్ నేత ఏహెచ్ విశ్వనాథ్ ఆరోపణ

బెంగళూరు, జూన్ 4: కర్ణాటకలో సంకీర్ణ భాగస్వామ్య పక్షాల మధ్య కీచులాటలు తారస్థాయికి చేరాయి. కాంగ్రెస్-జేడీఎస్ నేతల మధ్య పరస్పర దూషణలతో కుమారస్వామి ప్రభుత్వ పరిస్థితి దినదిన గండంగా ఉంది. పరిస్థితి చేజారుతోందని భావించి రాష్ట్ర జేడీఎస్ అధ్యక్షుడు ఏహెచ్ విశ్వనాథ్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఘోరపరాజయమే రాజీనామాకు కారణమని బయటకు చెప్పినా కాంగ్రెస్ వైఖరితో విసిగి వేసారినట్లు ఆయన మాటలు వెల్లడిస్తున్నాయి. "మాజీ ప్రధాని, జేడీఎస్ అధినేత హెచ్‌డీ దేవెగౌడను నమ్మకంగా (కాంగ్రెస్‌వారు) వంచించారు. అందుకే ఆయన తుంకూరులో ఓటమిపాలయ్యారు. కనీస ఉమ్మడి ప్రణాళిక (సీఎంపీ) రూపొందించడంలో సంకీర్ణ సమన్వయ కమిటీ అధినేత సిద్దరామయ్య ఘోరంగా విఫలమయ్యారు. మిత్రుల నుంచి నిత్యం చిత్రహింసను ఎదుర్కొంటూ, అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న సీఎం కుమారస్వామికి నా సానుభూతి. బీజేపీలో చేరే ప్రసక్తే లేదు. మంత్రి పదవి పట్ల ఆశ లేదు. అయితే ఇస్తే వద్దంటూ పారిపోను" అని విశ్వనాథ్ పేర్కొన్నారు. మరోపక్క- ఇద్దరు కాంగ్రెస్ సీనియర్లు- రామలింగారెడ్డి, రోషన్ బేగ్ రాష్ట్ర నాయకత్వంపై తీవ్రస్థాయి విమర్శలు గుప్పించారు. మంత్రిపదవి ఇచ్చి మోసం చేశారని రామలింగారెడ్డి ధ్వజమెత్తారు. ఆయనకు బేగ్ పూర్తి మద్దతు పలికారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ అసలు పనిచేయనివ్వడం లేదని సీనియర్ నేత, జేడీఎస్ ఎమ్మెల్సీ బసవరాజ్ హోరాటి విమర్శించారు. ఈ పరిణామాల నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణపై కుమారస్వామి ఏ నిర్ణయానికీ రాలేకపోతున్నారు. అటు బీజేపీ మాత్రం.. తమంతట తాము ఏమీ చేయకూడదని.. కుమార సర్కారు తనంత తానుగా కుప్పకూలే దాకా ఎదురుచూడాలని భావిస్తున్నట్లు సమాచారం.



ఏహెచ్ విశ్వనాథ్

**కర్ణాటక**



## కమలదళంలో లుకలుకలు

- మధ్యప్రదేశ్ ఎంపీ, ఎమ్మెల్యేల మధ్య మాటల యుద్ధం

**మధ్యప్రదేశ్**



భోపాల్, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి నెల కూడా గడవకముందే మధ్యప్రదేశ్ బీజేపీలో లుకలుకలు బయటపడ్డాయి. సాత్నా నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి విజయం సాధించిన ఎంపీ గణేశ్ సింగ్ మైహార్, రాంపూర్ బఘేలన్ నియోజకవర్గ ఎమ్మెల్యేనుద్దేశించి పరోక్షంగా తీవ్ర వ్యాఖ్యలు చేశారు." బీజేపీలోనే ఉంటూ ప్రత్యర్థి విజయానికి కృషి చేసినవారెవరో నాకు తెలుసు. వాళ్లెవరూ పొరపాటున కూడా నా ముందుకు రావొద్దు. వెన్నుపోటు పొడిచినవారెవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని అన్నారు. అయితే దీనిపై మైహార్ ఎమ్మెల్యే నారాయణ్ త్రిపాఠీ సోషల్ మీడియాలో స్పందించారు. ప్రస్తుత ఎంపీ(గణేశ్ సింగ్) మోదీ గాలివల్లే గెలిచారు. ఊహించని ఈ గెలుపు వల్ల ఆయన తన మానసిక సంతులనం కోల్పోయారు. దీనిపై పార్టీ సమావేశంలో లేవనెత్తుతాం" అని వ్యాఖ్యానించారు.

> నిన్నటి దాకా ఎన్నికలు.. ఎన్నికలయ్యాక లుకలుకలు.. ఇదీ దేశ రాజకీయ ముఖచిత్రం! ఒకే పార్టీలో అంతర్గత విభేదాలు.. ఎన్నికల కోసం చేతులు కలిపిన పార్టీల మధ్య విభేదాలు.. ఎన్నికల ఫలితాల ఆధారంగా కొన్ని రాష్ట్రాల్లో మారుతున్న లెక్కలు.. ఎన్నికల ముందు దాకా స్నేహంగా ఉండి ఇప్పుడు కత్తులు దూసుకుంటున్న పార్టీలు.. ఇలా ఎవరి గోల వారిది. బిహార్‌లో ఎన్డీయే కూటమిలో బీజేపీ-జేడీయూ బంధం బీటలు వారుతోంది! ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ-బీఎస్పీ కూటమి మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి! రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీలోనే అంతర్గత కల్లోలం ఏర్పడితే.. కర్ణాటకలో సంకీర్ణ పక్షాల కీచులాటలు తారస్థాయికి చేరాయి. రాజస్థాన్, మహారాష్ట్రల్లో కాంగ్రెస్‌పార్టీలో.. మధ్యప్రదేశ్‌లో బీజేపీలో అంతర్గత విభేదాలు రాజుకుంటున్నాయి. బెంగాల్‌లో టీఎంసీ-బీజేపీ రగడ శ్రుతి మించుతోంది.

## మహాకూటమికి 'బ్రేక్'

- యూపీ ఉపఎన్నికల్లో ఎస్పీ, బీఎస్పీ వేర్వేరుగా పోటీ



లఖ్‌నవూ, జూన్ 4: ఉత్తరప్రదేశ్‌లో మహాకూటమి బంధం ప్రస్తుతానికి ముగిసింది! ఆ రాష్ట్రంలోని 11 అసెంబ్లీ స్థానాలకు త్వరలో జరగనున్న ఉపఎన్నికల్లో విడివిడిగానే పోటీచేస్తామని రెండు పార్టీలూ ప్రకటించాయి. ఎస్పీతో పొత్తు ఉండదని బీఎస్పీ అధినేత్రి మాయావతి.. ఆమె అలా నిర్ణయించుకుంటే తమదీ అదే నిర్ణయమని ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ మంగళవారంనాడు చెప్పారు. "ఏ క్షణంలోనైనా ఉప ఎన్నికల షెడ్యూలు ప్రకటించవచ్చు. యూపీలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మేం ఒంటరిగా పోరాడాలని నిర్ణయించుకున్నాం" అని మాయావతి చెప్పారు. అయితే, అఖిలేశ్ యాదవ్ తన విధులను సరిగ్గా నిర్వర్తిస్తే భవిష్యత్తులో ఎస్పీతో కలిసి పనిచేసే అవకాశం ఉందని మాయావతి చెప్పారు. అందులో ఆయన విఫలమైతే.. విడిగా పోటీ చేయడమే పార్టీకి మంచిదన్నారు. అలాగని, సమాజ్‌వాదీ పార్టీతో బీఎస్పీ బంధం పూర్తిగా ముగిసిపోయినట్టు కాదని.. ఆ బంధం నిలిచేందుకు కృషి చేస్తామని చెప్పారు. ప్రస్తుతానికి శాశ్వత ఎడబాటు లేదన్నారు. కాకపోతే, రాజకీయంగా కొన్ని అనివార్యపరిస్థితులు ఉంటాయని.. వాటిని నిర్లక్ష్యం చేయలేమని ఆమె నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. మాయావతి వ్యాఖ్యలపై అఖిలేశ్ కూడా స్పందించారు. 'మా మార్గాలు వేరైనా.. మేం దాన్ని స్వాగతిస్తాం. కూటమి కథ ముగిసిపోతే.. మా పార్టీ నేతలతో చర్చించి, త్వరలో 11 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికల్లో ఎస్పీ అభ్యర్థులను నిలబెడతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ అంశంపై తాను చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తానని అఖిలేశ్ కూడా పేర్కొనడం గమనార్హం. మహాకూటమి బంధం పూర్తిగా ముగిసిపోయినట్టు కాదని.. ఇది తాత్కాలికమేనని ఇరువురి వ్యాఖ్యలను బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

**ఉత్తరప్రదేశ్**



## మహారాష్ట్ర కాంగ్రెస్‌లో లుకలుకలు

- పార్టీకి సీఎల్పీ మాజీ నేత విఖే పాటిల్ గుడ్‌బై.. బీజేపీలో చేరిక?
- ఆయన బాటలో మరో 10 మంది ఎమ్మెల్యేలు!



ముంబయి, జూన్ 4: లోక్‌సభ ఎన్నికల్లో ఎదురైన దారుణ పరాజయ భారం నుంచి ఇంకా కోలుకోకముందే కాంగ్రెస్‌కు మరిన్ని షాక్‌లు తగులుతున్నాయి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న మహారాష్ట్రలో ఆ పార్టీలో లుకలుకలు ప్రారంభమయ్యాయి. పార్టీ సీనియర్ నేత, సీఎల్పీ మాజీ నేత రాధాకృష్ణ విఖే పాటిల్.. కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే పదవికి కూడా మంగళవారం రాజీనామా చేశారు. మరో 10 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా పాటిల్ బాటలో నడవనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అశోక్ చవాన్ ఖండించారు. అయితే కాంగ్రెస్ నుంచి బహిష్కరణకు గురైన అబ్దుల్ సత్తార్ మాత్రం.. 8 నుంచి 10 మంది వరకు ఎమ్మెల్యేలు బీజేపీతో టచ్‌లో ఉన్నారని ప్రకటించారు. ఇదిలా ఉండగా.. విఖే పాటిల్ బీజేపీలో చేరనున్నట్లు, ఆయనకు ఫడణవీస్ కేబినెట్‌లో మంత్రి పదవి హామీ లభించినట్లు తెలుస్తోంది. మరో వైపు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ.. కాంగ్రెస్‌లో విలీనం కానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా.. ఎన్సీపీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారని వంచిత్ బహుజన్ అగాదీ (వీబీఏ) ఫ్రంట్ నేత ప్రకాశ్ అంబేద్కర్ ప్రకటించారు.

**మహారాష్ట్ర**



## నితీశ్, బీజేపీ.. దూరం దూరం!

- ఇఫ్తార్ విందులతో సరికొత్త రాజకీయం
- నితీశ్‌ను 'ఆహ్వానిస్తున్న' కూటమి నేతలు



పట్నా, జూన్ 4: బిహార్లో బీజేపీ, జేడీయూ మధ్య ఘర్షణ వాతావరణం పెరుగుతోంది. ఇరు పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. అదే సమయంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను 'ఆకర్షించేందుకు' మహాకూటమి పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఈ రాజకీయమంతా ఇఫ్తార్ విందుల చుట్టూ తిరుగుతోంది. బీజేపీ, జేడీయూ ఆదివారం వేర్వేరుగా ఇఫ్తార్ విందులు ఇచ్చాయి. అయితే అటునుంచి ఇటు, ఇటునుంచి అటు నేతలెవరూ విందులకు వెళ్లలేదు. కానీ, తన ప్రత్యర్థి, మాజీ సీఎం జతిన్ రామ్ మాంఝి సోమవారం ఇచ్చిన ఇఫ్తార్ విందుకు సీఎం నితీశ్ హాజరయ్యారు. అనంతరం మాంఝి మాట్లాడుతూ.. దీర్ఘకాల ప్రయోజనాల కోసం మహాకూటమిలోకి రావాలని నితీశ్‌ను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కాషాయ దళంపై పోరాటానికి బీజేపీయేతర పార్టీలన్నీ చేతులు కలపాలని ఆర్జేడీ సీనియర్ నేత రఘువంశ్ ప్రసాద్ సింగ్ వ్యాఖ్యానించారు. ఇక, నితీశ్ మరోసారి మహా కూటమిలో చేరాలని భావిస్తే.. కూటమి నేతలు ఉమ్మడిగా నిర్ణయం తీసుకుంటారని బిహార్ మాజీ సీఎం, లాలు సతీమణి రబ్రీదేవి వ్యాఖ్యానించారు. మరోవైపు.. తమ కూటమి ఐక్యంగానే ఉందని ఎల్జేపీ నేత, మరో కేంద్ర మంత్రి రాంవిలాస్ పసవాన్ స్పష్టం చేశారు.

**బిహార్**



## బెంగాల్‌లో హోరాహోరీ!

- టీఎంసీ, బీజేపీ ఆధిపత్య పోరు.. పార్టీ ఆఫీసుల స్వాధీనం

కోల్‌కతా, జూన్ 4: పశ్చిమబెంగాల్‌లో రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. బీజేపీ, తృణమూల్ కాంగ్రెస్‌లు ఒకరి కార్యాలయాన్ని మరొకరు స్వాధీనం చేసుకోవడం, తిరిగి లాక్కోవడం చేస్తున్నాయి. పలు ప్రాంతాల్లో టీఎంసీ నేతలు బీజేపీలో చేరిపోవడంతో ఆయా కార్యాలయాలకు కాషాయ రంగులు వేశారు. దీంతో ముఖ్యమంత్రి మమత రంగంలోకి దిగి, ఉత్తర 24 పరగణాల జిల్లాలోని ఓ కార్యాలయానికి టీఎంసీ గుర్తువేసి తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అదేసమయంలో ఆమె కాన్వాయ్ వెళ్తుండగా జైశ్రీరామ్ నినాదాలు చేసిన వారిని దుర్భాషలాడారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన బీజేపీ 'జై శ్రీరామ్' నినాదాలు రాసిన 10 లక్షల పోస్టు కార్డులను మమతా బెనర్జీకి పంపుతామని ప్రకటించింది. స్పందించిన టీఎంసీ నేతలు 'జైహింద్, జై బంగ్లా, వందేమాతరం' నినాదాలు రాసిన 10 వేల పోస్ట్‌కార్డులను మంగళవారం ప్రధానికి పంపారు. కాగా.. జై శ్రీరామ్ నినాదంపై అతిగా స్పందిస్తూ మమతా బెనర్జీ తన గొయ్యి తానే తవ్వుకుంటున్నారని ప్రముఖ బెంగాలీ దర్శకురాలు, నటి అపర్ణ సేన్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని వ్యాఖ్యానించారు.

**పశ్చిమబెంగాల్**



### జై మహాకాళి.. జై శ్రీరామ్..!

పశ్చిమబెంగాల్‌లో బీజేపీ నినాదాలు 'జై మహాకాళి, జైశ్రీరామ్' అని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి కైలాశ్ విజయ్‌వర్గీయ తెలిపారు. మంగళవారం ఆయన కోల్‌కతాలో కొత్తగా ఎన్నికైన 18 మంది ఎంపీలు, పార్టీ నేతలతో సమావేశమయ్యారు. బెంగాల్‌లో టీఎంసీ సర్కారును సాగనంపి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే వరకు తమ ప్రచారం ఆగదని స్పష్టం చేశారు. చాలా మంది టీఎంసీ ఎమ్మెల్యేలు పార్టీని వీడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.




రావి నారాయణరెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న సీపీఐ నేతలు సురవరం, చాడ

## సీపీఐలో నాయకత్వ మార్పు!

- జూలైలో పదవిని వీడనున్న సురవరం

హైదరాబాద్, జూన్ 4: సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి పదవీ బాధ్యతల నుంచి వైదొలగనున్నట్లు తెలిసింది. ఆరోగ్య కారణాల రీత్యా ఆయన తన పదవిని త్యజించాలని యోచిస్తున్నట్లు సమాచారం. 2012లో జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన తాజా(మూడోసారి) పదవీ కాలం 2021లో ముగియనుంది. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సురవరం.. జూలై 20న ఢిల్లీలో జరగనున్న పార్టీ జాతీయ మండలి సమావేశంలో తన పదవీ విరమణ నిర్ణయాన్ని ప్రకటిస్తారని పార్టీలు వర్గాలు తెలిపాయి. జాతీయ ప్రధాన కార్యదర్శి రేసులో పార్టీ జాతీయ కార్యదర్శి డి.రాజా, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి అమర్జీత్ కౌర్, కేరళ కార్యదర్శి కనం రాజేంద్రన్‌లు ముందు వరసలో ఉన్నట్లు సమాచారం.

## గుజరాత్ నుంచి రాజ్యసభకు జయశంకర్?

- బిహార్ నుంచి పాసవాన్‌కు అవకాశం
- రేసులో ఆడ్వాణీ, జోషి, సుష్మ?



న్యూఢిల్లీ, జూన్ 4: అనూహ్యంగా కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జయశంకర్‌ను గుజరాత్ నుంచి రాజ్యసభకు పంపాలని బీజేపీ భావిస్తోంది. ఆయనతోపాటు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి రాంవిలాస్ పాసవాన్ బిహార్ నుంచి ఎగువసభకు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం బీజేపీకి బిహార్‌లో ఒకటి, గుజరాత్‌లో రెండు రాజ్యసభ సీట్లు ఖాళీగా ఉన్నాయి. మరోవైపు సీనియర్లను గౌరవించడం లేదన్న అపప్రథను తొలగించుకోవడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం పార్టీ సీనియర్ నేతలు ఎల్‌కే ఆడ్వాణీ, మురళీ మనోహర్ జోషి, సుష్మాస్వరాజ్‌ను రాజ్యసభకు పంపాలనే యోచనలో ఉన్నట్లు సమాచారం. మోదీ ప్రధానిగా రెండోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆడ్వాణీ, జోషిల ఆశీర్వాదం తీసుకోవడం, వారిని రాజ్యసభకు పంపాలనుకోవడం లాంటి అంశాలు బీజేపీ సీనియర్లను గౌరవిస్తుందని చెప్పడానికి సూచనలని విశ్లేషకులు చెప్తున్నారు.

## బెంగాల్‌లో తొలి మున్సిపాలిటీ బీజేపీ చేతికి

కోల్‌కతా, జూన్ 4:ఇటీవలి లోక్‌సభ ఎన్నికలలో మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌ను హడలెత్తించిన బీజేపీ.... పశ్చిమ బెంగాల్‌లో పురపాలక సంస్థలను తన గుప్పిట్లో తెచ్చుకోవడం ప్రారంభించింది. బెంగాల్‌లో తొలి మున్సిపాలిటీ కాషాయ పార్టీ ఆధీనంలోకి వచ్చింది. భాటాపారా మున్సిపాలిటీలోని కౌన్సెలర్ సౌరభ్ సింగ్ మంగళవారం చైర్మన్‌గా విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 35 వార్డులు ఉండగా, సింగ్‌కు అనుకూలంగా 26 ఓట్లు వచ్చాయి. దీంతో ఇప్పటిదాకా తృణమూల్ కాంగ్రెస్ ఏలుబడిలో ఉన్న మున్సిపాలిటీ తొలిసారిగా బీజేపీ కైవసం చేసుకుంది. సౌరభ్...ఇటీవల లోక్‌సభ ఎన్నికలలో బారెక్‌పూర్‌లో టీఎంసీ అభ్యర్థిపై గెలిచిన అర్జున్ సింగ్(బీజేపీ)కి మేనల్లుడు. గతంలో నాలుగుసార్లు భాటాపారా నుంచి అసెంబ్లీకి టీఎంసీ టికెట్‌పై గెలిచిన అర్జున్ తర్వాత బీజేపీలో చేరి పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు.

# కశ్మీర్‌పై కేంద్రం కొత్త వ్యూహం



## త్వరలో నియోజకవర్గాల పునర్విభజన?

- జమ్మూ నుంచి ప్రాతినిధ్యం పెంపు!
- హిందూ సీఎంను తేవాలన్నది లక్ష్యం
- రాష్ట్ర సామాజిక ముఖచిత్రం మార్పు?
- మూడు రోజులుగా అమిత్ షా చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 4: కశ్మీర్ ముఖచిత్రాన్ని మార్చే దిశగా కేంద్రం కీలక అడుగులు వేస్తోంది. నియోజకవర్గాల్ని పునర్విభజించి, హిందువులు ఎక్కువగా ఉన్న జమ్మూ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం పెంచాలన్న వ్యూహరచన చేస్తోంది. దీనిపై హోంమంత్రి అమిత్ షా మంగళవారంనాడు రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తోనూ, ఉన్నతాధికారులతోనూ చర్చలు జరిపారు. హోం శాఖ కార్యదర్శి రాజీవ్ గౌబా, అదనపు కార్యదర్శి జ్ఞానేశ్ కుమార్ సహా హోం, కశ్మీర్ వ్యవహారాల అధికారులంతా ఇందులో పాల్గొన్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం కేంద్రం త్వరలోనే ఓ డీలిమిటేషన్ కమిషన్ వేయనుంది. ఈ కమిటీ ఇచ్చే నివేదిక మేరకు నియోజకవర్గాల సంఖ్యను పెంచడమే కాక అనేక స్థానాలను రిజర్వుడు సీట్లుగా చేస్తారని తెలుస్తోంది. అంతిమంగా కశ్మీర్‌లో కాషాయజెండా రెపరెపలాడాలని, హిందువే సీఎం కావాలన్నది బీజేపీ లక్ష్యంగా కనిపిస్తోంది. గత 3రోజులుగా అమిత్ షా ఈ పని మీదే ఉన్నారు. ప్రధానంగా మూడు ప్రాంతాలున్న జమ్మూకశ్మీర్‌లో విస్తీర్ణ పరంగా జమ్మూ పెద్దది. జమ్మూ విస్తీర్ణం 25.93 శాతం కాగా కశ్మీర్ విస్తీర్ణం 15.73 శాతం. లద్దాఖ్ ప్రాంతం 58.33 శాతం ఉన్నా అదంతా హిమాలయాలు, కనుమలతో నిండి ఉండే ప్రాంతం. జమ్మూ, లద్దాఖ్‌ల్లో బీజేపీకి పూర్తి పట్టుంది. కశ్మీర్ అంతా లోయలో ఉంటుంది, ముస్లింలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో కశ్మీరీ పార్టీలదే ఆధిపత్యం. వేర్పాటువాదం, పాక్-అనుకూలత కూడా ఇక్కడ చాలా ఎక్కువ. కశ్మీర్ అసెంబ్లీ 1939లోనే ఏర్పడింది. స్వాతంత్ర్యం వచ్చాక అప్పటి ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ఏకపక్షంగా కశ్మీర్ అసెంబ్లీలో నియోజకవర్గాల ఏర్పాటును చేశారు. జమ్మూకు 37, కశ్మీర్‌కు 46 మందిని కేటాయించారు. లద్దాఖ్ నుంచి ఇద్దరు ఉంటారని ఆయనే తీర్మానించేశారు. లద్దాఖ్ నుంచి మాత్రం మరో రెండు పెరిగి మొత్తం సీట్ల సంఖ్య 87కు చేరింది. చివరిసారిగా డీలిమిటేషన్ 1995లో కేకే గుప్తా కమిషన్ చేపట్టింది. రాజ్యాంగం ప్రకారం ప్రతీ పదేళ్లకోసారి పునర్విభజన చేయవచ్చు. కానీ 2002లో అప్పటి ముఖ్యమంత్రి ఫరూఖ్ అబ్దుల్లా ఈ పునర్విభజన 2026దాకా చేపట్టాల్సిన పనిలేకుండా ప్రక్రియను స్తంభింపజేశారు. ఈ మేరకు కశ్మీర్ రాజ్యాంగంలోని సెక్షన్ 47 (3)ని, 1957 నాటి కశ్మీర్ ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించారు. 2026 తరువాత చేపట్టే తొలి జనాభా లెక్కలు అందేదాకా పునర్విభజన చేపట్టనవసరం లేదు అని ఆ బిల్లులో పేర్కొన్నారు. కానీ అసెంబ్లీ రద్దై గవర్నర్ పాలన కొనసాగుతున్న పక్షంలో గవర్నర్ - అసెంబ్లీ చేసిన నిర్ణయాలను తిరగతోడడానికి రాష్ట్ర రాజ్యాంగం వీలు కల్పిస్తుంది. దీనిని ఉపయోగించే 1993లో నాటి గవర్నర్ జగ్మోహన్.. పునర్విభజన ప్రక్రియ చేపట్టి సీట్ల సంఖ్యను 87కు పెంచారు. ఇపుడు బీజేపీ ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తోంది. ఫరూఖ్ అబ్దుల్లా సర్కార్ విధించిన నిషేధాన్ని (స్తంభనను) ఎత్తేయించే దిశగా పావులు కదుపుతోంది. జమ్మూలో 11 శాతం ఉన్న గుజ్జర్లు, బకేర్వాల్‌లు, గడ్డీలకు షెడ్యూల్ తెగల హోదా ఇచ్చారు తప్ప రాజకీయ ప్రాతినిధ్యం కల్పించలేదు. జమ్మూలో 12.4శాతం దాకా ఎస్సీలున్నారు. రాష్ట్రంలోని 7రిజర్వుడు నియోజకవర్గాలూ రొటేషన్ మీద కొనసాగుతాయి.. సిప్పీలు, గుజ్జర్లతో పాటు ఉన్న కొన్ని ఉప కులాలకు రిజర్వేషన్ కల్పించడమూ ఇపుడు మరో కీలకాంశం. ఇవన్నీ గవర్నర్ పాలనలోనే చేపట్టేయాలని అమిత్ షా తలపోస్తున్నారు.

### జమ్మూ కశ్మీర్ స్వరూపం

| ప్రాంతం | జనాభా(%) | జనాభా | ముస్లింలు(%) | హిందువులు(%) | సిక్కులు(%) | ఇతరులు(%) | అసెంబ్లీ సీట్లు |
|---|---|---|---|---|---|---|---|
| కశ్మీర్ | 54.93 | 6888475 | 96.40 | 2.45 | 0.98 | 0.17 | 46 |
| జమ్మూ | 42.89 | 5378538 | 33.45 | 62.55 | 3.30 | 0.70 | 37 |
| లద్దాఖ్ | 02.18 | 274289 | 46.40 | 12.11 | 0.82 | 39.67 | 4 |
| మొత్తం | 100 | 12541302 | 68.31 | 28.43 | 1.87 | 0.89 | 87 |

**ఇక ఉగ్రవాదుల వేట!**

కేవలం నియోజకవర్గాల పునర్విభజనతోనే కాకుండా- లోయలోనూ పరిస్థితిని దారికి తేవాలన్నది అమిత్ షా వ్యూహం. దీనిపై ఆయన గత మూడు రోజులుగా కసరత్తు చేస్తున్నారు. జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్‌తో పాటు నిఘా విభాగం చీఫ్ రాజీవ్ జైన్, రిసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) అధిపతి అనిల్ కుమార్ ధస్మానాలతోనూ చర్చించారు. లోయలో పరిస్థితిని గవర్నర్ సత్యపాల్ మాలిక్‌తో అంచనా వేసి, పారామిలటరీ బలగాల సంఖ్యను పెంచే అంశంపై ఓ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వీటితో పాటు ఆయన- టాప్ 10 ఉగ్రవాద నేతల జాబితాను కూడా సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరందరినీ వేటాడి లోయను ప్రక్షాళన చేయాలన్నది ఆయన వ్యూహమని చెబుతున్నారు. ఆ జాబితాలో పేర్లను కేంద్ర హోంశాఖ వ్యూహాత్మకంగా లీక్ చేసింది. వీరిలో హిజ్బుల్ ముజాహిదీన్ చీఫ్ రియాజ్ నైకూ అలియాస్ మొహమ్మద్ బిన్ ఖాసిం, లష్కరే తయాబా కమాండర్ వసీం అహ్మద్ అలియాస్ ఒసామా ఉన్నారు. ఈ పదిమందినీ వేటాడేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని షా భావిస్తున్నారు. గతంలో ఉగ్రవాదులు తాము నిర్జించదలుచుకున్న నేతల పేర్లతో హిట్ లిస్ట్ సిద్ధం చేసేవారు. దీన్ని రివర్స్ చేసి అమిత్ షా - హోంశాఖే హిట్ లిస్ట్ తయారు చేసి ఆపరేషన్ చేపట్టాలని సూచించినట్లు తెలుస్తోంది.



## అన్ని శాఖలకూ బాద్ 'షా'!

- ముఖ్యమైన మంత్రులతో సమీక్ష
- క్రూడాయిల్ సరఫరాపై చర్చ
- కేంద్ర సర్కార్లో మారుతున్న సరళి

న్యూఢిల్లీ, జూన్ 4: కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం మధ్యాహ్నం ఓ కీలక సమావేశం జరిగింది. దీనికి విదేశాంగ, ఆర్థిక, పెట్రోలియం, వాణిజ్య శాఖల మంత్రులు ఎస్.జయశంకర్, నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్, పీయూష్ గోయెల్ హాజరయ్యారు. గంటన్నరసేపు సాగిన ఈ సమావేశానికి కాసేపయ్యాక నీతి ఆయోగ్ సీఈవో అమితాబ్‌కాంత్‌ను పిలిపించారు. పబ్లిక్ రంగ చమురు కంపెనీల సీఎండీలు కూడా హాజరయ్యారు. చమురు సరఫరా వ్యవహారంపై ఈ సమావేశం రెండు గంటలసేపు చర్చించింది. నిజానికి ఈ సమావేశ అజెండా గురించి అమిత్ షాకు ముందు తెలియదు. ఎందుకంటే ఈ పని ఆయన మంత్రిత్వ శాఖ పరిధిలోది కాదు. కానీ.. దీన్ని నిర్వహించాల్సిందిగా ఆయనకు ఆదేశాలొచ్చాయి. ఇలాంటి ఆదేశాలను ప్రధాని మోదీ తప్ప వేరొకరు ఇవ్వలేరన్న విషయం అందరికీ తెలిసిందే. అమిత్‌షా కూడా తనంతట తానుగా ఇలా తనకు సంబంధం లేని శాఖల అధిపతులతో సమావేశం పెట్టరు. దీన్ని బట్టి ప్రభుత్వంలో షా పాత్ర ఎంత కీలకమో అర్థమవుతోంది. ఆయన హోంశాఖకు మాత్రమే కాదు, ఏ శాఖ వ్యవహారంలోనైనా తలదూర్చవచ్చన్న సంకేతాలు దీని ద్వారా వెలువడ్డాయి. మోదీ ప్రభుత్వ సెకండ్ టర్మ్‌లో వచ్చిన కీలక మార్పు ఇది. షా చేరికతో కేబినెట్లో ఆయనే నెంబర్-2 అని ఇప్పటికే అందరికీ తెలిసిందే. ఇపుడు ముఖ్యమైన విధాన నిర్ణయాలన్నింటిలోనూ ఆయన ఉండడం తప్పనిసరి చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంలో అద్భుతమైన పాత్ర పోషించిన అమిత్‌షా.. గత మూడ్రోజులుగా కశ్మీర్ వ్యవహారాలపైనే సమీక్షిస్తూ వచ్చారు. అలాంటి ఆయనను ఆకస్మికంగా చమురు సరఫరా వ్యవహారంపై దృష్టి పెట్టాలని కోరారు. తన శాఖ పక్కనే ఉన్న మీటింగ్ హాల్లో షా ఈ నలుగురు మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశాన్ని ఏర్పాటుచేశారు. జూన్‌నాటికి చమురు ధరలు 11-16% మేర పడిపోయాయి. మార్కెట్ స్థిరీకరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామంటూ సౌదీ ఇంధన శాఖమంత్రి చేసిన వ్యాఖ్యలే ధరల పెరుగుదలకు కారణమవుతోంది. అవసరమైన చర్యలంటే ఆయన ఉద్దేశం ఉత్పత్తిని తగ్గించడమేనని అంటున్నారు. పెరుగుతున్న ధరల ప్రభావంపై అమిత్ షా ఈ సమావేశంలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలను మంత్రులను అడిగి తెలుసుకున్నారు. బడ్జెట్ సమీపిస్తుండడం, భారీ పథకాలనేకం ప్రభుత్వం ప్రారంభించనున్న దరిమిలా చమురు ధరల పెరుగుదల ప్రభుత్వంలో ఆందోళన కారణమవుతోంది.

ఆంధ్రజ్యోతి

# స్పోర్ట్స

విజయవాడ ● బుధవారం 5 జూన్ 2019



నేటి మ్యాచ్‌లు

భారత్ X దక్షిణాఫ్రికా — మ.3.గం నుంచి

బంగ్లాదేశ్ X న్యూజిలాండ్ — సా.6.గం నుంచి

# బౌలర్లు..భళా

● శ్రీలంక బోణీ ● అఫ్ఘాన్‌పై గెలుపు

● అదరగొట్టిన ప్రదీప్, మలింగ


నువాన్ ప్రదీప్ (4/31)

**కార్డిఫ్:** వరుస పరాజయాలతో డీలాపడ్డ మాజీ చాంపియన్ శ్రీలంకకు ఊరట దక్కింది. మంగళవారం జరిగిన వర్ష ప్రభావిత మ్యాచ్‌లో అఫ్ఘాన్‌పై 34 పరుగుల (డ/లూ పద్ధతి) తేడాతో గెలిచింది. వరుణుడి కారణంగా 41 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లంక.. స్పిన్నర్ నబీ (4/30) దెబ్బకు 36.5 ఓవర్లలో 201 పరుగులకు కుప్పకూలింది. కుశాల్ పెరీరా (78) టాప్ స్కోరర్. రషీద్ రెండు వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యాన్ని డ/లూ పద్ధతిలో 187 పరుగులుగా నిర్ణయించగా.. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' ప్రదీప్ (4/31) చెలరేగడంతో ఛేదనలో అఫ్ఘాన్ 32.4 ఓవర్లలో 152 పరుగులకు ఆలౌటై ఓడింది. నజీబుల్లా (43) టాప్ స్కోరర్. మలింగకు మూడు వికెట్లు దక్కాయి.

**టపటపా..:** ఛేదనను అఫ్ఘాన్ ధాటిగా ఆరంభించినా.. క్రమం తప్పకుండా వికెట్లు చేజార్చుకోవడంతో పరాజయం తప్పలేదు. 34 పరుగుల వద్ద ఓపెనర్ షహజాద్ (7)ను మలింగ క్యాచ్ అవుట్ చేశాడు. రహ్మత్ షా (2) నిరాశపర్చగా జోరు మీదున్న హజ్రతుల్లా (30)ను ప్రదీప్ అవుట్ చేశాడు. పిచ్ సహకారంతో లంక బౌలర్లు విజృంభించడంతో అఫ్ఘాన్ బ్యాట్స్‌మెన్ క్రీజులో నిలబడేందుకు ఇబ్బంది పడ్డారు. హస్మతుల్లా షాహిది (4), నబీ (11) త్వరగా అవుట్ కావడంతో కెప్టెన్ గుల్‌బదిన్ (23), నజీబుల్లా జోడీ ఆరో వికెట్‌కు 64 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. ఆ తర్వాత వచ్చిన రషీద్ (2), దౌలత్ (6) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. విజయానికి 42 పరుగుల కావాల్సిన దశలో నజీబుల్లాను కరుణరత్నే రనౌట్ చేయడంతో మ్యాచ్ లంకవైపు మొగ్గింది.

**నబీ పంజా..:** టాపార్డర్ రాణించినా.. మహమ్మద్ నబీ స్పిన్ వలలో చిక్కుకున్న లంక ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లంకకు ఓపెనర్లు కరుణరత్నే (30), కుశాల్ పెరీరా (78) ధాటిగా ఆడుతూ తొలి వికెట్‌కు 92 పరుగుల భాగస్వామ్యం జత చేశారు. ఇక నబీ.. ఒకే ఓవర్‌లో తిరుమన్నే (25), కుశాల్ మెండిస్ (2), మాథ్యూస్ (0)ను పెవిలియన్ చేర్చి కోలుకోలేని దెబ్బతీశాడు. ఆ తర్వాత కూడా పరిస్థితి మారక పోగా అర్ధ శతకంతో పోరాడుతున్న కుశాల్.. రషీద్ బౌలింగ్‌లో అవుట్ కావడం దెబ్బతీసింది. 33వ ఓవర్ తర్వాత వర్షం కురవడంతో.. ఆటను 41 ఓవర్లకు కుదించారు. మళ్లీ మ్యాచ్ మొదలైన తర్వాత మలింగ్ (4)ను దౌలత్ బౌల్డ్ చేయగా.. లక్మల్ (15 నాటౌట్) సింగిల్స్‌తో జట్టు స్కోరును 200 పరుగుల మార్క్‌కు చేర్చగలిగాడు.

## పాయింట్ల పట్టిక

| జట్టు | ఆ | గె | ఓ | రద్దు/టై | ర.రే | పా |
|---|---|---|---|---|---|---|
| వెస్టిండీస్ | 1 | 1 | 0 | 0 | +5.802 | 2 |
| న్యూజిలాండ్ | 1 | 1 | 0 | 0 | +5.754 | 2 |
| ఆస్ట్రేలియా | 1 | 1 | 0 | 0 | +1.860 | 2 |
| ఇంగ్లండ్ | 2 | 1 | 1 | 0 | +0.900 | 2 |
| బంగ్లాదేశ్ | 1 | 1 | 0 | 0 | +0.420 | 2 |
| శ్రీలంక | 2 | 1 | 1 | 0 | -1.517 | 2 |
| పాకిస్థాన్ | 2 | 1 | 1 | 0 | -2.412 | 2 |
| దక్షిణాఫ్రికా | 2 | 0 | 2 | 0 | -1.250 | 0 |
| అఫ్ఘానిస్థాన్ | 2 | 0 | 2 | 0 | -1.264 | 0 |
| భారత్ | 0 | 0 | 0 | 0 | 0 | 0 |

గమనిక: ఆ: ఆడినవి; గె: గెలిచినవి; ఓ: ఓడినవి; ర: రన్‌రేట్; పా: పాయింట్లు

## స్కోరు బోర్డు

**శ్రీలంక:** కరుణరత్నె (సి) నజీబుల్లా (బి) నబీ 30, కుశాల్ పెరీరా (సి) షెహజాద్ (బి) రషీద్ 78, తిరుమన్నె (బి) నబీ 25, కుశాల్ మెండిస్ (సి) రహ్మత్ (బి) నబీ 2, మాథ్యూస్ (సి) రహ్మత్ (బి) నబీ 0, డిసిల్వా (సి) షెహజాద్ (బి) హమీద్ 0, తిసార పెరీరా (రనౌట్) 2, ఉదాన (బి) దౌలత్ 10, లక్మల్ (నాటౌట్) 15, మలింగ (బి) దౌలత్ 4, ప్రదీప్ (బి) రషీద్ 0; **ఎక్స్‌ట్రాలు: 35; మొత్తం: 36.5 ఓవర్లలో 201 ఆలౌట్; వికెట్ల పతనం:** 1-92, 2-144, 3-146, 4-146, 5-149, 6-159, 7-178, 8-180, 9-199, 10-201; **బౌలింగ్:** దౌలత్ 6-0-34-2, హమీద్ 7-0-53-1, ముజిబుర్ 3-0-19-0, నబీ 9-0-30-4, నైబ్ 4-0-38-0, రషీద్ 7.5-1-17-2.

**అఫ్ఘానిస్థాన్:** షెహజాద్ (బి) కరుణరత్నె (సి) మలింగ 7, హజ్రతుల్లా (బి) తిసార పెరీరా (బి) ప్రదీప్ 30, రహ్మత్ (సి) మాథ్యూస్ (బి) ఉదాన 2, హస్మతుల్లా (సి) కుశాల్ పెరీరా (బి) ప్రదీప్ 4, నబీ (బి) తిసారా పెరీరా 11, నైబ్ (ఎల్బీ) ప్రదీప్ 23, నజీబుల్లా (రనౌట్) 43, రషీద్ (బి) ప్రదీప్ 2, దౌలత్ (బి) మలింగ 6, హమీద్ (బి) మలింగ 6, ముజిబుర్ (నాటౌట్) 1, **ఎక్స్‌ట్రాలు: 17, మొత్తం: 32.4 ఓవర్లలో 152 ఆలౌట్. వికెట్ల పతనం:** 1-34, 2-42, 3-44, 4-57, 5-57, 6-121, 7-123, 8-136, 9-145, 10-152. **బౌలింగ్:** మలింగ 6.4-0-39-3, లక్మల్ 6-0-27-0, ఉడాన 6-0-28-1, ప్రదీప్ 9-1-31-4, తిసార 4-0-19-1, డిసిల్వ 1-0-7-0.


కోహ్లీ

ప్రపంచకప్ ప్రారంభమై వారం రోజులు కావస్తోంది.. ఇప్పటికే ఒక్కో జట్టు రెండేసి మ్యాచ్‌లు కూడా ఆడేశాయి.. అయినా టీమిండియా జాడేదీ అని సగటు అభిమాని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న తరుణాన.. ఇదిగో వచ్చేస్తున్నామంటూ నేడు బరిలోకి దిగబోతోంది విరాట్ కోహ్లీ సేన. కోట్లాది మంది భారతీయుల ఆశలను మోస్తూ.. ఒక్కో ప్రత్యర్థిని చిత్తు చేసుకుంటూ.. మూడో ప్రపంచకప్పే లక్ష్యంగా నేటి నుంచే సమర భేరీ మోగించనుంది. ప్రపంచ నెంబర్‌వన్ బ్యాట్స్‌మన్‌తో పాటు నెంబర్‌వన్ బౌలర్ అండ.. మిస్టర్ కూల్ ఎంఎస్ ధోనీ వ్యూహాలకు తోడు.. సమతూకం కలిగిన జట్టుతో ఉన్న భారత్ తమ ఆరంభ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను ఎదుర్కోనుంది. ఇప్పటికే రెండు ఓటములతో పాటు ఆటగాళ్ల గాయాల బెడదతో సఫారీలు తీవ్ర ఒత్తిడిలో ఉండగా వారిపై మరో దెబ్బ వేస్తూ ఘనంగా బోణీ చేయాలని భారత్ భావిస్తోంది.

# విజయీభవ..

## ప్రపంచకప్ బరిలోకి భారత్ ● దక్షిణాఫ్రికాతో పోరు నేడు

**సౌతాంప్టన్:** ప్రపంచకప్ ఫేవరెట్ జట్లలో ఒకటిగా ఉన్న టీమిండియా తొలి పోరుకు సిద్ధమవుతోంది. విరాట్ కోహ్లీ నేతృత్వంలో మొదటిసారి ఈ మెగా టోర్నీలో ఆడుతోన్న భారత్ బుధవారం దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. 1983, 2011లో ప్రపంచకప్‌లు సాధించిన భారత జట్టుకు మరో ట్రోఫీ అందించాలన్న కసితో కెప్టెన్ విరాట్ ఉన్నాడు. అయితే జట్టులో మ్యాచ్ విన్నర్లకు కొదవలేకపోయినా అప్పట్లో ఎంఎస్ ధోనీ చాంపియన్ జట్టులో ఉన్న ఆటగాళ్ల స్థాయి వేరు. సచిన్, సెహ్వాగ్, యువరాజ్, గంభీర్, జహీర్, హర్భజన్ ఇలా అపార అనుభవం కలిగిన ఆటగాళ్లతో స్వదేశంలో భారత్ విజేతగా నిలవగలిగింది. అయితే ఈ విరామంలో కోహ్లీ ఆటగాడిగా ఎంతో ఎత్తుకు ఎదగగా ధోనీ విలువైన సలహాలతో అతడికి అండగా నిలవనున్నాడు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధిస్తే సెమీస్ బెర్త్ ఖరారు చేసుకోవచ్చు. ఐసీసీ టోర్నమెంట్స్‌లో అద్భుత రికార్డు కలిగిన భారత జట్టు అదే జోరును ఇంగ్లండ్ గడ్డపై కూడా చూపాలనుకుంటోంది. మరోవైపు దక్షిణాఫ్రికా జట్టు తామాడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలైంది. దీనికి తోడు కీలక ఆటగాళ్ల గాయాలు ఆ జట్టును వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో సఫారీల బౌలింగ్ విభాగం ప్రత్యర్థిని ఎలా కట్టడిచేస్తుందో చూడాల్సిందే..

**తుది కూర్పుపై మల్లగుల్లాలు:** తొలి మ్యాచ్‌తోనే బోణీ చేయాలనుకుంటున్న భారత్ తుది జట్టు ఎంపికపై కసరత్తు చేస్తోంది. ఓపెనర్లుగా రోహిత్, ధవన్ ఫామ్‌ను చాటుకోవాల్సి ఉంది. వామప్ మ్యాచ్‌ల్లో వీరు పెద్దగా రాణించింది లేదు. ఇక కోహ్లీ తర్వాత నాలుగో నెంబర్‌లో కేఎల్ రాహుల్ తన స్థానాన్ని ఖాయం చేసుకున్నట్టే. విజయ్ శంకర్ ఫామ్‌లో లేకపోవడంతో పాటు వామప్ మ్యాచ్‌లో చేసిన సూపర్ శతకం రాహుల్‌కు కలిసివస్తుంది. ఐదో స్థానంలో ధోనీ రానుండగా ఆరో నెంబర్‌గా జాదవ్‌ను ఆడించాలా? లేక విజయ్ శంకర్‌తో వెళ్లాలా అనేది తేలాలి. కేదార్ జాదవ్ కోలుకున్నా నెల రోజుల నుంచి అతడికి మ్యాచ్ ప్రాక్టీస్ లేదు. అయితే వామప్ మ్యాచ్‌ల్లో ఆల్‌రౌండ్ షో కనబర్చిన జడేజా అవకాశాలను కూడా కొట్టివేయలేం. సౌతాంప్టన్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలించే అవకాశం ఉన్నా మ్యాచ్ రోజు ఆకాశం మబ్బులతో ఉండవచ్చని వాతావరణ శాఖ చెబుతోంది. దీంతో షమికన్నా భువనేశ్వర్‌ను ఆడించే అవకాశం ఉంది. లోయరార్డర్‌లో అతడు బ్యాటింగ్ కూడా చేయగలడు. ఇక పేసర్ బుమ్రా జట్టు బౌలింగ్‌కు ప్రధాన ఆయుధం. స్పిన్నర్లు చాహల్, కుల్దీప్‌లలో ఒకరితో వెళ్లాలా.. లేక ప్రత్యర్థి స్పిన్ బలహీనతను దృష్టిలో ఉంచుకుని ఇద్దరినీ ఆడించాలా అనే ఆలోచనలో టీమ్ మేనేజ్‌మెంట్ ఉంది. ఇద్దరినీ ఆడిస్తే జడేజాకు అవకాశం ఉండకపోవచ్చు.


ధోనీ, చాహల్

### గాయాల బెడద

దక్షిణాఫ్రికాకు విజయం సంగతేమో కానీ ఆటగాళ్ల గాయాలే అసలు సమస్యగా మారింది. టోర్నీకి ముందు పేసర్లే బలంగా ఉన్న ఈ జట్టు ఒక్కసారిగా డీలా పడింది. ప్రధాన పేసర్ డేల్ స్టెయిన్ ఇప్పటికే టోర్నీ నుంచి నిష్క్రమించగా, ఎన్‌గిడి గాయంనుంచి ఇంకా కోలుకోలేదు. తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్‌తో పాటు రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో ఓటమి ఈ జట్టును మరింత కుంగదీసింది. అలాగే ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ బౌలర్లు 300కు పైగా పరుగులు సమర్పించుకున్నారు. ఈస్థితిలో ఓపెనర్ ఆమ్లా గాయం నుంచి కోలుకోవడం వారికి ఊరటనిచ్చే విషయం. డికాక్, డుస్సెన్ ఫామ్‌లో ఉండగా డుప్లెసిస్ భారీ ఇన్నింగ్స్ ఆడాల్సి ఉంది. ఓపెనర్‌గా మార్‌క్రమ్‌ను కొనసాగించనున్నారు. ఇక బంగ్లాతో మ్యాచ్‌లో ధారాళంగా పరుగులిచ్చిన పేసర్ రబాడపైనే ఇప్పుడు జట్టు ఆధారపడి ఉంది. రోహిత్‌ను దెబ్బతీసేందుకు కెప్టెన్ డుప్లెసిస్ మరోసారి లెగ్ స్పిన్నర్ తాహిర్‌ను తొలి ఓవర్‌లో పరీక్షించవచ్చు.

### పిచ్, వాతావరణం

మ్యాచ్ రోజు ఆకాశం మబ్బులు పట్టి ఉండడంతో పాటు చిరుజల్లులకు ఆస్కారం ఉంది. మంగళవారం ఇక్కడ వర్షం కురిసింది. ఈ పిచ్‌పై జరిగిన చివరి ఐదు మ్యాచ్‌ల్లో సగటు స్కోరు 311. పిచ్‌పై పచ్చిక లేకపోవడంతో ఈసారీ భారీ స్కోరుకు అవకాశం ఉంది.


దక్షిణాఫ్రికా సారథి డుప్లెసిస్

### జట్లు (అంచనా)

**భారత్:** శిఖర్ ధవన్, రోహిత్, కోహ్లీ (కెప్టెన్), రాహుల్, ధోనీ, జాదవ్/విజయ్ శంకర్, హార్దిక్ పాండ్యా, భువనేశ్వర్, యజ్వేంద్ర చాహల్, కుల్దీప్, జస్‌ప్రీత్ బుమ్రా.

**దక్షిణాఫ్రికా:** డికాక్, ఆమ్లా, మార్‌క్రమ్, డుప్లెసిస్, వాన్‌డర్ డుస్సెన్, డుమిని, ఫెలుక్వాయో, మోరిస్, ప్రిటోరియస్, రబాడ, తాహిర్.

### ఎందుకింత ఆలస్యం?

ప్రపంచకప్‌లో భారత జట్టు ఇంత ఆలస్యంగా తమ తొలి మ్యాచ్‌ను ఆడుతుండడంపై ఇప్పటికే సోషల్ మీడియాలో జోక్స్ వెల్లువెత్తుతున్నాయి. 'మ్యాచ్ కోసం ఎదురుచూసి ఆటగాళ్లంతా అస్థిపంజరాలుగా మారేటట్టున్నారంటూ' ఓ అభిమాని ట్వీట్ కూడా చేశాడు. అయితే దక్షిణాఫ్రికా తమ మూడో మ్యాచ్‌ను ఆడబోతుండగా భారత్ ఇంకా తొలి మ్యాచ్ ఆడడమేమిటని ఫ్యాన్స్ తెగ ఆలోచిస్తున్నారు. దీని వెనకాల ముఖ్య కారణం.. ఐపీఎల్. అంతకన్నా ముందు లోధా కమిటీ సిఫార్సుల గురించి కూడా తెలుసుకోవాలి. మూడేళ్ల క్రితం సుప్రీం కోర్టు నియమించిన జస్టిస్ లోధా కమిటీ.. టీమిండియా ఆడే ప్రతీ టోర్నీకి మధ్య 15 రోజుల విరామం ఉండాలని సూచించింది. దీంతో ఐపీఎల్ ఫైనల్ మే 12న జరగ్గా అదే నెల 27తో ఈ గడువు ముగిసింది. కానీ అలుపెరగని బిజీ షెడ్యూల్‌లో గడిపిన తమ ఆటగాళ్లకు మరింత విశ్రాంతినివ్వాలనే ఆలోచనతో భారత్ ఆడే తొలి మ్యాచ్‌ను కాస్త వెనక్కి జరపాలని ఐసీసీని బీసీసీఐ కోరింది. మరో బోర్డు కోరితే అంగీకరించేదో లేదో కానీ ప్రపంచకప్‌లో టీమిండియా క్రేజ్ ఏస్థాయిలో ఉంటుందో తెలిసిన ఐసీసీ వెంటనే సమ్మతించింది. అందుకే భారత్ తీరిగ్గా ఇప్పుడు తొలి మ్యాచ్ ఆడబోతోంది.

## చాంపియన్స్ ట్రోఫీతో చాలా నేర్చుకున్నాం

కేదార్ జాదవ్ ఫిట్ ● ఏమైనా ఉంటే రబాడతోనే చర్చిస్తా ● కెప్టెన్ విరాట్ కోహ్లీ



**సౌతాంప్టన్:** రెండేళ్ల క్రితం చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పాకిస్థాన్‌పై ఓటమి తమకు గుణపాఠం నేర్పిందని భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ అభిప్రాయపడ్డాడు. ఈ రెండేళ్లలో జట్టులోనూ పలు మార్పులు జరిగాయన్నాడు. 'చాంపియన్స్ ట్రోఫీ నుంచి మేం నేర్చుకున్న పాఠం ఏమిటంటే.. అసలు ఎలా ఆడాలో తెలుసుకున్నాం. ఫైనల్లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన జట్టే గెలుస్తుంది. అలాగే జట్టులోని లోపాలపై దృష్టి పెట్టాం. మధ్య ఓవర్లలో వికెట్లు తీసేందుకు స్పిన్ ద్వయం చాహల్, కుల్దీప్ జట్టులోకి వచ్చారు. అందుకే అప్పటి జట్టుతో పోలిస్తే ఇప్పుడు మేం బలంగా ఉన్నాం' అని దక్షిణాఫ్రికాతో తొలి మ్యాచ్‌కు ముందు కోహ్లీ విలేకరుల సమావేశంలో తెలిపాడు. ఇక గాయం నుంచి కోలుకున్న కేదార్ జాదవ్ తొలి మ్యాచ్ కోసం అందుబాటులో ఉంటాడని కోహ్లీ తేల్చాడు.

**అంచనాలు అందుకోవడం తెలుసు:** ప్రపంచకప్‌లో భారత్‌పై ఉన్న అంచనాల గురించి తమకు అవగాహన ఉందని కోహ్లీ చెప్పాడు. 2011, 2015 ప్రపంచకప్ తొలి మ్యాచ్‌ల్లో కోహ్లీ సెంచరీలు సాధించాడు. మరి మూడోసారి కూడా శతకం బాదేస్తారా అని అడిగిన ప్రశ్నకు.. 'ఇలాంటి అంచనాలు ఉండడం సహజమే. వీటిని ఎలా ఎదుర్కోవాలో నాకిప్పుడు తెలుసు. క్రీజులోకి అడుగుపెట్టిన ప్రతిసారీ నానుంచి సెంచరీ ఆశిస్తారనేది వాస్తవమే. కానీ ఇదంతా ఆటలో భాగంగానే చూస్తా' అని కోహ్లీ బదులిచ్చాడు.

**ఏమైనా ఉంటే రబాడతోనే మాట్లాడతా:** విమర్శలను తట్టుకునే పరిణతి తనకు లేదంటూ సఫారీ పేసర్ రబాడ చేసిన విమర్శలపై కోహ్లీ స్పందించాడు. 'రబాడకు వ్యతిరేకంగా ఈ వేదికపై నేను మాట్లాడను. ఒకవేళ నాకు, అతడికి మధ్య ఏదన్నా ఉంటే నేరుగా అతడితోనే చర్చిస్తా. అతడో అద్భుత బౌలర్. ఏజట్టుకైనా ప్రమాదకారే. మేమతన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాల్సి ఉంటుంది' అని అన్నాడు.

## స్టెయిన్ అవుట్



**సౌతాంప్టన్:** వరుస ఓటములతో ఇబ్బందిపడుతున్న దక్షిణాఫ్రికాకు మరో ఝలక్ తగిలింది. జట్టు సీనియర్ పేసర్ డేల్ స్టెయిన్ ప్రపంచ కప్‌నకు పూర్తిగా దూరమయ్యాడు. భుజం నొప్పితో ఇప్పటికే రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న అతడు తాజాగా మొత్తం టోర్నీకే దూరం కావడం జట్టు కప్ ఆశలపై దెబ్బపడినట్టే. ఇక స్టెయిన్ స్థానంలో లెఫ్టామ్ పేసర్ బ్యూరన్ హెండ్రిక్స్‌కు స్థానం కల్పించారు. ఐపీఎల్‌లోనూ స్టెయిన్ రెండు మ్యాచ్‌లాడిన తర్వాత గాయంతో దూరమయ్యాడు. 2016లో తొలిసారిగా శస్త్ర చికిత్స చేసుకున్నప్పటి నుంచి అతడి కెరీర్ సజావుగా సాగలేకపోయింది.

## భారత అమ్మాయిలదే హాకీ టైటిల్

**డబ్లిన్ (ఐర్లాండ్):** నాలుగు దేశాల అండర్-21 హాకీ టైటిల్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్నారు. మంగళవారం జరిగిన ఫైనల్లో భారత జూనియర్ జట్టు 1-0తో ఆతిథ్య ఐర్లండ్‌ను ఓడించి చాంపియన్‌గా నిలిచింది. మ్యాచ్‌లో ఏకైక గోల్‌ను గగన్‌దీప్ కౌర్ సాధించింది. ఈ విజయంతో ఈ టోర్నీని భారత్ ఓటమన్నదే లేకుండా అజేయంగా ముగించడం విశేషం. నాలుగు మ్యాచుల్లో మూడు గోల్స్ చేసిన భారత అమ్మాయి ముంతాజ్ ఖాన్ టోర్నీలో అత్యధిక గోల్ స్కోరర్‌గా నిలిచింది.

## నడాల్ X ఫెడరర్





● సెమీస్‌లో స్టార్ల అమీతుమీ ● నిషికోరి, వావ్రింకాకు నిరాశ

● బ్రిటన్ స్టార్ కోంటా రికార్డు విన్ ● ఫ్రెంచ్ ఓపెన్‌లో స్టీఫెన్స్‌కు షాక్

**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్‌లో రసవత్తర సమరానికి రంగం సిద్ధమైంది. స్టార్ ఆటగాళ్లు, చిరకాల ప్రత్యర్థులు రఫెల్ నడాల్, రోజర్ ఫెడరర్ సెమీఫైనల్లో అమీతుమీ తేల్చుకోనున్నారు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ నడాల్ 6-1, 6-1, 6-3తో కీ నిషికోరి (జపాన్)ను వరుససెట్లలో చిత్తుచేసి ఇక్కడ 12వ సారి సెమీస్‌కు దూసుకెళ్లాడు. మరో క్వార్టర్స్‌లో స్విస్ మాస్టర్ ఫెడరర్ 7-6(7/4), 4-6, 7-6(7/5), 6-4తో సహచరుడు స్టానిస్లాస్ వావ్రింకాను ఓడించాడు. 12వ ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ వేటలోనున్న నడాల్.. గతంలో ఇక్కడ సెమీస్ చేరిన 11సార్లూ టైటిల్ నెగ్గాడు. కాగా, 37 ఏళ్ల ఫెడరర్.. 28 ఏళ్ల తర్వాత ఓ గ్రాండ్‌స్లామ్ సెమీస్ చేరిన అతిపెద్ద వయసు ఆటగాడిగా నిలిచాడు. కాగా.. ఫెడరర్, నడాల్ మధ్య ముఖాముఖి పోరులో స్పెయిన్ బుల్ 23-15తో ముందంజలో ఉన్నాడు. అందులోనూ చివరి ఐదుసార్లూ తలపడ్డ మ్యాచుల్లోనూ నడాల్‌దే పైచేయి.

**36 ఏళ్ల తర్వాత తొలిసారి బ్రిటన్ వనిత:** బ్రిటన్ టెన్నిస్ స్టార్ జొహన్నా కోంటా కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ అందుకునే దిశగా దూసుకెళుతోంది. ఈ ఇంగ్లీష్ వనిత ఫ్రెంచ్ ఓపెన్‌లో సెమీఫైనల్ చేరింది. మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో 26వ సీడ్ కోంటా 6-1, 6-4తో గతేడాది ఫైనలిస్టు స్లోన్ స్టీఫెన్స్‌కు వరుససెట్లలో షాకిచ్చింది. ఈ విజయంతో 28 ఏళ్ల కోంటా.. 36 ఏళ్ల తర్వాత రొలాండ్‌గారోస్‌లో సెమీస్ చేరిన తొలి బ్రిటన్ వనితగా రికార్డుకెక్కింది. చివరిసారిగా ఆ దేశం నుంచి జో డ్యూరీ 1983లో ఇక్కడ సెమీఫైనల్లో అడుగుపెట్టింది. గతంలో ఫ్రెంచ్ ఓపెన్‌లో నాలుగుసార్లు పోటీపడ్డా ఒక్కసారి కూడా తొలిరౌండ్ దాటని కోంటా.. ఈసారి ఏకంగా సెమీస్ చేరి రికార్డు సృష్టించడం విశేషం. ఏడోసీడ్ స్టీఫెన్స్‌ను కోంటా ఓడించడం ఈ ఏడాదిలో ఇది మూడోసారి. మార్కెటా వొండ్రోసోవా, పెట్రా మార్టిచ్ మధ్య జరిగే రెండో క్వార్టర్స్ విజేతతో కోంటా ఫైనల్ బెర్త్ కోసం తలపడనుంది.


జొహన్నా కోంటా

## పెళ్లి పీటలెక్కనున్న రెజ్లర్ బబిత




**న్యూఢిల్లీ:** భారత మహిళల స్టార్ రెజ్లర్ బబితా కుమారి ఫొగట్ త్వరలో పెళ్లి పీటలెక్కనుంది. కొన్నాళ్లుగా డేటింగ్‌లో ఉన్న సహచర రెజ్లర్ వివేక్ సుహాగ్‌ను ఆమె వివాహమాడనుంది. ఈ విషయాన్ని బబిత ప్రకటించింది. తమ ప్రేమకు పెద్దలు ఆమోదం తెలిపారని, ఈ ఏడాది చివర్లో పెళ్లి చేసుకోనున్నట్టు బబిత ట్విటర్‌లో పోస్ట్ చేసింది.


ఢిల్లీలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో బాక్సర్ మేరీ కోమ్‌తో కేంద్ర క్రీడాశాఖ మంత్రి కిరణ్ రిజిజు

# పర్యావరణానికి భౌగోళిక సరిహద్దులు లేవు

- కాలుష్యం ఎక్కడున్నా మనకు ప్రమాదమే
- మానవ ఆలోచన విధానం ప్రగతికి కీలకం: రవిశంకర్



క్లీన్ ఎయిర్‌గేమ్స్‌లో ప్రసంగిస్తున్న శ్రీశ్రీ రవిశంకర్

బెంగళూరు, జూన్ 4: "మనిషి ప్రశాంతంగా ఉంటేనే ఈ భూగోళం కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఈ భూగ్రహంపై నేనూ ఒక భాగం అన్న స్పృహ ప్రతి ఒక్కరిలో ఉండాలి. పర్యావరణానికి భౌగోళిక, రాజకీయ సరిహద్దులు ఉండవు. ప్రపంచంలో ఎక్కడా స్వచ్ఛమైన వాతావరణం లేదు కాబట్టి ఇక్కడ కూడా ఉండదని భావించలేం. మనకు ఉన్న భూగోళం ఒకటే.. వాతావరణమూ ఒకటే. దీన్ని పరిరక్షించుకోవాలంటే ప్రపంచవ్యాప్తంగా అందరిలోనూ చైతన్యం రావాలి. ఇందుకు ఆధ్యాత్మికత ఎంతో ఉపకరిస్తుంది. ఆధ్యాత్మిక భావనతో మనిషి ఆలోచనా సరళిని ఎంతో మార్చవచ్చు....." అని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. ఓస్లోలో నోబెల్ పీస్ సెంటర్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్లీన్ ఎయిర్ గేమ్స్‌లో ఆయన పర్యావరణ పరిరక్షణపై మంగళవారం కీలకోపన్యాసం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం(జూన్ 5) సందర్భంగా నోబెల్ పీస్ సెంటర్ ఈ గేమ్స్‌ను నిర్వహిస్తోంది. ప్రపంచంలో ఎక్కడ కాలుష్యం ఉన్నా మన దగ్గర ఉన్నటే అని రవిశంకర్ చెప్పారు. ప్రగతి సాధించడంలో మానవ ఆలోచన విధానం అతి కీలకమైనదని, భవిష్యత్తు తరాల గురించి కూడా ఆలోచించే విధంగా ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని అన్నారు. "మా వలంటీర్లు 156 దేశాల్లో దాదాపు 8 కోట్ల మొక్కలు నాటారు. 41 నదుల్ని పునరుద్ధరించేందుకు కృషి చేశారు. తద్వారా 5 కోట్ల మంది లాభపడ్డారు. అత్యంత కరువుపీడిత ప్రాంతమైన లాతూర్‌లో భూగర్భ జలాల సంరక్షణ ఉద్యమం చేపట్టాం.." అని ఆయన తన సంస్థ కార్యకలాపాలను వివరించారు.

## ఆలింగనం ఈద్ సంప్రదాయం కాదు: దేవ్‌బంద్

న్యూఢిల్లీ, జూన్ 4 : ఈద్ (పండుగ) సమయంలో ఒకరినొకరు ఆలింగనం చేసుకోడం ఈద్ సంప్రదాయం కాదని, అలా కౌగిలించుకోవడం తప్పు అని దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్ డిక్రీ జారీ చేసింది. ముఫ్తీ-ఇ-కరమ్ అనే పీఠం ఈ డిక్రీకి మద్దతు తెలిపింది. పండుగ సమయంలో ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం ఇస్లాం సంప్రదాయం ప్రకారం సరైనాదేనా, అటువంటి సంప్రదాయం ఇస్లాంలో ఉన్నదా అని ప్రశ్నిస్తూ పాకిస్థాన్ నుంచి ఒకరు దారుల్ ఉలూమ్ దేవ్‌బంద్‌కు లేఖ రాశారు. ఇటువంటి సంప్రదాయం ఇస్లాంలో ఎక్కడా లేదని ఆ లేఖకు దేవ్‌బంద్ సమాధానం ఇచ్చింది. అయితే ఎవరినైనా చాలా కాలం తర్వాత కలిసినపుడు ఆలింగనం తప్పు కాదని వివరించింది.

## 12 లక్షల పరిహారం చెల్లించండి

- సిలిండర్ పేలి గృహిణి మృతి కేసులో ఐవోసీకి ఫోరం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 4: ఢిల్లీలో గ్యాస్ సిలిండర్ పేలి ఒక గృహిణి మరణించిన కేసులో ఆమె కుటుంబానికి 12 లక్షలకు పైగా నష్టపరిహారం లభించనున్నది. జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార ఫోరం(ఎన్సీడీఆర్సీ)... ఇండియన్ ఆయిల్(ఐవోసీ), ఆ సంస్థ డీలరుకు ఈ మేరకు ఆదేశాలిచ్చింది. సిలిండర్ తయారీలో లోపం వల్లే పేలుడు సంభవించినందున కంపెనీ, దాని డీలరు బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం చేసింది. 2003 ఏప్రిల్ 3న నీనా ఝూంబ్ అనే మహిళ వంట చేస్తుండగా సిలిండర్ పేలి మరణించగా, ఆమె అత్త తీవ్ర గాయాలపాలయ్యింది. దీనిపై భర్త దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ వినియోగదారుల ఫోరం విచారించి మృతురాలి కుటుంబానికి 12.21 లక్షలు చెల్లించాల్సిందిగా ఆదేశించింది.

# 2050కి మానవాళి అంతం?

**పర్యావరణ మార్పుల కారణంగా జనాభాలో 90% మంది తుడిచిపెట్టుకుపోయే ముప్పు**

- ఆస్ట్రేలియా సంస్థ బీఎన్‌సీసీఆర్ హెచ్చరిక



న్యూఢిల్లీ, జూన్ 4: మానవాళి మరెంతోకాలంపాటు మనుగడ సాగించలేదా? పర్యావరణ మార్పుల కారణంగా ప్రపంచ జనాభాలో 90 శాతం మంది రానున్న 30 ఏళ్లలోనే తుడిచిపెట్టుకుపోతారా? ఆస్ట్రేలియాకు చెందిన 'బ్రేక్‌త్రూ నేషనల్ సెంటర్ ఫర్ క్లైమేట్ రీస్టోరేషన్ (బీఎన్‌సీసీఆర్) సంస్థ ఈ ప్రశ్నలకు ఔననే సమాధానమే ఇస్తోంది. పర్యావరణ మార్పులపై ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన వివిధ దేశాల ప్రభుత్వాలతో కూడిన ప్యానెల్ (ఐపీసీసీ) ఈ విషయంలో ఏమీ చేయట్లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఐపీసీసీ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా అంచనాలను తక్కువ చేసి చూపిస్తోందని అభిప్రాయపడింది. బీఎన్‌సీసీఆర్ నివేదిక ప్రకారం.. వాతావరణంలో కర్బన ఉద్గారాల స్థాయులు ఆందోళనకరస్థాయిలో పెరిగిపోయాయి. ఫలితంగా భూమిపై ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. దీనివల్ల భూమ్మీద ఉన్న 800 కోట్ల మంది మానవులకు తీవ్ర ప్రమాదం ఉంది. పారిస్ ఒప్పందంలో పేర్కొన్న ఉష్ణోగ్రతల పెరుగుదలను కూడా నివేదిక ప్రస్తావించింది. ప్రపంచవ్యాప్తంగా 3 నుంచి 5 డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అందులో పేర్కొన్నారు. సగటున 3 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు పెరిగినా.. సముద్రమట్టాలు 0.5 మిల్లీమీటర్ల మేర పెరుగుతాయని బీఎన్‌సీసీఆర్ నివేదికలో పేర్కొన్నారు. తద్వారా బంగ్లాదేశ్, అమెరికాలోని ఫ్లోరిడా మునిగిపోతాయని.. సముద్రతీర నగరాలైన షాంఘై, లాగోస్, ముంబై వంటివి చిత్తడిగా మారుతాయని వివరించారు. తద్వారా పర్యావరణ కాందిశీకుల సంఖ్య భారీగా పెరుగుతుందన్నారు. అదే ఉష్ణోగ్రతలు సగటున 4 డిగ్రీల సెల్సియస్ మేర పెరిగితే.. మనుష్య జనాభాలో 90 శాతం మేర తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఇప్పటి నుంచే దీని నివారణకు చర్యలు తీసుకోకపోతే.. పశ్చిమ ఆఫ్రికా, మధ్యప్రాచ్యాలకు చెందిన 100 కోట్ల మంది తమ ఆవాసాలను వీడి వలస వెళ్లాల్సి ఉంటుంది. క్రమంగా ఇతర ప్రాంతాల్లోనూ అదే పరిస్థితి నెలకొని మనుషులు అంతరించిపోతారని బీఎన్‌సీసీఆర్ ఆందోళన వెలిబుచ్చింది.

# స్వర్ణ మసీదు

- 6.5 గ్రాముల బంగారంతో చేసిన స్వర్ణకారుడు



చెన్నై, జూన్ 4(ఆంధ్రజ్యోతి): రంజాన్ పండుగ సందర్భంగా తమిళనాడులోని వేలూరు జిల్లా ఆంబూరుకు చెందిన స్వర్ణకారుడు దేవన్(55) 6.5 గ్రాముల బంగారంతో మసీదు నమూనాను 48 గంటల్లో రూపొందించారు. దానిని ఉంచేందుకు 35 గ్రాముల వెండి పళ్లెం కూడా తయారుచేసారు. వీటిని సందర్శించిన ప్రజలు ఆయన్ని అభినందిస్తున్నారు. గతంలో గాంధీజీ, ఇందిరాగాంధీ, నెహ్రూ, జయలలిత, కరుణానిధి చిత్రాలు, క్రికెట్ ప్రపంచకప్ ట్రోఫీ, తాజ్‌మహల్ నమూనాలను కూడా ఆయన తక్కువ బంగారంతో తయారుచేశారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాన్ని తయారుచేయనున్నట్టు దేవన్ తెలిపారు.

# నేడే రంజాన్

హైదరాబాద్ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసం ముగిసిందని హైదరాబాద్‌లోని రువాయత్ హిలాల్ కమిటీ ప్రకటించింది. మంగళవారం రాత్రి నెలవంక దర్శనమిచ్చిందని, బుధవారం అన్ని ప్రాంతాల్లోనూ రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) జరుపుకోవచ్చని కమిటీ ప్రతినిధులు తెలిపారు. మహ్మద్ ప్రవక్త దిశానిర్దేశంతో.. పవిత్ర ఖుర్‌ఆన్‌ను అనుసరించి రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని గవర్నర్ నరసింహన్ ఆకాంక్షించారు.

# సెరటోనిన్ గ్రాహకాల గుట్టు రట్టు

- వాటి సంచార మార్గాన్ని గుర్తించిన సీసీఎంబీ శాస్త్రవేత్తలు
- కుంగుబాటు మందులు ఎలా పనిచేస్తాయో తెలుసుకునే వీలు



పరిశోధకులు (ఎడమ నుంచి) జఫురుల్లా, ఆదిత్యకుమార్, ప్రొఫెసర్ అమితాబ్ చట్టోపాధ్యాయ, పారిజాత్ సర్కార్

హైదరాబాద్ సిటీ, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): సెరటోనిన్ గ్రాహకాల సంచార మార్గాన్ని సీసీఎంబీ శాస్త్రవేత్తలు కణాల్లో గుర్తించారు. సాధారణంగా మనం వాడే మందుల్లో దాదాపు 40 శాతం.. జీప్రొటీన్ కపుల్డ్ రిసెప్టార్స్ (జీపీసీఆర్) ఆధారంగానే పనిచేస్తాయి. ఈ జీపీసీఆర్‌లు వార్తాహరుల్లాంటివి. బయట నుంచి కణాల్లోకి సమాచారాన్ని అందిస్తాయి. అంత కీలకమైన జీపీసీఆర్‌లు ఎండోసైటాసిస్ పద్ధతిలో కణాల్లోకి ప్రవేశిస్తాయి. ఇంతవరకూ శాస్త్రవేత్తలకు తెలుసు. కానీ.. ఎండసైటాసిస్ ఎలా నియంత్రితమవుతుంది? జీపీసీఆర్‌లు కణాల్లోకి ఎలా ప్రవేశిస్తాయి? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం తెలియదు. దీనిపై సీసీఎంబీకి చెందిన ప్రొఫెసర్ అమితాబ్ చట్టోపాధ్యాయ బృందం పరిశోధన చేసింది. జీపీసీఆర్ గ్రాహకాల వర్గానికి చెందిన సెరటోనిన్ గ్రాహకం ఎండోసైటోసిస్‌లో కీలకమైనదని వారి పరిశోధనలో తేలింది. నాడీ, మానసిక రుగ్మతలైన ఆందోళన, కుంగుబాటు వంటివాటిని నివారించే మందులకు లక్ష్యస్థానం ఈ సెరటోనిన్ గ్రాహకం. ఇవి కణాల లోపలి భాగంలోకి కణత్వచాల్లోని క్లాథరిన్ పూత పూయబడిన గుంటల గుండా ప్రవేశిస్తాయని అమితాబ్ చట్టోపాధ్యాయ బృందం గుర్తించింది. కుంగుబాటును నియంత్రించే ఔషధాలు ఎలా పనిచేస్తాయో.. ఈ పరిశోధన ద్వారా తెలుసుకునే అవకాశం ఉందని వారు తెలిపారు. భారతదేశ జనాభాలో 18 ఏళ్లు నిండినవారిలో 5% కుంగుబాటుకు గురవుతున్నారని 2015-16 మానసిక ఆరోగ్య సర్వే చెబుతోంది. ఈ నేపథ్యంలో అమితాబ్ చట్టోపాధ్యాయ బృందం చేసిన ఈ పరిశోధనను కీలకంగా భావించవచ్చు. వీరి పరిశోధన పత్రం అమెరికన్ కెమికల్ సొసైటీ జర్నల్ 'బయోకెమిస్ట్రీ'లో ప్రచురితమైంది. కాగా.. భవిష్యత్‌లో ఎండో సైటోసిస్ మార్గాన్ని వివిధ లిపిడ్లను ఉపయోగించి తెలుసుకోవడం ద్వారా వివిధ రకాల కణాల్లో ఎండోసైటోసిస్ జరిగే విధానాన్ని గుర్తిస్తామని డాక్టర్ అమితాబ్ చట్టోపాధ్యాయ తెలిపారు.

# ఇమ్రాన్‌కు కొండచిలువ చర్మం చెప్పులు

- పాక్‌లో ఆ ఉత్పత్తుల వాడకంపై నిషేధం
- ఇఫ్తార్ కానుకగా తయారుచేసి...చిక్కుల్లో
- చెప్పుల షాపు ఓనర్‌కు 50వేల జరిమానా

పేష్వార్, జూన్ 4 : తమ దేశ ప్రధానికి ఇఫ్తార్ కానుక ఇవ్వాలని ఆ చెప్పుల షాపు యజమాని భావించాడు. దానికోసం కొండచిలువ చర్మంతో నాజూకైన మేజోళ్లను తయారుచేశాడు. ఇక ప్రధానిని కలిసి తన కానుకను అందించడమే తరువాయి. ఇంతలోనే ఆయన షాపుపై పోలీసులు దాడిచేసి, ఆ చెప్పులను స్వాధీనం చేసుకొన్నారు. కొండచిలువలను చంపడం, వాటి చర్మంతో వస్తువులను తయారుచేసి అమ్మడం పాకిస్థాన్‌లో నిషిద్ధం. ఈ తప్పునకు పరిహారంగా షాపు యజమాని నుంచి రూ. 50 వేలు జరిమానా వసూలు చేసి, చెప్పులను తిరిగి ఇచ్చేశారు. పేష్వార్‌లోని లోతట్టు నగరం జహంగీర్ పురా బజార్‌లో ఈ ఘటన జరిగింది. చెప్పుల తయారీలో వినూత్న పద్ధతులను నూరుద్దీన్ షిన్వారీ ప్రవేశపెట్టి.. ఈ రంగంలో మంచి పేరు సంపాదించాడు. పేష్వార్ బ్రాండ్‌గా ఆయన ఉత్పత్తులకు మంచి మార్కెట్ ఉంది. క్రికెటర్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అంటే ఆయనకు పిచ్చి అభిమానం. రంజాన్ సందర్భంగా ఆ అభిమానం చాటుకోవాలని చేసిన ప్రయత్నం నూరుద్దీన్ షిన్వారీను చిక్కుల్లోకి నెట్టింది. అయితే, ఈ వ్యవహారంలో తన తప్పేమి లేదని ఆయన వాదించాడు. తాను ఆ కొండచిలువ చర్మాన్ని పాక్‌లో సేకరించలేదని, అమెరికా నుంచి ప్రత్యేకంగా తెప్పించానని పేర్కొన్నాడు. ఆ చర్మంతో రెండు జతల చెప్పులు తయారుచేశానని, ఒకటి తాను ఉంచుకొని, మరొకటి ప్రధానికి కానుకగా ఇవ్వాలని భావించానని తెలిపాడు. ఏమైనా తన కానుకను ప్రధానికి అందించి తీరుతానని నూరుద్దీన్ షిన్వారీ స్పష్టం చేశాడు.

## ఫ్రాన్స్‌లో భారతీయుడి హత్య

లిల్లే, జూన్ 4: ఫ్రాన్స్‌లో ఓ భారతీయుడి హత్య కేసును ఛేదించడంలో సిగరెట్ లైటర్ కీలకంగా మారింది. గతేడాది అక్టోబరులో ఫ్రాన్స్ ఉత్తరప్రాంతంలోని బార్బార్గ్ వద్ద రోడ్డుపై గోనెసంచిలో కుళ్లిన మృతదేహాన్ని పారిశుధ్య కార్మికులు గుర్తించారు. మృతుడి చొక్కా జేబులో సిగరెట్ లైటర్ తప్ప, అతన్ని గుర్తించేందుకు పోలీసులకు మరే ఆధారం కనిపించలేదు. లైటర్‌పై 'క్రాగ్ కేఫ్' అని ఉంది. ఈ పేరుతో అనేక ప్రాంతాల్లో పబ్‌లు ఉన్నాయి. బెల్జియంలో నివసించే దర్శన్ సింగ్(42) గతేడాది జూన్ నుంచి కనిపించడంలేదంటూ నమోదైన కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు అతని ఇంటికి వెళ్లగా, ఆ సమీపంలోనూ 'క్రాగ్ కేఫ్' పేరిట పబ్‌ను గుర్తించారు. ఇంట్లోని టూత్‌బ్రెష్‌పై డీఎన్‌ఏతో మృతదేహం డీఎన్‌ఏ సరిపోవడంతో మృతుడు దర్శన్ సింగేనని నిర్ధారించారు. బెల్జియంలో నివసిస్తున్న మరో భారతీయుడు ఆయన్ని హత్య చేశాడని ఆధారాలు లభించినట్టు పోలీసులు చెప్పారు. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు.

# పది రోజుల్లోనే ఇన్ని దాడులా?

- టీడీపీ కార్యకర్తలపై దౌర్జన్యాలు బాధాకరం
- రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే
- ప్రభుత్వ నిర్ణయాలపై కొంత కాలం వేచి చూద్దాం
- చంద్రబాబు నివాసంలో టీడీపీ నేతల భేటీ
- ఎన్నికల ఫలితాలపై ఆత్మపరిశీలన

అమరావతి, జూన్ 4 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ఫలితాలు వెలువడిన నాటి నుంచి గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తమ కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు చోటు చేసుకోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ వ్యాఖ్యానించింది. ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నివాసంలో మంగళవారం మధ్యాహ్నం పార్టీ నేతలు సమావేశమై వర్తమాన రాజకీయ అంశాలు, ఎన్నికల తర్వాతి పరిణామాలపై చర్చించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. 'ఫలితాలు వెలువడ్డాక పలుచోట్ల టీడీపీ కార్యకర్తలపై దాడులు చేయడాన్ని, ఆస్తులు ధ్వంసం చేయడాన్ని ఖండిస్తున్నాం. గత 37 ఏళ్లలో తెలుగుదేశం పార్టీ అనేక ఎన్నికలను చూసింది. ఒకసారి మేం గెలిస్తే మరోసారి మరో పార్టీ గెలిచింది. కానీ ఎప్పుడూ ఎన్నికలు కాగానే ఇలా దాడులు, దౌర్జన్యాలు జరగలేదు. గత పది రోజుల్లోనే అనేక చోట్ల ఇవి జరగడం బాధాకరం. శిలా ఫలకాలు ధ్వంసం చేయడం, జెండా దిమ్మలు, స్వాగత ద్వారాలు పగలగొట్టడం సరైంది కాదు. తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం' అని టీడీపీ ఆ ప్రకటనలో పేర్కొంది. ఎక్కడ ఎలాంటి దాడులు, దౌర్జన్యాలు జరిగినా వెంటనే పార్టీ రాష్ట్ర కార్యాలయానికి తెలపాలని శ్రేణులకు సూచించింది. అన్ని విధాలా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపింది. పార్టీ కార్యకర్తలు కూడా సంయమనంతో వ్యవహరించాలని, రెచ్చగొట్టాలని చూసేవారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంస్థాగతంగా బలోపేతం చేసి పార్టీకి కొత్త రూపు ఇవ్వడంపై సమావేశంలో చర్చించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల వారీగా పార్టీ కార్యవర్గాల ఏర్పాటుపై కొంత చర్చ జరిగింది.

### అప్పుడే తొందరొద్దు..

మంత్రివర్గం ఏర్పాటై ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెల్లడైన తర్వాత ఆయా అంశాలపై అవసరమైన పక్షంలో స్పందించాలని, ప్రజలకు తాను ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలని టీడీపీ సమావేశం నిశ్చయించింది. ఎన్నికల ఫలితాలపై కొంత ఆత్మ పరిశీలన జరిగింది. 'పట్టిసీమ ప్రాజెక్టు అవసరం కాదేమోనని నేనూ అపోహ పడ్డాను. కానీ దాని వల్లే కృష్ణా డెల్టాలో పన్నెండు లక్షల ఎకరాలకు ఇప్పుడు సాగునీరు అందుతోంది. అనంతపురం జిల్లాలో కియా కార్ల ఫ్యాక్టరీ తెచ్చాం. ఇలా మంచి ఫలితం చూపించిన చోట కూడా మనం ఓడిపోయాం. దీనికి కారణమేంటో అన్ని స్థాయిల్లో సమీక్షించుకోవడం అవసరం' అని విజయవాడ ఎంపీ కేశినేని నాని అభిప్రాయపడ్డారు. ప్రకాశం జిల్లా ప్రజలకు మొక్కాలని, రాజధాని జిల్లాలతో పోలిస్తే నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నా ఆ జిల్లాలో నాలుగు సీట్లు గెలిపించారని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. సోషల్ ఇంజనీరింగ్‌లో కొంత విఫలమైనట్లు అనిపిస్తోందని, సంప్రదాయకంగా టీడీపీకి వెన్నెముకగా నిలిచే బీసీలు, దళితుల్లో మాదిగలు ఈసారి కొంత దూరం అయ్యారని.. ఆ లోపం సవరించుకోవాలని నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు బీద రవిచంద్ర యాదవ్ అన్నారు. 'కొత్త ప్రభుత్వం వచ్చీ రాగానే అనేక అంశాల్లో టీడీపీ పాలనపై వ్యతిరేక ప్రచారం నడుపుతోంది. మనపై అనుమాన బీజాలు నాటే ప్రయత్నం జరుగుతోంది. ఆయా అంశాలపై మనం ఎప్పటికప్పుడు స్పందించి వాస్తవాలు చెప్పకపోతే అవే నిజమని ప్రజలు అనుకునే ప్రమాదం ఉంది. కొత్త ప్రభుత్వానికి కొంత సమయమివ్వాలనే ఆలోచన మంచిదే. కానీ మనపై జరుగుతున్న చెడు ప్రచారాన్ని అడ్డుకోవడం రాజకీయంగా మన విధి' అని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు. అవసరమైనప్పుడు స్పందిద్దామని, ఇప్పుడే అంత తొందర అవసరం లేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### షెడ్యూల్ సంస్థల విభజన సంగతేంటి?

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన భవనాలను తెలంగాణ ప్రభుత్వానికి అప్పగిస్తూ జరిగిన నిర్ణయంపై కొంత చర్చ జరిగింది. రాజ్యాంగంలోని 9, 10 షెడ్యూళ్లలోని సంస్థలు, వాటి ఆస్తుల విభజన రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉండిపోవడం వల్ల వాటితో పాటు కలిపి భవనాల అప్పగింతపై రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఒకేసారి తుది నిర్ణయం తీసుకోవాలని అనుకున్నామని అప్పట్లో మంత్రులుగా ఉన్నవారు వివరించారు. ఇప్పుడు కేవలం ఆంధ్ర భవనాల అప్పగింతపై మాత్రమే నిర్ణయం జరిగిందని వార్తలు వస్తున్నాయని, ఏం జరుగుతుందో కొన్ని రోజులు వేచి చూడాలని నిర్ణయించారు.

### రేపు విదేశాలకు చంద్రబాబు

కుటుంబంతో కలిసి చంద్రబాబు గురువారం విదేశీ పర్యటనకు వెళ్తున్నట్లు సమాచారం. బుధవారం రాత్రి ఆయన ఇక్కడి నుంచి హైదరాబాద్ వెళ్లారు. గురువారం రాత్రి అక్కడి నుంచి బయల్దేరతారు. ఈ నెల 13న తిరిగి వస్తారు.



ప్రజా వేదికలో తనను కలిసిన వృద్ధులు, మహిళలకు చంద్రబాబు అభివాదం

## ప్రజావేదిక భవనం బాబుకివ్వండి.. సీఎంకు టీడీపీ లేఖ?

ఉండవల్లిలో చంద్రబాబు నివాసాన్ని ఆనుకుని ఉన్న ప్రజా వేదిక భవనాన్ని ఆయన నివాస భవనంగా వినియోగించుకోవడానికి అనుమతించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాలని టీడీపీ సమావేశం నిర్ణయించింది. చంద్రబాబు ప్రస్తుతం ఒక ప్రైవేటు భవనంలో ఉంటున్నారు. ఆయన దానికి ప్రతి నెలా అద్దె చెల్లిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా ఆయనకు నివాస భవనాన్ని ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంది. ప్రజా వేదిక భవనాన్ని ఇస్తే సౌకర్యంగా ఉంటుందని, దీనిని ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రికి లేఖ పంపాలని నిర్ణయించారు. గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమ నిర్మించిన పార్టీ కార్యాలయం విశాలంగా ఉన్నందున.. పార్టీ రాష్ట్ర కార్యాలయం పూర్తయ్యేవరకూ దానిని వినియోగించుకోవడంపై ఆలోచన చేయాలని నిశ్చయించారు.

# పోలీసుల ముందుకు రవిప్రకాశ్

- శివాజీపై కోర్టు అనుమతితో చర్యలు: ఏసీపీ శ్రీనివాస్



సైబరాబాద్ సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్‌కు వెళ్తున్న టీవీ-9 మాజీ సీఈవో రవిప్రకాశ్

హైదరాబాద్, జూన్ 4(ఆంధ్రజ్యోతి): టీవీ-9 మాజీ సీఈవో రవిప్రకాశ్ ఎట్టకేలకు అజ్ఞాతాన్ని వీడారు. మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసుల ఎదుట హాజరయ్యారు. ముందస్తు బెయిల్‌కోసం రవిప్రకాశ్ హైకోర్టును, సుప్రీంకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు.. 41ఏ సీఆర్‌పీసీ నోటీసుల ప్రకారం కచ్చితంగా పోలీసుల ఎదుట హాజరు కావాల్సిందేనని తేల్చిచెప్పడంతో ఆయనకు అజ్ఞాతం వీడక తప్పలేదు. ఈమేరకు ఆయన పోలీసుల ఎదుట విచారణకు హాజరు కావడంతో ఇన్నిరోజుల ఉత్కంఠకు తెరపడింది. ఏసీపీ శ్రీనివాసకుమార్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం.. మంగళవారం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9.45 గంటల దాకా పోలీసులు రవిప్రకాశ్‌ను ప్రశ్నించింది. మళ్లీ బుధవారం ఉదయం 10 గంటలకు విచారణకు హాజరు కావాలని పోలీసులు ఆదేశించారు. రవిప్రకాశ్ విచారణకు బాగానే సహకరిస్తున్నారని ఏసీపీ శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. నటుడు శివాజీ గురించి ప్రశ్నించగా.. ఆయనకు కూడా 41-ఏ సీఆర్‌పీసీ నోటీసులు ఇచ్చామని, అయినా ఆయన విచారణకు హాజరు కాలేదని.. కోర్టు అనుమతితో ఆయనపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, టీవీ-9లో మెజారిటీ వాటను కొనుగోలు చేసిన కొత్త యాజమాన్యం అలంద మీడియా.. కంపెనీ సెక్రటరీ దేవేంద్ర అగర్వాల్ సంతకాన్ని రవిప్రకాశ్ ఫోర్జరీ చేశారని, కంపెనీ నిధులను దారి మళ్లించారని, డేటా చోరీ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలాగే టీవీ-9 లోగోను ఆయన రూ.90 వేలకు అమ్ముకున్నారని మరో ఫిర్యాదు కూడా చేశారు. ఈమేరకు రవిప్రకాశ్‌పై పోలీసులు పలు సెక్షన్లతో కేసులు నమోదు చేశారు. మే-9న రవిప్రకాశ్ ఇంటితో పాటు హీరో శివాజి మామ ఇళ్లల్లో సోదాలు చేశారు. రవిప్రకాశ్ వెంటనే పోలీసుల ఎదుట హాజరు కావాలని 160 పీఆర్‌సీ నోటీసులు అందజేశారు. హీరో శివాజి ఇంట్లో కూడా నోటీసులు అందజేశారు. అయినా వారు ఏ మాత్రం స్పందించలేదు. దీంతో రవిప్రకాశ్ కోసం 41ఏ సీఆర్‌పీసీ నోటీసులు జారీ చేశారు.






Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, **Editor : K. Srinivas,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder :** K.L.N. Prasad.